సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 294

బుధవారం 14-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్ సంక్రాంతి డిస్కౌంట్ సేల్

సంక్రాంతికు సోనోవిజన్ అందించే డిస్కౌంట్‌లో అన్ని పెద్ద కంపెనీల LED, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, AC, ఎయిర్ కూలర్స్, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ Premium మోడల్స్ సోనోవిజన్‌లో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా పెద్ద మొత్తంలో లభించే క్యాష్‌బ్యాక్స్ పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి శుభాకాంక్షలు

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే అతిపెద్ద ఎలక్ట్రానిక్ స్టోర్

సోనోవిజన్ సంక్రాంతి సేల్

LG 195 Cm (77") OLED — Flexi EMI : 6999/-
SAMSUNG 189 Cm (75") 4K QLED — Flexi EMI : 2990/-
SONY 164 Cm (65") LED 4K Ultra HD Smart — Flexi EMI : 2995/-
LG 164 Cm (65") LED 4K UHD — Flexi EMI : 2999/-
Haier 139 Cm (55") LED 4K HD Smart — Flexi EMI : 1994/-
TCL 139 Cm (55") Mini LED — EMI : 3500/-
LLOYD 108 Cm (43") LED 4K UHD — EMI : 2059/-

vivo 5G X - 300 Pro 8/0, 12/0, 24/0 Schemes Available 10% Cash Back — EMI : 4666/-
oppo F-31, F-31 PRO 5G 8/0, 9/0 Schemes & 12/1 Scheme Available — EMI : 2500/-
iPhone 17, 17 Pro 4000/- Cash Back 12/0, 24/0 & 24/8 Schemes Available. Selected Bank Cards (Exchange Bonus 8000/-) — iPhone 16 EMI : 3454/- iPhone 16+ EMI : 3745/-
SAMSUNG S-25 Ultra Mobile 12000/- Cash Back 24/0 Scheme Available — EMI : 4875/-
ONEPLUS 15 5G Ram Expandable Instant Cash Back ICICI Credit Card 12/4 Scheme Available — EMI : 3750/-
realme 15 - 5G 6/0, 8/2, 10/3 Schemes Available Selected Models — EMI : 3700/-
Redmi 5G Note 15 Series 6/0, 8/0, 10/2, 12/4 Schemes Available
Smart Watch, Ear Buds, Mobile Accessories — Boat, Realme, Fastrack, Hapipola

hp 12/4 Scheme Available — EMI : 4333/-
Lenovo 12/4 Scheme Available — EMI : 4166/-
DELL 15/5 Scheme Available — EMI : 4583/-
ASUS 12/4 Scheme Available — EMI : 3960/-
MacBook 24/0 Scheme Available — EMI : 4166/-
boAt JBL Sound Bar

LG 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2709/-
LLOYD 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2625/-
BLUE STAR 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2792/-
VOLTAS 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2584/-
DAIKIN 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2750/-
Godrej 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2417/-
HITACHI 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2667/-
Haier 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2625/-

LG FL W / M 12/7 Kg 100% Dryer — EMI : 4709/-
LG FL W / M 9-Kg — EMI : 2692/-
SAMSUNG FL W / M 12-Kg — EMI : 2900/-
BOSCH FL W / M 7-Kg — EMI : 2742/-
LG TL W / M 7-Kg — EMI : 1435/-
Whirlpool TL W / M 7-Kg — EMI : 1267/-
IFB TL W / M 7-Kg — EMI : 1617/-
LG Semi W / M 7-Kg — EMI : 884/-
LLOYD Semi W / M 7-Kg — EMI : 850/-

LG RF SBS 635 Ltrs — EMI : 4999/-
SAMSUNG RF SBS 650 Ltrs — EMI : 5750/-
LG RF FF 466 Ltrs — EMI : 2555/-
LG RF FF 272 Ltrs — EMI : 1833/-
Godrej RF FF 270 Ltrs — EMI : 1791/-
LG RF FF 246 Ltrs — EMI : 1833/-
Haier RF FF 240 Ltrs — EMI : 1899/-
Whirlpool RF FF 235 Ltrs — EMI : 1800/-
LG RF DC 210 Ltrs — EMI : 1708/-
VOLTAS beko RF DC 175 Ltrs — EMI : 1250/-
LLOYD RF DC 188 Ltrs — EMI : 1160/-

Water Dispenser — Starting Price Rs: 9500/-
Water Purifier RO — Starting Price Rs: 13000/-
Water Geyser 10 Litres — Starting Price Rs: 6700/-
Microwave Oven — Starting Price Rs: 7500/-

KITCHEN SMALL APPLIANCES
Air Chimney — Starting Price Rs: 8100/-
3 Burner Glass Cooktop — Starting Price Rs: 5000/-
Wet Grinder — Starting Price Rs: 3100/-
Rice Cooker — Starting Price Rs: 1650/-
Mixer Grinder 3 Jar, 750 Watts — Starting Price Rs: 2900/-
Juicer, Kettle, Air Fryer, Iron Box, Blender

T & C Apply

BAJAJ BUILT FOR LIFE | Preethi | Prestige | HAVELLS | morphy richards | KENT Mineral RO | EUREKA FORBES | FABER | pureit | Livpure | V-GUARD | Sunflame | Crompton | AOSmith | Butterfly | Vidiem

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
డైమండ్‌పార్క్-1, ద్వారకా నగర్, వైజాగ్. - 8333924946
డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
3వ కొత్త షోరూం : ద్వారకానగర్, పోలక్‌స్కూల్ ఎదురు, డైమండ్‌పార్క్ వైజాగ్ - 8712635857, 858, 859.
దువ్వాడ స్టేషన్ రోడ్, కుర్మన్నపాలెం. 8712416261, 62, 63.
శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
న్యూ గాజువాక జంక్షన్, గాజువాక. 9440804187, 9100991705
న్యూ సుకన్య థియేటర్, గోపాలపట్నం 9100991704, 9154281129
భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
ఇన్నిస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
రాజమండ్రి - 4, కోటిపల్లి బస్టాండ్ వి.టి.కాలేజ్ రోడ్ - 9246666212.
రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78
శ్రీ పొట్టి శ్రీరాముల జిల్లా
చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21
ఒంగోలు, బాపూజి మార్కెట్, 9246666329, 9154279911

పశ్చిమ గోదావరి
జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
అంజికాదేవి టెంపుల్, సత్రంపాడు. ఏలూరు - 8712635838, 839
పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115
తాడేపల్లిగూడెం, గొల్లగూడెం సెంటర్, 8712635854, 55, 56
అమలాపురం, కె.యస్.ఎఫ్. రోడ్, 8712416257, 58, 59.
విజయనగరం 3 లాంతర్ల సెంటర్, 9246666208, 9154281239
ఐస్ ఫ్యాక్టరి జంక్షన్, 8712600523, 8712600535
శ్రీకాకుళం, రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా
రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
దుర్గా ప్లాజా, యం.జి.రోడ్, పటమట, విజయవాడ. 8712417841, 42, 43.
రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
పాయకాపురం, విజయవాడ. 8712648704, 05, 06.
విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
ఎనికేపాడు - 1, విజయవాడ. 9100991703, 9154281626
ఎనికేపాడు - 2, ఏలూరు రోడ్, విజయవాడ. 8712416250, 51, 52.
గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47
గుడివాడ, ఏలూరు రోడ్. 9100991708, 9154281178, 79
మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు, 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
బ్రాడిపేట్, గుంటూరు. 9246666215, 9100991706
రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368
బాపట్ల మెయిన్ రోడ్, బాపట్ల. 9246666207.
నరసరావుపేట
రైల్వేస్టేషన్ రోడ్, అరండల్‌పేట, 8712648710, 11, 12.

రాయలసీమ
న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43.
అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
అంబేద్కర్ నగర్ స్ట్రీట్, ఆదోని. 8712416853, 54, 55.
హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
కస్పాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38
కొత్తగూడెం
కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27
సూర్యాపేట, కుడకుడ రోడ్. 8712648761, 62, 63
నల్గొండ, ప్రకాశం బజార్. 8712648715, 16, 17.
వరంగల్
అదాలత్ సర్కిల్, హనుమకొండ. 8712648718, 19, 20.
కరీంనగర్
వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

హైదరాబాద్
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188
బి.యన్.రెడ్డి నగర్, సాగర్ రోడ్. 8712648707, 708, 709
ప్యారడైస్ కాలని, షాద్‌నగర్. 8712648701, 02, 03.
మహబూబ్‌నగర్, మెట్టుగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, 8712635851, 52, 53
నిజామాబాద్, వినాయక్ నగర్. 8712648766, 67, 68.
మిర్యాలగూడ, ఆర్‌బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర - 8712635848


'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 294

బుధవారం 14-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సిరీస్ సొంతం చేసుకోవాలని..
నేడు రాజ్‌కోట్ వేదికగా భారత్, న్యూజిలాండ్ రెండో వన్డే - 9లో

వెండి, పసిడి జోరు
రూ.2.71 లక్షలకు చేరిన కేజీ వెండి ధర.. 10గ్రా. పసిడి రూ.1.45 లక్షలకు - 11లో

భూతల దాడులకూ సిద్ధమయ్యాం
పాక్ దుస్సాహసానికి పాల్పడితే భూతల దాడులూ చేయాలనుకున్నామని సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర చెప్పారు.
వివరాలు 6లో ▸

ఇక గ్రీన్‌లాండ్ విలీనమే!
డెన్మార్క్‌లో భాగంగా కొనసాగుతున్న గ్రీన్‌లాండ్‌ను విలీనం చేసుకునేందుకు అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు ప్రవేశపెట్టారు.
వివరాలు 6లో ▸

రావణకాష్టంగా ఇరాన్
ఇరాన్‌లో ఉద్యమకారులను ఖమేనీ సర్కార్ అణచివేస్తుండటంతో ఇప్పటివరకు 2,003 మంది ప్రాణాలు కోల్పోయారు.
వివరాలు 6లో ▸

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నబీన్
ఇటీవలే బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నితిన్ నబీన్ నూతన అధ్యక్ష పదవి కోసం 19న నామినేషన్ వేయనున్నారు.
వివరాలు 6లో ▸

బడి..అలజడి!
ఎన్‌రోల్‌మెంట్‌లో దిగజారిపోయిన బడులు
చంద్రబాబు పాలనలో 17,99,876 మంది విద్యార్థులు చదువులకు దూరం

వైఎస్ జగన్ ప్రభుత్వంలో చివరి ఏడాది మొత్తం 87,41,885 మంది విద్యార్థులు

చంద్రబాబు హయాంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 69,42,009కు పడిపోయిన వైనం

2023-24లో ప్రభుత్వ పాఠశాలల్లో 41,75,600 మంది విద్యార్థులు

బాబు పాలన 2025-26లో అదే ప్రభుత్వ పాఠశాలల్లో 33,79,835కు తగ్గిన విద్యార్థులు

ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే 7,95,765 మంది తగ్గిపోయిన వైనం

రాష్ట్రంలో భారీగా పెరిగిన డ్రాప్ అవుట్స్.. జీఈఆర్ పతనం

3లో

యూడైస్ + నివేదిక ప్రకారం..

Table 5.1: Enrolment of students by school management and level of school education, 2023-24: All Management

India/ State /UT	Enrolment – all types of management				
	Total	Foundational	Preparatory	Middle	Secondary
(1)	(2)	(3)	(4)	(5)	(6)
India	248045828	53414443	67506065	63126015	63999305
Andaman and Nicobar Islands	72119	18579	14659	16991	21890
Andhra Pradesh	8741885	1849800	2183520	2246579	2461986
Arunachal Pradesh	323717	94302	79562	77806	72047
Assam	6922533	1716028	1981615	1737645	1487245

వైఎస్ జగన్ హయాంలో..
2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇదీ..

Management wise School-Enrolment-01-12-2025

S.No	Management	Schools (1 to 12)
1	State Govt	32,96,760
2	Aided	83,075
3	Private	35,62,174
	Total	69,42,009

చంద్రబాబు హయాంలో..
2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఇదీ..

ఉన్నత విద్య కామన్ ఎంట్రన్స్ టెస్ట్ షెడ్యూల్ విడుదల

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026-27 షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి కార్యదర్శి బి.తిరుపతిరావు మంగళవారం విడుదల చేశారు.

సెట్	పరీక్ష తేదీ
ఏపీఈసెట్ (లేట్రల్ ఎంట్రీ)	ఏప్రిల్ 23
ఏపీఐసెట్ (ఎంబీఏ-ఎంసీఏ)	ఏప్రిల్ 28
ఏపీపీజీఈసెట్ (ఎంటెక్, ఎంఫార్మసీ)	ఏప్రిల్ 29-30, మే 2
ఏపీ లాసెట్ (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం)	మే 4
ఏపీఎడ్‌సెట్ (బీఈడీ)	మే 4
ఏపీపీజీసెట్	మే 5-11
ఏపీఈఏపీసెట్ (ఇంజినీరింగ్)	మే 12-15, 18
ఏపీఈఏపీసెట్ (అగ్రి, ఫార్మా)	మే 19-20
ఏపీపీఈసెట్	మే/జూన్

పశ్చిమ గోదావరి జిల్లా జుత్తిగ గ్రామంలోని రచ్చబండ వద్ద సమస్యలపై మాట్లాడుకుంటున్న స్థానికులు

'పల్లె' మళ్లీ మొదటికొచ్చింది
సాక్షి గ్రౌండ్ రిపోర్ట్
గ్రామాల్లో సంక్రాంతి సందడి అంతంత మాత్రమే

ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్న రైతులు

మరోవైపు భగ్గుమంటున్న ఎరువులు, పురుగు మందుల ధరలు

యూరియా కోసం చెప్పులు వెళ్లే ఫర్లాంగు మేర బారులు తీరిన అన్నదాతలు

జగన్ ఇచ్చిన ఒక్క పథకమూ లేదు.. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదంటున్న అక్కచెల్లెమ్మలు.. నిరుద్యోగులూ సతమతం

పిల్లలను పెద్ద చదువులు చదివించలేక తల్లిదండ్రుల దిగాలు

ఇదంతా ఒక ఎత్తు అయితే రెండడుగులు వెనక్కెళ్లిన అభివృద్ధి

ఆర్బీకేలు లేవు.. స్కూళ్లలో నాడు-నేడు బంద్.. సచివాలయాలు వెలవెల

ఇంతలో ఎంత మార్పు అంటూ సొంతూళ్లకు పండుగ కోసం వచ్చిన వారి ఆవేదన

వైఎస్ జగన్ ప్రభుత్వమే మేలని గుర్తు చేసుకుంటూ చర్చోపచర్చలు

2లో

న్యూస్‌రీల్

గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

విశాఖలోని ఆరిలోవ ప్రాంతంలో విధుల్లో ఉన్న సచివాలయ ఉద్యోగి సుంకర ఉదయ్ కుమార్(40) గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. అధికారుల ఒత్తిడి వల్లే ఉదయ్ మరణించారని తోటి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10లో

22, 23న ఏపీఈఆర్‌సీ బహిరంగ విచారణ

విద్యుత్ చార్జీల టారిఫ్‌పై ఏపీఈఆర్‌సీ ఈనెల 22, 23 తేదీల్లో విజయవాడలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుంది. అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం లేదా డివిజన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనవచ్చు. 11లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్ 159 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో 270 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్ 186 కిలో	స్కిన్ లెస్ 307 కిలో

Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకుటూరి

..రండి బాబు రండి.. ఒక్క టికెట్ కొనండి.. సంపద పొందండి!!

ఉద్యోగులకు పండుగ ఏది?

ఒక డీఏ విడుదల చేసినట్లుగా చంద్రబాబు సర్కారు హడావుడి

పోలీసులకు ఒక సరెండర్ లీవ్ బకాయి ఇచ్చినట్లుగా ప్రచారం

- కానీ, ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగి ఖాతాలోనూ పైసా పడలేదు
- సీఎం చంద్రబాబు వంచనపై ఉద్యోగ వర్గాల్లో తీవ్ర ఆగ్రహం.. సంక్రాంతికి తీపి కబురంటూ దానికీ ఎగనామం
- 4 డీఏలు పెండింగ్... ఒకదాన్ని 3 విడతల్లో ఇస్తామని 3 నెలల క్రితం చంద్రబాబు ప్రకటన.. అందులో ఒకటి ఇప్పుడు పండుగ కానుకట? అదీ పడలేదని ఉద్యోగుల గగ్గోలు
- పోలీసులకు బకాయి ఉన్న 2 సరెండర్ లీవుల్లో ఒకటి ఇచ్చామని గొప్పలు
- తమ ఖాతాల్లో జమ కాలేదంటున్న పోలీసులు.. ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటికీ బాబు తూట్లు
- ఐఆర్, పీఆర్సీ వాగ్దానాలన్నీ బుట్టదాఖలు.. ఐదేళ్లలో 11 డీఏలు ఇచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం
- చంద్రబాబు హయాంలో డీఏల కోసం పడిగాపులు.. మొత్తం బకాయిలు సుమారు రూ.35 వేల కోట్లు
- వాటిపై ఆశలు వదిలేసుకోవాల్సిందేనా?

11లో

బాబు సంక్రాంతి బాదుడు!

పండుగ పూటా ప్రజలపై చంద్రబాబు సర్కార్ పన్నుల భారం

వాహనాల కొనుగోలుపై 10 శాతం రోడ్ సెస్ మోత

వాహనదారులపై ఏటా రూ.1,500 కోట్ల భారం

కేంద్రం జీఎస్టీ రేటు తగ్గించినా.. జనం నడ్డి విరుస్తున్న బాబు

మరోవైపు టీడీపీ మద్యం సిండికేట్‌పై వరాల జల్లు

బార్లపై 15 శాతం ఏఆర్ఈటీ రద్దు

ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ.350 కోట్ల గండి

అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచనన్న చంద్రబాబు

అధికారంలోకి రాగానే రూ. 20,135 కోట్ల మేర బాదుడు

10లో

రాయలసీమ వ్యతిరేకి చంద్రబాబు

సీమ ఎత్తిపోతల పనులు వెంటనే చేపట్టాలి

ప్రభుత్వానికి అఖిలపక్ష రైతుసంఘాల నాయకులు డిమాండ్

త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడి

3లో

ప్రతి కుక్కకాటుకు..

ప్రతి మరణానికి భారీ జరిమానా

రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం తీవ్ర హెచ్చరిక

నిబంధనల అమల్లో యంత్రాంగాలది తీవ్ర వైఫల్యం

వీధి కుక్కకాట్లకు డాగ్ ఫీడర్లకూ బాధ్యతుందన్న సుప్రీంకోర్టు

6లో

ఇరాన్‌పై టారిఫ్ కొరడా

- ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపైనా 25% పన్ను
- అగ్రరాజ్యం మరో సంచలన నిర్ణయం
- భారత్‌కు ఇబ్బందే..
- ఇప్పటికే 50% సుంకాలతో సతమతమవుతున్న భారత్

6లో

‘పల్లె’ మళ్లీ మొదటికొచ్చింది!

గ్రామాల్లో సంక్రాంతి సందడి అంతంత మాత్రమే | ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్న రైతులు | మరోవైపు భగ్గుమంటున్న ఎరువులు, పురుగు మందుల ధరలు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ కళ తప్పింది.. ప్రజల చేతిలో డబ్బులు లేక మునుపటి సందడి కానరావడం లేదు.. ప్రకృతి వైపరీత్యాలు, వరుస తుపానులతో పంటలు దెబ్బతిన్నా కూడా ఈ ప్రభుత్వం ఆదుకోలేదు.. అరకొరగా చేతికందిన పంటలకు గిట్టుబాటు ధర లేదు.. ఏ పంట అయినా సరే ‘కొందామంటే కొరివి.. అమ్ముదామంటే అడవి’ అన్నట్లు పరిస్థితి తయారైంది. టమాటా, ఉల్లి, ధాన్యం, మిర్చి, అరటి.. ఇలా పంటలన్నీ మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చింది.. ఎరువుల ధరలు చూస్తుంటే ఆకాశాన్ని అంటుతున్నాయి.. యూరియా సంగతి అయితే ఇక చెప్పక్కర్లేదు.. వీటన్నింటికీ తోడు గత వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలన్నింటినీ చంద్రబాబు ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేసింది.. మరోవైపు గత ఎన్నికల్లో ఇదే చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను నిలువునా ముంచింది.. ఫలితంగా వ్యాపారాలూ మందగించాయి.. నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు.. అక్కచెల్లెమ్మల చేతిలో డబ్బులాడట్లేదు.. పంట చేతికొచ్చి లాభాలార్జించి.. కొనుగోళ్లు, అమ్మకాలు బాగా జరిగితే ఇటు రైతాంగం, అటు వ్యాపార వర్గాల్లో సంతోషం వెల్లివిరిసేది.. తద్వారా ఇతర వృత్తుల వారికీ మెరుగైన ఉపాధి లభించేది.. ఇలా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉండటంతో పల్లెల్లో సంక్రాంతి మొక్కుబడిగా మారింది.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబరాలు సాగుతున్న తీరుపై ‘సాక్షి’ బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించినప్పుడు ఈ విషయాలు కళ్లకు కట్టాయి. ఎక్కడెక్కడో స్థిరపడిన వారు పండుగ కోసం సొంతూళ్లకు వచ్చినా, రెండేళ్ల క్రితం ఊళ్లలో ఉన్న పరిస్థితికి – ప్రస్తుతానికి మధ్య వచ్చిన మార్పును గమనించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ‘విప్లవాత్మక నిర్ణయాలతో వైఎస్ జగన్ ప్రభుత్వం ఊళ్ల రూపురేఖలు సమూలంగా మార్చి వేసింది.. రెండేళ్ల క్రితం వరకు ఊళ్లలో అందమైన పాఠశాల, ఆర్బీకే, పీహెచ్‌సీ, గ్రామ సచివాలయం, ఇతరత్రా పలు ప్రభుత్వ బిల్డింగ్‌లన్నీ కళకళలాడుతూ కనిపించాయి.. ఇప్పుడవన్నీ వెలవెలబోతూ కనిపిస్తున్నాయి.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీకి ఇవ్వడం ఏమిటి? రాయలసీమ ఎత్తిపోతలను ఆపేయడం ఏమిటి? అన్నీ బేరీజు వేసుకుంటే మునుపటి ప్రభుత్వ పాలనే నయం. గ్రామాలన్నింటిలో అభివృద్ధి వెనక్కు వెళ్లిపోయింది’ అని ఊరూరా జనం చర్చించుకోవడం కనిపించింది.

– సాక్షి నెట్‌వర్క్

కృష్ణా జిల్లా వేకనూరు గ్రామంలో స్కూల్ వద్ద మాట్లాడుకుంటున్న గ్రామస్తులు

వెల్లటూరులో గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం-2 భవనం

వెల్లటూరులో గత ప్రభుత్వంలో అదనపు గదులను నిర్మించిన పీఏసీఎస్ భవనం

వెల్లటూరులో గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద ఆధునికీకరించిన పాఠశాల

వెల్లటూరులో గత ప్రభుత్వంలో నిర్మించిన కేడీసీసీ బ్రాంచి భవనం

కళకళలాడిన భవనాలన్నీ వెలవెల

ఊరు: ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరు

శివారు గ్రామమైన భీమవరప్పాడుతో కలిపి 1,438 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. జనాభా 5,509. వీరిలో బయట ప్రాంతాలలో ఉద్యోగాలు చేసే వారు 1,200 మందికిపైనే. గత ప్రభుత్వ హయాంలో సచివాలయాలు 2, వెల్నెస్ సెంటర్లు 2, రైతు భరోసా కేంద్రాలు 2, ఆయుర్వేద ఆస్పత్రి 1, పాఠశాలలు 3, అంగన్‌వాడీ కేంద్రాలు 5 ఏర్పాటయ్యాయి. 27 మంది గ్రామ వలంటీర్లు, 14 మంది సచివాలయ ఉద్యోగులు సేవలందించేవారు. గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం భవనం, గోడౌను, కేడీసీసీ బ్రాంచి భవనం, సహకార సొసైటీ అదనపు గదుల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం భవనం, నాడు నేడు కింద పాఠశాలల ఆధునికీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను గత ప్రభుత్వంలోనే పూర్తి చేశారు. గత ప్రభుత్వంలో డీబీటీ రూపంలో రూ.13.64 కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.52.47కోట్లు ప్రజలకు అందాయి. 5,142 ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. 1,816 మంది వైద్య సేవలు పొందారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ భవనాల్లో సగానికి సగం మూతపడ్డాయి. ఇంకో మాటలో చెప్పాలంటే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. ఈ పరిస్థితిలో పండుగ కోసం గ్రామానికి వచ్చిన వారిలా మాట్లాడుకున్నారు.

అశోక్‌కుమార్ (మార్కెటింగ్ ఉద్యోగి, హైదరాబాద్): వెంకటేశ్వరరావు బాబాయ్ బాగున్నారా.. ఆరోగ్యం ఎలా ఉంది?

వెంకటేశ్వరావు (గ్రామస్తుడు, రైతు): ఏముంది నాన్నా.. వయస్సు మీద పడుతుందిగా.. ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.. సర్లే నువ్వెప్పుడు వచ్చావ్.. కుటుంబం అంతా బాగున్నారా..

అశోక్‌కుమార్: నిన్ననే వచ్చాం బాబాయ్.. అందరం బాగానే ఉన్నాం.. కానీ ఏంది బాబాయ్ మన ఊళ్లో సంక్రాంతి సందడి అంతగా కనిపించడం లేదు.. రెండు మూడేళ్ల క్రితం చూసిన ఊపు కనిపించడంలేదు..

వెంకటేశ్వరరావు: ఏముంటది నాన్నా.. పోయిన ఏడు బుడమేరు వరదలతో పంటలన్నీ దెబ్బ తిన్నాయ్.. ఈ ఏడు చూస్తే వర్షాల వల్ల పత్తి పంట పోయింది.. మామిడి పోయింది.. వరి పంట అంతంతమాత్రమే.. జగన్ ప్రభుత్వంలో ఇచ్చే పథకాలన్నీ ఎత్తేశారు.. జనం దగ్గర డబ్బులు ఎక్కడున్నాయ్ నాన్నా.. జనం దగ్గర డబ్బులు లేకపోతే పండగ ఊపు ఎక్కడ నుంచి వచ్చుద్ది? (అంతలో జగదీష్ అనే యువకుడు అక్కడికొచ్చి కల్పించుకున్నాడు)

జగదీష్: పండగలా ఉందా అసలు.. గత ప్రభుత్వంలో ప్రతి నెలా ఏదో ఒక రూపంలో అకౌంట్లలో డబ్బులు పడేవి. వాటితో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని డబ్బులు రెట్టింపు చేసుకునేవాళ్లు.. ఇప్పుడు ఏం ఉంది.. డబ్బులు లేవు.. ఇస్తానన్న పథకాలూ లేవు.

అశోక్‌కుమార్: అదేందన్నా సూపర్‌సిక్స్ సూపర్ హిట్ అని తెగ ప్రచారం చేస్తున్నారుగా.. చంద్రబాబు పాలన సూపర్ అంటూ నా సహచరులు కొంత మంది తెగ చెబుతున్నారు..

జగదీష్: సరే చంద్రబాబు పాలన ఎలా ఉందో ఇప్పుడే చూద్దాం.. (అక్కడే ఉన్న రాజేష్‌ను ఉద్దేశించి..) రాజేష్.. నువ్వు చదువుకొని ఉద్యోగం చేయడం లేదుగా.. మరి నీకు నిరుద్యోగ భృతి వస్తుందా?

వెల్లటూరులో రచ్చబండలో మాట్లాడుతున్న గ్రామస్తులు

రాజేష్: లేదు అన్నా.. నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏడాదిన్నర అయ్యింది. నాకే కాదు. ఏ ఒక్కరికీ ఇచ్చింది లేదు. నాకు నిరుద్యోగ భృతి కింద రూ.54 వేలు రావాలి.

వెంకటేశ్వరరావు: నిరుద్యోగ భృతినా వాళ్ల బొందనా.. ఊళ్లో కట్టాల్సిన బిల్డింగ్‌లను ఏడాదిన్నరగా కట్టలేకపోయారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటరు భవనం అలానే వదిలేశారు. ఆ భవనాలు మందు తాగేవాళ్లకి మంచిగా ఉపయోగపడుతున్నాయి. ఇదేనా అభివృద్ధి అంటే.. వాన వస్తే మన రోడ్డంతా చెరువులా మారుతుంది.. ఏం అభివృద్ధి వాళ్లు చేసేది? అంతా కల్లబొల్లి మాటలే.. (వీళ్ల మాటలను సిద్దార్థ అనే బీటెక్ విద్యార్థి విని కల్పించుకున్నాడు)

సిద్దార్థ: ఏంటో మీరు అభివృద్ధి అంటున్నారు.. పథకాలు అంటున్నారు.. అసలు ఈ ప్రయివేటు పరం గురించి చెప్పరేంది బాబాయ్.. ప్రతి దాన్నీ ప్రయివేటు పరం అంటోంది ఈ ప్రభుత్వం. మెడికల్ కాలేజీలు కట్టడానికి డబ్బులు లేవంటూ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీని వల్ల ఎంత నష్టమో మీకు తెలుసా? డబ్బులు లేవంటూనే ఆవకాయ అమరావతి, యోగాంధ్ర పేరుతో రూ.కోట్లు అడ్డగోలుగా ఖర్చు పెడుతున్నారు. ఇది ఎంత దుర్మార్గం బాబాయ్? (అప్పుడే అక్కడికొచ్చిన గ్రామస్తుడు అభిద్నగో కల్పించుకున్నాడు)

అభిద్నగో: ఒక్క ఆవకాయ అమరావతి ఏంటి.. టూర్‌లు.. ప్రత్యేక విమానాలు.. ఈవెంట్లు.. వీళ్లని చూస్తుంటే ప్రజల సొమ్ముని పప్పూ బెల్లాల్లా పంచుకొని కాజేస్తున్నారు తప్ప ప్రజల కోసం ఏమీ చేయడం లేదని ఇట్టే తెలుస్తోందిగా..

జగదీష్: ఈ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు గాల్లో కలిసిపోయాయి.. జగన్ ఇచ్చిన పథకాలన్నీ రద్దయ్యాయి. ప్రభుత్వ స్కూళ్లు, పాఠశాలలు నిర్వీర్యం చేశారు. పేద వాళ్ల పొట్ట కొడుతున్నారు.. ఈ ప్రభుత్వం వల్ల ఎంతగా నష్టపోయారో మనకంటే మహిళలు ఇంకా బాగా చెబుతారు.

వెంకటేశ్వరరావు: అసలు మన చెరువుకి నీరు అందించే ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నరగా వదిలేశారు.. ఈ ఏడు నారుమళ్లు ఎండిపోయి, నానా తిప్పలు పడ్డాం.. పేదలన్నా, రైతులన్నా ఈ ప్రభుత్వానికి పట్టదబ్బాయ్..

అప్పుడే అక్కడికొచ్చిన శ్రీరాములు, హనమయ్య, రమేష్ కల్పించుకుంటూ: ఏం ప్రభుత్వమో నాయనా.. ఇది వరకు ఇంటికి వచ్చి ఏం కావాలన్నా ఇచ్చే వాళ్లు.. రేషన్ ఇంటి ముందుకే వచ్చి ఇచ్చే వాళ్లు.. ఇప్పుడు రేషన్ షాపుకు పోయి క్యూలో నిలబడాలి.. ఇప్పుడు ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఏదైనా జగన్ ప్రభుత్వంలో పేదోళ్లు నిశ్చింతగా బతికారయ్యా.

వెంకటేశ్వరరావు: ఆరే మనం ఎన్ని మాట్లాడుకున్నా ఇంకో మూడేళ్లు ఈ నరకం అనుభవించాల్సిందే.. వీళ్లు చెప్పే అభివృద్ధి కాగితాలపై మాత్రమే కనిపిస్తుంది. ఊళ్లలోకి వస్తే చూస్తే అసలు రంగు బయట పడుతుంది.

అశోక్‌కుమార్: అవును బాబాయ్.. నేనే విన్నది ఒక్కటి.. ఇక్కడ చూస్తున్నది, వింటున్నది మరొకటి.

అంతా ఉత్తుత్తి ప్రచారమే అన్నమాట!

ఊరు: కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలం వేకనూరు

హైదరాబాద్ నుంచి వచ్చిన యశ్వంత్: అన్నా.. లక్ష్మి పిల్లలు బాగా చదువుకుంటున్నారని తెలిసింది. ఎక్కడ చదువుతున్నారు.. ఇప్పుడు ఎలా ఉంది వారి పరిస్థితి?

బాబూరావు: ఏమి చెప్పమంటావు తమ్ముడూ. పేదోళ్ళయినా పిల్లలను బాగా చదివించాలనుకున్నారు. ఇద్దరు పిల్లలూ ఇంజనీరింగ్ చదువుతున్నారు. పెద్దోడికి మూడేళ్ళ క్రితం ఫీజులన్నీ ప్రభుత్వమే చెల్లించింది. చిన్నబ్బాయ్ రెండో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్నాడు. రెండేళ్ళ నుంచి వారికి ప్రభుత్వం ఫీజుల డబ్బులు ఇవ్వడం లేదంట. కాలేజీ వాళ్ళు బాగా ఒత్తిడి తెస్తే ఇంట్లో ఉన్న బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టి ఫీజులు కట్టింది. వాళ్ళ చదువులు పూర్తయితేగానీ లక్ష్మి కష్టాలు తీరవు.

యశ్వంత్: కోటేసు మావయ్యా.. రాందాసు పిల్లలు ఏమి చేస్తున్నారు.. పెద్దోడు బాగానే చదివేవాడని విన్నాను.

కోటేసు: రాందాసు పిల్లలు డిగ్రీలు చదివారు అల్లుడూ.. పెద్దోడుకి కాలేజి ఫస్ట్ వస్తే సన్మానాలు చేశారు. ఉద్యోగం లేక ఏడాడిన్నర నుంచి ఊరిలోనే ఉంటున్నాడు. వ్యవసాయ సీజన్‌లో పొలం పనులకు వెళుతున్నాడు. ఈ ప్రభుత్వం 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పింది. ఏదీ లేదు. చదువుకున్నోళ్ళకు నెలకు మూడు వేలు ఇస్తామని చెప్పారు. ఏదీ ఇవ్వడం లేదు. చేసేది లేక వయస్సు మీదపడినా కుటుంబాన్ని లాక్కురావడానికి రాందాసు ఇంకా కష్టపడి పనులకు వెళుతున్నాడు.

యశ్వంత్: రాంబాబు బాబాయ్ మూడేళ్ళ క్రితం ఊరొచ్చినపుడు వలంటీర్ రవి మేము తీసుకున్న పొలం తాలూకా ఏదో పనుంటే దగ్గరుండి చేయించాడు. ఇప్పుడు వలంటీర్ పోస్టులు తీసేశారుగా ఏం చేస్తున్నాడు?

రాంబాబు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెలకు పది వేలు ఇస్తామని హామీ ఇస్తే అందరూ చాలా సంబర పడ్డారు. తీరా అధికారంలోకి వచ్చాక వారందరినీ తీసేయడంతో ఎవరికి తోచిన పనులు వారు చేసుకుంటున్నారు. రవికి పెళ్ళై ఇద్దరు పిల్లలున్నారు. ఏమి చేస్తాడు.. ఊరిలో పనులు లేకపోవడంతో విజయవాడ వెళ్ళి ఏదో షాపులో గుమస్తాగా పనిచేస్తూ భార్యా పిల్లల్ని పోషించుకుంటున్నాడు.

యశ్వంత్: తమ్ముడూ విజయ్.. ఆ వెళ్లే మనిషి వెంకటేశ్వరమ్మలా ఉంది. అలా నడుస్తుందేంటి?

విజయ్: వాళ్ళాయన ఐదు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. రెండు నెలల క్రితం ఆమె పడిపోతే కాలు విరిగింది. ఆపరేషన్ చేశారు. ఒక్కగానొక్క కూతురుకి పెళ్ళి చేసి అత్తింటికి పంపింది. పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకుంది. దాని కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తోంది.

యశ్వంత్: ఈ ప్రభుత్వం బాగా చేస్తోందని సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చూసి నిజమేననుకున్నా. ఇక్కడ పరిస్థితి వేరుగా ఉందే.. అంతా ఉత్తుత్తి ప్రచారమే అన్నమాట..

రంగారావు: రెట్టింపు సంక్షేమ పథకాలు ఇస్తామంటే నమ్మి ఓట్లేశాం. చేసిందేం లేదు. పైగా గతంలో జగన్ ఇచ్చిన పథకాలు తీసేశారు. ఎన్ని చెప్పుకున్నా ప్రయోజనం ఏముంది? ఈ ప్రభుత్వంలో ఎవరూ సంతోషంగా లేరన్నది మాత్రం నిజం. చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా ఇంతే.

ఏం పండగో ఏమో.. సెయ్యాడితేగా!

ఊరు: విజయనగరం జిల్లా డెంకాడ మండలం గుణుపూరుపేట

రమణ: ఏరా శ్రీనూ.. పండగ సందడే లేకుండా పోయింది. చేతిలో డబ్బుల్లేవు. చేద్దామంటే పనుల్లేవు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక నిర్మాణ పనులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఇప్పుడు పండగ మొత్తం తెలుగుదేశం పార్టీ వాళ్లకు తప్ప ప్రజలకు లేకుండా పోయింది.

శ్రీను: నిజమే బావా.. ఆరు నెలలుగా ఉపాధి హామీ డబ్బులు కూడా పడలేదు. నాకు దాదాపుగా పాతిక వేల వరకు రావాలి.. అవి వచ్చినా పండక్కి పిల్లలకు బట్టలైనా కొనేవాడిని.

సూర్యనారాయణ (రైతు): ఈ గవర్నమెంట్ వచ్చింది మొదలు పేదలు, రైతుల ఇళ్లలో కష్టాలే తప్ప నవ్వులు కనపడలేదు. రైతులకు సరిపడా యూరియా అందించలేకపోయింది. ఇదీ ఓ ప్రభుత్వమా?

లక్ష్మి (డ్వాక్రా సంఘం నాయకురాలు): ఏం చిన్నాయనా.. అందరూ ఏదో మాట్లాడుకుంటున్నారు.. మేం మాత్రం కష్టాల్లో ఉన్నాం. గతంలో వైఎస్ జగన్ ఉన్నపుడు నిత్యం మాకు అండగా ఉండేవారు. పిల్లల చదువులకు అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చేది. చిన్నాచితకా వ్యాపారాలకు కూడా ఆసరా పథకం ఉండేది. ప్రజల వద్ద నిత్యం డబ్బు కదిలేది. మా సొంత అవసరాలు తీరేవి. పిల్లలకు కొత్త బట్టలు కొనేవాళ్లం. ఇప్పుడు ఆ రోజుల్లేవు.. పది రూపాయలు కూడా మా ఆయనను అడగాల్సి వస్తోంది.

అప్పన్న: జగన్ ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ఎప్పుడూ అగలేదురా.. కానీ ఈ సర్కారు వచ్చాక ఆరోగ్యశ్రీ ప్రాణం తీసేస్తోంది. మొన్నామధ్య నాకు కాలు విరిగి ఆస్పత్రికి వెళ్తే ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదని చేర్చుకోలేదు.. అప్పుచేసి వైద్యం చేయించుకున్నాను.. ఇప్పుడు ఆ అప్పుకు వడ్డీ కడుతున్నాను. కాలు ఇంకా సరిగా నడవడానికి కూడా రావట్లేదు. కుంటుకుంటూ నడవాల్సి వస్తోంది.

బతకడమే కట్టమైతే పండగయాడబ్బా..

ఊరు: శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లి

లక్ష్మన్న: ఏందప్పా రామన్న.. పొలం పోలేదా?

రామన్న: ముందు ప్రభుత్వంలో పంచాయతీ కాడ ఉన్న ఆర్బీకేలోకి వెళ్లి యూరియా తీసుకుని పంటకు వేసేవాడిని. ఇప్పుడు చూస్తే యూరియా బంగారమైందప్పా.. ధర్మవరానికి వెళ్లి ప్రైవేటోళ్ల దగ్గర దొడ్డిదారిన రెండింతలు ధర ఇచ్చి కొనే పరిస్థితి ఏర్పడింది. రైతులకు కరువు వచ్చినా, ఆపదొచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడమే లేదప్పా.. పట్నం నుంచి వచ్చిన నా కొడుకు, కోడలు ఈ పరిస్థితి చూసి ఎందుకు నీకు వ్యవసాయం.. అంటున్నారు. వాళ్లతోపాటు రమ్మంటున్నారు. ఏం చేయాలో తెలియడం లేదప్పా. ఆళ్లు చెప్పినట్లు పట్నంపోతే అక్కడ నాకు ఏమీ తోచదు. ఈన్నే ఉందామంటే బతికే దారి లేకుండా పోయింది.

లక్ష్మన్న: ఏం సాంబయ్యా బియ్యం తెచ్చుకున్నావా..

సాంబయ్య: ఔనప్పా.. పట్నం నుంచి వచ్చిన నా మనుమడిని తీసుకుని పొరుగూరికి వెళ్లి మూడు గంటలు లైన్లో నిల్చుని తెచ్చుకున్నా. ముందు ప్రభుత్వంలో అయితే ఇంటికాడికే రేషన్ బండి వచ్చేది. ఇప్పుడంతా యాతనేకదప్పా. మన గురించి ఆలోచించే వారు ఎవరున్నారు? ముందు రోజులే ఎంతో మేలప్పా.

లక్ష్మన్న: ఏం లింగన్నా.. ఆరోగ్యం బాగోలేదంటివి ఆసుపత్రికి పోయినావా..

శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లిలో రచ్చకట్ట వద్ద చర్చించుకుంటున్న గ్రామస్తులు

లింగన్న: ఏం చెప్పాలిలేప్పా.. ముందు ప్రభుత్వంలో అయితే పంచాయతీ వద్దకు వెళితే ఇలేజ్ క్లినిక్‌లో డాక్టరోళ్లు అందుబాటులో ఉండేవారు. ఇప్పుడు వెళితే పట్టించుకునే వారే లేరప్పా. అందుకే కొడుకుని పిలుచుకుని ధర్మోరం వెళ్తన్నానప్పా. అయినా ఇదంతా ప్రభుత్వం చాతకాని తనమప్పా.. కాదు కాదు చాతకాని ప్రభుత్వానికి ఓట్లేసిన మనప్రజలదప్పా తప్పు. ఇంతకు ముందు మనూరికి పతీ నెలా 10వ తేదీ లోపు 104 అంబులెన్స్ వ్యాన్ వచ్చేది. ఇక్కడే పరీక్షలు చేసి.. బీపీ, షుగర్‌తో పాటు ఏ ఇబ్బంది ఉన్నా మందులు ఇచ్చేవారు. ఇపుడా ఊసేదీ? ఉన్న పట్టా పాసు పుస్తకాన్ని రద్దు చేశారు. ఇప్పుడు కొత్తగా ఇచ్చేదానికి డబ్బులు కట్టాలట. అందులోనూ అన్నీ తప్పులే.

సుబ్బరాయుడు: అవును.. లింగన్న చెప్పింది నిజమే.. ఈ ప్రభుత్వం దేని గురించీ పట్టించుకోవడం లేదు. ఈ ప్రభుత్వం పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నా. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు. కనీసం కొనుగోలు చేసే నాధుడే లేడు. విడ్డూరమేంటంటే.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబుతో మాట్లాడి నేనే ఆపించానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబితే ఈ ప్రభుత్వ ఉలుకూ పలుకూ లేదు. పైగా ఆ పథకాన్ని మొదలెట్టిన జగన్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రేవంత్ రెడ్డి చెప్పిందాంట్లో నిజముందా.. లేదా చెప్పమంటుంటే ఆ పథకమే అక్కర్లేదంటోంది చంద్రబాబు ప్రభుత్వం. సొంత రాష్ట్రానికి నష్టం చేసే ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. మన రాత బోగోలేదు కాబట్టే ఇన్ని కష్టాలని అనుకోవాల్సి వస్తోంది. మరో మూడేళ్లు తప్పవీ తిప్పలు. పదండి ఇళ్లకు.. పొద్దు పోయింది.. ఇళ్ల కాడ తిడతారు.

సిన్న పిల్లలు కూడ సెడిపోతన్నారా..

ఊరు: విశాఖ జిల్లా తాటితూరు

విశాఖ జిల్లా భీమిలి మండలం తాటితూరు గ్రామంలో ‘రచ్చబండ’లో గ్రామస్తుల మాటామంతి

ఆర్ఎంపీ వైద్యుడు వెంకటేష్: అప్పల్రాజూ.. ఏం పండక్కు కొత్త బట్టలు కొన్నావా.. లేదా?

అప్పల్రాజు: రా డాక్టరూ.. కూర్చో.. ముందు వెయ్యి కళ్లతో సూసి.. వెనకున్న గోతిలో పడ్డట్టుంది మా యవ్వారం. మొన్నటి దాకా జగనన్న హయాంలో రైతు భరోసా పైసలు సరిగ్గా పండక్కి ముందే పడేవి. అమ్మ ఒడి.. ఆసరా.. ఇలా ఇంటి ఖర్చులకు ఎలాటి లోటుండేది కాదు. ఇప్పుడు బట్టలు కొనడానికి జేబులో పైసా ఉంటే కదా.

ఆనంద్: అవునన్నా.. ఈ ప్రభుత్వం రైతుల్ని పట్టించుకోవడమే మానేసింది. ఆర్బీకేలు ఉంటే రాజులా ఉండేవాళ్ళం. విత్తనం కావాలన్నా, ఎరువు కావాలన్నా అక్కడికెళ్లేవాళ్లం. పండించిన ధాన్యాన్ని మిల్లుల దగ్గరకు పట్టుకెళ్లే తిప్పలు లేకుండా ఊర్లోనే కొనేవారు. ఇప్పుడు మళ్ళీ దళారీలు తయారయ్యారు. గిట్టుబాటు ధర దేవుడెరుగు.. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. మద్దతు ధరేమో రూ.2,369 అంటారు. అక్కడికెళ్తేమో రూ.1,650 ఇత్తన్నారు. ఇంకేటి మిగుల్తాది?

బోని లలిత్ ఆదిత్య: అన్నా.. మీ మాటలేమో గానీ మందు (లిక్కర్) మాత్రం బాగా దొరుకుతోంది.

అందరూ ఒక్కసారిగా: మందు ఊసెత్తకు ఆదీ.. 24 గంటలూ ఎక్కడ సూసినా మందే కనిపిస్తోంది. కుటుంబాలు నాశనమైపోతుండాయి. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియడం లేదు. ఆ మందులోనూ సగం నకిలీ అని తేలింది. ఆ మందు తాగితే త్వరగా చస్తారా.. చంద్రబాబు ప్రభుత్వం ఆస్పత్రులకు మందులు ఇవ్వడం లేదుగానీ.. ఊరూరా మాత్రం మందు విందు పథకం మొదలెట్టేసింది. సిన్న పిల్లలు కూడ సెడిపోతన్నారా. సూస్తే బాధేస్తాంది.

అప్పల్రాజు: ఇంకా మూడేళ్ల పాటు పండగ ఇంతేలే.. మా షావుకారి దగ్గరకెళ్లి రూ.రెండు వేలు అప్పు తీసుకోవాలి.

తెలంగాణలో ఎన్ని మెడికల్ కాలేజీలున్నాయో తెలుసా?



నేను యూఎస్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్ డిగ్రీ చేశాను. ఇక్కడ కూటమి ప్రభుత్వ పోకడ చూస్తుంటే బాధేస్తోంది. రాష్ట్రంలో పేదవాడు మెడిసిన్ చదివే పరిస్థితి కన్పించడం లేదు. మెడికల్ కాలేజీలు కట్టడానికి డబ్బులేవని ఈ ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం. అన్ని రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతూ కష్టపడుతున్నాయి. పక్కనే ఉన్న తెలంగాణలో ఎన్ని మెడికల్ కాలేజీలు ఉన్నాయో ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తెలుసా? గత ప్రభుత్వం మంజూరు చేయించి, మొదలు పెట్టిన మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి డబ్బులు లేవు గానీ, ప్రచార ఆర్భాటానికి మాత్రం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. ఇదెక్కడి రాజకీయం? ఉద్యోగాలివ్వని కంపెనీలకు రూపాయికి, అర్ధ రూపాయికి భూములు కేటాయిస్తున్నారు. ముందు చదువుకునే పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వండి.

– కాసం నాగార్జున, పావులూరు, బాపట్ల జిల్లా

ప్రచారం మాత్రం ఆహా.. ఓహో..



రాష్ట్రంలో అభివృద్ధిపై ఆహా.. ఓహో.. అంటూ ఆర్భాటం చేస్తున్నారు గానీ.. ఇక్కడ గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గోతుల్లో గంపెడు మట్టి వేయలేదు. హైదరాబాదు నుంచి జాతీయ రహదారిలో వచ్చి, గ్రామీణ రహదారిలోకి రాగానే గోతులతో ఇబ్బందులు పడ్డాం. అంతటా గోతులమయమే. జుత్తిగ – సిద్ధాంతం రహదారిలో ప్రయాణం భయంభయంగా ఉంది. రెండేళ్లలో గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ భవన నిర్మాణాలూ లేవు. రెండేళ్ల క్రితం వరకు జరిగిన మార్పు అలానే ఉండిపోయింది.

– కర్రి ఉమామహేశ్వర్, జుత్తిగ, పశ్చిమ గోదావరి జిల్లా (హైదరాబాద్ నుంచి వచ్చారు)

చదివించలేక పోతున్నాం



గతంలో మాకు జగనన్న చేదోడు వచ్చేది. ఆ ఆర్థిక సాయంతో టైలరింగ్ షాపు నడిపేవాళ్లం. ఇప్పుడు ఆ సాయం లేదు. అందుకే ఇప్పుడు తెలంగాణాలోని సిర్పూరు కాగజ్ నగర్‌లో బెడ్డింగ్ టైలర్‌గా పనిచేస్తున్నాను. చాలా ఒత్తిడిగా ఉంటుంది. నాతో పాటు నాభార్య కూడా కష్టపడుతుంది. గతంలో వైఎస్సార్ ఆసరా, చేయూతా వచ్చేవి. అవి ఇప్పుడు లేవు. పిల్లల్ని ఇంటి వద్ద ఉంచి చదివిస్తున్నాం. ఫీజులు కట్టలేక అవస్థలు పడుతున్నాం.

– సవిరిగాన శ్రీహరి, వన్నలి గ్రామం, రేగిడి మండలం, విజయనగరం జిల్లా

ఏ పనులూ కావడం లేదు



నేను తిరుపతిలో పని చేస్తుంటాను. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగకు మా ఊరికి వస్తాను. గ్రామంలో ఎక్కువ మంది తల్లిదండ్రులను ఇక్కడే ఉంచి ఇతర ప్రాంతాలకు పనికి వెళ్తారు. దీంతో వృద్ధులైన వారు రేషన్ షాపునకు వెళ్లి బియ్యం మూట తెచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నారు. పింఛన్ కోసం కూడా ఎక్కడికి రమ్మంటే అక్కడికి వెళ్లాలి. ఏవైనా పనుల కోసం మా గ్రామ సచివాలయానికి వెళ్లడానికి అడ్డదారిన నడిచి వెళితే సుమారు 3 కిలో మీటర్లు ఉంటుంది. మోటారు సైకిల్ వేసుకుని రోడ్డుపై వెళితే నాలుగు కిలోమీటర్లు వెళ్లాలి. ఇంత కష్టబడి తీరా గ్రామ సచివాలయానికి వెళితే సీట్లో అధికారులు ఉండడం లేదు. ఫోన్ చేస్తే సర్వేలో ఉన్నామంటున్నారు. దీంతో చచ్చీచెడి మళ్లీ ఉసూరుమంటూ ఇంటికి తిరిగి రావాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో ఈ కష్టాలే ఉండేవి కావని గ్రామస్తులు చెబుతున్నారు.

– దోలా హనుమంతరావు, బేల్దారి మేస్త్రి, చిన్న కనుమళ్ల గ్రామం, కనుమళ్ల పంచాయతీ, ప్రకాశం జిల్లా

ఓ కుక్కను కొట్టాలంటే పిచ్చిదని దానికి ముద్ర వేయాలి. అప్పుడు ఎవరూ ఏమీ అనరన్నది ఓ నానుడి. రాష్ట్రంలో సర్కారు బడుల విషయంలోనూ చంద్రబాబు ప్రభుత్వం సరిగ్గా ఆ సూత్రాన్నే వర్తింప చేస్తోంది. విద్యా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న గత ప్రభుత్వ సంస్కరణలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ.. నిర్వీర్యం చేస్తూ.. ప్రభుత్వ స్కూళ్లంటే అయిష్టం ఏర్పడేలా చేస్తోంది. ఫలితంగా గత రెండేళ్లలోనే ఏకంగా 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేటుకు వెళ్లేలా బాటలు పరిచింది. విద్య, వైద్యం ప్రైవేట్ చేతుల్లో ఉండాలన్నదే తమ లక్ష్యం అంటూ ఆ దిశగా వడివడిగా అడుగులు ముందుకు వేస్తోంది. సర్కారు తీరుపై విద్యా రంగ నిపుణుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది.

బడి.. అలజడి!

ఎన్‌రోల్‌మెంట్‌లో దిగజారిపోయిన బడులు

చంద్రబాబు పాలనలో 17,99,876 మంది విద్యార్థులు చదువులకు దూరం

యూడైస్ ప్లస్ నివేదికలివీ..

Table 5.2: Enrolment of students by school management and level of school education, 2023-24: Government

India/ State /UT	Enrolment – Government Schools: Total (Pre-primary to 12)	Pre-Primary	Primary (1 to 5)	Upper Primary (6-8)	Elementary (1-8)	Secondary (9-10)	Higher Secondary (11-12)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
India	127490199	3233774	62218741	34927099	97145840	16577028	10533557
Andaman and Nicobar Islands	48792	5046	14548	11962	26510	8694	8542
Andhra Pradesh	4050116	73746	1644372	1234809	2879181	866289	230900
Arunachal Pradesh	187634	8577	72542	49595	122137	32639	24281
Assam	5017578	247615	2484109	1267007	3751116	690915	327932
Bihar	17466574	1284	9249158	4735006	13984164	2122538	1358588

2023-24 విద్యా సంవత్సరంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు

Table 5.2: Enrolment of students by school management and level of school education, 2024-25: Government

India/ State /UT	Enrolment – Government: Total	Foundational	Preparatory	Middle	Secondary
(1)	(2)	(3)	(4)	(5)	(6)
India	121589911	22464476	37797786	34272156	27055493
Andaman and Nicobar Islands	47459	10681	8338	11556	16884
Andhra Pradesh	3643083	570659	908918	1171895	991611
Arunachal Pradesh	170112	35654	35304	45127	54027
Assam	4841809	1113727	1453552	1244314	1030216

2024-25లో చంద్రబాబు సర్కారు వచ్చిన ఏడాదిలోనే ప్రభుత్వ స్కూళ్లలో తగ్గిపోయిన విద్యార్థుల సంఖ్య ఇలా..

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పాఠశాలల పరిస్థితి దిగజారింది. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలతో అడ్మిషన్లు తగ్గిపోవడంతో పాటు, బడి బయటి పిల్లలను సైతం పట్టించుకోక పోవడంతో డ్రాప్ అవుట్లు భారీగా పెరిగాయి. అదే క్రమంలో ప్రైవేటు స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరగడం గమనార్హం. యూ డైస్ లెక్కల ప్రకారం గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో 87,41,885 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 69,42,009కి పడిపోయింది. ఈ లెక్కన ఏకంగా 17,99,876 మంది విద్యార్థులు మాయమయ్యారు. ప్రభుత్వ పాఠశాలలను (ఎయిడెడ్ సహా) తీసుకుంటే జగన్ ప్రభుత్వంలో 41,75,608 విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 33,79,835కు పడిపోయింది. తద్వారా ఏకంగా 7,99,765 మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. మరోవైపు డ్రాప్ అవుట్‌ల సంఖ్య బాగా పెరిగిపోయింది. 2024 వరకు ప్రైవేటు స్కూళ్లల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధికంగా విద్యార్థులుండగా, ఇప్పుడా పరిస్థితి తారుమారైంది. 2024–25, 2025–26 విద్యా సంవత్సరాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 'పేదలకు ఉచిత విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత కాదు.. ప్రభుత్వ బడుల్లో సదుపాయాలు ఉండవు.. వాటిని కల్పించే పరిస్థితి లేదు.. డబ్బున్న వారు ప్రైవేటు స్కూళ్లల్లో చదువుకోవచ్చు.. అక్కడ ఇంగ్లిష్ మీడియం ఉంటుంది.. అన్నీ బాగుంటాయి' అని గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా చెప్పిన మాటలను ఇప్పుడు అదే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆచరణలో పెట్టింది. 2024 జూన్‌లో రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రభుత్వం పేద పిల్లలకు చదువులను దూరం చేసింది. వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన విద్యా సంస్కరణలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ.. ఇప్పుడు ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ప్రైవేటుకు వెళ్లిపోయేలా చేసింది.

సర్కారు బడుల్లో తగ్గిపోయిన విద్యార్థులు

తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై నమ్మకం పోయేలా ప్రస్తుత ప్రభుత్వం విధానాలను అనుసరించింది. అందుకు గత ప్రభుత్వంలో అమలు చేసిన విద్యా సంస్కరణలను అధికారంలోకి వచ్చిన 2024 జూన్ నుంచి ఒక్కొక్కటిగా రద్దు చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో 1,000 సీబీఎస్ఈ స్కూళ్లను రద్దు చేశారు. పేద పిల్లలను ఇంగ్లిష్ భాషలో ప్రవీణులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన టోఫెల్‌ను రద్దు చేశారు. ఐబీ సిలబస్‌ను ఆరంభంలోనే నిలిపివేశారు. విద్యార్థులకు ట్యాబ్స్ ఇవ్వడాన్ని ఆపేశారు. మనబడి నాడు-నేడు పనులను ఒక్క అడుగు కూడా ముందుకు పడనీయలేదు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పూర్తిగా గాలికి వదిలేశారు. రాష్ట్రంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామన్న హామీని సైతం అధికారం చేపట్టిన తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో ఏడాది అరకొరగా ఇస్తూ.. ఇవ్వాల్సిన సొమ్ములో కోత పెట్టారు. దీంతో ప్రభుత్వ బడులపై నమ్మకం పోయింది. 2023–24 విద్యా సంవత్సరంలో 42 లక్షల మంది విద్యార్థులుండగా, 2024–25లో ఆ సంఖ్య 36 లక్షలకు తగ్గిపోయింది. ప్రస్తుత విద్యా సంవత్సరం(2025–26)లో ఈ సంఖ్య మరింత దిగజారి 33 లక్షలకు తగ్గిపోయింది. అదే క్రమంలో ప్రైవేటు స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య 35.62 లక్షలకు పెరగడం గమనార్హం. అంటే ప్రభుత్వ స్కూళ్లల్లో కంటే ప్రైవేటులో దాదాపు 3.62 లక్షల మంది విద్యార్థులు అధికంగా చేరారు. ప్రభుత్వ తీరు ఇలాగే ఉంటే వచ్చే ఏడాది దాదాపు 10 వేల ప్రభుత్వ పాఠశాలలు మూత పడతాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) శాతం

స్కూళ్లు	2023-24	2025-26
ప్రైమరీ	96.3	91.9
యూపీ	102.4	101
హైస్కూల్	95.9	89.4

పెరిగిన డ్రాపౌట్లు.. పడిపోయిన జీఈఆర్

యూడైస్ ప్లస్ నివేదికలను చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ప్రమాదంలో పడినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో డ్రాప్ అవుట్లు పెరిగాయి. బడి బయట పిల్లలు ఎంత మంది ఉన్నారో గమనించి.. వారిని బడుల్లో చేర్చాలన్న లక్ష్యం పూర్తిగా నీరుగారింది. గత ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్లతో కలిసి బడి బయటి పిల్లలను గుర్తించి, తప్పనిసరిగా స్థానిక పాఠశాలల్లో చేర్పించే ప్రక్రియ కొనసాగేది. ఇప్పుడు వలంటీర్ వ్యవస్థను రద్దు చేయడం, సచివాలయాల సిబ్బందిని విధులకు దూరం చేయడంతో పిల్లల చేరికల బాధ్యతను పూర్తిగా ఉపాధ్యాయులకు అప్పగించారు. రెండు విద్యా సంవత్సరాల్లో ఈ విధులు ప్రభుత్వ ఉపాధ్యాయులే చేయాలని ఆదేశించారు. దీంతో ఉదయం పూట బడుల్లో బోధించిన టీచర్లు.. మధ్యాహ్నం బడి బయటి పిల్లల సర్వేకు వెళ్లడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో డ్రాప్ అవుట్లు భారీగా పెరిగిపోయాయి. రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరంలో డ్రాప్ అవుట్లు 15.50 శాతం, యూపీ స్కూళ్లల్లో 3.70 శాతం, ప్రాథమిక పాఠశాలల్లో 1.4 శాతం పెరిగింది. ఇదే క్రమంలో జీఈఆర్ (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) నమోదు కూడా దిగజారినట్టు యూడైస్ ప్లస్ నివేదికలే చెబుతున్నాయి. విద్యా రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుత విద్యా సంవత్సరం (2025–26)లో ఈ పరిస్థితి మరింత దిగజారుతోందని విద్యా రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: మకర సంక్రాంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ప్రతీక. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకువచ్చాయి. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా జరుపుకోవాలి' అని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

కొణిజేటి శివలక్ష్మి మృతి పట్ల వైఎస్ జగన్ సంతాపం

ఆమె కుమారుడికి ఫోన్‌లో పరామర్శ

సాక్షి, అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) మృతి పట్ల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రోశయ్య కుమారుడు శివ సుబ్బారావుతో వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. శివలక్ష్మి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సాక్షి, అమరావతి: కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లెలో జరిగిన అగ్ని ప్రమాదంపై మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటలు దావానలంలా వ్యాపించి క్షణాల్లో ఊరంతా భస్మీపటలమవ్వడం తీవ్ర విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఇబ్బంది పడకుండా ఆహారం, వసతి అందించి అండగా నిలవాలని, తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.లక్ష అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని, నిర్మాణం పూర్తయ్యే వరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

చంద్రబాబు రాయలసీమ వ్యతిరేకి

సీమ ఎత్తిపోతల పనులు వెంటనే చేపట్టాలి
అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

కడప సెవెన్‌రోడ్స్: సీఎం చంద్రబాబు తొలి నుంచీ రాయలసీమ వ్యతిరేకి అని పలువురు నేతలు విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనుల్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంగళవారం వైఎస్సార్ కడప జిల్లా కేంద్రం కడపలో అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వైఎస్సార్‌సీపీ రైతువిభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీ రామారావు చేపట్టిన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను చంద్రబాబు నీరుగార్చారని విమర్శించారు. రాయలసీమ నీటి అవసరాల దృష్ట్యా పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల నుంచి 44 వేల క్యూసెక్కులకు వైఎస్ పెంచినపుడు ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు తన పార్టీ నాయకులు దేవినేని ఉమ తదితరులతో ప్రకాశం బ్యారేజీ వద్ద ధర్నాలు చేయించారని గుర్తుచేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ఇక్కడి ప్రాజెక్టులకు నీరిచ్చేందుకు వీలుగా వైఎస్ జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టగా చంద్రబాబు తెలంగాణలోని తమ పార్టీ నాయకులతో ఎన్‌జీటీలో ఫిర్యాదు చేయించారని చెప్పారు. సీమపై బాబుకు ఉన్న వ్యతిరేకతకు ఇవే నిదర్శనమన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఇందుకు బలం కలిగిస్తున్నాయన్నారు. ముచ్చుమర్రి వద్దే అదనపు లిఫ్టులు ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని, సీమ ఎత్తిపోతల పథకం అనవసరమని మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడటం అర్థరహితమని విమర్శించారు. ముచ్చుమర్రి నుంచి నెలరోజులు ఎత్తిపోస్తే ఒక్క టీఎంసీ నీళ్లు మాత్రమే వస్తాయని చెప్పారు. వైఎస్ జగన్ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. సీమ ఎత్తిపోతల పథకం పనుల్ని తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.

కృష్ణాలో వరదరోజులు 30కి పడిపోయాయి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. కృష్ణానదిలో వరదరోజులు 30కి పడిపోయాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం దిండి, పాలమూరు-రంగారెడ్డి వంటి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగిస్తోందన్నారు. శ్రీశైలంలో నీరు 854 అడుగుల కంటే తగ్గినపుడు తెలంగాణ విద్యుత్ ఉత్పాదన చేయకూడదన్నారు. ఈ అంశంపై పోరాటాలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ నాయకుడు ఇల్లూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎరువుల ధరలు తగ్గించి అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

బ్లోఅవుట్‌పై లోతైన విచారణ చేయాలి

వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి మంగళం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావిలో సంభవించిన భారీ బ్లో అవుట్‌పై లోతైన విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకరరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక వీడియో విడుదల చేశారు. భారీ డ్రిల్లింగ్‌లో ఏ మాత్రం అనుభవం లేని అనామక సంస్థ ఓఎన్‌జీసీ డీప్ ఇండస్ట్రీస్‌కు కాంట్రాక్ట్ ఇవ్వడం వల్లే భారీ బ్లోఅవుట్ సంభవించిందని, దీనివెనుక చంద్రబాబు ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుంటే, దీన్ని సహజంగా జరిగిన ప్రమాదంగా చిత్రీకరించి ప్రభుత్వ పెద్దలు మసిపూసి మారేడుగాయ చేసే యత్నం చేస్తున్నారని భూమన మండిపడ్డారు. డీప్ ఇండస్ట్రీస్ కంపెనీకి అనుభవం లేకపోవడం వల్లే బ్లోఅవుట్ జరగ్గానే తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుండా కంపెనీ ప్రతినిధులు అక్కడి నుంచి పారిపోయారని భూమన విమర్శించారు. మరోవైపు సహాయక చర్యలు చేపట్టడంలోనూ అధికారులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. బ్లో అవుట్‌పై పూర్తి బాధ్యత వహించాల్సిన కంపెనీ ఎందుకు పలాయనం చిత్తగించిందో సర్కారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీప్ ఇండస్ట్రీస్ కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడంలో భారీ అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ జరిపించాలని భూమన డిమాండ్ చేశారు.

ప్రజలకు కాదు.. చంద్రబాబుకే సంక్రాంతి కానుక

- స్కిల్ స్కామ్ కేసు ఎత్తివేయించడం ప్రజాస్వామ్యానికే ప్రశ్నార్థకం
- కేసుల ఎత్తివేతపై వైఎస్సార్‌సీపీ న్యాయపోరాటం
- మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: 'సీఎం చంద్రబాబు తనపై ఉన్న కేసులను ఎత్తివేయించుకుని తనకు తానే సంక్రాంతి కానుక ఇచ్చుకుంటున్నారు. ప్రజలకు మాత్రం సంక్రాంతి కానుక లేదన్నారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నిందితుడు. ఇప్పుడు తానే న్యాయవాదిగా.. న్యాయమూర్తిగా.. తానే సీఎంగా తనపై కేసు ఎత్తివేయించుకోవడం ప్రజాస్వామ్యాన్నే ప్రశ్నార్థకంగా మార్చేసింది' అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. మంగళవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ.వందల కోట్లు దిగమింగిన స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు గతంలో అరెస్టయ్యారన్నారు. ఈ స్కామ్‌లో కొందరి ఆస్తులు జప్తు చేయడంతోపాటు టీడీపీ కార్యాలయ ఖాతాలోకి నిధులు వచ్చినట్టు ఆ రోజు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్ధారించిందన్నారు. అవినీతి జరిగిందని సీఐడీ కేసు పెడితే.. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని చెప్పి కేసులు ఎత్తివేయించుకోవడం దేనికి సంకేతమని చంద్రబాబును ప్రశ్నించారు. ఇది వ్యవస్థలను నీరుగార్చడమేనన్నారు.

8 కేసులు ఎత్తివేత

చంద్రబాబుపై స్కిల్ స్కామ్‌తో పాటు మొత్తం 8 కేసులను ఎత్తివేశారని కన్నబాబు చెప్పారు. అసైన్డ్ ల్యాండ్ కేసును నవంబర్‌లో ఎత్తివేశారని, ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ కేసు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసు, లిక్కర్ కేసు, మైనింగ్ కేసు.. ఇలా అనేక కేసులను ఎత్తివేశారని అన్నారు. చేతిలో అధికారం ఉండటంతో దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని కేసులు ఎత్తివేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఎత్తివేయించుకున్న కేసులపై వైఎస్సార్‌సీపీ న్యాయ పోరాటం చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఆయనకు సహకరించిన అధికారులు న్యాయ సమీక్షకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.

జగన్ అంటే ప్రభుత్వానికి భయం

వైఎస్ జగన్ అంటే ప్రభుత్వానికి భయమని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు చేసిన ప్రకటన చూశానని.. తప్పుడు పనులు చేస్తుంది కనుకే ఈ ప్రభుత్వానికి జగన్ అంటే భయమని కన్నబాబు అన్నారు. ప్రజల ఆస్తులను దోచుకుంటూ ప్రైవేటుకు కట్టబెట్టడాన్ని ప్రశ్నిస్తున్నందునే జగన్ అంటే భయపడుతున్నారని, మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నాలకు ప్రజలపక్షాన ఆందోళన చేస్తున్నందు వల్లే జగన్ అంటేనే భయమన్నారు. అమరావతిలో నీళ్లు తోడేందుకు, తుప్పలు కొట్టేందుకు రూ.వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ఏమైనా అంటే అమరావతిలో ఆవకాయ కలుపుతున్నారని ఎద్దేవా చేశారు.

లాటరీ, ఆన్‌లైన్ గేమింగ్‌లతో సంపదా?

లాటరీ, ఆన్‌లైన్ గేమింగ్‌లు తీసుకువస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని కన్నబాబు అన్నారు. లాటరీ ద్వారా రూ.3 వేల కోట్లు, ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా రూ.1,400 కోట్లు వస్తాయంటున్నారని చెప్పారు. వైఎస్ జగన్ హయాంలో క్లబ్బులను ఉక్కుపాదంతో అణచివేస్తే బాబు ప్రభుత్వం ఇప్పుడు అదనపు ఆదాయం కోసం ఏ ఇంట్లోనైనా పేకాట ఆడుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఆన్‌లైన్ గేమ్‌లపై పన్నులు వేస్తామంటున్న ప్రభుత్వం సమాజ హితాన్ని వదిలేస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి లభ్యమవుతోందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధికి డబ్బులు లేవు కానీ, రూ.1,750 కోట్ల ప్రజాధనంతో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడమేమిటని ప్రశ్నించారు. దేశానికి దిక్సూచి అయిన అంబేడ్కర్ విగ్రహం పెడితే.. దానికన్నా పెద్దగా ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలనుకోవడం ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

'పెండింగ్ డీఏ'ను కానుక అంటారా?

ఏపీసీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏల్లో ఒక్కటి ప్రకటించి.. దానిని సంక్రాంతి కానుక అంటారా? అని రాష్ట్ర ప్రభుత్వంపై ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, కరిమి రాజేశ్వర్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పాత పెన్షన్‌ను సాధించే వరకు ఉద్యమిస్తామని.. త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

మాకు నిరాశే ఎదురైంది

పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులుగా తమకు రావాల్సిన సరెండర్ లీవ్స్ బిల్లులను ప్రభుత్వం ఈ సంక్రాంతికి విడుదల చేస్తుందని ఆశించామని, కానీ నిరాశే ఎదురైందని ఏపీ పంచాయతీ డెవలప్‌మెంట్ కార్యదర్శుల ఫెడరేషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రెండేళ్ల కాలానికి రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ సంగమేశ్వరరావు, జోనల్ సెక్రటరీ మద్దూరు శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ అచ్యుత్‌రావు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ తీరు ఆక్షేపణీయం

వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపుల్లో చంద్రబాబు ప్రభుత్వ తీరు ఆక్షేపణీయమని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డి శేఖర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. రూ.35 వేల కోట్లు బకాయిలు ఉండగా కేవలం రూ.1,100 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి, సంక్రాంతి కానుక అని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పీఆర్సీ చైర్మన్‌ను నియమించడంలో బాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

జేఎల్ పదోన్నతుల్లో ఎస్‌ఏలకు అన్యాయం

ఏపీటీఎఫ్ అమరావతి

సాక్షి, అమరావతి: పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు ప్రభుత్వం జూనియర్ కాలేజీ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించకపోవడం అన్యాయమని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. గతంలో ప్రభుత్వం 40 శాతం జేఎల్ ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతినిచ్చి భర్తీ చేసేదని, తిరిగి ఇదే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఓ అగ్నీ! సకల మార్గాలూ తెలిసిన ఓ దేవా!! మమ్మల్ని శ్రేయస్సు వైపుగా సన్మార్గంలో నడిపించు.

– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 14 జనవరి 2026

వీధికుక్కల బెడద తీరేదెలా?

మనిషికి ఎప్పుడు మచ్చికైనాయో, ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పలేం గానీ మహాభారత కాలం నుంచి శునకాల ప్రస్తావన ఉంది. ఆ కథాప్రారంభంలోనూ, ముగింపులోనూ అవి తారసపడతాయి. వీధి కుక్కల్ని అక్కున చేర్చుకుని, వాటికి ఆహారపానీయాలు అందించే వారూ, కుక్కల జోలికి ఎవరైనా పోతే ఆగ్రహించి కేసు పెట్టే జంతుప్రేమికులూ ఎప్పుడూ ఉన్నారు. కానీ ఈమధ్య అలాంటివారు ఏటికి ఎదురీదాల్సి వస్తోంది. గతంలో మాదిరి సానుభూతితో అర్థం చేసుకునేవారూ, ఆ సమస్యపై మౌనంగా ఉండిపోయేవారూ తగ్గారు. జంతు ప్రేమికుల్ని ఇరకాటంలో పెట్టేలా, వారిని సవాలు చేసేలా నిలదీస్తున్న వారి స్వరాలు కూడా వినిపిస్తున్నాయి. మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో వీధికుక్కల బెడదపై సాగుతున్న విచారణలో త్రిసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులు సంధించిన ప్రశ్నలు ఆలోచించదగినవి. వీధికుక్కలపై ప్రేమతో వాటికి ఆహారం పెట్టే వారు తమ ఇళ్లకు తీసుకుపోయి ఆ పని ఎందుకు చేయరని ధర్మాసనం ప్రశ్నించింది. కేవలం కుక్కలపైనే అంతగా భావోద్వేగాలు ఎందుకుంటాయని అడిగింది. వీధికుక్కలు హఠాత్తుగా దాడి చేస్తే ఆ బాధ్యత ఎవరిదని నిలదీసింది.

మనిషి పోయినచోటికల్లా, వారి ఆవాసాలున్న చోటల్లా సహజంగానే కుక్కలు వచ్చి చేరుతాయి. పాశ్చాత్య దేశాల్లో ఎక్కడా వీధి కుక్కల బెడద ఉండదు. వెనకబడిన దేశాల్లో మాత్రమే అవి మనుషులతో సహజీవనం సాగిస్తుంటాయి. కుక్కల జనాభా ఎంతో, అవి తామరతంపరగా పెరిగితే తలెత్తే సమస్యలేమిటో ప్రభుత్వాలు ఎప్పుడూ దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. 2023లో తొలిసారి యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) నిబంధనలు రూపొందాయి. వాటి అమలు బాధ్యత పురపాలక సంస్థలూ, పంచాయతీలదే! కానీ ఎక్కడా పట్టించుకోరు. అదేమని అడిగేవారూ లేరు. ఒక పసికందునో, రోడ్డున పోయే మరొకరినో దాడి చేసి కరిచినప్పుడూ... ప్రాణాలు కోల్పోయే స్థితి ఏర్పడినప్పుడూ మాత్రమే మీడియాలో ప్రముఖంగా వస్తుంది. ఆ వెంటనే ఒకటి రెండు రోజులు కుక్కల్ని బంధించే స్థానిక సంస్థల సిబ్బంది కనబడతారు. మళ్లీ మరొకటి జరిగేవరకూ అది మరుగునపడుతుంది.

మనుషుల పట్ల కుక్కల ప్రవర్తనే వాటి విషయంలో ఏమేం చర్యలు తీసుకోవాలో చర్చించే సందర్భం కావటమే అసలు సమస్య. మహానగరాలు మొదలుకొని మారుమూల పల్లెటూళ్ల వరకూ అన్నిచోట్లా కుక్కలున్నప్పుడు వాటిపై ఒక విధానం అవసరమని, నియంత్రణలో పెట్టడం మంచిదని పాలకులకు తోచదు. మీడియాలో అతి ప్రచారం వల్లే ఈ సమస్య జటిలంగా కనిపిస్తున్నదని ఒక న్యాయవాది చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. 'మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు...'అని జర్నలిజంలో నానుడి ఉంది. అందుకైనా కాకపోయినా రేబిస్ మరణాల వల్లనో, కుక్కల కారణంగా ద్విచక్రవాహనదారుడు మరణించినప్పుడో, ఒక పసికందును నోట కరుచుకు పోయినప్పుడో మీడియాకు వార్తలవుతాయి. మామూలు కుక్కకాట్లు వార్తలకెక్కవు. దాదాపు పదిహేనేళ్ల క్రితం 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక మన వీధికుక్కల ప్రతాపంపై పెద్ద కథనం ప్రచురించింది. ఏటా లక్షలాదిమందిని అవి కరుస్తుంటాయని, వాటివల్ల ప్రతియేటా 20,000 మరణాలు సంభవిస్తాయని దాని సారాంశం. 'పశ్చాత్తాపం ఏ కోశానా లేని ఈ శునకరూప హంతకులతో సహజీవనం ఎలా?' అని వాపోయింది. రేబిస్ వ్యాధిగ్రస్థుల సంఖ్య ఆధారంగా వీధి కుక్కల గణాంకాలు కష్టమే. ఎందుకంటే ఇందులో పెంపుడు కుక్కల వల్ల వ్యాధిబారిన పడినవారూ ఉంటారు.

ఏదేమైనా వీధి కుక్కల బెడద విషయంలో సుప్రీంకోర్టు ఉదాసీనంగా ఉండదల్చుకోలేదని ధర్మాసనం చేసిన వ్యాఖ్యల్నిబట్టి గ్రహించవచ్చు. వీధికుక్క కాటుకూ, అందువల్ల సంభవించే మరణానికీ మూల్యం చెల్లించక తప్పదని కేంద్రాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాల్నీ ధర్మాసనం హెచ్చరించింది. వీధికుక్కలకు ఆహారం అందించేవారు సైతం వాటి దాడులకు బాధ్యులవుతారని తెలిపింది. సమస్య ఉన్న సంగతిని అందరూ అంగీకరిస్తున్నారు. కానీ పరిష్కారమే సాధ్యపడటం లేదు. ఏబీసీ నిబంధనలు అమలైతే ఇబ్బందే ఉండదని జంతు ప్రేమికుల వాదన. కానీ వాటిని అమలు చేయాల్సిందెవరు? అందుకు మూల్యం చెల్లిస్తున్నదెవరు? ఆలోచించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.ఏకాదశి సా.6.06 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** అనూరాధ రా.3.40 వరకు, తదుపరి జ్యేష్ఠ, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ప.11.47 నుండి 12.31 వరకు, **అమృత ఘడియలు:** సా.4.06 నుండి 5.54 వరకు.
భోగి, మకర సంక్రమణం, మతత్రయ ఏకాదశి

సూర్యోదయం: 6.38
సూర్యాస్తమయం: 5.40
రాహుకాలం: ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం: ఉ.7.30 నుండి 9.00 వరకు

సోషల్ టాక్

నిజాయతీ



నిజమైన వైకల్యం సామర్థ్యాన్ని కోల్పోవటం కాదు, ప్రయత్నాన్ని ఆపేయటం! పట్టు వీడకుంటే పరిమితులు కూడా భుజబలంగా మారుతాయి. అసాధ్యం అనుకున్నది సాధ్యం అవుతుంది. నిజాయతీ గల ప్రయత్నం తప్పక ఫలితాన్నిస్తుంది.

– జగద్గురు రామభద్రాచార్య, ఆధ్యాత్మిక వక్త

భయం

నేను ప్రతి పనినీ... భయపడుతూ నా మొదటి పనిగా తీసుకుంటాను. పనిపై ధ్యాస ఎంతగా ఉండాలో, ఆ పని పట్ల భయం కూడా అంతగానే ఉండాలి. పనిలోని గొప్పతనం ఏమిటంటే... మీ వ్యక్తిగత సమస్యలను మర్చిపోయి జీవితాన్ని ఆస్వాదించవచ్చు.

– సీమా బిశ్వాస్, 'ఫూలన్ దేవి' పాత్రధారి

వ్యాపారం

వ్యాపారంలో సక్సెస్‌కు కొలమానం మీరెంత డబ్బు సంపాదిస్తున్నారన్నది కాదు. మీపై మీరెంత నమ్మకం పెంచుకున్నారు, కస్టమర్ల అవసరాలను తీర్చటానికి మీరెంత వరకు సహాయపడ్డారు అన్నదే. డబ్బుతో వ్యాపారం చేసే బ్యాంకులకు కూడా ఇదే వర్తిస్తుంది.

– విక్రమ్ పండిట్, 'సిటీ గ్రూప్' మాజీ సీఈవో

ఐయ్యేఎస్



అధికారులు వ్యక్తిగత ఆసక్తులు, ప్రయోజనాలను పక్కన పెట్టి, విధులకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ప్రభుత్వ సంస్థలు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయి. ఐఏఎస్‌లోకి వచ్చే యువతకు నేను చెప్పేదొకటే, ఒకరి చేత చెప్పించుకోకుండా పనులు చెయ్యండి.

– అనిల్ గోస్వామి, హోమ్ శాఖ మాజీ కార్యదర్శి

ప్రయోజనం

మీరేదైనా నిర్మిస్తుంటే, మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి: "ఇది ఒక సాధారణ వ్యక్తికి ఎలా ఉపయోగపడుతుంది?" అని. సామాన్యులకు నిజంగా సమస్యగా ఉన్నవాటికి పరిష్కారం చూపించకపోతే, మీరు ఏం కనిపెట్టినా అది అర్థరహితమే.

– సంజీవ్ నందన్ సహాయ్, విద్యుత్ శాఖ మాజీ అదనపు కార్యదర్శి

ట్రాక్

వేగం నాకు ఇష్టం. డ్రైవింగ్ నా ప్రాణం. రేసింగ్ కార్లు నా జీవితం. ఒక ఆటగాడు ట్రాక్‌లో ప్రవేశించిన క్షణం నుంచీ ఎటువైపు నుంచి రాబోయే ప్రమాదాన్నయినా ఒడుపుగా తప్పించుకునే నేర్పు కలిగి ఉండాలి. అయినప్పటికీ అక్కడ భద్రతకు పూర్తి హామీ ఉండదు.

– నారాయణ్ కార్తికేయన్, ఇండియా తొలి ఫార్ములా-1 డ్రైవర్

అసలు సంక్షోభం అమెరికాదే!

అభిప్రాయం



టంకశాల అశోక్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యల వల్ల ప్రపంచం సంక్షోభంలో పడుతున్నదనేది సర్వసాధారణ అభిప్రాయం. స్థూలంగా చూసినపుడు అది సరైన అభిప్రాయమే. కానీ కొంత లోతులకు వెళ్లి పరిశీలించినట్లయితే, అమెరికాయే సంక్షోభానికి గురవుతున్నదనీ, ఆ స్థితి నుంచి కాపాడుకునేందుకే ట్రంప్ ఇటువంటి విపరీత ధోరణిని అనుసరిస్తున్నారనీ బోధపడుతుంది.

వందల సంవత్సరాల పాశ్చాత్య సామ్రాజ్యవాదాన్ని గమనించినప్పుడు, అందులో పలు విధాలైన దుర్మార్గాలు కనిపిస్తాయి. హిట్లర్ వంటి వారు తీవ్రమైన మారణకాండకు కూడా పాల్పడ్డారు. కానీ, ట్రంప్ వంటి ఏ నియమ నిబంధనలూ లేని సర్వతోముఖ అరాచక విజృంభణ ఏ దశలోనూ లేదు. 'నాకు అంతర్గతంగా, అంతర్జాతీయంగా ఏ నియమాలూ, చట్టాలూ లేవు. నా మనసుకు తోచింది చేస్తా'నని ఆయన బాహాటంగా ప్రకటిస్తూ, అందుకు తగినట్లే వ్యవహరిస్తున్నట్లు ఇంతవరకు ఏ సామ్రాజ్యవాదీ చేయలేదు.

అరాచకానికి కారణాలు?

అయితే ఇందుకు మూలకారణం ట్రంప్‌కు గల విలక్షణమైన అరాచక వ్యక్తిత్వం మాత్రమేనా? అమెరికా కొంత కాలంగా ఎదుర్కొంటున్న రకరకాల తీవ్ర సమస్యలు, ఎదురు దెబ్బలు, ఇతరుల నుంచి సవాళ్లు తీవ్రమైన ఒత్తిడులను, ఒక కొత్త చారిత్రక దశను సృష్టిస్తున్నట్లు అర్థమవుతుంది. ఆ కారణంగా, ప్రపంచంపై అమెరికా గత పాతికేళ్ళ ఏకధ్రువ ఆధిపత్యం స్పష్టమైన రీతిలో బీటలు వారుతున్నది. పరిణామాలు ఇదే విధంగా కొనసాగితే మరొక 15–20 సంవత్సరాలలో తమ ఆధిపత్యాన్ని పూర్తిగా కోల్పోవటం తథ్యమన్న భావన పాశ్చాత్య ప్రపంచం సహా ప్రపంచమంతటా ఏర్పడింది. వాస్తవానికి ఈ కోణం కొంతకాలంగా అందరూ చర్చిస్తున్నదే తప్ప కొత్తది కాదు. కానీ ఎందుకోగానీ, వెనిజులాపై ప్రళయ భీకరమన్నట్లు జరిగిన సైనిక చర్య, ఆ వెనువెంటనే ట్రంప్ ఇతర ప్రకటనలతో ప్రపంచం దృష్టి ఈ నేపథ్యం నుంచి మళ్ళీ తక్షణ ఘటనలు, తదనంతర ప్రకటనలే సర్వస్వమన్నట్లు మారింది.

ఇంతకూ ట్రంప్‌ను ఈ ఆకస్మిక అరాచక ధోరణికి పురికొల్పిన నేపథ్య పరిణామాలేమిటి? 1991లో సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత అవతరించిన ఏకధ్రువ ప్రపంచానికి, సుమారు 15 సంవత్సరాలు గడిచేసరికి అదే రష్యా దేశం పుతిన్ నాయకత్వాన తిరిగి పుంజుకుంటుండటంతో మొదటి సవాలు మొదలైంది. అందుకే అమెరికా అధ్యక్షులందరూ వరుసగా యూరప్‌తో కలిసి 'నాటో'ను విస్తరించటం మొదలుపెట్టారు. ఇది జరుగుతుండగా మరొకవైపు చైనా అదే కాలంలో మరొక సవాలుగా ఎదగసాగింది. ఇవి చాలదన్నట్లు అదే సమయంలో (2008) అమెరికాతోపాటు యూరప్ అంతా ఆర్థిక సంక్షోభానికి గురయింది. ఈ పరిణామాలు అక్కడి సమాజాలపై ప్రభావాన్ని చూపటంతో 'ఆక్యుపై వాల్‌స్ట్రీట్' ఉద్యమం (2011) వచ్చి ఆ దేశాలను ఊపివేసింది. పుండుపై కారం చల్లినట్లు చైనా, రష్యాల ఆర్థిక వ్యవస్థలు మరింత ఊపందుకోసాగాయి. ఆ పరిస్థితులకు జడిసిన అమెరికా తన సైనిక బడ్జెట్లను ప్రతి సంవత్సరం పెంచసాగింది. ఇదే క్రమం ఇపుడు తాజాగా ట్రంప్, ఆ బడ్జెట్‌ను ఒకేసారి ఏకంగా 50 శాతం పెంచి 1.5 ట్రిలియన్ డాలర్లకు ప్రతిపాదించే పరిస్థితి వచ్చింది.

◆ ప్రపంచ పరిస్థితులు తమకు వ్యతిరేకమవుతున్నాయనీ, తమ ఆధిపత్యం చేజారుతున్నదనీ, దాని అర్థం వివిధ దేశాల వనరులు, మార్కెట్లు, వాటిపై పరోక్ష రాజకీయ నియంత్రణలు చేజారటమనీ క్రమంగా ఎంతగా భయపడకపోతే ట్రంప్ ఇదంతా చేస్తారో ఆలోచించండి!

రక్షణ బడ్జెట్ పైపైకి...

21వ శతాబ్దం వచ్చినప్పటి నుంచి అమెరికా పరిస్థితి ఏమిటో సూక్ష్మంగా అర్థం చేసుకునేందుకు బహుశా ఈ వివరణలు సరిపోతాయి. అమెరికా పతన క్రమం గురించి ఎంత తీవ్రమైన ఆందోళన చెందకపోతే ట్రంప్ రక్షణ బడ్జెట్‌ను ఈ స్థాయికి పెంచజూస్తారు! యథాతథంగానే సుమారు 900 బిలియన్ డాలర్ల మేర గల ఈ బడ్జెట్, అమెరికా తరువాత వరుసలో గల తొమ్మిది దేశాల బడ్జెట్ కన్నా ఎక్కువ. అదిగాక 'నాటో' దేశాల బడ్జెట్లు ఉన్నాయి. అవి ఆ మొత్తాలను రెట్టింపు చేయాలని ఇటీవల ఒత్తిడి చేస్తున్నారాయన. ప్రపంచ పరిస్థితులు తమకు వ్యతిరేకమవుతున్నాయనీ, తమ ఆధిపత్యం చేజారుతున్నదనీ, దాని అర్థం వివిధ దేశాల వనరులు, మార్కెట్లు, వాటిపై పరోక్ష రాజకీయ నియంత్రణలు చేజారటమనీ క్రమంగా ఎంతగా భయపడకపోతే ట్రంప్ ఇదంతా చేస్తారో ఆలోచించండి. అది కూడా తమకు ఎటు నుంచీ సైనిక ముప్పు లేనపుడు. ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనే ప్రణాళికలో ఒక సంకేతం వంటిదే వెనిజులాపై దాడి.

అందువల్ల నిజమైన దీర్ఘకాలిక సంక్షోభం వెనిజులాది కాదు, ప్రపంచానిది కాదు. అది స్వయంగా అమెరికాది! అందుకు అనుబంధంగా యూరప్‌ది, 'నాటో'ది, సామ్రాజ్యవాదానిది. ముఖ్యంగా సామ్రాజ్యవాద కూటమికి అధిపతిగా అమెరికాకు ఎదురవుతూ వస్తున్న సవాళ్లు ఇంకా ఉన్నాయి. వాటన్నింటి జమిలి ప్రభావాన్నే మనమిపుడు చూస్తున్నాము. ఇదే కాలంలో ఇటువంటి ఇంకా పలు పరిణామాలు అమెరికాను భయపెట్టాయి. కరోనా (2020–22) సమస్యను అమెరికా ఎదుర్కొనలేక పోవటమే గాక ఆర్థికాభివృద్ధి దెబ్బతినగా, చైనా అందుకు విరుద్ధ ఫలితాలు సాధించటం వాటిలో ఒకటి. ప్రపంచంలో అమెరికా అగ్రస్థానానికి ఆధారాలు... సైనిక బలం, ఆర్థిక బలం, శాస్త్ర–సాంకేతిక బలం, డాలర్ బలం, ప్రపంచ వ్యాప్తంగా గల రాజకీయ ప్రాబల్యం. వీటన్నింటికి చైనా, రష్యాల నుంచే గాక బహుళ ధ్రువ ప్రపంచ నిర్మాణం కోసం పలు రూపాలలో జరుగుతున్న ప్రయత్నాలు క్రమంగా ముందుకు సాగుతున్నాయి. వాటిని నిరోధించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలు నెరవేరటం లేదు. ఈ విషయాలు స్వయంగా అమెరికన్, యూరోపియన్ రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు, ఇతర నిపుణులు అంగీకరిస్తున్నవే!

అందుకే ఆక్రమణలు

అమెరికాతోపాటు పాశ్చాత్య సామ్రాజ్యవాద సంక్షోభమంటున్నది ఈ స్థితినే! దీనిని తట్టుకునేందుకు ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలోనే 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మాగా) నినాదంతో ఆరంభించి, పదవిని స్వీకరించిన తర్వాత గత ఏడాది కాలంలో కాలుగాలిన పిల్లి తరహా చర్యలు అనేకం ఇంటా బయటా, చివరకు మిత్ర దేశాలపైనా తీసుకుంటూ వస్తున్నారు. ఆ ఫలితాలతో సంతృప్తి లేక, కనీసం పశ్చిమార్ధ గోళాన్ని, పశ్చిమాసియాను అయినా పూర్తిగా నియంత్రించేందుకు గత నవంబర్‌లో 'జాతీయ భద్రతా వ్యూహపత్రం' ఒకటి ప్రకటించారు. 'మన్రో డాక్ట్రిన్'కు తోడు 'డోన్రో డాక్ట్రిన్' అంటూ లాటిన్ అమెరికాతో పాటు ఈ ప్రాంతాల వనరులన్నీ చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్, పనామా ఆక్రమణలూ ఇందులోకే వస్తాయి. అంతిమంగా ఈ భయకంపిత అరాచక చర్యలు అమెరికా సంక్షోభాన్ని దీర్ఘకాలంలో పరిష్కరిస్తాయా అన్నది ప్రశ్న.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

మాటలకందని మానవ హననం

టైమ్ మిషన్

1976 జనవరి... సరిగ్గా యాభై ఏళ్ల క్రితం కంబోడియా దేశ భవిష్యత్తును శాశ్వతంగా గాయపరిచిన చీకటి మలుపు. 5వ తేదీన ఖ్మేర్ రూజ్ ప్రభుత్వం దేశం పేరును 'డెమోక్రటిక్ కంపూచియా'గా మార్చి కొత్త రాజ్యాంగాన్ని ప్రకటించింది. విప్లవ హింసకు ఒక చట్టబద్ధమైన రూపాన్ని ఇస్తూ, సామాన్య ప్రజలను బందీలుగా మార్చిన ప్రక్రియ అక్కడ మొదలైంది. 1975 ఏప్రిల్‌లోనే రాజధానిని స్వాధీనం చేసుకున్న ఖ్మేర్ రూజ్ పోరాటవాదులు 1976 జనవరి నాటికి దేశంపై తమ పట్టును పూర్తిగా బిగించారు.

ఆ రోజు ప్రకటించిన రాజ్యాంగం కంబోడియాను ఒక వర్గ రహిత, వ్యవసాయ ఆధారిత దేశంగా అభివర్ణించింది. పైకి సమానత్వం గురించి మాట్లాడినా, అది వ్యక్తులకు ఎటువంటి రక్షణా కల్పించలేదు. అధికారం కొద్దిమంది సభ్యులుగా ఉన్న 'అంగ్‌కార్' చేతుల్లో కేంద్రీకృతమై ఉండేది. ఈ తతంగాన్ని వెనుక ఉండి నడిపిస్తున్న పోల్ పాట్... ఆ తర్వాత కొద్ది వారాల్లోనే ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నాడు.

1976 జనవరి నెలలో కంబోడియా గడ్డపై క్రమశిక్షణ పేరిట క్రూరత్వం రాజ్యమేలింది. గ్రామాల్లోని సహకార సంఘాలపై నిఘా పెంచాలని స్థానిక అధికారులకు ఆదేశాలు అందాయి. ఎవరైనా 'సొంతంగా ఆలోచిస్తున్నారని' అనుమానం వచ్చినా, ఆహారాన్ని దాచుకున్నా, దొంగచాటుగా దైవ ప్రార్థనలు చేసినా వారిని దేశద్రోహులుగా ముద్ర వేశారు. అలా అరెస్టయిన వారు చీకటి రాత్రిలో మాయమైపోయేవారు. బలవంతపు పెళ్లిళ్లు ఆ సమయంలోనే తీవ్రస్థాయికి చేరాయి. కేడర్లే జంటలను నిర్ణయించేవారు.

పోల్ పాట్

కంబోడియాలోని స్మృతి వనంలో మానవ కపాలాలు

సంస్కృతిపై దాడి

పోల్ పాట్ దృష్టిలో మతం ఒక అడ్డంకి. అందుకే బౌద్ధ భిక్షువులను బలవంతంగా ఆశ్రమాల నుంచి పంపించి వేయడం, వారిని కూలీలుగా మార్చడం వంటి చర్యలు చేపట్టారు. ఎంతో పవిత్రంగా భావించే దేవాలయాలను ధాన్యం గిడ్డంగులుగా, జైళ్లుగా మార్చేశారు. నగర జీవితం, ఆధునిక విద్య, విదేశీ సంబంధాలు అతడికి శత్రువులుగా కనిపించాయి. కంబోడియాను నేరుగా కమ్యూనిజం వైపు నడిపించాలనే మొండి పట్టుదలతో సమాజ పునాదులనే నాశనం చేశాడు. ప్రజల ఆకలిని క్రమశిక్షణగా, వారి మరణాలను తప్పులను సరిదిద్దే ప్రక్రియగా ఆ ప్రభుత్వం సమర్థించుకుంది.

1978 చివరి నాటికి, సామూహిక ఆకలి చావులు, ప్రక్షాళనలు, ఉరిశిక్షల వల్ల ఖ్మేర్ రూజ్ అంతర్గతంగా బలహీనపడింది. వియత్నాం సరిహద్దు గ్రామాలపై పదేపదే దాడులు చేయాలనే పోల్ పాట్ నిర్ణయానికి ప్రతిస్పందనగా వియత్నాం డిసెంబర్ 1978లో పూర్తి స్థాయి దాడిని ప్రారంభించింది. 1979 జనవరి 7న వియత్నాం దళాలు రాజధాని నామ్ పెన్‌లోకి ప్రవేశించాయి. ఖ్మేర్ రూజ్ నాయకత్వం రాజధానిని వదిలి ఎటువంటి ప్రతిఘటన లేకుండా థాయ్ సరిహద్దు వైపు పారిపోయింది. పోల్ పాట్ ప్రభుత్వం నుంచి ప్రజలకు విముక్తి లభించింది.

1975 నుంచి 1979 మధ్య జరిగిన ఈ మారణహోమంలో దాదాపు 17 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆకలి, రోగాలు, బలవంతపు చాకిరీ, క్రూరమైన శిక్షలు ఆ దేశాన్ని శ్మశానంగా మార్చాయి. ఆ సమయంలో కంబోడియా తన విద్యావంతులను, మేధావులను కోల్పోయింది. ఆనాటి భయంకరమైన జ్ఞాపకాలు నేటికీ ప్రజల మనసుల్లో సజీవంగా ఉన్నాయి. తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఆ భయమే వారసత్వంగా అందింది.

ఐక్యరాజ్యసమితి మద్దతుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు ద్వారా ఈ అకృత్యాలపై విచారణ జరిగింది. అప్పట్లో తీసుకున్న నిర్ణయాలు 'మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలు' అని కోర్టు నిర్ధారించింది. కానీ, అగ్రస్థాయిలో ఉన్న అతికొద్ది మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. 1976 జనవరి 5 మనకు ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్పుతుంది: దారుణాలు కేవలం తుపాకీ గుళ్ల ద్వారానే మొదలవ్వవు, అవి ఏసీ గదుల్లో రాసుకునే చట్టాల ద్వారా, పాలనాపరమైన నిర్ణయాల ద్వారా కూడా మొదలవుతాయి! ◆

సామాన్యుడికి అందని సినిమా!

ఇన్ బాక్స్

తెలుగు వారికి సినిమా అనేది ఒక బలమైన భావోద్వేగం. ఆ ఎమోషన్‌ను సొమ్ము చేసుకునే క్రమంలో టిక్కెట్ల ధరలు నేడు ఆకాశాన్నంటుతున్నాయి. ఒకప్పుడు అతి తక్కువ ఖర్చుతో దొరికే ఏకైక వినోదం ఇప్పుడు సామాన్యుడు అందుకోలేనంత ఖరీదైనదిగా మారింది. టిక్కెట్ల పెంపు, ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి, పైరసీ పట్ల ప్రజల మొగ్గు వంటి అంశాలు నేడు సమాజంలో ఒక లోతైన చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో భారీ బడ్జెట్ సినిమాల పేరిట సాగుతున్న ధరల బాదుడు మధ్యతరగతి జేబుకు చిల్లు పెడుతోంది.

ఒక నలుగురు సభ్యులున్న సగటు కుటుంబం సినిమాకు వెళ్లాలంటే టిక్కెట్ల కోసమే కనీసం రెండు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు స్నాక్స్, పార్కింగ్ ఖర్చులు అదనం. ఒక పూట వినోదం కోసం నెలవారీ బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో కోత పెట్టాల్సి రావడంతో, చాలా కుటుంబాలు థియేటర్లకు దూరమై ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు లేదా టీవీలకే పరిమితమవుతున్నాయి. ఈ ధోరణి దీర్ఘకాలంలో చిత్ర పరిశ్రమకే గొడ్డలిపెట్టుగా మారే ప్రమాదం ఉంది.

అభిమానుల ఉత్సాహాన్ని, సినిమాలపై ఉన్న హైప్‌ని అడ్డం పెట్టుకుని థియేటర్ యాజమాన్యాలు, డిస్ట్రిబ్యూటర్లు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారు. బెనిఫిట్ షోల పేరిట జరుగుతున్న ఈ దోపిడీ విపరీత పరిణామాలకు దారి తీస్తోంది. హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఇందుకు ఒక పీడకల లాంటి నిదర్శనం. ఇటీవల ఉచితంగా సినిమాలు అందించే 'ఐ బొమ్మ' అడ్మినిస్ట్రేటర్ అరెస్ట్ అయినప్పుడు నెటిజన్లు అతనికి మద్దతు తెలపడం గమనార్హం. 'వందల రూపాయల టిక్కెట్ కొనలేని మాకు ఉచిత వినోదం అందించిన వాడు నేరస్థుడా?' అనే ప్రశ్న వినిపించింది. చట్టపరంగా పైరసీ తప్పే అయినా, సామాన్యుడిని ఆ వైపు నెడుతున్న వ్యవస్థ వైఫల్యాన్ని గుర్తించాలి. ప్రేక్షకుడు పైరసీని కోరుకుంటున్నాడంటే చిత్ర పరిశ్రమ సామాన్యుడికి దూరమవుతోందనే కదా అర్థం!

సినిమా బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. పెద్ద సినిమాలు వచ్చినప్పుడు ప్రభుత్వం జీవోలు ఇచ్చి రేట్లు పెంచడానికి సహకరించడం కాకుండా, కనీస ధరలను నియంత్రించాల్సిన బాధ్యత తీసుకోవాలి. సినిమా మనుగడ సాగాలంటే సామాన్య ప్రేక్షకుడి ఆదరణ ఉండాలి. ప్రభుత్వం టిక్కెట్ ధరలను నియంత్రించాలే తప్ప రేట్ల పెంపునకు సహకరించకూడదు. ప్రభుత్వం, పరిశ్రమ కలిసి కూర్చుని అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటేనే ఈ టిక్కెట్ల మంట తగ్గుతుంది.

– దిడ్డి శ్రీకాంత్ । జర్నలిస్ట్

ఆర్థిక నేరాలకు కళ్లెం

డేటా పాయింట్

దేశంలో బ్యాంకింగ్ కార్యకలాపాల్లో ఆర్థిక నేరాల సంఖ్య ఏటా భారీగా పెరుగుతోంది. నష్టపోతున్న మొత్తం ఒకప్పుడు భారీగా ఉండేది. తరువాత తగ్గి, ఇటీవల మళ్లీ పెరుగుతోంది.

సంవత్సరం	మోసాల సంఖ్య	నష్టపోయిన మొత్తం (రూ.కోట్లలో)
2018-19	6,798	71,534
2019-20	8,702	1,85,391
2020-21	7,263	1,18,417
2021-22	9,009	43,571
2022-23	13,462	16,502
2023-24	36,052	11,261
2024-25	23,879	34,771

ఆధారం: రిజర్వ్ బ్యాంకు

భోగభాగ్యాల భోగి

ఇప్పుడంటే కాలం మారిపోయింది కానీ మునుపటి రోజుల్లో, సంక్రాంతి సంప్రదాయాలన్నీ సవ్యంగా చక్కబెట్టేందుకు ఒక్కరోజు చాలేది కాదు. ఓ పక్క శాస్త్రోక్తమైన పర్వదిన విధులూ, దాన ధర్మాల లాంటి కర్తవ్యాలూ; మరోపక్క బంధు మిత్రులతో విందులూ, వినోదాలూ! ఈ అరిసెలూ, అభ్యంగనాలూ, ఆటవిడుపులూ, పేరంటాలూ కొన్నన్నా ముందు రోజు ముగించుకొంటే... మరుసటి రోజు ప్రశాంతంగా ఉత్తరాయణ పుణ్యకాలాన్ని సముచితంగా స్వాగతించవచ్చు. అందుకే సంక్రాంతి ముందు రోజును భోగి పండగగా జరుపుకోవటం!

అలా విధులను విభజించినా, భోగి పండగంటే చలి నులిమేస్తున్న తెల్లవారుజామునే, దుప్పటి నెట్టేసి, పక్కలు దిగవలసి వచ్చేది. ఆ మాత్రం త్యాగం చేయకపోతే, వెచ్చని భోగి మంటలతో, సామూహికంగా చలికాచుకొనే సౌఖ్యం దక్కదు. చలి కాచుకోగానే, మళ్ళీ తలంటు స్నానాల కోసం పరుగెత్తమని ఒత్తిడి. ఈ మధ్యలో కొంచెం ముందో వెనకో, ముగ్గుల నిగ్గులు ముంగిట్లో దిద్దేందుకు, ముద్దరాళ్ళు ముందుకొచ్చేవాళ్ళు. 'అమ్మో, ఎంత బాగుంది, ఈ ఇంటి భోగి కుండల ముగ్గు!' అని అటుగా వచ్చిన అమ్మలక్కలు ఇంచుక అసూయ పడకపోతే అదేం భోగి? అలాగని ఆ పనిలోనే ఉండిపోతే, ఆలయానికి వెళ్ళటం ఆలస్యమవుతుంది. భోగి అంటే ఆ ఏటి ధనుర్మాస వైభవానికి ఆఖరు రోజు. ఆండాళ్ తల్లి పెరుమాళ్‌ను పెళ్ళాడే పుణ్యదినం.

ఆపైన తిరిగి వచ్చి, అతిథులతో కలిసి పాకం గారెలూ, పప్పు ధప్పళాల పండగ భోజనానికి న్యాయం చేయాలి. భోజనానంతరం ఓ కునుకు తీస్తే అది భోగి పండగ కాదు. కడలేని కబుర్లు, గాలి పటాలు – ఇలా ఎన్నెన్నో కార్యక్రమాలు కాచుకొని ఉంటే, కునుకు కునకగల ధీరులుండరు. ఇంతలో సూర్యాస్తమయం సమీపిస్తుంది. సంక్రాంతి కొత్త చీరలు కట్టి సలక్షణంగా ముస్తాబవటం తరుణులందరికీ తప్పనిసరి. ఊళ్ళో పదేళ్ళ లోపు పిల్లలున్న ప్రతి ఇంటికీ భోగిపళ్ళ పేరంటానికి వెళ్ళి, ఆ చిరంజీవులను ఆశీర్వదించి రావాలి గదా! అడక్కండి, భోగి పండగంటే క్షణం తీరిక కుదరదు... అందరికీ భోగి శుభాకాంక్షలు!

– ఎం. మారుతి శాస్త్రి

नवीन एवं नवीकरणीय ऊर्जा मंत्रालय
MINISTRY OF NEW AND RENEWABLE ENERGY
25 లక్షల గృహాలు ఇప్పుడు పీఎం సూర్యఘర్‌గా మారాయి
ఇప్పుడు మీ వంతు,
మీ ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ స్థాపించి
ప్రయోజనం పొందండి
రూ. 78,000 వరకు సబ్సిడీ
మిగులు విద్యుత్‌ను విక్రయించుట ద్వారా నగదు ఆర్జనకు అవకాశం
ప్రతి నెలా ఉచిత విద్యుత్ 300 యూనిట్ల వరకు
పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన
ప్రతీ ఇల్లు సూర్య ఇల్లు
పీఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా దేశమంతా లబ్ధి పొందుతోంది. నేటి ఒక పథకానికి భవిష్యత్‌ను తీర్చిదిద్దే సామర్థ్యం కలిగి ఉందనుటకు ఇదే ఒక ఉదాహరణ.
- నరేంద్ర మోదీ
CBC 28101/13/0015/2526
దరఖాస్తు చేయుటకు ఇక్కడ స్కాన్ చేయండి
మరింత సమాచారం కొరకు, దర్శించండి : pmsuryaghar.gov.in | కాల్ చేయండి : టోల్-ఫ్రీ నంబర్ 15555

ఇరాన్‌పై టారిఫ్ కొరడా!

ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం పన్ను

- అగ్రరాజ్యం మరో సంచలన నిర్ణయం
- భారత్‌కు గట్టి షాక్
- ఇప్పటికే 50 శాతం సుంకాలతో సతమతమవుతున్న భారత్

ఇరాన్‌కు భారత్ నుంచి ఎగుమతులు	
బియ్యం	73.4 కోట్ల డాలర్లు
సోయాబీన్	9.68 కోట్ల డాలర్లు
కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు	7.3 కోట్ల డాలర్లు
అరటి పండ్లు	5.2 కోట్ల డాలర్లు
ఔషధాలు	4.4 కోట్ల డాలర్లు
యంత్రాలు, పరికరాలు	2.02 కోట్ల డాలర్లు

సాక్షి, న్యూఢిల్లీ: శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆందోళనకారులను ఉక్కుపాదంతో అణిచేస్తున్న ఖమేనీ సారథ్యంలోని ఇరాన్ ప్రభుత్వంపై అమెరికా దాడులతో సమాధానం చెబుతుందని అంతా భావిస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా టారిఫ్‌ల కొరడా ఝుళిపించారు. ఇప్పటికే పెరిగిన ధరలు, నిరుద్యోగం, నిరసనలతో సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ఇరాన్‌ను మరింతగా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేలా, వాణిజ్యరంగంలో ఇరాన్‌ను ఏకాకిని చేసేలా ట్రంప్ పథక రచన చేశారు. ఇందులోభాగంగా ఇకపై ఇరాన్‌తో వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగించే ప్రతి దేశంపై తాము 25 శాతం అదనపు టారిఫ్‌లను విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ పెట్టారు. ''మాతో వ్యాపారం చేసే దేశాలు ఒకవేళ ఇరాన్‌తోనూ వ్యాపార, వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే ఆ దేశాలపై అదనంగా 25 శాతం టారిఫ్ విధిస్తాం. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుంది. ఇదే తుది నిర్ణయం. ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోవు' అని ట్రంప్ తేల్చిచెప్పారు.

భారత్‌పై పడనున్న పెను ప్రభావం

ట్రంప్ తాజా నిర్ణయం భారత్‌ను ఇరకాటంలో పడేసింది. ఇరాన్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వాముల్లో భారత్ ఒకటి. చైనా, తుర్కియే, యూఏఈ, పాకిస్థాన్‌లతో పాటు భారత్ కూడా ఇరాన్‌తో విస్తృతమైన వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది. ఇప్పటికే ఆంక్షల వలయంలో ఉన్న భారత్‌పై రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు జరుపుతున్నందుకుగాను, అమెరికా ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించింది. ఇప్పుడు ఇరాన్‌తో సంబంధాల కారణంగా అదనంగా మరో 25 శాతం భారం పడనుంది. దీంతో అధిక టారిఫ్‌లకు భయపడి ప్రపంచదేశాలు ఇరాన్‌తో వాణిజ్యాన్ని పూర్తిగా తగ్గించుకుంటాయి. అంతర్జాతీయ వాణిజ్యం కునారిల్లడంతో విదేశీ మారకద్రవ్యం లేకపోవడంతో ఇరాన్ చివరకు ఏకాకిగా మారుతుందని, అప్పుడు తాను చెప్పిన మాట ఇరాన్ వింటుందని అమెరికా భావిస్తోంది. అయితే అధిక టారిఫ్ కారణంగా ఇకపై ఇరాన్‌తో భారత వాణిజ్య పరిమాణం భారీగా తగ్గే ప్రమాదముందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. భారత్–అమెరికా వాణిజ్య బంధంపైనా తీవ్ర ఒత్తిడి పెరిగే వీలుంది.

ఇరాన్‌తో భారత్ వేల కోట్ల వాణిజ్యం

ఇరాన్‌తో భారత్ వాణిజ్య బంధం కేవలం వ్యూహాత్మకమే కాదు, ఆర్థికంగానూ కీలకమైనది. 2023లో భారత్ నుంచి ఇరాన్‌కు దాదాపు 1.19 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10,740 కోట్లు) ఎగుమతులు జరిగాయి. ఇందులో సింహభాగం బాస్మతి బియ్యానిదే. ఏటా దాదాపు రూ.6,623 కోట్ల విలువైన బియ్యం ఇరాన్‌కు ఎగుమతి అవుతోంది. తేయాకు, పంచదార, ఔషధాలు, సోయాబీన్ సైతం ఇరాన్‌కు ఎగుమతి అవుతున్నాయి. ఇప్పుడు అమెరికా ఆంక్షల భయంతో ఈ ఎగుమతులు నిలిచిపోతే, దేశీయ మార్కెట్‌లో ఈ పంటల ధరలు పడిపోయి అన్నదాతలు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే డ్రైఫ్రూట్స్, రసాయనాల ధరలు భగ్గుమనే అవకాశం లేకపోలేదు. ఇరాన్ నుంచి భారత్ 1.02 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9,205 కోట్లు) విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో డ్రైఫ్రూట్స్ (ఎండు ద్రాక్ష, అంజీర్), రసాయనాలు, గాజు పాత్రలు ఉన్నాయి. డీజీసీఐఎస్ 2025 గణాంకాల ప్రకారం ధాన్యాల ఎగుమతి 64.9 కోట్ల డాలర్లుగా ఉండగా, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాల ఎగుమతులు 7.3 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. కృత్రిమ నారలు, ఎలక్ట్రికల్ ఉపకరణాలు, కృత్రిమ ఆభరణాల వంటివీ ఇరాన్‌కు ఎగుమతి అవుతున్నాయి.

అగమ్యగోచరంగా 'చాబహార్' భవిష్యత్తు

భారత్–ఇరాన్ సంబంధాల్లో చాబహార్ పోర్ట్ అత్యంత కీలకమైనది. పాకిస్థాన్‌ను పక్కనపెట్టి మధ్య ఆసియాకు చేరేందుకు భారత్ దీనిని వ్యూహాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. 2024 మే నెలలో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ చాబహార్‌లోని షాహిద్ బెహెష్తీ టెర్మినల్ నిర్వహణ కోసం ఇరాన్‌తో పదేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు కోసం భారత్ భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ట్రంప్ నిర్ణయంతో ఈ ప్రాజెక్టు భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ ఓడరేవు అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షల కత్తి వేలాడే అవకాశం ఉంది. భారత్–ఇరాన్ మధ్య శతాబ్దాల నాటి చారిత్రక, సాంస్కృతిక బంధం ఉంది. ఒకవైపు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన అమెరికా.. మరోవైపు వ్యూహాత్మక మిత్రదేశమైన ఇరాన్. ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటించడం ఇప్పుడు భారత్‌కు పెద్ద సమస్యగా తయారైంది. డాలర్ ఆధిపత్యం లేకుండా రూపాయి మారకంలో వాణిజ్యం చేయడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, అమెరికా మార్కెట్‌ను వదులుకునే సాహసం భారత్ చేయలేకపోవచ్చు. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి బయటపడేందుకు భారత ప్రభుత్వం ఎలాంటి దౌత్యపరమైన మంత్రం ప్రయోగిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

వైట్‌హౌస్ 'ఎక్స్'లో పోస్టు చేసిన ట్రంప్ 4 ఫ్రేమ్‌ల ఫొటో

ఇక గ్రీన్‌లాండ్ విలీనమే!

- అమెరికా కాంగ్రెస్‌లో 'గ్రీన్‌లాండ్ అనెక్సేషన్ అండ్ స్టేట్‌హుడ్' బిల్లు
- 51వ రాష్ట్రంగా మార్చే అవకాశం

వాషింగ్టన్: డెన్మార్క్‌లో భాగంగా కొనసాగుతూ పాక్షికంగా స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పటి నుంచో కన్నేశారు. సహజ వనరులు, ముడి చమురుతో కూడిన ఆ ప్రాంతాన్ని అమెరికాలో విలీనం చేసుకొనే దిశగా అడుగులేస్తున్నారు. అందులో భాగంగా రిపబ్లికన్ సభ్యుడు ర్యాండీ ఫైన్ అమెరికా కాంగ్రెస్‌లో సోమవారం 'గ్రీన్‌లాండ్ అనెక్సేషన్ అండ్ స్టేట్‌హుడ్' పేరిట బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు చట్టసభలో ఆమోదం పొందితే గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేసి 51వ రాష్ట్రంగా మార్చేసే అధికారం అధ్యక్షుడు ట్రంప్‌కు లభిస్తుంది. అమెరికా జాతీయ భద్రత కోసం గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకోక తప్పదని ట్రంప్ ఇప్పటికే స్పష్టంచేశారు. వీలైతే సులభ మార్గంలో, లేకపోతే కఠిన మార్గంలో గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలిపేస్తామని ఆయన ప్రకటించారు. బల ప్రయోగానికైనా సిద్ధమని పరోక్షంగా సంకేతాలిచ్చారు. డబ్బులిచ్చి గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని అమెరికా చెప్పగా అందుకు డెన్మార్క్ నేతలు అంగీకరించలేదు. ఆ ప్రాంతం అమ్మకానికి లేదని తెలియజేశారు. గ్రీన్‌లాండ్ విలీనం అనేది విస్మరించదగిన అంశం కాదని ర్యాంటీ ఫైన్ పేర్కొన్నారు. అమెరికా భద్రతకు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. గ్రీన్‌లాండ్ విలీనం లేదా బలవంతపు ఆక్రమణ కోసం చర్యలు చేపట్టడానికి వీలుగా ట్రంప్‌కు అధికారాలు ఇవ్వడానికే బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఆర్కిటిక్ ద్వీపం అమెరికాలో ఒక రాష్ట్రంగా మారాలంటే ఫెడరల్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుంది.

ఆ ఫొటోల్లో ట్రంప్ అంతరంగం

గ్రీన్‌లాండ్‌ను ఎప్పుడెప్పుడు సొంతం చేసుకోవాలా? అని డొనాల్డ్ ట్రంప్ తెగ ఆలోచిస్తున్నారు. ఆయన మనసంతా అక్కడే ఉంది. అమెరికా అధ్యక్ష భవనమైన వైట్‌హౌస్ మంగళవారం నాలుగు ఆసక్తికరమైన ఫొటోలను 'ఎక్స్'లో షేర్ చేసింది. వీటిని ఒక క్రమపద్ధతిలో అమర్చి చూస్తే ట్రంప్ అంతరంగం బయటపడుతోంది. ఇందులో ట్రంప్ వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీసు కిటికీ నుంచి అటువైపున్న గ్రీన్‌లాండ్‌ను నిశితంగా గమనిస్తున్నారు. తాజా పరిస్థితిని ఆయన పర్యవేక్షిస్తున్నట్లుగా దీనికి శీర్షికను జోడించారు.

అప్పుడు కొంప మునగడం ఖాయం

- అధిక టారిఫ్‌లను సుప్రీంకోర్టు కొట్టేస్తే పరిస్థితి అగమ్యగోచరం
- టారిఫ్‌ల కోట్ల రుసుములను తిరిగి చెల్లించడం అసాధ్యం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

వాషింగ్టన్: ఆయా దేశాల విదేశాంగ విధానాలు తనకు అనువుగా లేవన్న ఒకే ఒక్క కారణంగా భారత్ మొదలు రష్యా, ఇరాన్, చైనా, కెనడా, మెక్సికో ఇలా పలు దేశాలపై ఇష్టారీతిన ఎడాపెడా టారిఫ్‌లను పెంచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లో ఒక్కసారిగా అనుమానాలు, భయాలు ఎక్కువయ్యాయి. తన సంశయభీతి తాలూకు వివరాలను సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ పంచుకున్నారు. యుద్ధాలు, మహాసంక్షోభం వంటి పరిస్థితుల్లో మాత్రమే అధ్యక్షుడు అసాధారణ అధికారాలతో విదేశాలపై అధిక సుంకాల భారం వేయొచ్చు. సాధారణ పరిస్థితుల్లో అధ్యక్షుడికి ఈ అధికారాలు ఉండబోవంటూ దాఖలైన కేసు ప్రస్తుతం అమెరికా దేశ సుప్రీంకోర్టులో విచారణలో ఉంది. ఈ కేసులో ప్రభుత్వం ఓడిపోతే పరిస్థితి ఏంటి? అనే భయం ట్రంప్‌లో కన్పించింది. '' ఒకవేళ సుప్రీంకోర్టులో గనక మన ప్రభుత్వం కేసు ఓడిపోతే పరిస్థితులు మొత్తం తలకిందులవడం ఖాయం. అంతటి స్థాయిలో డాలర్లను తిరిగి చెల్లించే స్తోమత మనకు లేదు. అందరి నుంచి ఒకేసారి రాబట్టాంగానీ ఆయా దేశ ప్రభుత్వాలకు, బడా కంపెనీలకు, చిన్న చిన్న వ్యాపారులకు ఎప్పుడు ఎక్కడ ఎంత తిరిగి చెల్లించాలో లెక్కకట్టడం అసాధ్యం'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా, అత్యంత సంపన్న దేశంగా ఉన్న అమెరికా.. ప్రపంచంలోనే అత్యధిక రుణాలున్న దేశంగానూ అప్రతిష్ట మూటగట్టుకున్న విషయం తెల్సిందే. అమెరికా ప్రభుత్వ అప్పు 2025 డిసెంబర్‌నాటికి 38.5 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది.

19న మళ్లీ విచారణకు రండి

విజయ్‌కి సీబీఐ సమన్లు

న్యూఢిల్లీ: కరూర్ తొక్కిసలాట కేసులో విచారణ కోసం ఈ నెల 19న మరోసారి తమ ఎదుట హాజరు కావాలని తమిళగ వేట్రి కళగం(టీవీకే) పార్టీ అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్‌ని సీబీఐ ఆదేశించింది. ఈ మేరకు సమన్లు జారీ చేసినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో సోమవారం విజయ్‌ను దాదాపు ఆరు గంటలకుపైగా ప్రశ్నించారు. మంగళవారం మరోసారి విచారణకు రావాలని సూచించగా, మరోరోజు రాగలనని విజయ్ బదులిచ్చిన సంగతి తెలిసిందే.

బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

19న నామినేషన్.. 20న అధికారిక ప్రకటన

సాక్షి, న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక మార్పునకు ముహూర్తం ఖరారైంది. ఇటీవలే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నితిన్ నబీన్ సిన్హా నూతన అధ్యక్షుడి పదవి కోసం ఈ నెల 19న నామినేషన్ వేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదకుడిగా నామినేషన్ కార్యక్రమంలో హాజరయ్యే అవకాశముంది. బీజేపీ అంతర్గత వ్యవస్థలో భాగంగా జరిగే ఈ ఎన్నిక ప్రక్రియ పార్టీ క్యాలెండర్‌లో హైప్రొఫైల్ ఈవెంట్‌గా మారనుంది. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ నేతలు, పార్టీలో కేంద్ర సభ్యులు, ముఖ్య పదాధికారులు హాజరయ్యే అవకాశం ఉంది. నామినేషన్ ప్రక్రియ పూర్తయిన మరునాడే 20వ తేదీన బీజేపీ కొత్త అధ్యక్షుడి పేరును అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ ప్రకటనతో పార్టీ నాయకత్వ నిర్మాణంపై స్పష్టత రావడమే కాకుండా, రాబోయే ఎన్నికల సవాళ్లను దృష్టిలో ఉంచుకుని జాతీయ స్థాయిలో సంస్థాగత వ్యూహానికి బలమిచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. బిహార్‌లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నితిన్ నబీన్‌ను డిసెంబర్ 14న బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు.

పాక్ డ్రోన్ల కలకలం.. జవాన్ల కాల్పులు

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ డ్రోన్లు మరోసారి సంచరించాయి. మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో రాజౌరీ జిల్లా మాంజాకోటె సెక్టార్‌లో కొన్ని డ్రోన్లు కనిపించడంతో భద్రతా బలగాలు వాటిపైకి కాల్పులు జరిపాయి. ఆ వెంటనే తిరిగి అవి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి వెళ్లిపోయాయని ఆర్మీ అధికారులు తెలిపారు. డ్రోన్లు డ్రగ్స్ లేదా ఆయుధాలను జారవిడిచాయా అనే అనుమానంతో అవి కనిపించిన ప్రాంతంలో గాలింపు చేపట్టామన్నారు. రాజౌరీలో పాకిస్తాన్ డ్రోన్లు కన్పించడం 3 రోజుల వ్యవధిలో ఇది రెండోసారని చెప్పారు. శుక్రవారం రాత్రి పాక్ డ్రోన్ జారవిడిచిన రెండు పిస్టళ్లు, మూడు మేగజీన్లు, 16 బుల్లెట్లు, ఒక గ్రెనేడ్‌ను జవాన్లు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి సాంబ సెక్టార్‌లో స్వాధీనం చేసుకోవడం తెల్సిందే.

రావణకాష్టంగా ఇరాన్

- ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో 2,003కు పెరిగిన మరణాల సంఖ్య
- పలు బ్యాంక్‌లు, దుకాణాలు దగ్ధం
- ఇంటర్నెట్, ఆన్‌లైన్, మొబైల్ సేవలు బంద్

దుబాయ్/వాషింగ్టన్: ఇరాన్‌లో అనూహ్యంగా పెరిగిన ధరలు, నిరుద్యోగం, ప్రభుత్వ అసమర్థ పాలనతో విసిగిపోయిన జనం నుంచి పెల్లుబికిన ఆగ్రహాగ్ని రోజురోజుకూ మరింతగా విస్తరిస్తోంది. జనం అసంఖ్యాకంగా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ వాణిజ్య సముదాయాలు, బ్యాంక్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వాహనాలు, ఏటీఎంలకు నిప్పు పెడుతున్నారు. ఉద్యమ వార్తలు, పుకార్ల వ్యాప్తిని అడ్డుకునేందుకు అయతొల్లా అలీ ఖమేనీ సారథ్యంలోని ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, మొబైల్ సేవలను స్తంభింపజేసింది. అయితే నాలుగు రోజుల తర్వాత కొందరికి మాత్రం అంతర్జాతీయ ఫోన్‌కాల్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీంతో గత రెండు వారాలుగా తాము పడుతున్న బాధలు, నరకయాతనను పలువురు విదేశాల్లోని తమ బంధువుల ముందు ఏకరవు పెట్టారు. సెంట్రల్ టెహ్రాన్‌లో కనీవినీ ఎరుగని రీతిలో పోలీసులు మోహరించారని దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని బంధువులకు చెప్పారు. ఆన్‌లైన్ సదుపాయం లేక బ్యాంక్‌లలో నగదు లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుండటంతో జనాలకు కరెన్సీ కష్టాలు మొదలయ్యాయి. ఉద్యమకారులను పోలీసులు ఉక్కుపాదంతో అణచివేస్తూ కాల్పులు జరుపుతుండటంతో ఉద్యమసంబంధ ఘటనల్లో ఇప్పటిదాకా 2,003 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న 'హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ' మంగళవారం ప్రకటించింది. వీరిలో 1,850 మంది ఉద్యమకారులుకాగా 135 మంది పోలీసులు ఉన్నారు. అభంశుభం తెలియని 9 మంది చిన్నారులు, ఉద్యమంలో పాల్గొనని 9 మంది సాధారణ జనం సైతం కాల్పుల్లో కన్నుమూశారు. మరోవైపు అమెరికా ఏ క్షణంలోనైనా దాడి చేస్తే ఇరాన్ సైతం ప్రతిదాడులకు దిగడం ఖాయమన్న అంచనాలతో ఇరానియన్లు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఉధృతంగా కొనసాగుతున్న ఆందోళనల ధాటికి దుకాణాలు మూతబడుతున్నాయి. నిరంకుశ, ఛాందసవాద ఖమేనీ గద్దె దిగి ప్రజాస్వామ్యయుత పాలన కావాలంటూ వేలాదిగా జనం వీధుల్లో నిరసనోద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. పరిస్థితి అదుపుతప్పుతోందని భావించిన ఖమేనీ సర్కార్ పోలీసులను రంగంలోకి దింపి లాఠీచార్జ్, బాష్పవాయుగోళాల ప్రయోగం, తప్పనిసరి పరిస్థితుల్లో తుపాకులకు పనిచెప్తోంది. పోలీసులు, ఉద్యమకారులకు మధ్య ఘర్షణల్లో వేలాది మంది గాయపడ్డారు. గత రెండువారాల వ్యవధిలో 10,700 మందికిపైగా నిరసనకారులను ప్రభుత్వం అరెస్ట్‌చేసింది.

ఉద్యమకారుడు ఇర్ఫాన్‌ను ఉరితీస్తాం..

సుప్రీంకమాండర్ ఖమేనీని దూషిస్తూ గత గురువారం జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొన్న నేరానికి 26 ఏళ్ల ఉద్యమకారుడు ఇర్ఫాన్ సొల్తానీని బుధవారం ఉరితీస్తామని ఖమేనీ ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అన్యాయంగా ఇర్ఫాన్‌ను ప్రభుత్వం బలితీసుకుంటోందని, అంతర్జాతీయ సమాజం ఈ దారుణాన్ని అడ్డుకోవాలని 'హెంగ్వా ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్' సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. టెహ్రాన్ శివారు కరాజ్‌లోని ఫర్దీస్ ప్రాంతానికి చెందిన ఇర్ఫాన్‌ను జనవరి 8వ తేదీన పోలీసులు అరెస్ట్‌చేశారు. దేవునిపై యుద్ధం ప్రకటించాడని ఇర్ఫాన్‌పై నేరాభియోగాలు మోపి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎక్కువైంది. ఒక పౌరుడి ప్రాణాలు తీసేందుకు ఖమేనీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని ఆగమేఘాల మీద అమలు చేయడం జీవితంలో ఎప్పుడూ చూడలేదని టెహ్రాన్‌వాసులు అసహనం వ్యక్తంచేశారు. ఇర్ఫాన్‌ను చివరిసారిగా కలిసేందుకు 11వ తేదీన కుటుంబసభ్యులకు అనుమతి ఇచ్చారు. ఇర్ఫాన్ సోదరి స్వయంగా న్యాయవాది అయినా కూడా ఆమె ఈ కేసు వాదించకుండా ప్రభుత్వం అడ్డుకుంది. మరోవైపు ఇరాన్‌లో ఉంటున్న తమ పౌరులు తక్షణం ఆ దేశాన్ని వీడాలని అమెరికా మంగళవారం ఒక అడ్వైజరీని జారీచేసింది.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన టెహ్రాన్‌లో శుక్రవారం నాటి ప్రభుత్వ వ్యతిరేక నిరసనల ఫొటో

నేనున్నా.. రెచ్చిపోండి: ట్రంప్

ఆందోళనలను మరింత రెచ్చగొట్టేలా ట్రంప్ మాట్లాడారు. ఈ మేరకు 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ పెట్టారు. '' ఇరానియన్లు దేశభక్తులు. నిరసనోద్యమాన్ని మరింత ఉధృతం చేయండి. రాజ్యాంగబద్ధ సంస్థలను మీ వశం చేసుకోండి. హంతకులు, దాడులు చేసే వారి పేర్లను రాసిపెట్టుకోండి. మనందరం కలిసి వాళ్ల అంతుచూద్దాం. దాడులకు వాళ్లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. దారుణ హత్యోదంతాలు ఆగేదాకా ఇరాన్ ప్రభుత్వంతో నేను ఎలాంటి చర్చలు జరపబోను. అందుకే ఇరాన్ అత్యున్నతాధికారులతో అన్నిరకాల సమావేశాలను మంగళవారం రద్దు చేసుకున్నా. మీకు సాయం చేయబోతున్నాం. త్వరలోనే మీకు మా సాయం అందుతుంది. మేక్ ఇరాన్ గ్రేట్ ఎగేన్'' అని ట్రంప్ రాసుకొచ్చారు. అయితే సాయం ఏ రూపంలో చేయబోతున్నారో ట్రంప్ వెల్లడించలేదు. అయితే అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్‌తో ఫోన్‌లో మంతనాలు జరుపుతున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ చెప్పారు.

ప్రతి కుక్కకాటుకు పరిహారం

ప్రతి మరణానికి కూడా... ● రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడదపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తం చేసింది. ఏబీసీ(ఎనిమల్ బర్త్ కంట్రోల్) చట్టంలోని నిబంధనలను అమలు చేయడంలో దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని తలంటింది. ఇకపై నమోదయ్యే ప్రతి కుక్క కాటు ఘటనకు, ప్రతి మరణానికి భారీ మొత్తంలో పరిహారం చెల్లించాల్సి ఉంటుందని గట్టి హెచ్చరికలు చేసింది. అదేవిధంగా, కుక్కల ప్రేమికులను, వీధి శునకాలకు ఆహారం పెట్టే వారిని కూడా సుప్రీంకోర్టు వదల్లేదు. వీధి కుక్కల దాడులకు వాటికి ఆహారం పెట్టే వారినీ బాధ్యులను చేయాలని పేర్కొంది. 'కుక్కకాటు ఘటనలకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత. ఈ సమస్య దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఈ అంశం పార్లమెంట్ పరిశీలనలో ఉందంటూ 1950ల నుంచీ చెబుతూనే ఉన్నారు. అయితే, ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా సమస్య తీవ్రత వెయ్యి రెట్లు పెరిగింది. ఇది కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే. ఇకపై కుక్కకాటుతో ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వాలను జవాబుదారులుగా చేస్తాం. బాధ్యులైన ప్రభుత్వ యంత్రాంగంపై భారీగా పరిహారం విధిస్తాం' అని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం కరాఖండిగా చెప్పింది.

ఆ కుక్కలను మీ ఇళ్లలో ఉంచుకోండి

కుక్కలకు ఆహారం అందించే వారిని ధర్మాసనం తీవ్రంగా మందలించింది. ఆ వీధి కుక్కలను వారి ఇళ్లకే తీసుకెళ్లాలని సూచించింది. 'కుక్కలకు ఆహారం పెట్టే వారికి కూడా బాధ్యత ఉంటుంది. అంతగా వాటిపై ప్రేమ ఉంటే వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి అక్కడే ఉంచుకోండి. అవి రోడ్లపై సంచరిస్తూ జనాన్ని వెంటాడి కరుస్తూ ఉండటానికి ఎందుకు అనుమతించాలి? కుక్క కాటు ప్రభావం జీవితాంతం ఉంటుంది' అని వ్యాఖ్యానించింది. 'గుజరాత్‌లో ఓ లాయర్‌ను పార్కులో ఉండగా వీధి కుక్కలు గాయపర్చాయి. ఆ కుక్కను పట్టుకునేందుకు ఆ ప్రాంతానికి వెళ్లిన మున్సిపల్ సిబ్బందిపై కుక్కల ప్రేమికులని చెప్పుకునే లాయర్లు దాడి చేశారు' అని ధర్మాసనం తెలిపింది. వీధి కుక్కలన్నింటినీ తొలగించాలని తాము అనడం లేదని, కేవలం నిబంధనలను సరిగ్గా అమలు చేయాలని కోరుతున్నామని ధర్మాసనం పునరుద్ఘాటించింది. 1957 నాటి చట్టబద్ధమైన నిబంధనల అమలుకు సహకరించాలని ఇరు పక్షాల న్యాయవాదులను కోరింది. అనంతరం ఈ కేసుపై విచారణను ధర్మాసనం ఈ నెల 20వ తేదీకి వాయిదావేసింది.

భూతల దాడులకూ సిద్ధమయ్యాం

- ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు భారీ నష్టం
- 100 మందికిపైగా ముష్కరులను అంతం చేశాం
- పాక్ దుస్సాహసానికి దిగితే భూమార్గంలో యుద్ధం జరిగేది
- ఆర్మీ చీఫ్ ద్వివేది వెల్లడి

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌తో పాకిస్తాన్‌కు చావుదెబ్బ తగిలింది. వైమానిక కేంద్రాలు, ఉగ్రవాద స్థావరాలు నేలమట్టమయ్యాయి. భారత సైన్యం కేవలం వైమానిక దాడులకు దిగింది. కానీ, భూతల దాడులకు సైతం మన సైనిక దళాలు సిద్ధమైనట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భూతల దాడులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. పాకిస్తాన్‌లో ముష్కర మూకల అంతు చూడడానికి సంప్రదాయ సైనిక చర్యకు తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. 88 గంటలపాటు ఆపరేషన్ సిందూర్ కొనసాగిందని గుర్తుచేశారు. అప్పట్లో పాకిస్తాన్ గనుక ఏదైనా పొరపాటు చేసి ఉంటే మన సైన్యం భూమార్గం గుండా దాడులకు దిగేదని, కచ్చితంగా సంప్రదాయ యుద్ధం జరిగేదని అన్నారు. ఆధునిక యుగంలో సంప్రదాయ యుద్ధాలకు అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. ఇది అణు యుద్ధాల కాలమని ఉద్ఘాటించారు. కానీ, సంప్రదాయ యుద్ధంతోనూ శత్రువును దెబ్బకొట్టగల సత్తా మనకు ఉందన్నారు. సిందూర్‌లో భాగంగా పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో దాదాపు 100 మందికిపైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హతమయ్యారని ఉపేంద్ర ద్వివేది స్పష్టంచేశారు. పాక్ అణు బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని తేల్చిచెప్పామని వెల్లడించారు. భారత త్రివిధ దళాల మధ్య అద్భుతమైన సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ ఒక స్పష్టమైన ఉదాహరణ అని ఉపేంద్ర ద్వివేది వివరించారు. పాకిస్తాన్‌పై దాడులు చేయడానికి, ప్రతిస్పందించడానికి సైన్యానికి మన ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతూనే ఉందని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో మరోసారి దాడులకు దిగితే తమ ప్రతిస్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని పాకిస్తాన్‌ను హెచ్చరించారు. జమ్మూకశ్మీర్‌లోని పశ్చిమ సరిహద్దుల్లో పరిస్థితి కొంత సున్నితంగా ఉన్నప్పటికీ పూర్తిగా అదుపులోనే ఉందని పేర్కొన్నారు. అక్కడ గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ''2025లో మన భూభాగంపై 31 మంది ఉగ్రవాదులను అంతం చేశాం. వారిలో 65 శాతం మంది పాకిస్తాన్ నుంచి వచ్చినవారే ఉన్నారు. పహల్గాంలో పర్యాటకులపై దాడులకు పాల్పడిన ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్‌లో భాగంగా మట్టుబెట్టాం. ఇప్పుడు దేశంలో చురుగ్గా ఉన్న ఉగ్రవాదుల సంఖ్య సింగిల్ డిజిట్‌కు పడిపోయింది. ఉగ్రవాద ముఠాల్లో కొత్తగా నియామకాలు జరగడం లేదు. సరిహద్దుల్లో ముష్కరుల కదలికలు, వారి మౌలిక సదుపాయాలపై నిఘా పెట్టాం. మాకున్న సమాచారం ప్రకారం ఎనిమిది ఉగ్రవాద క్యాంప్‌లు చురుగ్గా వ్యవహరిస్తున్నాయి. వీటిలో రెండు క్యాంప్‌లు అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో, ఆరు క్యాంప్‌లు నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ) వద్ద ఉన్నాయి. అక్కడ సాగుతున్న కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నాం'' అని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

USES OF METALS IN YOUR DAILY LIFE

METALS AND NON METALS

KEY WORDS

- **PVC:** A type of plastic material that is used to coat electric wires to prevent electrical shock.
- **Allotrope:** Different forms of an element that have different physical and chemical properties.
- **Melting point:** The temperature at which solid Substance becomes a liquid.
- **Metals :** Metals are the elements that conduct heat and electricity and are malleable and ductile. Examples are Iron (Fe), Aluminium (Al), Silver (Ag), Copper (Cu), Gold (Au), Platinum (Pt), Lead (Pb), Potassium (K), Sodium (Na), Calcium (Ca), Magnesium (Mg) etc.,
- **Sonority:** The metal produced ringing sounds said to be sonorous. This property of metal is known as sonority.
- **Ductility:** The physical property of a metal that can be drawn into the thin wire is called ductility.
- **Malleability**: The property by virtue of which metals can be beaten into thin sheets is called malleability.
- **Reactivity Series of Metals:** The order of intensity or reactivity of metal is known as reactivity series. Reactivity of elements decreases on moving from top to bottom in the given reactivity series.
- **Non-Metals:** Non-metals are the elements that do not conduct electricity and are neither malleable nor ductile.
  Examples: Carbon (C), Sulphur (S), Phosphorus (P), Silicon (Si), Hydrogen (H), Oxygen (O), Nitrogen (N), Chlorine (Cl), Bromine (Br), Neon (Ne), Argon (Ar) etc.
- **Mineral:** Minerals are naturally occurring substances which have a uniform composition.
- **Ores:** The minerals from which a metal can be profitably extracted are called ores.
- **Concentration of ores :** The process of removing impurities, such as soil, sand, stone, silicates, etc. from mines ore is known as concentration of ores.
- **Gangue:** Ores which are mined often contain many impurities. These impurities are called gangue.
- **Roasting:** Heating of sulphide ores in the presence of excess air to convert them into oxides is known as roasting.
  $2ZnS(s)+3O_2(g) \xrightarrow{Heat} 2ZnO(s)+2SO_2(g)$
- **Calcination :** Heating of carbonate ores in the limited supply of air to convert them into oxides is known as calcination.
  $ZnCO_3(s) \xrightarrow{Heat} ZnO(s)+CO_2(g)$
  zinc carbonate — zinc oxide — carbon dioxide
- **Reduction:** Heating of oxides of metals to turn them into metal is known as Reduction.
- **Refining or Purification of metals:**
  Refining is a method of removing impurities in order to obtain metals of high purity.
- **Corrosion:** Corrosion is the process of slowly eating up metals by gas and water vapours present in the atmosphere due to the formation of certain compounds like oxide, sulphides, carbonate, etc.
- **Rusting of Iron:** When iron articles come in contact with moisture present in the air the upper layer of iron turns into iron oxide. Iron oxide is brownred in colour and is known as rust. The phenomenon is called rusting of iron.
- **Alloys:** The homogeneous mixture of two or more metals, or a metal and a non-metal is called alloy.

1 MARK QUESTIONS

1. Which reaction is used to join railway tracks
A. Thermit reaction

2. What is the process in which a substance is heated in the presence of excess air
A. Roasting

3. Name the chemical process in which the ore is heated in Limited air
A. Calcination

4. Name an important ore of mercury
A. Cinnabar (Hgs)

5. Which is the most malleable metal
A. Gold.

6. In the electrolytic refining of a metal M, what would you take as the anode, the cathode and the electrolyte?
A.

Cathode	-	Pure metal
Anode	-	Impure metal
Electrolyte	-	Metal salt solution

7. State two ways to prevent the rusting of iron.
A. Ways to prevent rusting of iron are
(a) by painting (b) by galvanizing

8. Give an example of a metal which is Liquid at room temperature
Mercury.

9. What are amphoteric oxides?
Such oxides which react both with acids as well as bases to form salts and water are known as amphoteric oxides.

10. What are alloys?
As alloy is a homogeneous mixture of two or more metals or a metal and a non-metal.

11. Which metal do not Corrode easily?
Gold, platinum.

12. What is meant by ductile?
The ability of metals to be drawn into thin wires is called ductility.

13. Name two metals which are found in nature in the free state?
Gold, Platinum

2 MARKS QUESTIONS

1. Write any two uses of metals in your daily life.
A. Metals are used in
I. making conducting wires.
II. making utensils, jewellery etc.

2. Why cooking pans don't have metal handles?
A. Metals are good conductors of heat and electricity. So the handles of cooking pans are not made of metals. If they are made of metals they also get heated up along with the pan. Then we cannot handle the pan.

3. Write the names of any two ores of Iron.
A. The ores of Iron are.
I. Hematite (Fe_2O_3)
II. Magnetite(Fe_3O_4).

4. Preetham took sulphur powder on a spatula and heated it. He collected the gas evolved by inverting a test tube over it.
a) What will be the action of gas on
i) Dry litmus paper?
ii) Moist litmus paper?
b) Write a balanced chemical equation for the reaction taking place.

A. a) (i) Dry litmus paper - no action
(ii) Moist litmus paper - becomes red
b) $S + O_2 \longrightarrow SO_2$
(sulphur) (sulphur dioxide)

5. What type of oxides are formed when non-metals combine with oxygen?
A. Non-metals combine with oxygen to form acidic oxides or neutral oxides.
(i) Acidic oxide as sulphur dioxide :
$S + O_2 \longrightarrow SO_2$
(sulphur) sulphur dioxide (Acidic)
(ii) Neutral oxide as water :
$2H_2(g)+O_2(g) \longrightarrow 2H_2O(l)$
Oxygen Water(Neutral)

6. Give an example of a metal which :
i) is a liquid at room temperature
ii) can be easily cut with a knife
iii) is the best conductor of heat
iv) is a poor conductor of heat

A. i) Mercury ii) Sodium
iii) Silver iv) Lead

7. Explain the meanings of malleable and ductile?
A. **Malleable:** A metal that can be beaten into thin sheets on hammering is called malleable.
Ductile: A metal which can be drawn into thin wires is called ductile.

8. Why is sodium kept immersed in kerosene oil?
A. Sodium is highly reactive. So it is keep immersed in kerosene oil to prevent its reaction with oxygen, moisture and carbon dioxide of air to prevent accidental fires.

9. You must have seen tarnished copper vessels being cleaned with lemon or tamarind juice. Explain why these sour substances are effective in cleaning the vessels.
A. The sour substances such as lemon or tamarind juice contain acids. These acids dissolve the coating of copper oxide or basic copper carbonate present on the surface of tarnished copper vessels and make them shining red-brown again.

10. Give reasons why copper is used to make hot water tanks and not steel (an alloy of Iron).
A. **Reasons for using copper :**
1. Copper is a better conductor of heat than steel.
2. Copper does not corrode easily. But steel corrodes easily.
3. Copper does not react with water at any temperature, whereas iron reacts with water on heating.

Continued on next page..

4 MARKS QUESTIONS

1. **What is thermit process? mention its applications in daily life.**

A. I. The thermit process is a chemical reaction that involves the reduction of a metal oxide by a more reactive metal.
II. The reaction is highly exothermic and generates a large amount of heat and light.
III. The reaction is used to weld metals such as iron and steel and can also be used to produce small amounts of pure metals.
IV. The process is named after the German chemist Hans Goldsmith it who first developed in the late 19^{th} century.
V. The thermit reaction is also used in the manufacture of various alloys such as ferro chromium and ferro manganese
VI. The thermit process has many applications in daily life such as in the welding of railway tracks in the repairs of heavy machinery and in the production of specialised alloys.

2. **You are given a hammer, a battery, a bulb, wires and a switch.**
a) How could you use them to distinguish between samples of metals and non-metals?
b) Assess the usefulness of these tests in distinguishing between metals and non-metals.

A. a) Metals can be beaten into thin sheets with a hammer without breaking. Non-metals break into pieces when hammered. Metals are malleable, while non-metals are non-malleable. When metals are connected into a circuit using a battery, bulb, wires and switch, current passes through the circuit and the bulb glows. When non-metals (like sulphur) are connected, the bulb does not light up at all. Metals are good conductors of electricity.
b) Because of malleability, metals can be casted into sheets. Metals are good conductors of electricity so these can be used for electrical cables.

3. **Give reasons for the following.**
a) Platinum, gold and silver are used to make jewellery.
b) Sodium, potassium and lithium are stored under oil.
c) Aluminium is a highly reactive metal, yet it is used to make utensils for cooking.
d) Carbonate and sulphide ores are usually converted into oxides during the process of extraction.

A. a) Platinum, gold and silver are used to make jewellery because these are malleable and ductile. These are highly resistant to corrosion.
b) Sodium, Potassium and lithium are very reactive and catch fire when exposed to air. This is due to their low ignition temperature and high reactivity.
c) Aluminium forms a non-reactive layer of aluminium oxide on its surface. This layer prevents aluminium to react with other substances. That's why aluminium is used to make cooking utensils.
d) It is easier to reduce a metal oxide into free metal. Since it is easier to obtain metals from their oxides than from their carbonates or sulphides directly, the carbonate and sulphide ores are first converted to oxides for extracting the metals.

4. **What are amphoteric oxides? Give two examples of amphoteric oxides.**

A. **Amphoteric oxides:** Those metal oxides which show basic as well as acidic behaviour are known as amphoteric oxides. In other words, metal oxides that react with both acids and bases to form salt and water are called amphoteric oxides. Aluminium oxide and zinc oxide are amphoteric in nature.

a) $Al_2O_3(s) + 6HCl(aq) \longrightarrow 2AlCl_3(aq) + 3H_2O(1)$
Aluminium oxide   Hydrochloric acid   Aluminium Chloride   water

$Al_2O_3(s) + 2NaOH(aq) \longrightarrow 2NaAlo_2(aq) + H_2O(1)$
Aluminium oxide   Sodium Hydroxide   SodiumAluminate   water

b) $ZnO + 2HCl \longrightarrow ZnCl_2 + H_2O$
Zinc oxide   Hydrochloric acid   zinc chloride   water

$ZnO + 2NaOH \longrightarrow Na_2ZnO_2 + H_2O$
Zinc oxide   Sodium Hydroxide   Sodium zincate   water

5. **Differentiate between metal and non-metal on the basis of their chemical properties.**

A. Differences between metals and non-metals :

Metal
i) Metals form basic oxides or amphoteric oxides.
ii) Metals replace hydrogen from acids and form salts.
iii) With chlorine, metals form chlorides which are electrovalent.
iv) With hydrogen few metals form hydrides which are electrovalent.

Non-metal
i) Non-metals form acidic or neutral oxides.
ii) Non-metals do not replace hydrogen from acids
iii) With chlorine, non-metals form chlorides which are covalent.
iv) With hydrogen, non-metals form many stable hydrides which are covalent.

6. **A man went door-to-door posing as a goldsmith. He promised to bring back the glitter of old and dull gold ornaments. An unsuspecting lady gave a set of gold bangles to him which he dipped in a particular solution. The bangles sparkled like new but their weight was reduced drastically. The lady was upset but after a futile argument the man beat a hasty repeat. Can you play the detective to find out the nature of the solution he has used?**

A. The dishonest goldsmith dipped the gold bangles in aqua-regia (which contains 1 part of concentrated nitric acid and 3 parts of concentrated hydrochloric acid, by volume). aqua-regia dissolved a considerable amount of gold from gold bangles and hence reduced their weight drastically. The dishonest goldsmith can recover the dissolved gold from aqua-regia by a suitable treatment.

7. **Explain the following.**
i) Minerals
ii) ore
iii) Gangue
iv) Alloy

A: **i) Minerals:** A naturally occurring, inorganic solid substance with a specific chemical composition and a defined crystal structure.
ii) Ore: A naturally occurring mineral or rock from which a valuable metal or element can be extracted profitably.
iii) Gangue: The undesired, non-valuable minerals or impurities that are associated with ore deposits.
iv) Alloy: Alloys are homogeneous mixtures or solid solutions of two or more elements, where at least one element is a metal.

AV Sudhakar
School Assistant (PS),
ZPPHS Chennarayunipalem,
Bogole (M), SPSR Nellore

Daily Quiz 14

1. **The flow of electric current in an acid solution is due to the movement of:**
A) Molecules   B) Electrons only
C) Ions   D) Atoms

2. **Substances whose odour changes in acidic or basic media are called:**
A) Chemical indicators
B) Olfactory indicators
C) Universal indicators
D) Natural indicators

3. **The bright glow of the bulb in HCl solution is due to the presence of more:**
A) OH^- ions
B) Na^+ ions
C) H_3O^+ ions
D) Cl^- ions

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

4. **Universal indicator is used to know the:**
A) Colour of a solution
B) Strength of an acid or base
C) Smell of a solution
D) Density of a solution

5. **How many water molecules are present in one formula unit of copper sulphate?**
A) 1   B) 3   C) 5   D) 7

అమెరికా అండర్-19 క్రికెట్ జట్టులో అమోఘ్ రెడ్డి, నితీశ్, రిత్విక్

రేపటి నుంచి నమీబియా, జింబాబ్వే వేదికగా అండర్–19 పురుషుల టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా ఈవెంట్‌లో అమెరికా జట్టు కూడా బరిలోకి దిగనుంది. 15 మంది సభ్యులతో కూడిన అమెరికా జట్టులో అందరూ భారత సంతతి క్రికెటర్లే ఉండటం విశేషం. ఇందులో ముగ్గురు తెలుగు సంతతి ఆటగాళ్లు అరెపల్లి అమోఘ్ రెడ్డి, అప్పిడి రిత్విక్ రెడ్డి, సునిని నితీశ్ రెడ్డి కూడా ఉన్నారు. ఉత్కర్ష్ శ్రీవాస్తవ అమెరికా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అద్నిత్ జాంబ్, శివ్ శని, అద్వైత్ కృష్ణ, సాహిర్ భాటియా, అర్జున్ మహేశ్, అమరిందర్ గిల్, శబరిష్ ప్రసాద్, అదిత్ కప్పా, సాహిల్ గార్గ్, రాయన్ తాజ్, రిషభ్ షింపి జట్టులో ఇతర సభ్యులుగా ఉన్నారు. గ్రూప్ 'బి'లో ఉన్న అమెరికా జట్టు బులవాయోలో గురువారం జరిగే తొలి మ్యాచ్‌లో భారత జట్టుతో తలపడుతుంది.

అమోఘ్

నితీశ్

రిత్విక్



లక్ష్య సేన్ శుభారంభం

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత నంబర్‌వన్ లక్ష్య సేన్ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో 14వ ర్యాంకర్ లక్ష్య సేన్ 21–12, 21–15తో భారత్‌కే చెందిన 27వ ర్యాంకర్ ఆయుశ్ శెట్టిపై గెలుపొందాడు. ఆయుశ్‌పై లక్ష్య సేన్‌కిది వరుసగా మూడో విజయం కావడం విశేషం. మరో వైపు మహిళల డబుల్స్ విభాగంలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ జోడీ 21–15, 21–11తో ఒర్నిచా–సువాపాయ (థాయ్‌లాండ్) ద్వయంపై గెలిచింది. ప్రుతి మిశ్రా–ప్రియ జంట 11–21, 22–20, 22–24తో లుయ్ లోక్ లోక్–సాంగ్ హియు యాన్ (హాంకాంగ్) జోడీ చేతిలో ఓడిపోయింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీకి చెన్ జియు–ప్రెస్లీ స్మిత్ (అమెరికా) జంట నుంచి వాకోవర్ లభించింది. హరిహరన్–అర్జున్ (భారత్) ద్వయం 21–15, 21–18తో తెయో ఈ యి–ఒంగ్ యెవ్ సిన్ (మలేసియా) జంటపై గెలిపొందారు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో మనీషా–ధ్రువ్ రావత్ (భారత్) జోడీ 9–21, 10–21తో మిదోరికావా–నామి మత్సుయామ (జపాన్) జంట చేతిలో ఓడింది.

సిరీస్ సొంతం చేసుకోవాలని...

నేడు న్యూజిలాండ్‌తో భారత్ రెండో వన్డే

- గెలిస్తే సిరీస్ టీమిండియా ఖాతాలోకి
- మధ్యాహ్నం గం. 1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

రాజ్‌కోట్: సొంతగడ్డపై సమష్టి ప్రదర్శనతో సత్తా చాటుతున్న భారత క్రికెట్ జట్టు... నేడు న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి వన్డేలో గెలిచిన టీమిండియా... ఈ మ్యాచ్‌లోనూ నెగ్గి సిరీస్ చేజిక్కించుకోవాలని భావిస్తోంది. టీమిండియాను గాయాల బెడద వెంటాడుతున్నా... విరాట్ కోహ్లి సూపర్ ఫామ్ జట్టుకు కలిసి రానుంది. సిరీస్ ప్రారంభానికి ముందే రిషభ్ పంత్ గాయపడగా... తొలి మ్యాచ్ సందర్భంగా వాషింగ్టన్ సుందర్‌కు పక్కటెముకల గాయమైంది. దీంతో ఈ ఇద్దరూ సిరీస్ మొత్తానికి దూరమయ్యారు. సుందర్ స్థానంలో ఆయుశ్ బదోనీ తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. అయితే తుది జట్టులో స్థానం కోసం అతడు ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డితో పోటీ పడాల్సి ఉంది. స్టార్ పేసర్ బుమ్రా అందుబాటులో లేకపోవడంతో... గత మ్యాచ్‌లో మన పేసర్లు ఆకట్టుకున్నారు. కానీ స్పిన్నర్లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. మరి ఈ మ్యాచ్‌లో మన స్పిన్ బలగం ఈ లోటును పూడ్చుకుంటుందా చూడాలి. మరోవైపు తొలి వన్డేలో కాన్వే–నికోల్స్ ఆరంభంలో ఉన్నప్పటికీ దాన్ని చివరి వరకు కొనసాగించలేక విఫలమైన న్యూజిలాండ్ జట్టు... అప్పటి నుంచి పాఠాలు నేర్చుకొని సిరీస్‌ను సమం చేయాలని కృతనిశ్చయంతో ఉంది. పిచ్ అటు బ్యాటింగ్‌కు, ఇటు బౌలింగ్‌కు సమానంగా సహకరించనుంది.

ఆ ఇద్దరే అసలు బలం...

టి20, టెస్టు ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న రోహిత్ శర్మ, కోహ్లినే టీమిండియాకు ప్రధాన బలం. గత మ్యాచ్‌లో విరాట్ త్రుటిలో శతకం చేజార్చుకోగా... రోహిత్ శర్మ క్రీజులో ఉన్నంతసేపు తన షాట్‌లతో మెరిపించాడు. ఈ జోడీ మరోసారి చెలరేగితే... కివీస్‌కు కష్టాలు తప్పకపోవచ్చు. జట్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా తొలి వన్డేలో చక్కటి ఇన్నింగ్స్‌లతో కదంతొక్కారు. టీమిండియా ఆడిన గత సిరీస్‌కు గాయం కారణంగా దూరమైన గిల్... హాఫ్‌సెంచరీతో ఆకట్టుకోగా... స్పిన్ బౌలింగ్‌ను బాగా ఆడగల శ్రేయస్ ఒక పరుగుతో అర్ధశతకం కోల్పోయాడు. ఐదో స్థానంలో కుదురైన బ్యాటర్ కనిపించడం లేదు. సుందర్ స్థానంలో బదోనీ, నితీశ్‌లలో ఒకరికి స్థానం దక్కుతుండగా ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఆడిస్తారా చూడాలి. హైదరాబాదీ సిరాజ్‌తో కలిసి అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా పేస్ భారాన్ని మోయనుండగా... రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నారు.

మిచెల్

సమం చేయాలని...

గత మ్యాచ్‌లో తొలి వికెట్‌కు వందకు పైగా పరుగుల భాగస్వామ్యం నమోదు చేసినప్పటికీ... ప్రత్యర్థికి భారీ లక్ష్యం నిర్దేశించడంలో కివీస్ విఫలమైంది. కాన్వే, నికోల్స్ జట్టుకు శుభారంభాన్ని అందించినా... ఆ తర్వాత క్రీజులోకి వచ్చినవాళ్లు దాన్ని కొనసాగించలేకపోయారు. మిచెల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. సీనియర్ ఆటగాళ్లు అందుబాటులో లేకపోవడంతో న్యూజిలాండ్ జట్టులో అనుభవరాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విల్ యంగ్, గ్లెన్ ఫిలిప్స్, హే, బ్రేస్‌వెల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చాల్సిన అవసరముంది. బౌలింగ్‌లో ఆరున్నర అడుగుల పొడగరి జేమీసన్ సత్తా చాటుతుండగా... ఫౌల్క్స్, క్లార్క్ కీలకం కానున్నారు. గత మ్యాచ్‌లో ఆకట్టుకున్న భారత సంతతి లెగ్ స్పిన్నర్ ఆదిత్య అశోక్‌పై ఆ జట్టు భారీ ఆశలు పెట్టుకుంది.

తుది జట్లు (అంచనా)

భారత్: గిల్ (కెప్టెన్), రోహిత్, కోహ్లి, శ్రేయస్, రాహుల్, నితీశ్ రెడ్డి/ఆయుశ్ బదోనీ, జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్, అర్ష్‌దీప్, సిరాజ్.
న్యూజిలాండ్: బ్రేస్‌వెల్ (కెప్టెన్), కాన్వే, నికోల్స్, యంగ్, మిచెల్, హే, ఫిలిప్స్, క్లార్క్, జేమీసన్, ఫౌల్క్స్, ఆదిత్య అశోక్.

1 రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో భారత జట్టు ఇప్పటి వరకు నాలుగు వన్డేలు ఆడింది. ఒక మ్యాచ్‌లో గెలిచింది (2020లో ఆస్ట్రేలియాపై). మూడింటిలో (2013లో ఇంగ్లండ్ చేతిలో; 2015లో ఆస్ట్రేలియా చేతిలో; 2023లో ఆస్ట్రేలియా చేతిలో) ఓడిపోయింది.

హర్మన్‌ప్రీత్ తడాఖా

- 43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71 నాటౌట్
- గుజరాత్‌పై ముంబై ఘనవిజయం

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ రెండో విజయం అందుకుంది. మంగళవారం జరిగిన పోరులో ముంబై ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై నెగ్గింది. గత రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించిన గుజరాత్‌కు లీగ్‌లో తొలి పరాజయం ఎదురైంది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. జార్జియా వేర్‌హమ్ (33 బంతుల్లో 43 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్. బెత్ మూనీ (26 బంతుల్లో 33; 3 ఫోర్లు, 1 సిక్స్), కనిక (18 బంతుల్లో 35; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. భారతి (15 బంతుల్లో 36 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆఖర్లో మెరిపించింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో దంచికొట్టిన సోఫీ డివైన్ (8) ఈసారి విఫలమైంది. జార్జియా, భారతి అబేధ్యమైన ఆరో వికెట్‌కు 24 బంతుల్లోనే 56 పరుగులు జోడించారు. ఈ జోడీ చివరి రెండు ఓవర్లలో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 39 పరుగులు రాబట్టడం విశేషం. ముంబై బౌలర్లలో షబ్నిమ్, హేలీ మాథ్యూస్, నికోలా కేరీ, అమెలియా కెర్ తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం ముంబై ఇండియన్స్ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 193 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (43 బంతుల్లో 71 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్ధశతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించగా... అమన్‌జ్యోత్ కౌర్ (26 బంతుల్లో 40; 7 ఫోర్లు), నికోలా కేరీ (23 బంతుల్లో 38 నాటౌట్; 6 ఫోర్లు) ఆమెకు అండగా నిలిచారు. గుజరాత్ జెయింట్స్ బౌలర్లలో రేణుక, కాశ్వీ, సోఫీ డివైన్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

కెప్టెన్ ఇన్నింగ్స్

భారీ లక్ష్యం ఎదురుగా ఉన్నా... ముంబై జట్టు అదరక బెదరక ఎదురు నిలిచింది. ఓపెనర్లు కమలిని (13), హేలీ మాథ్యూస్ (22) ఎక్కువసేపు నిలవలేకపోయినా... హర్మన్ జట్టును ముందుండి నడిపించింది. అమన్‌జ్యోత్‌తో కలిసి మూడో వికెట్‌కు 44 బంతుల్లో 72 పరుగులు... నాలుగో వికెట్‌కు నికోలాతో 43 బంతుల్లోనే 84 పరుగులు జత చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. చివరి ఓవర్ రెండో బంతికి ఫోర్ కొట్టి జట్టును గెలిపించింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌కు ఇదే అతిపెద్ద లక్ష్యఛేదన కాగా... ఈ మ్యాచ్ ద్వారా హర్మన్ లీగ్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకుంది.

హర్మన్‌ప్రీత్

స్కోరు వివరాలు

గుజరాత్ జెయింట్స్ ఇన్నింగ్స్: మూనీ (సి అండ్ బి) కెర్ 33; సోఫీ డివైన్ (సి) కమిలిని (బి) షబ్నిమ్ 8; కనిక (సి) నికోలా (బి) హేలీ 35; గార్డ్‌నర్ (ఎల్బీ) (బి) నికోలా 20; జార్జియా (నాటౌట్) 43; ఆయుషి (రిటైర్డ్ అవుట్) 11; భారతి (నాటౌట్) 36; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు)192. వికెట్ల పతనం:** 1–22, 2–64, 3–97, 4–99, 5–136. **బౌలింగ్:** షబ్నిమ్ 4–0–25–1; హేలీ మాథ్యూస్ 3–0–34–1; నికోలా కేరీ 4–0–36–1; అమెలియా కెర్ 4–0–40–1; అమన్‌జ్యోత్ కౌర్ 4–0–48–0; సంస్కృతి 1–0–5–0.
ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: కమలిని (స్టంప్డ్) మూనీ (బి) రేణుక 13; హేలీ (సి) డివైన్ (బి) కాశ్వి 22; అమన్‌జ్యోత్ (సి) గార్డ్‌నర్ (బి) డివైన్ 40; హర్మన్‌ప్రీత్ (నాటౌట్) 71; నికోలా కేరీ (నాటౌట్) 38; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (19.2 ఓవర్లలో 3 వికెట్లకు) 193. వికెట్ల పతనం:** 1–20, 2–37, 3–109. **బౌలింగ్:** రేణుక 4–0–39–1; కాశ్వి 4–0–33–1; రాజేశ్వరి 2–0–22–0; సోఫీ డివైన్ 3.2–0–29–1; జార్జియా 2–0–23–0; తనూజ 3–0–29–0, గార్డ్‌నర్ 1–0–10–0.

డబ్ల్యూపీఎల్‌లో నేడు
యూపీ వారియర్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
రాత్రి 7:30 గంటల నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

మా సినిమాలో పండగ ఎనర్జీని చూస్తారు
- నవీన్ పొలిశెట్టి

మీనాక్షీ చౌదరి, నవీన్ పొలిశెట్టి, నాగవంశీ, రేవంత్, మారి

''మన తెలుగువారికి సంక్రాంతి అనేది ప్రత్యేకమైన పండగ. ఎన్ని బాధలున్నా మర్చిపోయి మన వాళ్లను కలుసుకొని సంతోషంగా ఉంటాం. ఒత్తిడిని పక్కన పెట్టి పిండి వంటలు తింటూ నలుగురితో నవ్వుకుంటూ చాలా సరదాగా ఉంటాం. అలాంటి పండగ ఎనర్జీని మా 'అనగనగా ఒక రాజు' చిత్రంలో చూడబోతున్నారు. మన ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించేలా మా సినిమా ఉంటుంది'' అని నవీన్ పొలిశెట్టి తెలిపారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు'. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించారు. మారి దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ– ''మా మూవీ ట్రైలర్‌కి వచ్చిన అద్భుతమైన స్పందన సినిమాపై మా నమ్మకాన్ని రెట్టింపు చేసింది. ఇదొక పర్ఫెక్ట్ పండగ సినిమా. అందర్నీ అలరించేలా ఉంటుంది'' అని పేర్కొన్నారు. మీనాక్షీ చౌదరి మాట్లాడుతూ– ''కుటుంబంతో కలిసి మా సినిమా చూడండి... హాయిగా నవ్వుకుంటూ ఈ సంక్రాంతి పండగను జరుపుకోండి'' అని చెప్పారు. ''మీ బాధలన్నీ మర్చిపోయి రెండున్నర గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోండి'' అన్నారు మారి. నాగవంశీ మాట్లాడుతూ– ''గోదావరి నేపథ్యంలో జరిగే ఒక అందమైన కథతో 'అనగనగా ఒక రాజు' రూపొందింది. గ్రామీణ నేపథ్యంలో సాగే పొలిటికల్ సెటైర్ ఎపిసోడ్ కూడా ఇందులో ఉంది. కామెడీ, ఎమోషన్, ఫైట్, పాటలు... ఇలా అన్ని అంశాలతో తెరకెక్కిన పండగ సినిమా ఇది'' అని తెలిపారు. బాల నటుడు రేవంత్ (బుల్లిరాజు) మాట్లాడాడు.

సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, అనిల్ రావిపూడి

ఈ సంక్రాంతి కూడా నాకో మంచి జ్ఞాపకం
- దర్శకుడు అనిల్ రావిపూడి

''2026 సంక్రాంతిని కూడా నాకు ఇంత మెమొరబుల్‌గా చేసిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. మళ్లీ మళ్లీ ఇలాంటి మంచి సినిమాలతో మీకు ఆనందాన్ని ఇచ్చి, కృతజ్ఞతలు తెలియజేసుకుంటా. నా కెరీర్‌లో చాలా వేగంగా 25 రోజుల్లో పూర్తి చేసిన స్క్రిప్ట్ 'మన శంకరవరప్రసాద్‌గారు'. నేను రాసిన ప్రతి సీన్‌కి స్ఫూర్తి చిరంజీవిగారే... అందుకే ఆ ఘనత మొత్తం చిరంజీవిగారికి ఇస్తాను'' అని అనిల్ రావిపూడి చెప్పారు. చిరంజీవి హీరోగా నటించిన చిత్రం 'మన శంకరవర ప్రసాద్‌గారు'. నయనతార హీరోయిన్‌గా నటించగా, వెంకటేశ్ ముఖ్య పాత్ర చేశారు. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలైంది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన మెగా బ్లాక్‌బస్టర్ థ్యాంక్ యూ మీట్‌లో చిత్రదర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ– ''చిరంజీవిగారితో పని చేసిన 85 రోజుల్లో ప్రతి రోజూ ఒక బ్యూటిఫుల్ మెమొరీ. సంక్రాంతి వసూళ్లపరంగా మా నిర్మాతలు సాహు, సుష్మిత సంతోషపడాలి. ప్రేక్షకులు ఎంత సంతోషపడ్డారో అలా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరూ ఆనందపడాలి. వెంకీ గౌడ పాత్రని ఒప్పుకున్నందుకు వెంకటేశ్‌గారికి హ్యాట్సాఫ్'' అని తెలిపారు. ''ప్రేక్షకులు మా సినిమాని అద్భుతంగా ఆస్వాదిస్తున్నారు'' అని సాహు గారపాటి అన్నారు. సుష్మిత కొణిదెల మాట్లాడుతూ– ''ఈ సినిమా లాంచింగ్ సమయంలో నాన్నగారు నా పేరు అడిగితే... సుష్మిత కొణిదెల అని చెప్పాను. 'ఆ పేరు నిలబెట్టుకో' అన్నారు. ఇప్పుడు ఆ పేరు నిలబెట్టుకున్నాను అనుకుంటున్నాను'' అని చెప్పారు. సంగీత దర్శకుడు భీమ్స్, నటులు హర్షవర్ధన్, అభినవ్, శ్రీనివాస రెడ్డి, సాయి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ, కెమెరామేన్ సమీర్ రెడ్డి, పాటల రచయితలు రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లో పుష్పరాజ్

అల్లు అర్జున్

'తగ్గేదే లే' అంటూ జపాన్ ప్రేక్షకులను అలరించనున్నాడు పుష్పరాజ్ ('పుష్ప'లో అల్లు అర్జున్ పాత్ర). అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'పుష్ప 2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటించగా, శ్రీలీల ప్రత్యేక పాటలో సందడి చేశారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ మూవీ 2024 డిసెంబరు 5న విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. విడుదలైన 32 రోజుల్లోనే 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ. 1831 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించినట్లు యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పుష్పరాజ్ ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యాడు. ఈ సినిమా 'పుష్ప కున్రిన్'గా ఈ నెల 16న జపాన్‌లో విడుదలవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి పుష్ప మ్యాడ్‌నెస్‌ను గీక్ పిక్చర్స్, షోచికు సంస్థలు జపాన్ స్క్రీన్స్ మీదకు తీసుకొస్తున్నాయి. ఈ నెల 15న జపాన్ థియేటర్లలో ప్రీమియర్స్ ప్రదర్శితం కానున్నాయి. 'పుష్ప కున్రిన్' రిలీజ్ సందర్భంగా అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి టోక్యో చేరుకున్నారు. ఆ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. కాగా 'పుష్ప 2: ది రూల్'లో పుష్పరాజ్ ఎంట్రీ ఫైట్ సీన్ జపాన్ నేపథ్యంలో సాగుతుంది. ఈ సీన్‌లో అల్లు అర్జున్ స్వయంగా జపనీస్‌లో డైలాగ్స్ చెప్పటం ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

''ది రాజా సాబ్' వంటి సినిమా చేయడం అంత సులువు కాదు. ఒక వ్యక్తి ట్రాన్స్‌లోకి వెళ్లాడనే విషయాన్ని విజువల్‌గా స్క్రీన్‌పై చూపించడం చాలా కష్టం. 'ప్రతిరోజూ పండగే' సినిమాను 40 రోజుల్లోనే రాసిన నేను, 'ది రాజా సాబ్' క్లైమాక్స్ సీక్వెన్స్ కోసం రెండు నెలలు స్క్రిప్ట్ రాశాను. ఈ సీన్స్ గురించి నేను, ప్రభాస్‌గారు మాట్లాడుకున్నాం... 'పెన్‌తో రాస్తున్నావా? లేదా గన్‌తో రాస్తున్నావా? డార్లింగ్' అన్నారు ప్రభాస్‌గారు. ఇంకా సంక్రాంతి ఫెస్టివల్ మూడ్ స్టార్ట్ కాకముందే నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల వసూళ్లు సాధించింది. మా 'రాజా సాబ్' ప్రేక్షకులకు నచ్చింది కాబట్టే ఈ స్థాయి కలెక్షన్స్ వచ్చాయి'' అని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందిన చిత్రం 'ది రాజా సాబ్'. నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటించగా, సంజయ్ దత్, బొమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటించారు. టీజీ విశ్వప్రసాద్, కృతీప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 9న విడుదలైంది. ఈ సందర్భంగా దర్శకుడు మారుతి పంచుకున్న విశేషాలు.

ఆ సీన్స్‌లో ప్రభాస్ నటన అద్భుతం అంటున్నారు
- దర్శకుడు మారుతి

- 'ది రాజాసాబ్'లో సైకలాజికల్ ఎలిమెంట్స్‌తో ఓ కొత్త పాయింట్ చూపించాం కాబట్టి ప్రేక్షకులకు రీచ్ కావడానికి కొంత సమయం పడుతుందని ముందే ఊహించాం. 'కొత్త ప్రయత్నం చేశాం డార్లింగ్... ప్రేక్షకులకు చేరువ కావడానికి కొంత టైమ్ పడుతుంది.. నువ్వు ప్రశాంతంగా ఉండు' అని ప్రభాస్‌గారు చెప్పారు. అయితే సినిమా విడుదలైన తర్వాత మేం ట్రైలర్‌లో చూపించిన ప్రభాస్‌గారి ఓల్డ్ గెటప్ సీన్స్ లేవని కొందరు ఫ్యాన్స్ అన్నారు. దీంతో ఈ సీన్స్‌ను యాడ్ చేశాం. కొత్త సీన్స్ యాడ్ చేశాక, సీన్స్ అన్నీ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయని ప్రభాస్‌గారు అన్నారు.
- ప్రభాస్‌గారిలాంటి పాన్ ఇండియా హీరోతో సాదా సీదా హారర్ కామెడీ సినిమా చేయకూడదనే ఈ సినిమాలో సైకలాజికల్, మైండ్ గేమ్ ఎలిమెంట్స్ యాడ్ చేశాను. తొలిసారి చూసినప్పుడు ఈ సినిమా నచ్చుతుంది. రెండోసారి కూడా చూస్తే ఈ సినిమాలోని కాన్సెప్ట్ లోతుగా అర్థం అవుతుంది. మానసికంగా స్ట్రాంగ్‌గా ఉంటే అనుకున్నది సాధించవచ్చనే సందేశాన్ని కూడా ఈ సినిమాలో చూపించాం. హాస్పిటల్ సీన్‌లో రాజా సాబ్ పాత్ర తనకు బుర్ర తిరిగిపోతుందని ఇబ్బంది పడుతుంటాడు. అప్పుడు నానమ్మపై ప్రేమతో దెయ్యంపై గెలుస్తాడు. వేదికపై నేను చాలెంజ్ చేయలేదు. హాస్పిటల్ ఎపిసోడ్‌లో ప్రభాస్‌గారి నటన అద్భుతంగా ఉంటుందనే కాన్ఫిడెన్స్‌తో మాట్లాడాను. నేను చెప్పినట్లుగానే రిలీజ్ తర్వాత ఆ సీన్‌లో ప్రభాస్‌గారి నటన అద్భుతం అని అందరూ అంటున్నారు.
- నేను చిరంజీవిగారి ఫ్యాన్‌ని. ఆయనతో సినిమా చేసే చాన్స్ వస్తే నా లైఫ్ సర్కిల్ ఫుల్ అయిపోయినట్లుగా భావిస్తాను.

నిర్భయ ఘటన ఆధారంగా..

'మర్డర్స్ టూ క్లోజ్, లవ్ టూ ఫార్' వర్కింగ్ స్టిల్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ అత్యాచర ఘటన నేపథ్యంలో 'మర్డర్స్ టూ క్లోజ్, లవ్ టూ ఫార్' అనే సినిమా తెరకెక్కింది. ఈ ఇండో–ఇజ్రాయెల్ సినిమాకు డాన్ వోల్మన్–మంజు ద్వయం దర్శకత్వం వహించారు. సిద్ధార్థ్ నిపోన్ గోస్వామి, షామిన్ మన్నన్, సీమా బిస్వాస్ ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ నెల 15 నుంచి 22 వరకు జరిగే పుణే ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో (పీఐఎఫ్ఎఫ్) ఈ 'మర్డర్స్ టూ క్లోజ్, లవ్ టూ ఫార్' సినిమాను ప్రదర్శించనున్నారు. ఈ నెల 17, 19 తేదీల్లో ఈ సినిమా ప్రదర్శన ఉంటుంది. ''ఢిల్లీలో 2012 డిసెంబరు 28న జరిగిన 'ఢిల్లీ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'కు నేను హాజరయ్యాను. అప్పటికే నిర్భయ ఘటన చోటు చేసుకుంది. ఆ తర్వాత ఈ ఘటనకు వ్యతిరేకంగా మహిళలు చేపట్టిన నిరసనలను నేను ప్రత్యక్షంగా చూశాను. ఆ సమయంలో ఈ సినిమా ఆలోచన వచ్చింది. అస్సాంకు చెందిన నా స్నేహితురాలు మంజు బోరాతో ఈ సినిమా గురించిన నా ఆలోచనను పంచుకున్నాను. ఈ సినిమాను నిర్మించడంతో పాటు నాతో కలిసి దర్శకత్వం వహించేందుకు ఆమె అంగీకరించారు'' అని తెలిపారు వోల్మన్. 'ది డ్రీమర్, హైడ్ అండ్ సీక్, మై మైఖేల్' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన డాన్ వోల్మన్ పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు జ్యూరీ సభ్యుడిగా వ్యవహరించారు.

వెంకీ... పింకీ... ప్రేమ

విక్రమ్, రమ్య

విక్రమ్, రమ్య జోడీగా నటించిన చిత్రం 'వెంకీ పింకీ జంప్'. అజయ్. ఎన్ దర్శకత్వంలో వెంకట్, బాబా నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఆనంద్ రాజా సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు వి. సముద్ర, దర్శక–నిర్మాత సాయివెంకట్, బెజవాడ బేబక్క ముఖ్య అతిథిలుగా హాజరై, ఆడియో బిగ్ సీడీని విడుదల చేశారు. సముద్ర మాట్లాడుతూ– ''మ్యూజిక్ చాలా బాగుంది. 'వెంకీ పింకీ జంప్' మంచి విజయం సాధించాలి'' అన్నారు. ''ఇది యూత్‌ఫుల్ లవ్ స్టోరీ'' అని చెప్పారు అజయ్ .ఎన్. ''వెంకీ పింకీ జంప్'తో మా అబ్బాయి విక్రమ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నందుకు దర్శక–నిర్మాతలకు థ్యాంక్స్'' అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ ఆనంద్ రాజా. ''ఈ చిత్రంలో హీరో, హీరోయిన్‌గా నటించే చాన్స్ ఇచ్చిన దర్శక–నిర్మాతలకు ధన్యవాదాలు'' అన్నారు విక్రమ్, రమ్య.

అగ్నిప్రమాద బాధితులకు వైఎస్సార్‌సీపీ అండ

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరకులు అందిస్తున్న ముద్రగడ గిరిబాబు

రౌతులపూడి: కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంక గిరిజన గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. బాధితులను ఆ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మంగళవారం సార్లంకలో పరామర్శించారు. ఇంటింటికీ వెళ్లి బాధితులను ఓదార్చి వారికి తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, చీరలు, లుంగీలు, టీ షర్టులు, దుప్పట్లు, టవల్స్‌ను పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఆకలితో అలమటిస్తున్న వారందరికీ అల్పాహారం అందించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇల్లు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పునరావాసం కల్పించి, జీవన భృతికి రూ.2 లక్షల పరిహారమివ్వాలని డిమాండ్ చేశారు.

స్కిల్ కేసు మూసివేత రాజ్యాంగ విరుద్ధం

మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్

అనంతపురం: దేశంలో ఎక్కడా లేని రీతిలో సీఎం చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా తనపై ఉన్న కేసులను మూసివేయించుకుంటున్నారని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. మంగళవారం ఆయన అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ఫైబర్ నెట్, లిక్కర్ కేసులను మూసివేయించుకున్న చంద్రబాబు.. ఇప్పుడు అత్యంత సున్నితమైన స్కిల్ కేసునూ క్లోజ్ చేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులను డొల్ల కంపెనీలకు మళ్లించినట్లు అన్ని ఆధారాలతో సహా దొరికిన చంద్రబాబు, జ్యుడీషియల్ రిమాండ్‌లో జైలుకు వెళ్లారని, అప్పట్లో ఆయనపై మోపిన అభియోగాలకు అన్ని ఆధారాలూ ఉన్నాయని చెప్పిన సీఐడీ ఇప్పుడు ఆ ఆరోపణలు వాస్తవం కాదంటూ పేర్కొనడం సిగ్గుచేటని శైలజానాథ్ విమర్శించారు. సీఐడీ మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ పేరుతో తుది నివేదిక ఇవ్వడం, వెంటనే ఆ నివేదికతో చంద్రబాబు కేసు కొట్టివేయించుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. చంద్రబాబు కేసుల మాఫీపై వైఎస్సార్‌సీపీ న్యాయ పోరాటం చేస్తోందని శైలజానాథ్ స్పష్టం చేశారు.

అనంతలో రోజుకో భూ కుంభకోణం

అనంతపురంలో కప్పం అడిగితే ఇవ్వని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు, గన్‌మెన్ దాడి చేయడం దారుణమని శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది రూ.10 లక్షలు, ఈ ఏడాదికి సంబంధించి మరో రూ.10 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారని, దాడి కూడా చేశారని, కప్పం ఇవ్వకుంటే ఫక్రుద్దీన్‌ను, అతడి కుమారుడ్ని చంపేస్తామని హెచ్చరించారని విమర్శించారు. తనపై దాడి జరిగిందని ఎమ్మెల్యే అనుచరుడైన గంగారామ్‌కు ఫక్రుద్దీన్ ఫోన్ చేస్తే, ఆయన అంత కంటే ఎక్కువగా బెదిరించారని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా, ఆయన అనుచరులు, గన్‌మెన్ ఇలా వ్యవహరిస్తారా ? అని ప్రశ్నించారు. బాధితుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటే.. పోలీసు వ్యవస్థ ఎంతలా దిగజారిపోయిందో స్పష్టమవుతోందన్నారు.

త్వరలోనే రెబల్ స్టార్ ప్రభాస్ పెళ్లి !

కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి

మావుళ్లమ్మ అమ్మవారి సన్నిధిలో శ్యామలాదేవి

భీమవరం (ప్రకాశంచౌక్): మా కుమారుడు రెబల్‌స్టార్ ప్రభాస్ వివాహం భగవంతుని ఆశీస్సులతో త్వరలోనే జరుగుతుందని సీనియర్ హీరో కృష్ణంరాజు సతీమణి ఉప్పలపాటి శ్యామలాదేవి అన్నారు. మంగళవారం ఆమె పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారిని పూర్తి స్వర్ణ వస్త్రంలో చూడాలని ఎంతో ఆశగా ఉందని చెప్పారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తెలియని ఆనందం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ బుద్ధ మహాలక్ష్మి నగేష్, చైర్మన్ బోండాడ నాగభూషణం, ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఉండి వాసు, మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

బాబు 'సంక్రాంతి' బాదుడు!

వాహనాల కొనుగోలుపై 10 శాతం రోడ్ సెస్ మోత

- వాహనదారులపై ఏటా రూ.1,500 కోట్ల భారం
- కేంద్రం జీఎస్టీ రేటు తగ్గించినా.. జనం నడ్డి విరుస్తున్న బాబు
- మరోవైపు టీడీపీ మద్యం సిండికేట్‌పై వరాల జల్లు
- బార్లపై 15 శాతం ఏఆర్‌ఈటీ రద్దు
- ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ.350 కోట్ల గండి

సాక్షి, అమరావతి: పండగ పూట కూడా ప్రజలపై పన్నుల బాదుడే..! అన్నట్లుగా చంద్రబాబు సర్కారు వ్యవహరిస్తోంది. వాహనాల కొనుగోలుపై రహదారి భద్రత పేరుతో రోడ్ సెస్ బాదుడుతో వాహనదారులపై ఏటా రూ.1,500 కోట్ల భారీ ఆర్థిక భారాన్ని మోపింది. మరో చేత్తో పండుగ వేళ టీడీపీ సిండికేట్‌కు అడ్డగోలుగా లాభాలు కట్టబెట్టేందుకు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టింది. ఏటా రూ.350 కోట్లు సిండికేట్‌కు దోచిపెట్టేందుకు పచ్చ జెండా ఊపింది. అందుకోసం హడావుడిగా మంగళవారం వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రబాబు సర్కారు సంక్రాంతి బాదుడు ఇలా ఉంది..!

కేంద్రం కరుణించినా... బాబు పన్నుల కొరడా

కేంద్ర ప్రభుత్వం కరుణించినా చంద్రబాబు మాత్రం ససేమిరా అంటూ రాష్ట్ర ప్రజలపై పన్నుల కొరడా ఝుళిపించారు. జీఎస్టీ రేట్లను కేంద్ర ప్రభుత్వం తాజాగా తగ్గించడంతో కాస్త ఊరట లభించిందనుకునేలోపే.. చంద్రబాబు ఆ మొత్తాన్ని తమ ఖాతాలోకి జమ చేసుకుని పన్నుల భారం ప్రజలపైనే వేశారు. కేంద్ర ప్రభుత్వం 2017 నుంచి వాహన కొనుగోళ్లపై 28 శాతం జీఎస్టీ విధిస్తూ వచ్చింది. ఇటీవలే జీఎస్టీ రేట్లను కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ప్రజలు కొనుగోలు చేసే వాహనాలపై జీఎస్టీ రేటును 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దాంతో 10 శాతం జీఎస్టీ భారం తగ్గిందని ప్రజలు కాస్త ఊరట చెందారు. కానీ దీన్ని చంద్రబాబు సహించలేకపోయారు. రాష్ట్ర ప్రజలకు ఆ మాత్రం కూడా జీఎస్టీ పన్నుల తగ్గింపు ఊరట మిగల్చకూడదని భావించి రోడ్ సెస్ పేరుతో కొత్త పన్ను రూపొందించారు. ఏపీలో వాహనాల కొనుగోళ్లపై 10 శాతం రోడ్ సెస్ విధించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది. ఆమేరకు ప్రజలు కొనుగోలు చేసే వాహనాలపై 10 శాతం రోడ్ సెస్ విధించేందుకు అనుమతినిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకోసం రాష్ట్ర మోటారు వాహనాల చట్టాన్ని సవరించింది.

సద్వినియోగంపై సందేహాలు..

ప్రజలపై పన్నుల భారానికి చంద్రబాబు ప్రభుత్వం రహదారి భద్రత సెస్సు అనే ముసుగు వేసింది. ఆ సెస్సు ద్వారా వసూలు చేసే నిధులు ఎలా వెచ్చిస్తామన్నది వెల్లడించలేదు. రహదారి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు కూడా అందుకోసం వెచ్చించడం లేదనే విషయాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. హోం, వైద్య–ఆరోగ్య, ఆర్ అండ్ బీ శాఖల సంయుక్త కమిటీల ద్వారా ఆ నిధులను వెచ్చించాలి. కానీ ఆ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సెస్సు పేరిట ఏటా వసూలు చేసే రూ.1,500 కోట్లను సద్వినియోగం చేస్తారనే నమ్మకం ఏమాత్రం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

బార్లపై 15 శాతం ఏఆర్‌ఈటీ రద్దు

వాహన కొనుగోలుదారులపై పన్నుల బాదుడు బాదిన చంద్రబాబు ప్రభుత్వం... టీడీపీ మద్యం సిండికేట్ దోపిడీకి మాత్రం తలుపులు బార్లా తెరచింది. రాష్ట్రంలో బార్లపై విధిస్తున్న 15 శాతం 'అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఏఆర్‌ఈటీ)ని రద్దు చేసింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో ఖజానాకు ఏటా రూ.350 కోట్ల మేర గండి పడనుంది. 2014–15లో కూడా ఇదే రీతిలో టీడీపీ సిండికేట్ బార్లు, మద్యం దుకాణాలపై ప్రివిలేజ్ ఫీజును ఏకపక్షంగా రద్దు చేసింది. తద్వారా ఖజానాకు రూ.5,400 కోట్ల మేర గండి కొట్టింది. చంద్రబాబు ప్రభుత్వ అవినీతిని సీఐడీ గతంలోనే ఆధారాలతో సహా నిగ్గు తేల్చింది. చంద్రబాబుతోపాటు అప్పటి మంత్రులు కొల్లు రవీంద్ర తదితరులను నిందితులుగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసింది. ఆ కేసును చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల మూసివేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బార్లపై ఏఆర్‌ఈటీ రద్దు చేస్తూ మరో దందాకు తెర తీసింది.

మద్యం బాటిల్‌పై రూ.10 బాదుడు..

ఇక మద్యం ప్రియులపై కూడా చంద్రబాబు ప్రభుత్వం పన్నుల మోత మోగించింది. ప్రతి మద్యం బాటిల్‌పై రూ.10 చొప్పున ధరలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏటా పన్నుల భారం రూ.270 కోట్లు కాదు... రూ.1,500 కోట్ల బాదుడే

రోడ్ సెస్ పన్నుల భారంపై చంద్రబాబు సర్కారు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. రాష్ట్రంలో ఏటా 73 వేల వాహనాలను విక్రయిస్తారని... ఆ ప్రకారం కొత్తగా విధించిన 10 శాతం రోడ్ సెస్‌తో వాహనాల కొనుగోలుదారులపై నెలకు రూ.22.50 కోట్ల చొప్పున ఏడాదికి రూ.270 కోట్ల భారం పడుతుందని మంత్రులు అధికారికంగా వెల్లడించారు. అయితే ప్రజలపై పడే పన్నుల భారాన్ని ఉద్దేశపూర్వకంగా తక్కువగా చూపించేందుకు యత్నించారు. వాస్తవానికి అందుకు ఏడెనిమిది రెట్లు అధిక భారం పడుతుందని కేంద్ర జీఎస్టీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కేంద్ర జీఎస్టీ విభాగం అధికారిక గణాంకాల ప్రకారం వాహనాలపై 28 శాతం జీఎస్టీ పూర్తిగా అమలులో ఉన్న 2024–25లో రాష్ట్రంలో వాహనాల విక్రయాల ద్వారా రూ.4,200 కోట్ల జీఎస్టీ పన్ను ఆదాయం వచ్చింది. అంటే.. 28 శాతం జీఎస్టీ రేటుతో రూ.4,200 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రేటును కేంద్రం ఇటీవల 18 శాతానికి తగ్గించింది. దాంతో జీఎస్టీ రేటు 10 శాతం తగ్గడంతో ఏడాదికి రూ.1,500 కోట్లు పన్ను ఆదాయం తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వమే అంచనా వేసింది. అంటే రాష్ట్ర ప్రజలకు ఏటా రూ.1,500 కోట్ల మేర ఊరట కలుగుతుందని పేర్కొంది. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఆ 10 శాతం పన్ను ఉపశమనం లేకుండా చేసింది. వాహనాలపై 10 శాతం రోడ్‌సెస్ విధించింది. అంటే రాష్ట్రంలో వాహనాల కొనుగోలుదారులపై ఏటా రూ.1,500 కోట్ల ఆర్థిక భారం పడనుందన్నది స్పష్టమవుతోంది.

లండన్‌లో చేనేత ఖ్యాతి చాటనున్న తెలుగు వ్యక్తి

చండూరు: నల్లగొండ జిల్లా చండూరు పట్టణానికి చెందిన చిలుకూరి శ్రీనివాస్ భారత దేశ చేనేత కళలు, నైపుణ్యాలను లండన్ వేదికగా ప్రపంచానికి చాటనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు అక్కడ జరగనున్న 76వ వర్తక షో 'స్ప్రింగ్ ఫెయిర్'లో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన హ్యాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసే మేడ్ ఇన్ ఇండియా పెవిలియన్‌లో చేనేతపై లైవ్ డెమోకు ఆయన ఎంపికయ్యారు. ఈ లైవ్ డెమోలో మగ్గంపై చీరల తయారీతోపాటు డబుల్ ఇక్కత్, కోటా ఇక్కత్, జమ్దానీ వెరైటీల తయారీ విధానాలను శ్రీనివాస్ ప్రదర్శించనున్నారు.

స్కిల్ స్కామ్ కేసు మూసివేయించుకోవడం అత్యంత హేయం

- చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పరాకాష్ట
- డొల్ల కంపెనీలకు రూ.371 కోట్లు మళ్లించారు
- అక్కడి నుంచి నేరుగా చంద్రబాబు ఖాతాలోకి
- ఆధారాలతో సహా దొరికిపోయిన చంద్రబాబు
- అధికారంలోకి రాగానే కేసు మూసివేయించుకున్న బాబు
- మరికొన్ని కేసులూ నిస్సిగ్గుగా మూసివేయించుకున్నారు
- రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఆధారాలతో సహా పక్కాగా దొరికిపోయినా, సీఎం చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడి, నిస్సిగ్గుగా ఆ కేసు మూసివేయించుకున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికే ఫైబర్‌నెట్, లిక్కర్ కుంభకోణాల కేసులు మూసివేయించుకున్న చంద్రబాబు, ఇప్పుడు అత్యంత హేయంగా స్కిల్ స్కామ్ కేసు కూడా క్లోజ్ చేయించుకున్నారని చెప్పారు. ఆయన మంగళవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. '2014–19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన భారీ కుంభకోణాన్ని మహారాష్ట్రలో జీఎస్టీ అధికారులు గుర్తించడంతో వెలుగులోకి వచ్చింది. ఆ కేసులో అన్ని ఆధారాలతో చంద్రబాబు పక్కాగా దొరికిపోయారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తుందని నాటి ప్రభుత్వం చెప్పిన సీమెన్స్ కంపెనీ కూడా తమకు ఆ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా ప్రకటించింది. ఈ స్కామ్‌లో ప్రభుత్వ నిధులు రూ.371 కోట్లు డొల్ల కంపెనీలకు వెళ్లాయని దర్యాప్తు అధికారులు తేల్చారు. పక్కాగా ఆధారాలు దొరకడంతో చంద్రబాబుకు కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో జైలుకు కూడా వెళ్లారు. తీవ్ర అనారోగ్య కారణాలు చూపి ఆయన బెయిల్ పొందారు. ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశంలో ఎక్కడా, ఎప్పుడూ జరగని విధంగా నిస్సిగ్గుగా ఆ కేసును మూసి వేయించుకుంటున్నారు. ఇది నూటికి నూరు శాతం చంద్రబాబు అధికార దుర్వినియోగమే' అని చెప్పారు.

పిడికెడు మట్టి ఎత్తకుండా రూ.8 వేల కోట్లు ఖర్చా?

'చంద్రబాబు తెలంగాణ సీఎంతో కుమ్మక్కై రాయలసీమకు ఎంతో కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను ఆపేశారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 800 అడుగుల స్థాయిలో కూడా నీరు తరలించేలా ఆ పథకాన్ని చేపట్టిన నాటి సీఎం వైఎస్ జగన్.. వేగంగా పనులు కూడా చేయించారు. ఇప్పుడు దాన్ని చంద్రబాబు స్వార్థప్రయోజనాల కోసం ఆపేశారు. జగన్ హయాంలో సోమశిల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చేది. దాని సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. కానీ ఈ ప్రభుత్వం ఇక్కడా ఒక్క పని కూడా చేయలేదు. పైగా, గత ఏడాదిన్నరలో పిడికెడు మట్టి కూడా ఎత్తకుండా రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా నిస్సిగ్గుగా శుద్ధ అబద్ధాలు చెప్పుకొంటున్నారు. అదే జరిగితే సోమవారం నెల్లూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ నేతలు కండలేరు ప్రాజెక్టు పరిశీలనకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకున్నారు? మా నాయకులను చూసి బాబు సర్కారు ఎందుకు భయపెడుతోంది? చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలి. శ్వేతపత్రం విడుదల చేయాలి. ఈ నెల 19 లోగా అన్ని పార్టీలను ప్రాజెక్టుల వద్దకు తీసుకెళ్లి మీరు చేసిన పనులు చూపించాలి. లేదంటే రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను వైఎస్సార్‌సీపీ నేతలు సందర్శిస్తారు. ఇందుకోసం యుద్ధానికైనా సిద్ధం' అని సతీష్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

మద్యం దుకాణానికి నిప్పుపెట్టించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనంతపురంలోని నంబూరి వైన్స్ షాపు యజమాని ఆరోపణ
- రూ.20 లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని వెల్లడి
- ఇవ్వకపోవడంతో ఈ దారుణానికి పాల్పడ్డారని ఆవేదన

అనంతపురం సెంట్రల్: అనంతపురం రాంనగర్ సమీపంలో జాతీయరహదారి పక్కన ఉన్న నంబూరి వైన్స్ దుకాణానికి మంగళవారం తెల్లవారజామున మూడుగంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మంటలు వ్యాపించిన తరువాత గమనించిన వాచ్‌మెన్ సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. అప్పటికే రూ.3 లక్షలకుపైగా నష్టం వాటిల్లిందని యజమానులు తెలిపారు. ఒక వ్యక్తి మద్యం షాపుపై పెట్రోల్ పోసి నిప్పుపెడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఆ షాపు యజమాని నంబూరి వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ మద్యం షాపు తనకు దక్కినప్పటి నుంచి రూ.20 లక్షలు ఇవ్వాల్సిందేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. సోమవారం రాత్రి కూడా ఫోన్ బెదిరించారన్నారు. డబ్బులు ఇవ్వనందుకు మనుషులను పంపించి నిప్పుపెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశంలో ఉన్న తాము డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సీఎం చంద్రబాబును, మంత్రి లోకేశ్‌ను కోరారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి
శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, (ఎస్.వి. ప్రాణదాన ట్రస్ట్), తితిదే, తిరుపతి
నోటిఫికేషన్

1) కాంట్రాక్ట్ అందజేసిన తేదీ నుండి ఒక సంవత్సర కాలానికి పారామెడికల్ స్టాఫ్ సరఫరా కొరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు 13.01.2026న మ. 3.00 గం. నుండి డౌన్‌లోడ్ కొరకు లభిస్తాయి మరియు బిడ్ల స్వీకరణకు చివరి తేదీ : 27.01.2026న ఉ. 11.00 గం.కు. ఆసక్తి గల, అర్హత గల బిడ్డర్లు టెండరు ప్రకటనలో తెలిపిన నియమ నిబంధనల ప్రకారం తమ బిడ్లు దాఖలు చేయవలెను. మరింత సమాచారం కొరకు www.tirumala.org (or) https://tender.apeprocurement.gov.in దర్శించండి.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.361) Dt: 13-01-2026 — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఎక్స్‌ట్రార్డినరీ
పార్ట్-II-సెక్షన్-3-సబ్-సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 7 జనవరి 2026

PUB/1756

S.O.108 (E)- రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (7A) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో సదరు పట్టికలోని కాలమ్ (3)లో తెలిపిన రాష్ట్రంలో ఎగ్జిక్యూషన్, మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు, పట్టికలోని కాలమ్ (2)లో తెలిపిన విధంగా ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి విధులను నిర్వర్తించడానికి దిగువ పట్టికలోని కాలమ్ (5)లో తెలిపిన అధికారికి కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా అధికారం ఇస్తోంది.

క్ర. సం.	ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు	రాష్ట్రం	జిల్లా	భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి
(1)	(2)	(3)	(4)	(5)
1	తెనాలి–నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 383/04–06 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 275 స్థానంలో 2–లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం	ఆంధ్రప్రదేశ్	బాపట్ల	రెవెన్యూ డివిజినల్ అధికారి, రేపల్లె
2	తెనాలి–నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 386/10–12 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 278 స్థానంలో 2–లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం	ఆంధ్రప్రదేశ్	బాపట్ల	రెవెన్యూ డివిజినల్ అధికారి, రేపల్లె
3	తెనాలి–నిడుబ్రోలు స్టేషన్ల మధ్య కి.మీ. 389/32–34 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 284 స్థానంలో 2–లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం	ఆంధ్రప్రదేశ్	బాపట్ల	రెవెన్యూ డివిజినల్ అధికారి, రేపల్లె

[F. No. CAO/CON/RSP/ROB/LAND AQ/2026/7A/149]
A2224 — మనోజ్ కుమార్, చీఫ్ ఇంజినీర్/ C/RSP

గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

పని ఒత్తిడే కారణం

ఉదయ్‌కుమార్ (ఫైల్)

ఆరిలోవ (విశాఖ): విశాఖలోని ఆరిలోవ ప్రాంతంలో విధుల్లో ఉన్న సచివాలయ ఉద్యోగి గుండెపోటుతో మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఎంసీ 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీలోని 9వ నంబర్ సచివాలయంలో సుంకర ఉదయ్‌కుమార్(40) టౌన్ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. సింహాచలం ప్రాంతానికి చెందిన ఆయన మంగళవారం ఉదయం విధులకు హాజరయ్యారు. ప్రత్యక్ష విధులతో పాటు తూర్పు జోన్ జెడ్సీ శివప్రసాద్ నిర్వహించిన కాన్ఫరెన్స్ కాల్‌లో పాల్గొన్నారు. సంక్రాంతి మూడు రోజుల అనంతరం ఈ నెల 17న అందరూ తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించినట్టు జెడ్సీ శివప్రసాద్ తెలిపారు. అప్పగించిన పని తప్పకుడా చేయాల్సిందేనని, సరిగా పనిచేయనివారి గురించి క్లస్టర్ల వారీగా రిపోర్టు తీసుకొని చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆ ఫోన్ కాల్ కాన్ఫరెన్స్ ముగిసిన వెంటనే ఆరిలోవ ప్రాంతంలో జెడ్సీ శివప్రసాద్ పర్యటనకు వస్తారని తెలిసి తోటి సిబ్బందితో కలసి ఆయన ముడసర్లోవ పార్కు సమీపంలో నిరీక్షిస్తున్న ఉదయ్‌కుమార్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి సిబ్బంది వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్టు నిర్ధారించారు. దీంతో సిబ్బంది కన్నీటిపర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్దకు చేరుకుని బోరున విలపించారు. సంక్రాంతి జరుపుకోవాల్సిన ఇంట్లో విషాదం నింపావంటూ కుటుంబ సభ్యులు రోదన వర్ణనాతీతం.

పని ఒత్తిడే కారణం

ఉదయ్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందడానికి చంద్రబాబు ప్రభుత్వం పెడుతున ఒత్తిడే కారణమని తోటి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊపిరి తీసుకోలేనంతగా పని ఒత్తిడి పెంచారని వాపోయారు. బీపీఎల్, ఎల్ఆర్ఎస్, మాస్టర్ ప్లాన్ రోడ్లు, టౌన్ ప్లానింగ్ స్కీం వంటి పనులతో నిత్యం ఒత్తిడి ఉంటోందని చెప్పారు. దీంతోపాటు సచివాలయం సర్వేలు, ఎన్నికల వర్క్, సెలవు రోజుల్లో కూడా ఉదయం నుంచి రాత్రి వరకు అధికారుల ఫోన్ కాన్ఫరెన్స్‌లు, అన్నీ పనులకూ ఒకేసారి టార్గెట్ ఇచ్చి సమయానికి పూర్తిచేయాలని, లేదంటే మెమోలు ఇవ్వడం చేస్తున్నారని తోటి సిబ్బంది వాపోయారు.

ప్రభుత్వ వేధింపుల వల్లే సచివాలయ ఉద్యోగి మృతి

ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

సాక్షి, అమరావతి: ప్రభుత్వ వేధింపుల కారణంగా మంగళవారం విశాఖ లోని ఆరిలోవ వార్డు సచివాలయంలో ప్లానింగ్ సెక్రటరీ సుంకర ఉదయ్‌కుమార్ హార్ట్ అటాక్‌తో మరణించారని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులతో అన్ని రకాల పనులు చేయిస్తూ తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తోందని తప్పుపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొంతకాలంగా ప్లానింగ్ సెక్రటరీలు వారి సాధారణ విధులతోపాటు బీపీఎస్, ఎల్ఆర్ఎస్, టౌన్ ప్లానింగ్ స్కీమ్స్, బీఎల్‌వో విధులు, సచివాలయంలో సర్వేలు ఒకేసారి నిర్వహిస్తున్నారని తెలిపారు. తెల్లవారింది మొదలు రాత్రి వరకు వారితో పనులు చేయిస్తున్నారన్నారు. సెలవు దినాలలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ నివేదికలు అడుగుతూ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. సచివాలయ ఉద్యోగులు ఈ పని ఒత్తిడిని తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. మంగళవారం మృతి చెందిన ఉదయ్‌కుమార్ అధికారులు నిర్వహించే టెలీ కాన్ఫరెన్స్‌లో ఉండగా తీవ్ర ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణించినట్టు తెలిసిందని పేర్కొన్నారు. ఆ టెలీ కాన్ఫరెన్స్‌లో పైఅధికారులు పండుగ రోజు సర్వేలో పాల్గొనాలని, శనివారంలోపు సర్వే పూర్తి చేయాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించటం వంటి కారణాలు ఉద్యోగి మానసిక ఆందోళనకు కారణమని స్పష్టంగా తెలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అతడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల పట్ల మానవత్వం చూపాలని, వారికి సెలవుల్లో పని చెప్పడం ఆపాలని కోరారు. వారికి సంబంధం లేని పనులు, వలంటీర్ పనులు, ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచే పనులు చేయించడం ఆపాలని డిమాండ్ చేశారు.

భోగి మంటల్లో ప్రైవేటీకరణ జీవో ప్రతులు

నెల్లూరులో భోగి మంటల్లో పీపీపీ జీవోలను వేసి దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కర్నూలులో చంద్రబాబు హామీల ప్రతులను భోగి మంటల్లో కాలుస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి

విశాఖలో మెడికల్ కాలేజీల పీపీపీ జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాష్ట్రంలో పలు చోట్ల దహనం

సాక్షి, విశాఖపట్నం/కర్నూలు(టౌన్)/నెల్లూరురూరల్: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ (పీపీపీ)కు సంబంధించిన జీవోల ప్రతులను విశాఖపట్నంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి దహనం చేశారు. విశాఖలోని మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కేకే రాజు మాట్లాడుతూ.. కూటమి పెద్దల మనసుల్లోని మోసం, వంచన, నిరంకుశత్వం వంటి దుర్గుణాలన్నీ భోగి మంటల్లో కాలిపోవాలని, ఇక నుంచైనా ప్రజలకు మేలు చేయాలని కోరామన్నారు. మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, నియోజకవర్గ సమన్వయకర్తలు మళ్ల విజయప్రసాద్, వాసుపల్లి గణేష్‌కుమార్, మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ పాల్గొన్నారు. అలాగే, చంద్రబాబు మోసాలు, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రతులను, పీపీపీ జీవోలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలులోని వైఎస్సార్ సర్కిల్ వద్ద భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలోనూ మెడికల్ కళాశాలల పీపీపీ జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ అధ్యక్షురాలు కాకాణి పూజిత పాల్గొన్నారు.

సాక్షి బిజినెస్
బుధవారం
14-1-2026

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
250	58
83,628	25,732

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,766	△	31
డోజోన్స్	49,291	▽	299
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,134	▽	6
డాక్స్	25,490	△	84
షాంఘై	4,139	▽	27
నికాయ్	53,549	△	1,609

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.85	90.87
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	120.30	123.29
€	యూరో	ఎస్‌బీఐ	104.00	106.78
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.27	57.63
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	58.23	61.91
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.79	71.44
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.15	24.66
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.66	24.93
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.05	13.88

క్విక్ డెలివరీకి బ్లింకిట్ బై..

అదే బాటలో స్విగ్గీ, జెప్టో

న్యూఢిల్లీ: డెలివరీ వర్కర్లపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆందోళనల నడుమ క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ '10 నిమిషాల్లో డెలివరీ' నినాదాన్ని పక్కన పెట్టింది. జెప్టో, ఇన్‌స్టామార్ట్‌లాంటి మిగతా సంస్థలు కూడా అదే బాటలో నడిచే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. డెలివరీ అగ్రిగేటర్ సంస్థలతో గత వారం భేటీ అయిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఇచ్చిన సూచనల మేరకు కంపెనీలు '10 మినిట్' డెలివరీ డెడ్‌లైన్‌ని తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నాయి. మాండవీయ సారథ్యంలో జరిగిన సమావేశంలో బ్లింకిట్, జెప్టో, జొమాటో, స్విగ్గీలాంటి దిగ్గజాలు పాల్గొన్నాయి. బ్లికింగ్ట్ సత్వరం ఆదేశాలను అమలు చేస్తూ తమ బ్రాండింగ్ నుంచి 10 నిమిషాల్లో డెలివరీ హామీని తొలగించినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. దీనికి తగ్గట్లుగా కంపెనీ తన బ్రాండ్ మెసేజింగ్‌ని కూడా అప్‌డేట్ చేసింది. '10 నిమిషాల్లో 10,000 పైగా ఉత్పత్తుల డెలివరీ' హామీని 'మీ ఇంటి ముంగిట్లోకే 30,000కు పైగా ఉత్పత్తుల డెలివర్ అవుతాయి' అని మార్చింది. ప్రభుత్వం జోక్యం చేసుకోవడాన్ని, 10 మినిట్స్ ఇన్‌స్టంట్ డెలివరీ సిస్టమ్‌కు స్వస్తి పలకడాన్ని గిగ్, ప్లాట్‌ఫాం సర్వీస్ వర్కర్ల యూనియన్ స్వాగతించింది. 10 నిమిషాల డెలివరీని వ్యతిరేకిస్తూ గిగ్ వర్కర్లు నూతన సంవత్సరం రోజున దేశీయంగా సమ్మె నిర్వహించిన సంగతి తెలిసిందే.

వారెవ్వా ఏమి జోరు..

- వెండి @ రూ. 2.71 లక్షలు
- కేజీ ధర రూ. 6,000 అప్
- పసిడి మరో రూ. 400 ప్లస్
- 10 గ్రాములు రూ. 1,45,000కు
- వెండి, పసిడి రోజుకో రికార్డు

న్యూఢిల్లీ: రోజుకో రికార్డు నెలకొల్పుతున్న వెండి, బంగారం మరోసారి దూకుడు ప్రదర్శించాయి. కేజీ వెండి ధర రూ. 6,000 జంప్‌చేసి రూ. 2,71,000ను తాకింది. ఈ బాటలో స్థానిక(ఢిల్లీ) మార్కెట్లో బంగారం 10 గ్రాములు రూ. 400 పెరిగి రూ. 1,45,000కు చేరింది. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వివరాల ప్రకారం వెండి అన్ని పన్నులు కలుపుకుని, పూర్తి స్వచ్ఛత కలిగిన బంగారం ధరలివి. వెరసి మరోసారి పసిడి, వెండి చరిత్రాత్మక గరిష్టాలకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, భౌగోళిక అస్థిరతలు ధరలపై ప్రభావం చూపుతున్నట్లు బులియన్ వర్గాలు మరోసారి తెలియజేశాయి. అంతర్జాతీయంగా అస్థిర పరిస్థితులు తలెత్తినప్పుడు పెట్టుబడులకోసం ఇన్వెస్టర్లు రక్షణాత్మక సాధనాలవైపు చూసే సంగతి తెలిసిందే. సాధారణ ప్రజలతోపాటు.. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు, ఈటీఏఫ్‌లు, అసెట్ మేనేజర్స్ పసిడిలో ఇన్వెస్ట్ చేస్తుంటే.. వెండికి సోలార్, ఈవీ, ఎలక్ట్రానిక్స్ తదితర ఇండస్ట్రియల్ డిమాండ్ సైతం జత కలుస్తోంది.

2 రోజుల్లో రూ. 21,000

గత వారాంతాన వెండి కేజీ రూ. 2,50,000 వద్ద స్థిరపడగా.. సోమవారం రూ. 15,000 జంప్‌చేసి రూ. 2,65,000ను తాకిన విషయం విదితమే. తాజాగా మరో రూ. 6,000 బలపడటంతో రెండు రోజుల్లో 21,000 దూసుకెళ్లింది. 2026లో ఇప్పటివరకూ రూ. 32,000(13.4 శాతం) లాభపడింది. 2025 డిసెంబర్ 31న కేజీ వెండి రూ. 2,39,000 వద్ద ముగిసింది. అన్ని పన్నులు కలుపుకుని 99.9 స్వచ్ఛత పసిడి 10 గ్రాములు సోమవారం రూ. 2,900 ఎగసి రూ. 1,44,600కు చేరగా.. తాజాగా మరో రూ. 400 లాభపడి రూ. 1,45,000ను తాకింది. మరోపక్క గ్లోబల్ మార్కెట్లలోనూ పసిడి ఔన్స్(31.1 గ్రాములు) సోమవారం 4,630 డాలర్ల వద్ద చరిత్రాత్మక గరిష్టానికి చేరింది. ఈ బాటలో వెండి ఔన్స్ 86.26 డాలర్ల వద్ద సరికొత్త గరిష్ట రికార్డ్ సాధించింది. మంగళవారం సైతం న్యూయార్క్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో తొలుత బంగారం(ఫిబ్రవరి కాంట్రాక్ట్) 4,632 డాలర్లకు, వెండి(మార్చి) 88.56 డాలర్లకు చేరడం గమనార్హం!

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
సేఫ్‌గార్డ్ జోష్... స్టీల్ కంపెనీల ఐపీఓ రష్
హై స్పీడ్‌లో కార్ల మార్కెట్

'జెన్' ఇన్ బ్లాక్

యూత్ ఫస్ట్ చాయిస్.. బ్లాక్ బ్యూటీస్

- వైట్ ట్రెండ్‌కు బ్రేక్
- ఐదేళ్లుగా నల్ల కార్ల హవా
- ప్రీమియం ఎడిషన్స్‌పై జెన్ జెడ్, యువత మక్కువ

ఎన్ని రంగులు ఉన్నా తెల్ల రంగు కారు అందమే వేరు. ఆకర్షణీయమైన, ప్రశాంతమైన లుక్, అధిక రీసేల్ వేల్యూలాంటి అంశాల కారణంగా దశాబ్దాలుగా తెల్ల కార్లకు డిమాండ్ కొనసాగుతోంది. కానీ ఇప్పుడు దాని స్థానాన్ని క్రమంగా నల్ల రంగు కార్లు ఆక్రమిస్తున్నాయి. జేటో డైనమిక్స్ డేటా ప్రకారం గత అయిదేళ్లుగా వార్షికంగా తెల్ల కార్ల ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు తగ్గాయి. 2021లో అమ్ముడైన మొత్తం కార్లలో వీటి వాటా 43.9 శాతంగా ఉండగా, 2025లో 40.7 శాతానికి పడిపోయింది. అదే సమయంలో నల్ల రంగు కార్ల అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. 2021లో 14.8 శాతంగా ఉన్న వీటివాటా 2025లో దాదాపు 20.76 శాతానికి ఎగిసింది. పరిశ్రమ సగటుతో పోలిస్తే నల్ల రంగు కార్ల అమ్మకాలు గత అయిదేళ్లుగా భారీగా వృద్ధి చెందాయని మారుతీ సుజుకీ వర్గాలు తెలిపాయి. జెనరేషన్ జెడ్, యువ కొనుగోలుదార్లలో ప్రీమియం ఎడిషన్లు, బ్లాక్ కలర్ కార్లపై ఆసక్తి పెరిగిందని పేర్కొన్నాయి. హ్యుందాయ్ మోటర్స్ 2021లో దేశీయంగా నమోదు చేసిన అమ్మకాల్లో నల్ల కార్ల వాటా 9 శాతంగా ఉండగా 2024 నాటికి (జనవరి–నవంబర్) ఇది 19 శాతానికి పెరిగింది. వ్యక్తిత్వాన్ని వ్యక్తపర్చేందుకు ఉపయోగపడే సాధనంగా కారు మారిందని పరిశ్రమ వర్గాలు వివరించాయి. దీనితో ఆత్మవిశ్వాసం, ప్రీమియం లుక్ ఉట్టిపడే రంగుల వైపు కస్టమర్లు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నాయి.

మారుతున్న అభిరుచులు, మార్కెటింగ్ వ్యూహాలు..

కొనుగోలుదారుల మారుతున్న అభిరుచులు, కార్ల కంపెనీలు అనుసరించే వ్యూహాలతో కూడా నలుపు రంగుకు ప్రాధాన్యం ఏర్పడుతోంది. ప్రీమియం, లైఫ్‌స్టయిల్ ఆధారిత సెగ్మెంట్లలో ముదురు వర్ణాలను ఇండివిడ్యువాలిటీ, హోదా, ఆధునికతకు ముడి పెట్టి ఆటోమొబైల్ కంపెనీలు వాహనాలను ప్రవేశపెడుతున్నాయి. హై ఫ్యాషన్, లగ్జరీ ఉత్పత్తులుగా వాటిని మార్కెటింగ్ చేస్తున్నాయి. తయారీపరంగా కూడా మిగతా తేలికపాటి రంగులతో పోలిస్తే నలుపు రంగుతో పెయింటింగ్ ప్రక్రియ సరళంగా పూర్తవుతుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. నలుపు రంగు అనేది దుమ్మును, చిన్న చిన్న గీతలను అంతగా కనిపించకుండా చేయగలదని వివరించాయి. 2025లో దేశీయంగా అమ్ముడైన మొత్తం స్పోర్ట్ యుటిలిటీ వాహనాల్లో (ఎస్‌యూవీ) దాదాపు 30 శాతం వాటా వాహనాలు నలుపు రంగు వాటిది కాగా, హ్యాచ్‌బ్యాక్‌లలో ఇది 6.77 శాతంగా ఉంది. అంతర్జాతీయంగా చూస్తే యువతరం బోల్డ్ స్టయిల్ స్టేట్‌మెంట్‌గా నలుపు రంగును ఎంచుకుంటుండగా, పెద్దవారు కాస్త తేలికపాటి రంగులను ఎంచుకుంటున్నారు. వేడిమిని ఎక్కువగా గ్రహించే స్వభావం, భారత్‌లో వేడి వాతావరణంలో మెయింటెనెన్స్‌పరమైన సవాళ్లు ఉన్నప్పటికీ మాస్ మార్కెట్ కొనుగోలుదారులు నలుపు ఎస్‌యూవీలను దూకుడుగా కనిపించే స్టయిల్ కోసం ఎంపిక చేసుకుంటుండగా, లగ్జరీ కొనుగోలుదార్లు హోదాకు చిహ్నంగా ఎంచుకుంటున్నారు. – సాక్షి, బిజినెస్‌డెస్క్

హెచ్‌సీఎల్ టెక్ లాభం డౌన్

- క్యూ3లో రూ. 4,076 కోట్లు
- ఆదాయం రూ. 33,872 కోట్లు
- 2,852 మంది ఫ్రెషర్స్‌కు ఉపాధి
- ఒక్కో షేరుకి రూ. 12 డివిడెండ్

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం వార్షికంగా 11 శాతం క్షీణించి రూ. 4,076 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలు నేపథ్యంలో 8.2 కోట్ల డాలర్ల(రూ. 719 కోట్లు) వన్‌టైమ్ కేటాయింపులు ప్రభావం చూపాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 4,591 కోట్లు ఆర్జించింది.తాజా త్రైమాసికంలో నికర లాభం రూ. 4,795 కోట్లుగా నమోదయ్యేదని కంపెనీ పేర్కొంది. అయితే ఇకపై వీటి ప్రభావం ఉండబోదని తెలియజేసింది. కాగా.. మొత్తం ఆదాయం మాత్రం 13 శాతంపైగా ఎగసి రూ. 33,872 కోట్లకు చేరింది. అయితే ఈ ఏడాది క్యూ2తో(త్రైమాసికవారీగా) పోలిస్తే నికర లాభం 4 శాతం నీరసించగా.. ఆదాయం 6 శాతం బలపడింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 12 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఇందుకు ఈ నెల 16 రికార్డ్ డేట్‌కాగా.. 27కల్లా చెల్లించనుంది.

బ్లూచిప్ షేర్లు డీలా

- స్తబ్దుగా ఆర్థిక ఫలితాల సీజన్ ప్రారంభం
- ఆగని విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు
- 250 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- నిఫ్టీకి 58 పాయింట్ల నష్టం

ముంబై: వాణిజ్య సుంకాల విధింపు ఆందోళనల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్ వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఆర్థిక ఫలితాల సీజన్ నిరాశాజనకంగా ప్రారంభం కావడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ 250 పాయింట్లు పతనమై 83,628 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 58 పాయింట్లు కోల్పోయి 25,732 వద్ద నిలిచింది. ఆరంభ లాభాలను నిలుపుకోవడంలో విఫలమైన సూచీలు క్రమంగా నష్టాల బాట పట్టాయి. ఒక దశలో సెన్సెక్స్ 615 పాయింట్లు క్షీణించి 83,263 వద్ద, నిఫ్టీ 187 పాయింట్లు కోల్పోయి 25,603 వద్ద ఇంట్రాడే కనిష్టాలు తాకాయి.

- రంగాల వారీగా బీఎస్‌ఈ ఇండెక్సుల్లో టెలికమ్యూనికేషన్, ఇండస్ట్రియల్స్ 1%, క్యాపిటల్ గూడ్స్, కన్జూమర్ గూడ్స్, కన్జూమర్ డ్యూరబుల్స్, రియల్టీ, ఇంధన ఇండెక్సులు అరశాతం పతనయ్యాయి. ఐటీ, ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్, ఫైనాన్షియల్ సర్వీసెస్, కమోడిటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.

నిరుద్యోగుల జీవితాలతో ఆటలొద్దు: ఎ.రవిచంద్ర

సాక్షి, అమరావతి: నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడటం చంద్రబాబు సర్కారు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర కోరారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గ్రూప్–1, గ్రూప్–2 మెయిన్స్ ఫలితాలు ప్రకటించకుండా కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష నిర్వహించి ఏడాది కావస్తున్నా, కేసులన్నీ క్లియర్ అయినా ఇప్పటికీ ఫలితాలు వెల్లడించకుండా నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు ఆటలాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫలితాలు వెల్లడించవచ్చని కోర్టు ఆదేశించినా ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇకనైనా తన వైఖరి మార్చుకుని వెంటనే గ్రూప్స్ మెయిన్స్ ఫలితాలు ప్రకటించి, నియామకాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

మెడికల్ పీజీ ప్రవేశాలకు కొత్త దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, అమరావతి: నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ (ఎన్‌బీఈ) తగ్గించిన నీట్ పీజీ–2025 కటాఫ్ ప్రకారం మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కొత్త దరఖాస్తులను ఆరోగ్య వర్సిటీ ఆహ్వానించింది. కొత్తగా నీట్ పీజీలో అర్హత సాధించిన అభ్యర్థులు కన్వీనర్, యజమాన్య కోటా ప్రవేశాల కోసం బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

22, 23న ఏపీఈఆర్‌సీ బహిరంగ విచారణ

సాక్షి, అమరావతి: విద్యుత్ చార్జీల టారిఫ్‌పై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఈనెల 22, 23 తేదీల్లో విజయవాడలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)పై ఏపీఈఆర్సీ ఇన్‌చార్జ్ చైర్మన్ పి.వి.ఆర్. రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు, 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని ఆయన వెల్లడించారు.ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఉద్యోగులకు పండుగ ఏది?

ఒక డీఏ విడుదల చేసినట్లుగా చంద్రబాబు సర్కారు హడావుడి

పోలీసులకు ఒక సరెండర్ లీవ్ బకాయి ఇచ్చినట్లుగా ప్రచారం

కానీ, ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగి ఖాతాలోనూ పైసా పడలేదు

కానుకలు కాదు మాయ

"వైఎస్ జగన్ 2019లో అధికారంలోకి రాగానే... హామీ ప్రకారం పది రోజుల్లో 27 శాతం ఐఆర్ ఇచ్చారు. చంద్రబాబు 2024 ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేశారు. గెలిచాక వాటిని పట్టించుకోవడం లేదు. ఉద్యోగుల ఆందోళన పెరిగిపోతుండడంతో ఏదో ఒక మాయ చేస్తున్నారు. దీపావళి కానుక, సంక్రాంతికి తీపి కబురు అంటూ కాలక్షేపం కబుర్లు చెబుతున్నారు తప్ప, మా ఖాతాల్లో మాత్రం డబ్బులు పడడం లేదు"

–ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆవేదన

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు మళ్లీ ఝలక్ ఇచ్చారు. పండుగ కానుకగా ఒక డీఏ, పోలీసులకు బకాయి ఉన్న ఒక సరెండర్ లీవు సొమ్మును విడుదల చేసినట్లు సోమవారం రాత్రి ప్రకటించినా... మంగళవారం సాయంత్రం వరకు ఏ ఒక్క ఉద్యోగికి ఆ మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమకాలేదు. దీంతో అసలు జమ అవుతాయో లేదోనని వారు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బకాయిల విడుదలకు సంబంధించి ఇంకా అధికారిక ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో చంద్రబాబు సంక్రాంతి కానుక గత ఏడాది ఇచ్చిన దీపావళి ఉత్తుత్తి కానుక వంటిదేనని ఉద్యోగులు నిట్టూరుస్తున్నారు.

ఇప్పుడు సంక్రాంతి కానుకగా ఇచ్చామని చెబుతున్న మొత్తం గత ఏడాది దీపావళి కానుకగా ఇవ్వాల్సి ఉంది. దీనిపై అప్పట్లో... చంద్రబాబు ఉద్యోగ సంఘ నాయకులతో సమావేశమై నానా హంగామా చేశారు. బకాయి ఉన్న నాలుగు డీఏల్లో ఒకటి, పోలీసులకు పెండింగ్‌లో ఉన్న రెండు సరెండర్ లీవ్‌లను రెండు విడతలుగా ఇస్తామని ప్రకటించారు. అయితే, అందుకు విరుద్ధంగా... వెంటనే ఇస్తామన్న డీఏను రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే ప్రయోజనాలతో కలిపి ఇస్తామని జీవోలు జారీ చేశారు. పెన్షనర్లకు మూడు విడతలుగా ఇస్తామని మరో జీవో ఇచ్చారు. దీనిపై ఉద్యోగులు, పెన్షనర్లు భగ్గుమనడంతో తనకు తెలియకుండా జరిగిందంటూ చంద్రబాబు కలరింగ్ ఇచ్చారు. డీఏను 2026, 2027 సంవత్సరాల్లో నాలుగు విడతలుగా ఇస్తామని జీవోను సవరించారు.

దీపావళి కానుకే సంక్రాంతి తీపి కబురు

నాలుగు విడతల్లో ఇస్తామన్నదాంట్లో... ఒక విడత మొత్తాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని ప్రస్తుతం ప్రకటించినట్లు తెలుస్తోంది. కానీ, అది కూడా తమకు రాలేదని ఉద్యోగులు వాపోతున్నారు. అధికారిక ఉత్తర్వులు లేకపోవడంతో సంక్రాంతి కానుక మళ్లీ వచ్చే ఏ పండుగకో అని వెటకారంగా చర్చించుకుంటున్నారు.

- పోలీసుల సరెండర్ లీవుల్లో రెండింటిని గత డిసెంబర్ లోపు రెండు విడతలుగా ఇవ్వాల్సి ఉంది. అందులో ఒకటి ఈ పండుగ కానుకగా ఇస్తున్నట్లు చెప్పారేమోనని భావించినా అదీ పడలేదు.
- చంద్రబాబు తమకు ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేశారని, బకాయిలను దీపావళి కానుక అని చెప్పి అప్పుడు ఇవ్వనేలేదని అంటున్నారు. ఇప్పుడు సంక్రాంతి కానుక అని మభ్యపెడుతుండడంపై ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. నాలుగు డీఏల్లో ఒక్కటి ఇవ్వడానికి ఏడాదిన్నర తర్వాత ఒప్పుకొని దాన్నీ ఇవ్వకుండా నయవంచన చేస్తున్నారని మండిపడుతున్నారు. తమకు రావాల్సిన డీఏ బకాయిలు ఇవ్వకుండా కానుకలంటూ వాయిదాలు వేయడం ఏమిటని నిలదీస్తున్నారు.

ఐదేళ్లలో 11 డీఏలు ఇచ్చిన వైఎస్ జగన్.. 2014-19 మధ్య బాబు పాలనలో 7 డీఏలే

చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా డీఏల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూడక తప్పడం లేదని ఉద్యోగులు అంటున్నారు. ఇప్పుడు కూడా ఒక్క డీఏ ఇవ్వడానికి గిమ్మిక్కులు చేస్తున్నారని మండిపడుతున్నారు. అదే వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో 2019–24 మధ్య ఐదేళ్లలో 11 డీఏలు ఇచ్చారని, చంద్రబాబు 2014–19 కాలంలో ఏడు డీఏలు మాత్రమే ఇచ్చారని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చీ రావడంతోనే ఐఆర్ ఇస్తానని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఆర్భాటంగా ప్రకటించారు. తీరా గెలిచాక పట్టించుకోలేదు. ఉద్యోగులు ఆందోళనలకు సిద్ధం అవుతుండడంతో 14 నెలల తర్వాత దానిపై ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపారు. అందులో చెప్పిన మాటలు కూడా అమలు చేయకుండా కప్పదాటు వైఖరి అవలంబిస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే పీఆర్సీ ఇస్తామని చంద్రబాబు చెప్పారు. కానీ, ఇప్పుడు దానిగురించి కనీసం మాట్లాడడానికే ఇష్టపడడం లేదు. పీఆర్సీ ఇచ్చే ఆలోచన కూడా లేనట్లుంది. అందుకే... కమిషనర్ రాజీనామా చేసినా ఏడాదిన్నరగా మరొకరిని నియమించలేదు. 12వ పీఆర్సీ కమిషన్ ఉనికిలో లేదు. కమిషన్ నియమించడానికే చంద్రబాబు సిద్ధంగా లేనందున.... పీఆర్సీ ఇచ్చే ఉద్దేశం లేదని స్పష్టమవుతోంది.

పెండింగ్ బకాయిలు రూ.35 వేల కోట్లు

ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు రూ.35 వేల కోట్లు ఉన్నా ఇప్పటివరకు ఎంత విడుదల చేశారో చంద్రబాబు చెప్పడం లేదు. వీటిలో ఎప్పుడు ఎంత ఇస్తారో చెప్పకపోవడాన్ని బట్టి ఉద్యోగులు ఈ విషయంలోనూ మోసపోయినట్లుగా భావిస్తున్నారు.

- పోలీసుల రెండు సరెండర్ లీవుల్లో ఒకటి రూ.110 కోట్లు ఇప్పుడు ఇచ్చినట్లు చెబుతున్నా ఎవరికీ జమకాలేదు. ఒక డీఏ బకాయిల్లో రూ.1,100 కోట్లు ఇచ్చామంటున్నా ఖాతాల్లో పడలేదు. ఈ రెండు మినహాయించినా ఇంకా రూ.33,780 కోట్లు ఎప్పటికి వస్తాయోనని ఉద్యోగులు వాపోతున్నారు. టీడీపీ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్, జీపీఎస్ విధానాలను సమీక్షించి జీపీఎస్ కంటే మెరుగైన అందరికీ ఆమోదయోగ్య విధానాన్ని తెస్తామని ప్రకటించారు. కానీ, ఇంకా ఆ ఊసే ఎత్తలేదు. ఇప్పుడు కూడా అందులో ఉన్న చిన్న మెలికను సాకుగా చూపుతూ మొత్తం వ్యవహారాన్నే పక్కన పెట్టేశారు.
- కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం చట్టం చేయగా చంద్రబాబు దాన్ని తుంగలో తొక్కారు. ఒక్క ఉద్యోగిని కూడా క్రమబద్ధీకరించలేదు. కాగా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై పాత విధానాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తూ ఆప్కాస్‌ను ఎత్తివేయడానికి సిద్ధం అవుతుండడంతో ఉద్యోగులు లబోదిబోమంటున్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను దారుణంగా వేధిస్తున్నారు. వారికి పండుగ నాడు తీపి కబురు అని చెబుతున్న మాటలు ప్రచారమేనని స్పష్టమవుతోంది.

సాక్షి SAKSHI.COM
సాక్షి టీవీ ప్రసారాలను నిలిపివేయడం..
చట్టరీత్యా నేరం...
సాక్షి టీవీ ప్రసారాలు మీ హక్కు..
ప్రసారాలను అడ్డుకోవడం చట్టవిరుద్ధం...
ప్రజల కోసమే మా పోరాటం ప్రజా గొంతుకై నినదిస్తాం
వార్తల వెనుక వాస్తవాలు తెలియాలంటే
సాక్షి టీవీ చూడండి
సాక్షి టీవీ ప్రసారాల కోసం...
మీ స్థానిక కేబుల్ ఆపరేటర్‌ను వెంటనే సంప్రదించండి.
డీటీహెచ్‌లో సాక్షి ప్రసారాల కోసం: 1456, 2449, airtel 907, SUN 184
ఇంటర్నెట్‌లో సాక్షి ప్రసారాల కోసం: youtube.com/SakshiNews, Jio Fiber, Xstream
సత్యమేవ జయతే

పల్ప్ ఫ్యాక్టరీలు బకాయిలు చెల్లించేలా చూడండి

సీఎం చంద్రబాబుకు వినతిపత్రాన్ని అందజేసిన మామిడి రైతులు

నారావారిపల్లెలో సీఎం చంద్రబాబుకు సమస్యలను ఏకరవు పెడుతున్న రైతులు, ప్రజలు

సాక్షి టాస్క్‌ఫోర్స్/చంద్రగిరి: పల్ప్ ఫ్యాక్టరీల నుంచి తమకు రావాల్సిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మామిడి రైతులు మంగళవారం సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. నారావారిపల్లెలో చంద్రబాబును పలువురు రైతులు కలిసి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. జిల్లావ్యాప్తంగా 55 వేల ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నట్లు తెలిపారు. 40 వేల మంది రైతులు అహర్నిశలు కష్టపడి మామిడిని పండిస్తే దిగుబడి నాటికి ధరలు పతనం కావడంతో తీవ్రంగా నష్టపోయామని వాపోయారు. పల్ప్ ఫ్యాక్టరీలు కిలో మామిడికి రూ.8, ప్రభుత్వం మరో రూ.4 కలిపి రూ.12 చొప్పున అదనంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. కానీ ఫ్యాక్టరీలు రూ.4లు చొప్పున మాత్రమే చెల్లించి రైతులకు అన్యాయం చేశాయని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లాలోని మామిడి రైతులకు రూ.7కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందన్నారు. వినతిపత్రాన్ని పరిశీలించిన చంద్రబాబు.. చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు

సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తన స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు చంద్రబాబు బహుమతులు అందజేశారు. మహిళల ముగ్గులను పరిశీలించి వారికి బహుమతులు అందించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

ఇంధన సామర్థ్యంతో వ్యయం తగ్గుదల: సీఎస్

సాక్షి, అమరావతి: ఇంధన సామర్థ్య చర్యల ద్వారా విద్యుత్ డిమాండ్ తగ్గడంతో పాటు ప్రభుత్వ ఖర్చులు కూడా తగ్గుతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ కె.విజయానంద్ అన్నారు. సచివాలయం నుంచి మంగళవారం వర్చువల్‌గా నిర్వహించిన ఏపీఎస్‌ఈసీఎం 15వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం, 4వ స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ సమావేశానికి సీఎస్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ విభాగాలు తమ ప్రణాళికల్లో ఇంధన పొదుపు, సామర్థ్య చర్యలను తప్పనిసరిగా చేర్చి, నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేయాలని సూచించారు. డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు, ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ అమలు, పర్ఫార్మ్–అచీవ్ – ట్రేడ్ స్కీమ్, స్టాండర్డ్స్ – లేబెలింగ్, మార్కెట్ సర్వైలెన్స్ వంటి అంశాలపై సమీక్షించారు.

వచ్చేనెలలో పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు

సాక్షి, అమరావతి: పదో తరగతి విద్యార్థులకు వచ్చేనెల 17 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ పరీక్షల టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఫిబ్రవరి 24 వరకు పరీక్షలు జరిగేలా షెడ్యూల్ ఖరారు చేసింది. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఫిజిక్స్, బయలాజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఉంటాయి.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

Hero WORLD'S NUMBER 1
MOTORCYCLE & SCOOTER COMPANY
FOR 25 YEARS IN A ROW
Hero
భవిష్యత్తు ఇష్టపడేది
GLAMOUR X
భారతదేశపు అత్యాధునిక 125cc
క్రూయిజ్ కంట్రోల్
రైడ్ బై వైర్ 3 రైడ్ మోడ్‌లు
పానిక్ బ్రేక్ హెచ్చరిక
పూర్తి LED సిస్టమ్
బహువర్ణాలకు అనుగుణంగా మారే డిస్ప్లే 60+ ఫీచర్లు
ఎక్స్-షోరూమ్ ధర
₹84,809#
భవిష్యత్తు అనుభూతి పొందండి
ఎక్స్ఛేంజ్ బోనస్ ₹2500/-*
కార్పొరేట్ ఆఫర్ ₹2200/-*
Hero GoodLife
Stand a chance to win Gold and Silver Coins and many more assured benefits*
Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or visit us on www.HeroMotoCorp.com. World's no 1 disclaimer - Highest sales for any 2 Wheeler Corporate Entity in the world for Calendar Year 2025 Data source: DNA Consult & Advisory's report Assessment of Global Two Wheelers Market(CY25). Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. Available at select dealerships. *Limited period offer, T&C Apply. #Ex-showroom price of Glamour X Drum variant in Andhra Pradesh.
TOLL FREE NO. 1800 266 0018
Authorised Dealers: GUNTUR - Associated Hero, Ph: 9289922516. Annapurna Motors, Ph: 9289233814, NARASARAOPET - Lotus Motor World, Ph: 9289233907. Associate Dealer: TENALI: 07949293344 BAPATLA: 7273836666 PONNUR: 07949294496 SATTENAPALLI: 07949294498 CHERUKUPALLI: 07949293345. Also Available at: VINUKONDA: 07949294509 MANGALAGIRI: 07949294513 PIDUGURALLA: 9885988625 REPALLE: 9515320031 DACHEPALLI: 9666406417 SANTHAMAGULURU: 9573115012 KAREMPUDI: 9440103681 PHIRANGIPURAM: 9705070555 KROSUR: 8985621002 THULLUR: 9666245777 EPURU: 9133834060
FCB INTERFACE/0429/JANUARY26/TELUGU

సాక్షి
గుంటూరు
బుధవారం, 14, జనవరి, 2026

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 2,900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 38.7890 టీఎంసీలు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 555.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 45,242 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2500, గరిష్ట ధర రూ.4000, మోడల్ ధర రూ.3500 వరకు పలికింది.

ప్రయాణం.. పెను భారం

- స్త్రీశక్తి, బస్సుల కొరత మధ్య నలిగిపోతున్న ప్రయాణికులు
- దూరప్రాంతాల ప్రజలకు అందుబాటులో లేని బస్సులు
- కనీసం సీటు దొరక్క పురుషులకు తప్పని అగచాట్లు
- ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తే అడ్డగోలు చార్జీలతో జేబుకు చిల్లు

సంక్రాంతి అంటే చాలు గ్రామాలకు వెళ్లే వారే ఎక్కువ. ఉద్యోగం, ఉపాధి, విద్య తదితర కారణాలతో నగరాలు, పట్టణాల్లో ఉంటున్న లక్షల మంది పండుగకు తమ స్వగ్రామాల బాట పట్టారు. ఈ సమయంలో ఏపీఎస్‌ఆర్‌టీసీపై ఒత్తిడి భారీగా పెరిగింది. ఈ ఏడాది సంక్రాంతి ప్రయాణాలు మరింత భారంగా మారాయి. బస్సులు సరిపోక, రద్దీ పెరిగి దూరప్రాంతాలకు సర్వీసులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

బస్సు కోసం పరుగు పెడుతున్న ప్రయాణికులు

పట్నంబజారు: గుంటూరు రీజియన్ పరిధిలో సుమారు 412 బస్సులు ఉండగా, వాటిలో 250 నుంచి 300 బస్సుల వరకు స్త్రీ శక్తి పథకం కింద మహిళలే అధికంగా వినియోగిస్తున్నారు. మిగిలిగిన బస్సులను కూడా హైదరాబాద్, చెన్నై, విశాఖపటన్నం, బెంగళూరు ప్రాంతాలకు పంపించలేని దుస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు సంక్రాంతికి సంబంధించి అసలు ఎన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారనేదే ప్రకటించలేదు. ఈ క్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంక్రాంతి రద్దీ దెబ్బకు ప్రయాణికులకు కష్టాలు రెట్టింపయ్యాయి. ఒకవైపు మహిళలకు ప్రయాణ సౌలభ్యం పెరిగినా, మరోవైపు ఆర్టీసీపై భారం గణనీయంగా పెరిగింది. ఫలితంగా సాధారణ ప్రయాణికులు, ముఖ్యంగా దూరప్రాంతాలకు వెళ్లాల్సిన వారు తీవ్రంగా నష్టపోతున్నారు.

అధికారులకు సవాల్

సంక్రాంతి సమయంలో సాధారణ రోజులతో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతుంది. గుంటూరు రీజియన్ పరిధిలో మొత్తం నిత్యం లక్ష మంది రాకపోకలు సాగిస్తున్నారు. వారిలో 60 శాతం మహిళలేనని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, కుటుంబాలతో కలిసి ప్రయాణించే వారు – అందరూ బస్సులపై ఆధారపడతారు. సాధారణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తూ రద్దీని నియంత్రించే ప్రయత్నం చేస్తుంది. ఈసారి బస్సుల సంఖ్య, అవసరానికి తగిన స్థాయిలో లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. గుంటూరు జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్ స్టేషనులో రోజంతా జనమే కనిపిస్తున్నారు. రిజర్వేషన్ లేని ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్సులు వచ్చిన వెంటనే కిటకిటలాడిపోతున్నాయి. నిల్చుని ప్రయాణించాల్సి వస్తోంది.

దూరప్రాంతాలకు బస్సుల కొరత

దూరప్రాంతాలకు సరిపడా బస్సులు కేటాయించలేకపోవడంతో ప్రయాణికుల కష్టాలు రెట్టింపయ్యాయి. గుంటూరు జిల్లా నుంచి శ్రీకాకుళం, విశాఖ ఏజెన్సీ ప్రాంతాలు, రాయలసీమలోని అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు వెళ్లే బస్సులకు డిమాండ్ ఉంది. అందుకు తగిన సంఖ్యలో సర్వీసులు అందుబాటులో లేవు. ఒకవైపు నగరాలు, గ్రామాల మధ్య తక్కువ దూరం కలిగిన రూట్లకు మహిళా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. దీంతో అక్కడే బస్సులను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా దూరప్రాంతాల సర్వీసులు తగ్గిపోయాయి. కొన్ని చోట్ల రోజుకు ఉండే బస్సుల సంఖ్యను సగానికి తగ్గించిన పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. వాహనాల కొరత, ఇప్పటికే చాలావరకు బస్సులు మరమ్మతుల కోసం డిపోలలో నిలిచిపోవడం వలన ఈ దుస్థితి నెలకొంది. కొత్త బస్సుల కొనుగోలు పరిమితంగా ఉండటంతో సామాన్యులకు కష్టాలు తప్పడం లేదు. సిబ్బంది సమస్య కూడా ఆర్టీసీని వెంటాడుతోంది.

పథకంతో తీవ్ర ప్రభావం

ప్రయాణికుల పడిగాపులు

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తోంది. గ్రామీణ మహిళలు ఆసుపత్రులు, మార్కెట్లు, కార్యాలయాలకు వెళ్లేందుకు వెసులుబాటు కలిగినా ఈ రద్దీ సీజన్‌లో ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఒకే బస్సులో టికెట్ తీసుకునే ప్రయాణికులు, ఉచితంగా ప్రయాణించే మహిళలు పెద్ద ఎత్తున ఎక్కుతుండటంతో రద్దీ విపరీతంగా పెరిగింది. సీట్లు లభించక, పురుష ప్రయాణికులు, వృద్ధులు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా దూరప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల సంఖ్య పరిమితంగా ఉండటంతో, ఆ రూట్లకు సాధారణ బస్సులు మళ్లించాల్సి వస్తోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మధ్యలోనే ఇబ్బందులు పడుతున్నారు.

ప్రయాణికుల ఆగ్రహం



బస్సుల కోసం నిరీక్షణ

బస్సులు రాక, సీట్లు దొరక్క, వివరాలు స్పష్టంగా చెప్పేవారు లేక బస్ స్టేషన్లలో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదాలు, నిరసనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో ప్రయాణించే కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్‌లో వెళదామంటే టికెట్ ధరలు రెట్టింపు, మూడింతలు పెరిగాయి. సామాన్య ప్రయాణికుడు ఆర్థికంగా కూడా నష్టపోతున్నాడు. అధికారులు దృష్టి సారించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

న్యూస్‌రీల్

మాయప్పిరాన్ అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో గల అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీవారికి మాయప్పిరాన్ అలంకరణ చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు చిత్ర కవి శ్యాము ఆచార్యులు ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ నెల 14న భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో 8.32 గంటలకు శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని, శ్రీవారి కల్యాణం అనంతరం శ్రీవారికి, అమ్మవార్లకు పుష్పయాగం జరుగుతుందన్నారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించి పుష్పయాగంలో పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందాలని శ్రీవారి సేవా సమాజం కోరింది.

ఆలయ నిర్మాణానికి రూ. ఐదు లక్షల విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన మణికంఠ మోడరన్ రైస్‌మిల్ అధినేత చలువాది బ్రహ్మయ్య రూ.5 లక్షల విరాళం అందజేశారు. ఆలయ కార్యాలయంలో ఈవో నలబోతు మాధవీదేవికి విరాళం మొత్తాన్ని అందించారు. ఆలయ నిర్మాణం వేగంగా జరుగుతోందని, దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఈవో కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ బి.శేఖర్ పాల్గొన్నారు.

ఖేలో ఇండియా గేమ్స్‌కు జెస్సీ రాజ్ ఎంపిక

మంగళగిరి టౌన్: లడక్‌లో ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు జరిగే ఖేలో ఇండియా గేమ్స్–2026కు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీత, అంతర్జాతీయ ఐస్ స్కేటర్ జెస్సీ రాజ్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైంది. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన జెస్సీ రాజ్ ఆంధ్రప్రదేశ్ నుంచి బాలికల విభాగంలో ఎంపికైన ఏకైక స్కేటర్‌గా నిలవడం విశేషం. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న జెస్సీ వ్యక్తిగత ప్రతిభకు నిదర్శంగా నిలవడమే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి షేక్ ఖాజా పేర్కొన్నారు. దీంతో పలువురు క్రీడాకారులు, నాయకులు ఈ ఆమెకు అభినందనలు తెలిపారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

చేబ్రోలు: చేబ్రోలు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల బృందాలు మంగళవారం విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. 3072 సర్వీసులను తనిఖీ చేసి 123 మందిపై కేసులు నమోదు చేసి రూ.5.63 లక్షల జరిమానా విధించినట్లు తెనాలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ తెలిపారు. మీటరు లేకుండా డైరెక్టుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ఐదు కేసులకు రూ.20 వేలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 111 సర్వీసులకు రూ.4.43 లక్షలు, మాల్ ప్రాక్టీస్ సంబంధించి ఏడు కేసులకు రూ.లక్ష జరిమానా విధించినట్లు తెలిపారు. ఈఈ మాట్లాడుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డీపీఈ (విజిలెన్సు) కే రాజశేఖర్, కే రవికుమార్, ఎ.సుందరం బాబు, మల్లికార్జున ప్రసాద్, శ్రీనివాసరావు, స్థానిక ఏఈ బి.శ్రీనివాసరావు, చేబ్రోలు, తెనాలి డివిజన్ వివిధ సెక్షన్ల డీఈఈలు, ఏఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిదానంపాటి అమ్మవారి హుండీ ఆదాయం రూ. 39 లక్షలు

దుర్గి: అడిగొప్పలలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి హుండీ కానుకలు లెక్కించగా రూ. 39,46,887 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సైదమ్మ బాయి తెలిపారు. 95 రోజులపాటు భక్తులు అమ్మవారికి సమర్పించిన హుండీ లెక్కింపును మంగళవారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. కానుకల రూపంలో వచ్చిన ఆదాయాన్ని బ్యాంకు అధికారులకు అందజేసి సంబంధిత రసీదును తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ సిబ్బంది, అర్చక, పరిచారక, నాయీ బ్రాహ్మణులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో యువకుడు గల్లంతు

అమరావతి: కృష్ణా నదిలో స్నానానికి దిగి ఓ యువకుడు గల్లంతయ్యాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఏటూరు గ్రామానికి చెందిన పల్లెగుంట సద్గుణ్ (22) తన ఇద్దరు స్నేహితులతో కలసి ద్విచక్రవాహనంపై మంగళవారం అమరావతి మండల పరిధిలోని దిడుగు ప్రాంతానికి చేరుకున్నారు. దిడుగు అవతల ఒడ్డున స్నానానికి కృష్ణా నదిలో దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ సద్గుణ్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఏటూరు, దిడుగు గ్రామస్తులు నదిలో అతడు గల్లంతైన సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. యువకుని ఆచూకీ కోసం నదిలో గాలిస్తున్నారు.

దూరమైన సంప్రదాయాలు

- అలనాటి సంక్రాంతి పండుగ నిర్వహణ తీరే వేరు
- గ్రామాల్లో హరికీర్తనలు ఆలపించే హరిదాసుల సందడి
- సయ్యాటలతో సందడి చేసే డూడూ బసవన్నలు
- కళాకారులతో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద పండుగ హుషారు
- నేడు అక్కడక్కడే కనిపిస్తున్న నాటి సంప్రదాయ గురుతులు

డూడూ బసవన్న విన్యాసం (ఫైల్)

హరిదాసు సంచారం (ఫైల్)

బుడబుక్కల వారు (ఫైల్)

ప్రత్తిపాడు: సంక్రాంతి.. అంటేనే సంప్రదాయాల కలబోత. ఆ పండుగతో పెనవేసుకున్న సంప్రదాయాలు, సంబరాలు, సరదాలు, అనుభూతులు అన్నీ ఇన్నీ కావు. తెలుగునాట మూడు రోజులపాటు ఉట్టిపడే ఈ పండుగ కళకు తాతల నాటి నుంచి వచ్చే అతిథులు ఎందరో ఉన్నారు. అతిథులంటే మనకు తెలిసిన బంధుమిత్రులు కాదండోయ్... సంక్రాంతి సరదాలను, సంప్రదాయాలు, సంస్కృతినీ మోసుకొచ్చే వారు. కాలం మారుతున్నా.. అలవాట్లు కొత్త పుంతలు తొక్కుతున్నా మన సంస్కృతీసంప్రదాయాలను మరిచిపోకుండా అరుదుగా అక్కడక్కడా ఇంకా మన మూలాలను వారు గుర్తుచేస్తున్నారు.

హరిదాసులు..

తెల్లవారకముందే తెల్లటి వస్త్రాల్లో తలపై అక్షయపాత్రతో, చేతిలో చిడతలతో హరిలో రంగ హరి.. అంటూ హరి నామస్మరణ చేస్తూ భక్తి గీతాలాపనలతో ఇంటి ముంగిటకు వస్తారు హరిదాసులు. ధనుర్మాసం ఆరంభం నుంచి సంక్రాంతి పండుగ ముగిసే వరకు వీధుల్లో సంచరిస్తూ ప్రజలు ఇచ్చే ధాన్యం, పిండివంటలు, కానుకలను స్వీకరిస్తారు. సంక్రాంతి సంప్రదాయానికి వీరిని ప్రతీకలుగా చెప్పవచ్చు.

గంగిరెద్దుల విన్యాసాలు..

గంగిరెద్దులు.. ఈ పేరు చెప్పగానే ముందుగా తెలుగునాట గుర్తుకొచ్చేది మూడురోజుల సంక్రాంతి పండుగ. పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచే గ్రామాల్లో గంగిరెద్దుల సందడి కనిపిస్తుంటుంది. బసవన్నా.. అయ్య గారికి దండమెట్టు.. అంటూ పోషకులు గంగిరెద్దులతో ఇళ్ల ముంగిట చేయించే విన్యాసాలు, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రజలు వీరికి ధనధాన్యాలు, వస్త్రాలు సమర్పిస్తారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు గంగిరెద్దుల విన్యాసాలు చూసేందుకు ఆసక్తి చూపుతుంటారు.

బుడబుక్కల వారు..

చేతిలో ఢమరుకం.. ఒంటిపై నల్లని వస్త్రాలు.. ఒకదానిపై ఒకటి ధరించి తలకు పెద్ద పాగా చుట్టి, నుదుటిన పెద్ద కుంకుమబొట్టు పెట్టుకుని, పెద్ద మీసాలతో భుజంమీద జంపకానా, కోటు ధరించి సంక్రాంతి సమయంలో వీరు గ్రామాల్లో సంచరిస్తుంటారు. భక్తి సంబంధ విషయాలు, భవిష్యత్తును ప్రజలకు వివరిస్తూ నీతి బోధలు చేస్తుంటారు. ఈ జాతి వారు చాలా వరకు కనుమరుగైనప్పటికీ, సంక్రాంతి వేళ మాత్రం గ్రామాల్లో అక్కడక్కడా అరుదుగా కనిపిస్తుంటారు.

కొమ్మదాసరులు..

మన పూర్వీకుల కాలంలో కొమ్మదాసరులు సంక్రాంతి వేళ అధికంగా కనిపించేవారట. వీరు గ్రామాల్లో ఉన్న చెట్లపై కనిపించకుండా కూర్చుని దారిన వచ్చేపోయే వారి జాతకాలను వెటకారంగా, వ్యంగ్యంగా చెప్పేవారట. రాను రానూ కాలం మారడంతో ఎవ్వరూ పట్టించుకునే పరిస్థితులు లేకపోవడంతో, వారే ఓ కొమ్మను చేతిలో పట్టుకుని వేకువజాము నుంచే తిరుగుతున్నారు. కనిపించిన వారందరినీ బంధుమిత్రుల వరసలతో పిలుస్తూ సరదా సరదాగా అల్లరి చేస్తుంటారని చెబుతున్నారు. వీరు కూడా ప్రస్తుతం కనిపించని పరిస్థితి.

జంగమ దేవరులు..

వీరు సంక్రాంతి వేళ కాకుండా.. ఇతర రోజుల్లోనూ గ్రామాల్లో కనిపిస్తుంటారు. వీరికి శివ శిష్యులుగా గ్రామాల్లో పేరు. మెడలో శివలింగం, నుదుటిన విభూది, చేతిలో శంఖం ధరించి భుజానికి సంచీతో గ్రామాల్లో సంచరిస్తుంటారు. ప్రజలు ఇచ్చే భిక్షను స్వీకరించి జంగమేశ్వరునికి వినిపించేలా ఇంటి ముంగిట నిలబడి శంఖం ఊది వెళ్లిపోతారు.

పిట్టల దొరలు.. పగటి వేషగాళ్లూ..

ఇక సంక్రాంతి సంబరాల్లో పగటి వేషగాళ్లూ.. పిట్టల దొరల సందడి కూడా తక్కువేం కాదు. ఈ పెద్ద పండుగ అప్పుడు మాత్రమే కనిపించే ఈ కళాకారుల కళ మాటల్లో చెప్పలేనిది. చేతిలో తుపాకీ పట్టుకుని తలపై టోపీ పెట్టుకుని గ్రామాల్లోనికి వచ్చే పిట్టల దొరలు చేసే మాటల గారడీని మాటల్లో వర్ణించలేం. వారి వాక్చాతుర్యానికి ఎంతటి వారైనా ఫిదా అయ్యి వారెవ్వా అని బహుమానం ముట్టచెప్పాల్సిందే. ఇక పగటి వేషగాళ్లు అంతరించిపోతున్నా.. అక్కడక్కడా పండగ సమయాల్లో మాత్రం మెరుపుతీగల్లా కనిపిస్తుంటారు. పులివేషాలు, దేవుళ్ల వేషాలు.. రకరకాల వేషాలు ధరించి వీధుల్లో తిరుగుతూ దానాలు తీసుకుంటుంటారు.

దుగ్గిరాలలోని కొమ్మూరు కాలువ లాకులు

పశ్చిమ డెల్టాకు 2,258 క్యూసెక్కులు విడుదల

దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజ్ నుంచి పశ్చిమ డెల్టాకు 2,258 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం స్థిరంగా ఉంది. బ్యారేజ్ నుంచి బ్యాంక్ కెనాల్ 48 క్యూసెక్కులు, తూర్పు కాలువకు 288, పశ్చిమ కాలువకు 135, నిజాంపట్నం కాలువకు 135, కొమ్మూరు కాలువకు 1,428 క్యూసెక్కులు విడుదల చేశారు.

19 నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు

పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

పోస్టరు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ

గుంటూరు వెస్ట్: జిల్లాలో ఉచిత పశు వైద్య శిబిరాలను ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. పశు వైద్య శిబిరాల పోస్టర్లను కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్.కె.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటుచేసి శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాలలో గొర్రెలు, మేకలు, పెద్ద పశువులు, లేగ దూడలకు ఉచితంగా నట్టల నిర్మూలన మందులు వేయడం జరుగుతుందని చెప్పారు. గొర్రెలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో కొక్కెర తెగులు నివారణ టీకాలు, అనారోగ్య పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తామని తెలిపారు. రైతులు ఉచిత పశువైద్య శిబిరాలలో అందించే పశు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు అవసరమయ్యే గ్రావెల్, కంకర, రహదారి మెటీరియల్ తదితర అంశాలలో ఎటువంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతుల మంజూరును నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు జాప్యం జరగరాదని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో షేఖ్ ఖాజావలి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, అధికారులు పాల్గొన్నారు.

జన గణనకు సిద్ధం

జిల్లాలో జన గణన కార్యక్రమాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం అమరావతి నుంచి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్ జిల్లా కలెక్టర్లతో జనగణన కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన జనాభా లెక్కల అధికారిగా కలెక్టర్ వ్యవహరించడం జరుగుతుందని, అదనపు ప్రధాన జనాభా లెక్కల అధికారిగా జేసీని నియమించామన్నారు. జిల్లా జనాభా లెక్కల అధికారిగా డి.ఆర్.ఓ, అదనపు జిల్లా జనాభా లెక్కల అధికారులుగా జిల్లా ప్లానింగ్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి, జడ్పీ సీఈవో, సర్వే శాఖ ఏడీ, పంచాయతీరాజ్ అధికారి, జిల్లా ఫారెస్టు ఆఫీసర్ను నియమించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో షేఖ్ ఖాజావలి, జెడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు, ఆర్డీఓ కె. శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, సీపీఓ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మకరజ్యోతి దర్శనం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శబరిమలైలో స్వామి వారు జ్యోతిరూపంలో దర్శనం ఇచ్చే రోజే గుంటూరు సంపత్‌నగర్‌లో వేంచేసియున్న "శ్రీ హరి హరసుత అయ్యప్పస్వామి వారి దేవస్థానము" నందు
ది.14-01-2026 (ఈరోజు), బుధవారము సా॥గం॥ 6-36 ని॥లకు షుమారు
"మకరజ్యోతి" ని దర్శించి స్వామివారి విశేష పూజా కార్యక్రమములు, భజన కార్యక్రమములలో పాల్గొని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా ప్రార్థన.
శ్రీ అయ్యప్పస్వామి భక్తిగీతాల ఆలాపన జరుగును.
స్వామివారి తిరువాభరణములు ఊరేగింపు సా॥గం॥ 5-01 ని॥లకు క్రేన్ ఫ్యాక్టరీ నుండి బయలుదేరును.
శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి వారి దేవస్థానం, సంపత్‌నగర్, గుంటూరు-4. ఫోన్: 2222558
క్రేన్ రిలీజియస్ ట్రస్టు
ట్రస్టు చైర్మన్ : G.V.S.L కాంతారావు
Space Sponsored by : క్రేన్ బెటల్ నట్ పౌడర్ వర్క్స్
KALYANI ADS

పసుపు ధరలు
(మంగళవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 632

కొమ్ములు : 491 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,950	13,775	12,950

కాయలు : 141 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,475	13,775	13,700

మొత్తం అమ్మకాలు : 474 క్వింటాళ్లు

–దుగ్గిరాల

మిర్చి యార్డు సమాచారం
(మంగళవారం ధరలు)

వచ్చిన బస్తాలు	44,140
అమ్మకాలు	50,136
నిల్వ	7,187

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,000–19,000
నంబరు–5	13,500–18,800
341	14,000–20,400

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	12,000–18,400
నంబరు–5	13,000–18,000
341	13,000–19,000

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,500 – 15,500
బాడిగ–355	13,000 – 18,000
దేవనూరు డీలక్స్	13,500 – 20,500
ఆర్మూర్	12,000 – 14,000
తాలుకాయలు	5,500 – 8,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,000–15000
బాడిగ – 355	12,000–17,500
తాలు	5,500 – 8,000

–కొరిటెపాడు (గుంటూరు)

ఆడబిడ్డను హింసిస్తుంటే మాట్లాడవేం నరేంద్ర ?

వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

మాట్లాడుతున్న అంబటి మురళీకృష్ణ, పక్కన లక్ష్మి

పట్నంబజారు: ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర...నీ దగ్గర పని చేసే వ్యక్తి తన భార్యను వేధింపులకు గురిచేస్తూ.. విపరీతంగా హింసిస్తుంటే.. సర్దిచెప్పాల్సింది పోయి స్వయంగా నువ్వు.. నీ కుమార్తె మేమున్నామని ప్రోత్సహించడం వల్ల ఒక బాధితురాలికి తీవ్ర అన్యాయం జరుగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నరేంద్ర వద్ద పని చేసే పాల్‌రాజ్ అనే వ్యక్తి తన భార్య వెంకటేశ్వరమ్మను చిత్రవధ చేస్తుంటే ప్రశ్నించినందుకు తనపై అక్రమ కేసు పెట్టించిన ఎమ్మెల్యే వారం రోజులుగా వెంకటేశ్వరమ్మ కనపడటంలేదని, ఆమె తల్లి నంబూరి లక్ష్మి పెడుతున్న కన్నీటికి సమాధానం చెపుతారా? అని ప్రశ్నించారు. బృందావన్‌గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంళవారం విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ బాధితురాలు తల్లి లక్ష్మీతో కలసి మాట్లాడారు. ఆస్తి కోసం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అనుచరుడు పాల్‌రాజ్ బరితెగించాడని ఆరోపించారు. వెంకటేశ్వరమ్మను ప్రేమ వివాహం చేసుకున్న పాల్‌రాజ్ ఆస్తి కోసం తొలి నుంచి ఆమెను అనేక రకాల వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమె కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందన్నారు. ఒక తోటలో చెట్టుకు కట్టేసి కొడుతూ.. పైశాచిక ఆనందాన్ని పొందుతూ ఆమె తల్లి నంబూరి లక్ష్మికి ఫోన్ చేసి వినిపిస్తూ హింసించాడని పేర్కొన్నారు. బాధ్యత గత ఎమ్మెల్యేగా మహిళను కాపాడాల్సిపోయి పాలరాజ్ అరాచకాలను ప్రోత్సహిస్తున్నాడని మండిపడ్డారు. నాకు ఎమ్మెల్యే సపోర్ట్ ఉందని, నన్ను ఎవరు ఏమి చేయలేరని, నీకు చేతనైంది చేసుకో అని పాలరాజ్ బెదిరింపులకు దిగిన ఆడియోలు ఉన్నాయన్నారు. వెంకటేశ్వరమ్మను కిడ్నాప్ చేసి, మాచవరంలోని పాల్‌రాజ్ సోదరుడు రాజేష్ నివాసంలో పెట్టారని చెబుతున్నారని, తక్షణమే ఆ యువతిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులపై ఉందన్నారు. తక్షణమే బాధితురాలు ఎక్కడ ఉందో ఆచూకీ తెలపాలని, పాలరాజ్ నుండి వెంకటేశ్వరమ్మను రక్షించాలని, లేకుంటే ఆమె తల్లి నిరాహారదీక్షకు కూడా కూర్చుంటుందని చెబుతోందన్నారు. ఆస్తికోసం భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్న పాలరాజ్ పై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నా కుమార్తెను చంపే ప్రయత్నం జరుగుతోంది..

కిడ్నాప్‌కు గురైన బాధితురాలు వెంకటేశ్వరమ్మ తల్లి నంబూరి లక్ష్మి మాట్లాడుతూ తన కుమార్తెను చంపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికే బంగారం, డబ్బులు ఎన్నోసార్లు పాల్‌రాజుకు ఇచ్చామని అయినా తన కుమార్తెపై వేధింపులు ఆగటం లేదన్నారు. ఎకరం ఆస్తి కోసం ప్రేమ వివాహం చేసుకుని, చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అండతో అల్లుడు పాల్‌రాజ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. ఉన్న ఎకరం ఆస్తి కూడా ఇస్తానని, తన కూతురును ప్రాణాలతో అప్పజెప్పాలని వేడుకుంది. ఎమ్మెల్యే నరేంద్ర, పోలీసు అధికారులు స్పందించాలని తన కుమార్తెను క్షేమంగా తీసుకుని రావాలని విన్నవించారు. పాల్‌రాజ్ బెదిరింపుల ఆడియోకాల్స్ రికార్డింగ్లు, ఎమ్మెల్యే ధూళిపాళ్ళతో ఉన్న ఫొటోలను ప్రదర్శించారు.

అభివృద్ధికి వైఎస్సార్ సీపీ వ్యతిరేకంగా కాదు

వైఎస్సార్ సీపీ ఏ రోజు అభివృద్ధికి వ్యతిరేకం కాద న్న విషయాన్ని గుర్తించాలని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా అభివృద్ధి చేయాలనేదే తమ ఉద్దేశమన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో నుంచి వెళ్తున్న ఔటర్ రింగ్ రోడ్డుకు అంత భూమి అవసరం లేదని అభిప్రాయపడ్డారు. నారాకోడూరు వద్ద ఉన్న 80 ఎకరాలు సరిపోతుందని రైతులు చెప్తుంటే, అధికారులు 650 ఎకరాలకు మార్కింగ్ పెట్టారని, ఎలాంటి ముందస్తు నోటీసులు, గ్రామసభలు లేకుండా భూసేకరణ చేపట్టడం సరైన విధానం కాదన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీలకు అవసరం మేరకు మాత్రమే తగిన నష్ట పరిహారం చెల్లించి భూములు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. నారాకోడూరు రైతులు వైఎస్ జగన్‌ను కలవాలి అనుకుంటే.. వారిని కలిసేందుకు కావాల్సిన ప్రయత్నం చేస్తామని హామినిచ్చారు. వ్యాపార దక్పథంతో, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కోరిక మేరకు మాత్రమే భూసేకరణ జరుగుతోందని ఆరోపించారు. రైతుల సంతృప్తి మేరకు భూసేకరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల పాలిట శాపంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల మారారని మండిపడ్డారు. రైతులకు అన్యాయం జరిగితే పోరాటం తప్పదని హెచ్చరించారు.

త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో పేదలకు ఇళ్ల నిర్మాణం

తెనాలిటౌన్: త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో పేదలకు ఇళ్ల నిర్మాణం చేయనున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. రూరల్ మండలం బుర్రిపాలెం గ్రామంలో మంగళవారం ఆయన అధికారులతో కలసి పర్యటించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో సెంట్రల్ స్కీమ్ ద్వారా సొంత ఇంటి స్థలం కలిగిన 91 మంది పేదలకు త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇంటి నిర్మాణం పూర్తిచేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. పూర్తి ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. గ్రామంలోని లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అనంతరం జగ్గడిగుంట పాలెం గ్రామంలోని జగనన్న కాలనీ లే అవుట్‌ను పరిశీలించారు. ఇంటి నిర్మాణాలు పరిశీలించి కాంట్రాక్టర్‌లతో ముచ్చటించారు. నిర్మాణం ఏ దశలో ఉంది, లబ్ధిదారులకు మేలు కలిగేలా నిర్మాణాలు జరుగుతున్నది లేనిది వాకబు చేశారు. నాణ్యత ప్రమాణాలకు లోటు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ఆయన వెంట చీఫ్ ఇంజనీర్ జయరామాచారి, ఎస్ఈ వేణుగోపాల్, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాద్, తెనాలి హౌసింగ్ ఈఈ భాస్కర్, ఏఈ బాలాజీ, తదితరులు ఉన్నారు.

భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య

వీడియోలో భార్య వెంకటరమణ ఫొటో చూపుతున్న మృతుడు వెంకటేశ్వర్లు

లాయర్ బాలాజీ ఫొటో చూపుతున్న మృతుడు

- న్యాయవాదితో వివాహేతర సంబంధం పెట్టుకుని తనపై తొమ్మిది కేసులు పెట్టి, జైలుకు పంపిందని వీడియోలో వాపోయిన మృతుడు
- విడాకులు కావాలంటే రూ.20లక్షలు ఇవ్వాలని వేధించడంతో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య

గుంటూరు రూరల్: భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయిస్తూ, తనను జైలుకు పంపి, ఇబ్బందులకు గురిచేస్తుందనే మానసిక వేదనకు గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ వంశీధర్ తెలిపిన, మృతుడు వీడియో ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేసిన సమాచారం మేరకు... ఏటీ అగ్రహారానికి చెందిన .వెంకటేశ్వర్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మొదటి భార్య అకాల మృత్యువాతకు గురవ్వటంతో అడవితక్కెళ్ళపాడు టిడ్కో హౌస్‌లలో నివాసం ఉండే వెంకటరమణను రెండవ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు కుమార్తె లాయర్ డిగ్రీ పూర్తి చేసుకుని వేముల బాలాజీ అనే వ్యక్తి వద్ద ప్రాక్టీస్‌కు చేరింది. కుమార్తె ప్రాక్టీస్‌కు వెళుతున్న సమయంలో ఆమెకు తోడుగా వెళ్లే వెంకటరమణ, బాలాజీ లాయర్‌తో వివాహేతర సంబంధం ఏర్పరచుకుంది. ఈ విషయమై వెంకటేశ్వర్లు, వెంకటరమణల మధ్య ఘర్షణలు జరుగుతూ ఉండేవి. వివాదాల నేపథ్యంలో వెంకటరమణ, లాయర్ బాలాజీలు ఇరువురు తనపై గతంలో తొమ్మిదికి పైగా అక్రమ కేసులు బనాయించి, తనను జైలుకు కూడా పంపారని వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు ముందు చేసిన వీడియోద్వారా తెలిపాడు. తనపై కేసులు మోపటంతోపాటు తన అన్నదమ్ములు, మొదటి భార్య బిడ్డలపై కూడా అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని వాపోయాడు.

- లాయర్ బాలాజీ అండతో తనను తన భార్య చిత్రహింసలకు గురిచేస్తుందని, తాను కష్టపడి పనిచేసి సంపాదించిన డబ్బుతో పేరేచర్లలోని జగనన్న కాలనీలో ఇంటిని కొనుక్కున్నానని, అయితే అందులోకి కూడా తనను వెళ్లకుండా చేసి ఆ ఇంటిని లాయర్, తన భార్య గెస్ట్ హౌస్‌గా వాడుకుంటున్నారని వీడియో ద్వారా వాపోయాడు. గతంలో తనపై పెట్టిన కేసుల్లో జైలు నుంచి వచ్చాక రాజీ కోసం ప్రయత్నించి తన సొంత ఇంటిని అమ్మి డబ్బులు కూడా తన భార్య వెంకటరమణకు ఇవ్వడం జరిగిందని తెలిపాడు. అనంతరం మళ్లీ తనకు ఫోన్ చేసి రూ 20 లక్షలు ఇస్తే డైవోర్స్ ఇస్తాను, తనపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకుంటానని ఆ లాయర్, తన భార్య వేధిస్తున్నారని, వారి వేధింపులు తట్టుకోలేక తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, తన చావుకు కారణం లాయర్ బాలాజీ, భార్య వెంకటరమణలే కారణమని పేపర్‌పై రాసి, వీడియోద్వారా తెలిపాడు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
- వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావటంతో పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఘటనకు కారణమైన వెంకటరమణను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. లాయర్ బాలాజీ పరారీలో ఉన్నాడని అతడిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తెనాలి దేవదాయశాఖ ఈఓపై మంత్రి ఫైర్

- సెలవుపై వెళ్లాలని ఆదేశం
- సత్యనారాయణ టాకీస్ వేలం వ్యవహారంలో మంత్రి మనోహర్ ఆగ్రహం
- వేలం నాడే 'సాక్షి' హెచ్చరించినా ఎవరికీ పట్టని వైనం
- ఎమ్మెల్సీ రాజా వర్సెస్ మంత్రి మనోహర్ మధ్య మరో అధికారి బలి?

సాక్షి
ఒకే ఒక్కడు..మనోడే !

నాడు 'సాక్షి'లో వచ్చిన కథనం

తెనాలి: విడవమంటే పాముకు కోపం...కరవమంటే కప్పకు కోపం అన్నట్టుగా తెనాలిలో అధికారుల పరిస్థితి తయారైంది. దేవదాయ శాఖ ఈవో తమ్మా శివారెడ్డిపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఫైర్ కావడం, సెలవుపై వెళ్లాలని ఆదేశించడం ఇందుకో నిదర్శనం. దేవదాయ పరిధిలోని శ్రీ సత్యనారాయణ టాకీస్ లీజు వ్యవహారమే ఇందుకు కారణం. డిపాజిట్ చెల్లించకపోయినా డిఫాల్టర్ అయినప్పటికీ బినామీకి థియేటర్ లీజు అప్పగించడమే ఈవో పొరపాటు. నాడు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నుంచి అక్షింతలు వేయించుకోని మరీ మౌనంగా వుండిపోయినందుకు ఈవో శివారెడ్డికి ఇప్పుడు మంత్రి మనోహర్‌చే చివాట్లు పడాల్సి వచ్చింది. పైగా బదిలీపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గతేడాది సంక్రాంతి కోడిపందాలు వ్యవహారంలో అప్పట్లో ఒక సీఐ సెలవుపై వెళ్లిపోయారు. మళ్లీ ఇప్పుడు ఈవోకు ఆ పరిస్థితి తప్పటం లేదు. దేవాదాయ పరిధిలోని స్థానిక బోసురోడ్డులో గల శ్రీ కాకుమాను శంకరుని సత్రానికి చెందిన శ్రీ సత్యనారాయణ టాకీస్ లీజు పేరుతో టీడీపీ వర్గీయుల ఆదీనంలో కొనసాగుతోంది. కొన్నేళ్లుగా అందులో ఫంక్షన్ హాలు నడుపుతున్నారు. 2025 ఏప్రిల్ నాటికి టాకీస్ లీజు కాల పరిమితి ముగిసింది. లీజుదారుడు అప్పటికీ రూ.12 లక్షలు అద్దె బకాయిలు వున్నారు. బకాయిలు వసూలుకు కోర్టుకు వెళ్ళాల్సి వచ్చింది. దేవదాయశాఖ హాలు వేలంకు ప్రకటన చేసింది. డిఫాల్టర్ అయిన శ్రీనివాస్‌కు వేలంలో పాల్గొనే అర్హతను కోల్పోవటంతో, అతడి బినామీ వీరయ్య చౌదరి వేలంలో పాడుకున్నారు. నెలకు రూ.1.28 లక్షల వేలంతో దక్కించుకున్నారు. వేలంలో పాల్గొన్న ఇతరులను అంతకుమంచి పాడనివ్వకుండా చేశారని అప్పట్లో ఆరోపణ లొచ్చాయి. ఏదైమైనా డిఫాల్టరయిన శ్రీనివాస్, వీరయ్య చౌదరి ద్వారా మళ్లీ లీజు దక్కించుకున్నారు. నిబంధనలు ప్రకారం రూ.5లక్షల డిపాజిట్‌ను చెల్లించకుండానే వేలంకు అనుమతించటం, అతడు పేరిట కొట్టేయడం జరిగిపోయింది. దీనికి కారణం ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు పుట్టి శ్రీనివాస్‌కు టీడీపీ ప్రస్తుత ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అండదండలు వుండటమేనని అందరికీ తెలుసు. గతంలోనే అద్దెను స్వల్పంగా పెంచి శ్రీనివాస్‌కు ఇవ్వాల్సింది పోయి, వేలం ఎందుకు పెట్టావంటూ అప్పట్లో ఈవోపై ఆలపాటి ఆగ్రహించినట్లు కూడా చెబుతారు. ఆలపాటి ఆశీస్సులతో శ్రీ సత్యనారాయణ టాకీస్‌ను వీరయ్య చౌదరి పేరుతో లీజు దక్కించుకున్న పుట్టి శ్రీనివాస్ నెలనెలా చెల్లించాల్సిన అద్దె రూ.1.28 లక్షలు యధాప్రకారం బకాయిల జాబితాలో చేరాయి. 2025 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 9 నెలలకు రూ.10లక్షలకు పైగా చెల్లించాల్సి వుండగా, కేవలం రూ.2 లక్షలు మాత్రమే చెల్లించినట్లు సమాచారం. పాట సమయంలో చెల్లించాల్సిన రూ.5 లక్షలు డిపాజిట్ అతీగతీ లేదు. ఇదిలావుంటే మూడేళ్ల లీజుకు అనుమతిస్తూ దేవదాయశాఖ కమిషనర్ నుండి ఉత్తర్వులు కూడా వచ్చాయి. రాజకీయ సిఫార్సుల్లేకుండా నిబంధనలకూ విరుద్ధంగా అనుమతులు ఎలా వస్తాయనేది ప్రశ్న! శ్రీ సత్యనారాయణ టాకీస్‌కు ఫంక్షన్ హాలుగా నడుపుతున్న పుట్టి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. థియేటర్ వేలం పాటలో డిఫాల్టర్ తరపున బినామీ లీజులో పాల్గొన్నారని, టీడీపీ మద్దతతో 'మనోడు' దక్కించుకున్నాడని 'సాక్షి'లో అప్పట్లోనే కథనం ప్రచురితమైనంది. ఆ సమయంలో పట్టించుకోని మంత్రి మనోహర్ దాదాపు 10 నెలలకు శ్రీ సత్యనారాయణ టాకీస్ లీజు వ్యవహారంపై ఈవోను సెలవుపై వెళ్లాలంటూ ఆదేశించడం విశేషం. ఇటీవల ఫ్లెక్సీల వివాదం తరువాత ఈ ఘటన చోటుచేసుకోంది. ఇలా ఇద్దరి మధ్య నలుగుతున్న అధికారులు ఇంకెందరో? అన్న చర్చ పట్టణంలో నడుస్తోంది!

క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి చీరాలకు చెందిన భక్తులు మంగళవారం రూ.2 లక్షల విరాళం సమర్పించారు. చీరాల కొత్తపేటకు చెందిన ఎం.రామకౌశిక్, యశస్విని దంపతులు అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఆలయ అధికారులను కలిసి నాగేశ్వరరావు, ప్రజ్ఞరాజశ్రీ పేరిట ఈ విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ ఈఓ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందచేశారు.

మహిళా వీఆర్ఓను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు

మేడికొండూరు: మేడికొండూరు మండలం కొరప్రాడు గ్రామంలో వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్న మహిళను అసభ్య పదజాలంతో దూషించిన కొరప్రాడు గ్రామానికి చెందిన మద్దూ రామకోటిపై సీఐ నాగూర్ మీరా సాహెబ్ మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ తెలిపిన వివరాలు.. రామకోటి నూతన పాస్ పుస్తకం కోసం వెళ్లి వీఆర్వోను కలువగా ఆమె మీ పొలం కోర్టు కేసులో ఉందని, అర్జీ పెట్టుకుంటే ఓకే చేస్తామని చెప్పింది. కోపోద్రికుడైన రామకోటి మహిళా వీఆర్వోను అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడాడు. రామకోటి ప్రవర్తనకు భయపడిన మహిళా వీఆర్వో మేడికొండూరు పోలీసులను ఆశ్రయించింది. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరింది. మహిళా వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, వారి విధులకు ఆటంకం కలిగించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగూర్ మీరా సాహెబ్ హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేశాం: మంత్రి నాదెండ్ల

మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి అర్బన్: ధాన్యం కొనుగోలు వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 41.27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు చెప్పారు. రూ.10 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించారు. రైతులందరూ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సత్తా చాటిన వేటపాలెం ఎడ్లు

ప్రథమ స్థానంలో నిలిచిన ఎడ్ల యజమానికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆద్యంతంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్నాయి. మంగళవారం న్యూ కేటగిరీ ఎడ్ల బల ప్రదర్శనలో బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన గిత్తలు 4,800 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమానులు ఆర్కే బుల్స్ అత్తోటి శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి రూ.లక్ష నగదు బహుమతి అందుకున్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి ఎడ్లు 466.2 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.80 వేలు దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాల, ముప్పాళ్లకు చెందిన ఎడ్లు 4,500 అడుగుల లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమాని పుచ్చకాయల శివపార్వతి, కల్యాణ్ మెమోరియల్స్‌కు చెందిన శేషాద్రి చౌదరి రూ.60 వేలు అందుకున్నారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం మునుగోడుకు చెందిన ఎడ్లు 4,500.6 అడుగులు లాగి చతుర్థ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమాని కోపూరి శ్రీనివాసరావు రూ.50 వేలు, నంద్యాల జిల్లా బిళ్వలాపురానికి చెందిన ఎడ్లు 4,028.6 అడుగులు లాగి 5వ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమాని రూ.40 వేలు, గుంటూరు జిల్లా కొల్లిపరకు చెందిన ఎడ్లు 3,911.4 అడుగులు లాగి 6వ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమానులు గువిబండి మాధవరెడ్డి అండ్ సన్స్, శ్రీనివాసరెడ్డి రూ.30 వేలు, కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా మండలం తూడిచర్ల గ్రామానికి చెందిన ఎడ్లు 3,475.4 అడుగులు లాగి 7వ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమానులు రూ 25 వేలు, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరుకు చెందిన ఎడ్లు 3,455 అడుగులు లాగి 8వ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమాని గోన నరసింహారెడ్డి రూ.20 వేలు, పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన ఎడ్లు 3,388 అడుగులు లాగి 9వ స్థానంలో నిలిచాయి. ఆ ఎడ్ల యజమానులు పి.ఈశ్వర్ ప్రణయ్ యాదవ్, అశ్విక్ యాదవ్ రూ.18 వేలు ప్రకారం ఎమ్మెల్యే అందచేశారు.

కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు యేర్వ చలమారెడ్డి, చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, గుమ్మా ఎల్లేష్ యాదవ్, ఏకుల ముసలారెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, సింగారెడ్డి పోలిరెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి, కె.ఓబులరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, షేక్.బుజ్జి, దొండేటి నాగేశ్వరరెడ్డి, ఆర్.అరుణాబాయి, ఎల్.రాములు, పి.రాములు నాయక్, పల్లె సరళ, గార్లపాటి శార, వాడాల పద్మ, మిడత నరసింహారావు, మందుల ఆదిశేషు, కందూరి కాశీవిశ్వనాథ్, పబ్బిశెట్టి శ్రీనివాసులు, దోగిపర్తి సంతోష్‌కుమార్, గోళ్ల కృష్ణారావు, సూరె శ్రీనివాసులు, షేక్.కాశింపీరా, షేక్ మహమ్మద్ కాశిం, షేక్ షెక్షావలి, తోకల ఆవులయ్య, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నేడు సీనియర్ విభాగంలో ఎడ్ల పోటీలు

ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా బుధవారం సీనియర్ విభాగంలో ఎడ్ల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు ప్రథమ బహుమతి రూ.1.50 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.లక్ష, తృతీయ బహుమతి రూ.80 వేలు, చతుర్థ బహుమతి రూ.70 వేలు, 5వ బహుమతి రూ.60 వేలు, 6వ బహుమతి రూ.50 వేలు, 7వ బహుమతి రూ.40 వేలు, 8వ బహుమతి రూ.30 వేలు, 9వ బహుమతి రూ.20 వేలు అందజేస్తారు.

పశ్చిమ బ్యాంక్ కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు

ప్రమాదవశాత్తూ పశ్చిమ బ్యాంక్ కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు

భట్టిప్రోలు: పెనుమూడి–వెల్లటూరు రహదారి మార్గంలో పెదపులివర్రు పక్కనే ఉన్న పశ్చిమ బ్యాంక్ కెనాల్‌లోకి కారు దూసుకుపోయింది. కారులో పెదపులివర్రుకు చెందిన తండ్రి, కుమార్తెలు ప్రయాణం చేస్తున్నారు. కారు ప్రమాదవశాత్తూ కెనాల్‌లోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చారు. సమాచారం మేరకు 108 వాహనం వారిని రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. చిన్న చిన్న గాయాలవడంతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

- గుంటూరు బుడంపాడులో 1074Sft 2BHK న్యూ ఫ్లాట్ 42ల & 1000Sft న్యూ ఫ్లాట్ 22ల & కంతేరు CRDA గ 23వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 9966960009
- గుంటూరు – సత్తెనపల్లి 4లైన్ల రహదారికి ఆనుకొని, అమరావతి ORRకు అతి చేరువలో 25 ఎకరాలలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్స్ కలవు. 7995533679, 9844777888

FLAT FOR SALE

- సంక్రాంతి స్పెషల్ డిస్కౌంట్‌తో నల్లపాడు రోడ్ సాయిభార్గవి కన్‌స్ట్రక్షన్ మధు ఎవెన్యూ 2BHK ఫ్లాట్స్ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్లు అమ్మకానికి కలవు. 9849851331, 7989958789

PLOT FOR SALE

- గుంటూరు సిటీలో రెసిడెన్షియల్ ప్లాట్లు, లలిత సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్, అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్, ప్రముఖ కాలేజీలకు దగ్గరలో చ.గ.14వేలకే. సం॥ 9618889846
- తార్ రోడ్‌ని ఆనుకుని 30 అ. రోడ్లతో వెంచర్. 100 చ.గ. రూ. 1 లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83175 28192
- సంక్రాంతి బంపర్ ఆఫర్! ఇంటి స్థలాలు, 111చ.గ కేవలం 1లక్ష రూపాయలు మాత్రమే. ఇండ్లకు అతి దగ్గరలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్రదేశం. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. 8886899212, 9398875236

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071
- Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

జనరేటర్ కావలెను

- జనరేటర్స్ కావలెను. 82.5kv కెపాసిటీ గల Kirloskar, Cummins, Ashok Leyland కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించండి: 9248711160, 9248733306

WANTED

- ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18–28 సం॥లోపు ✆ 9133444985 / 89
- శ్రీ శాంతి హోమ్ కేర్ తెనాలి, గుంటూరు, రేపల్లె పనిచేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు (M/F) కావలెను. జీతం: 18వేలు. 7995123705, 7893145549
- ఏరిస్ అగ్రో లిమిటెడ్, చెన్నకేశవ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (Exp/Fresher) అర్హత ఏదీ డిగ్రీ / BSC Agri/ అగ్రి డిప్లొమా. ప్రదేశం : తెనాలి, మంగళగిరి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె ఈ గ్రామాల వారికి ప్రాధాన్యత. 9963111817, 9908266391
- ప్రముఖ కంపెనీకి సంబంధించి జోనల్ ఎగ్జిక్యూటివ్‌లు మరియు కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేయుటకు కావలెను. జీతం: ఎగ్జిక్యూటివ్‌లకు రూ.25,000/– ఆపరేటర్లకు రూ.17,000/– ఇవ్వబడును. సంప్రదించండి: 8520001558

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు పంపించే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధాలు లేవు.

శివాలయంలో సంక్రాంతి సంబరాలు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం(శివాలయం)లో సంక్రాంతి సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పళ్లు పోశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శివాలయం తరుపున ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు రూ.3,000, రూ.2,000, రూ.1,000ల నగదు బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గోపి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోటేశ్వరరావు, నరసింహస్వామి దేవస్థానం ఈవో సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

పండుగలు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయి..

మంగళగిరి టౌన్: పండుగలు యువతలో సాంస్కృతిక విలువలు, ఐక్యత, ఆనందాన్ని పెంపొందిస్తాయని నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి, చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ యు.శౌరిలు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళగిరి మండలం ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి–పంటపండుగ, ఆనందం, సాంప్రదాయం అనే థీమ్‌తో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. సంబరాల పేరిట జానపద నృత్యాలు, రంగోళి పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణమంతా విద్యార్థుల సాంప్రదాయ వస్త్రధారణతో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్తరాయణ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా గాలిపటాల తయారీ పోటీలు నిర్వహించగా విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ఆకర్షణీయమైన గాలిపటాలు తయారు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాములు రెడ్డి, ఆల్ ఇండియా క్యాథలిక్ యూనివర్సిటీ ఫెడరేషన్ సమన్వయకర్తలు డాక్టర్ సౌజన్య, ఎస్.స్వాతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖ నరేష్‌బాబు, సహ సమన్వయకర్తలు సాయిశ్రీలక్ష్మి, శ్రీలక్ష్మి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో ముగ్గుల పోటీలు..

దుగ్గిరాల: క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ సీఎండీ చల్లా రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం దుగ్గిరాల డాక్టర్ కేఆర్ఎం డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి క్రీడా సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దోస్త్ వన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా యువకులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు.. చిన్నారులకు పెయింటింగ్, వ్యాసరచన, డిబెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణావత్ కుషీబాయి, దోస్త్ సభ్యులు, క్రీడాకారులు, రిఫరీలు, పాల్గొన్నారు. ఫ్రెండ్స్ అసోసియేషన్, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తాడిబోయిన రామస్వామి యాదవ్, జెట్టి బాలరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో చిన్నారులకు భోగి పళ్లు పోస్తున్న తల్లులు

శివాలయం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

సాంప్రదాయ దుస్తుల్లో నృత్యం చేస్తున్న నిర్మల ఫార్మసీ విద్యార్థులు

హరిదాసు వేషధారణలో..

క్లుప్తంగా

అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

వనమా బాల వజ్రబాబు

తాడికొండ: తాడికొండ నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి భోగ భాగ్యాలు, సంక్రాంతి సిరులు, కనుమ కాంతులు ప్రతి ఇంటా కురవాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అందరూ సుఖ శాంతులతో పండుగను జరుపుకోవాలని సూచించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్యామల జయకోటిరెడ్డి మాట్లాడుతూ.. జాతి, కుల, లింగ, మత, భాష ఆధారంగా ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ సమాన హక్కుల కోసం ఎన్‌హెచ్ఆర్‌సీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి గౌరవాన్ని గుర్తించి, రక్షించే ప్రమాణాల కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ పనిచేస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌లు హాజీ సయ్యద్ యానస్, బొంతు గోపిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సీహెచ్ శ్రీనివాస్, ఉమెన్ కో కన్వీనర్ ఎండీ అనితాబీ తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ గడువు పెంపు

అలీమ్‌బాషా

మంగళగిరి టౌన్: రాష్ట్రంలో అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్‌బాషా పేర్కొన్నారు. మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ.. 2025 జూన్ 30కు ముందు ఏర్పడిన అనధికార లే అవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. లైసెన్స్ పొందిన సర్వేయర్, ఇంజినీర్ లేదా ఆర్కిటెక్ ద్వారా ప్లాన్లు సిద్ధం చేసుకుని 50 శాతం అపరాధ రుసుము, లేదా కనీసం రూ.10 వేలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగిలిన రుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లించి క్రమబద్ధీకరణ పూర్తిచేసుకోవచ్చని పేర్కొన్నారు. దీనికి చివరి తేదీ ఈనెల 23 అని.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అన్నారు. మంగళవారం బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు అంకయ్య, సుభాని, టి.నాగేశ్వరరావు, ఇమాంబి, శారమ్మలతో కలిసి ప్రారంభించారు. 406 రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో స్పందన కలుగకపోవడం దారుణమన్నారు. దీక్షల్లో రమాదేవి, లక్ష్మి, శారద, రిబ్కా, కాసమ్మ కూర్చొన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, యహోషువా, సాంబశివరావు, గురవయ్య, దానయ్య, నాగేశ్వరరావు, హగ్గయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో 'పొలం పిలుస్తోంది'



దుగ్గిరాల: రైతులకు మొక్కజొన్న పంటలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై తెనాలి డివిజనల్ ఇన్‌చార్జి ఏడీఏ ఆర్.విజయబాబు అవగాహన కల్పించారు. మంగళవారం దుగ్గిరాల మండలం శృంగారపురం, పెదపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రబీ పంట నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

భూమి వివరాలు అడంగల్‌లో పొందుపరచాలి

మంగళగిరి టౌన్: పూర్వీకుల నుంచి తమకు సంక్రమించిన భూమికి సంబంధించి వివరాలను అడంగల్‌లో పొందుపరచాలని మంగళగిరి తహసీల్దార్ దినేష్ రాఘవేంద్రను కోరగా తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని బాధిత మహిళ ముంగర కవితవల్లి ఆరోపించారు. ఈ మేరకు ప్రజా సంఘాల నాయకులతో కలిసి మంగళగిరిలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆమె మాట్లాడారు. మంగళగిరి ఎన్ఆర్ఐ సమీపంలో సర్వే నంబరు 241లో ఎకరం 8 సెంట్ల భూమి తమ పూర్వీకుల నుంచి సంక్రమించిందని పేర్కొన్నారు. అడంగల్‌లో తమ పేరు నమోదు చేయమని కోరుతూ 2023 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. అప్పటి తహసీల్దార్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. కాగా వారసత్వంగా సంక్రమించిన భూమికి వేరే వ్యక్తుల వివరాలను మంగళగిరి తహశీల్దార్ లంచం తీసుకుని అడంగల్‌లో పొందుపరిచారని ప్రజా సంఘాల నాయకులు బత్తుల విల్సన్, ముత్తయ్య, వై.వెంకటేశ్వరరావులు ఆరోపించారు. ఈ విషయమై మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘవేంద్రను వివరణ కోరగా.. సదరు భూమిపై సుమారు 25 రిజిస్ట్రేషన్లు జరిగాయని, 67 ఏళ్ల తరువాత కవితవల్లి తన స్వాధీనంలో లేని భూమిని వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో తన పేరును నమోదు పరచాలని పలుమార్లు అర్జీలు దాఖలు చేసి ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు. వాస్తవంగా దస్తావేజుల్లో ఉన్న ప్రకారమే అడంగల్‌లో కాట్రగడ్డ శ్యామ్ పేరును నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

ప్రతి ఒక్కరూ నాటకరంగాన్ని ఆదరించాలి

ఫిరంగిపురం: నాటకరంగాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని.. ప్రతి నాటకంలో అంతర్లీనంగా సందేశం ఉంటుందని నరసరావుపేట ఎమ్మెల్యే సీహెచ్ అరవిందబాబు అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన అభినయ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20వ జాతీయస్థాయి నాటక పోటీలకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. నాటకరంగ అభివృద్ధికి దాతలు సహకరించి ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. తాను పుట్టిన గ్రామంలోనే జాతీయస్థాయిలో నాటకపోటీలు అభినయ శ్రీనివాస్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విజయనగరం నటరత్ననాటక పరిషత్ కార్యదర్శి జి.వరప్రసాద్‌ను రంగస్థల పురస్కారంతో సన్మానించారు. అనంతరం ఉషోదయ కళానికేతన్ (కట్రపాడు) సీహెచ్ సాంబశివరావు దర్శకత్వం వహించిన మంచిమనసులు నాటికను ప్రదర్శించారు. కష్టాల్లో ఉన్న మనిషిని వదిలివేయకుండా ఆ వ్యక్తికి అండగా నిలవడం, సమాజంలో అందరూ బాగుండాలనే సంకల్పంతో నిర్వహించిన నాటికను ప్రదర్శించారు. మంజునాథ దర్శకత్వం వహించిన గేమ్ నాటికను సైతం ప్రదర్శించారు.

మంచిమనసులు నాటికలోని దృశ్యం

నిరంతరం అధ్యయనం చేయాలి

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బరత్తమ్మ

తాడేపల్లి రూరల్: ప్రతి ఒక్కరూ నిరంతరం అధ్యయనం చేయడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంగదారి సుబ్బరత్తమ్మ అన్నారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో వార్షిక రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సుబ్బరత్తమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రంథాలయాలకు వస్తున్న పాఠకుల కన్నా మరింత ఎక్కువ మంది గ్రంథాలయానికి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో వార్షిక రికార్డుల తనిఖీలు జరుగుతున్నాయని.. అందులో భాగంగా తాడేపల్లికి విచ్చేశామని పేర్కొన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని వారందరూ శాఖా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పోటీ పరీక్షలు, ఇతర ఆసక్తికరమైన విషయాలను తెలుసుకునేందుక అవసరమైన అన్ని రకాల పుస్తకాలతో పాటు దినపత్రికలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ నాగూర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక రికార్డులను పరిశీలిస్తున్న సుబ్బరత్తమ్మ

• పచ్చని పంటలకు మట్టి దెబ్బ!

రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లోని పంటపొలాలు, పైర్లపై దుమ్ము, ధూళి పడడంతో దిగుబడి రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెనుమాక గ్రామంలోని వైఎస్సార్ సెంటర్ వెనుక డొంక రోడ్డులో కొండవీటివాగు రాజధాని ముంపునకు గురికాకుండా ఉండేందుకు నీటిని స్టోరేజ్ చేసేలా 190 ఎకరాల్లో చెరువు తవ్వకాల పనులు నిర్వహిస్తున్నారు. దీంతో నిరంతరం మట్టి లారీలు తిరగడంతో దుమ్ము, ధూళి లేచి పంటలపై పడి ఆకులు మట్టిమయం అవుతున్నాయి. పంట ఎదుగుదల కష్టంగా ఉందని.. ఈ యేడు కూడా నష్టపోక తప్పదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– తాడేపల్లి రూరల్

సంతోషాలతో పండుగ జరుపుకోవాలి

మంగళగిరి టౌన్: మంగళగిరి నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను స్వేచ్ఛ, సౌభాగ్యాలతో జరుపుకోవాలని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలను జరుపుకోవాలని కోరారు. భోగి మంటలు, వెచ్చటి వెలుగులు పరిపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని అన్నారు. ఈ పండుగలు అందరి జీవితాల్లో శాంతి, సుఖ సంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని కోరుకుంటున్నామన్నారు.

తాతిరెడ్డిపాలెంలో పోలీసుల కార్డన్ సెర్చ్

తాడికొండ: తాడికొండ మండలం తాతిరెడ్డిపాలెంలో మంగళవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో పలువురు సీఐలు 200 మంది సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, 1 కారు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే విద్యార్థులకు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కల్పించడంతో పాటు పలు నివారణా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే తాతిరెడ్డిపాలెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించామని వివరించారు. ఎక్కడైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అమ్మకాలు జరిపినా, సేవించినట్లు తెలిసినా తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో తాడికొండ సీఐ కె.వాసు, పలువురు సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్‌లో సీఐటీయూ నాయకులు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు నిధులు రూ.20 కోట్లను ఇతర అవసరాల కోసం ఖర్చు చేయడానికి కార్మికశాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీనిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల నిధులను వారికే ఖర్చు చేయాలని, ఇతర అవసరాలకు ఉపయోగించడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, నాగేశ్వరరావు, వేముల దుర్గారావు, చంద్రశేఖర్, భుజంగరావు, ఫణీంద్ర, సుధాకర్, రామారావు, శివ, నాని, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప ఆరోగ్య కేంద్రం శంకుస్థాపనపై నిరసన

దుగ్గిరాల: గతంలో ఆదిజాంబవ కన్వెన్షన్‌కు శంకుస్థాపన జరిపిన స్థలంలో నేడు ఉప ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన చేపట్టడం ఏమిటని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో దళిత నాయకులు చిలువూరు నాగరాజు మాట్లాడారు. చిలువూరు గ్రామంలో గల 20 సెంట్ల ఖాళీ స్థలంలో నాలుగేళ్ల కిందట మాదిగ జాతి అభివృద్ధి కోసం ఉపయోగపడే విధంగా ఆదిజాంబవ కన్వెన్షన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. ఆ స్థానంలో గత మూడు రోజుల క్రితం ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేపట్టారని.. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. అనంతరం దళిత నాయకులు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉన్నం ధర్మారావు మాదిగ, ఏటుకూరి విజయకుమార్ మాదిగ, కె.నాగరాజు మాదిగ, నేలటూరి రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఫిరంగిపురం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే టి.శ్రావణ్‌కుమార్ అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఫిరంగిపురం, అమీనాబాద్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోకులం షెడ్డులను ప్రారంభించి పరిశీలించారు. కార్యక్రమంలో మండల నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పలువురు మున్సిపల్ ఉద్యోగులకు పదోన్నతి

తెనాలిఅర్బన్: పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న వాణిశ్రీ, ఉమా శంకర్, విజయశాంతిలకు మేనేజర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు సీడీఎంఏ ఆదేశాలు జారీ చేశారు. వాణిశ్రీని సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయంలో జీఎస్‌డబ్ల్యూవో మేనేజర్‌గా ఉమాశంకర్‌ను చీరాలు జీఎస్‌డబ్ల్యూవో మేనేజర్ విజయశాంతిని రేపల్లె మున్సిపల్ మేనేజర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చీరాల్లో మేనేజర్‌గా పనిచేస్తున్న శ్యామల దేవికి తెనాలి పురపాలక సంఘంలో జీఎస్‌డబ్ల్యూవో మేనేజర్‌గా బదిలీ చేశారు. అలాగే రాజమండ్రి ఆర్డీ ఆఫీసులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రాధాకృష్ణను తెనాలి ఆర్‌వోగా నియమించడంతో పాటు డిప్యూటేషన్‌పై అక్కడే పని చేయాలని ఆదేశించారు. హెల్త్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న గుమ్మడి ప్రసాద్, లక్ష్మీ నారాయణలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది. గుమ్మడి ప్రసాద్‌ను పొన్నూరు, లక్ష్మీనారాయణను రేపల్లె మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరందరూ వచ్చే సోమవారం రిలీవ్ అయ్యే అవకాశం ఉంది.

కాలువలు వెంటనే బాగు చేయాలి

తెనాలిఅర్బన్: కాలువల్లోని పూడికతీతలను వెంటనే తీయాలని మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు ఆదేశించారు. 7వ వార్డులో మంగళవారం ఆయన పరిశీలించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కాల్వలు పూడికపోయి ఉండటాన్ని గమనించిన ఆయన వాటిలో పారుదల జరిగే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు కాల్వలను బాగు చేయాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.

లాడ్జీల్లో విస్తృత తనిఖీలు

తెనాలిరూరల్: లాడ్జీల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని త్రీ టౌన్ సీఐ ఎస్. సాంబశివరావు చెప్పారు. తెనాలి త్రీ టౌన్ సర్కిల్ పరిధిలోని హోటళ్లు, లాడ్జిల్లో మంగళవారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చి గదులు అద్దెకు తీసుకుని జూదం ఆడే అవకాశం ఉండడంతో తనిఖీలు చేపట్టారు. జూదం గురించి సమాచారమివ్వాలని, గదులు తీసుకుని పేకాట ఆడుతుంటే వెంటనే తమకు సమాచారమందించాలని హోటళ్లు, లాడ్జీలు, డార్మిటరీల నిర్వాహకులను ఆదేశించారు. గదులు అద్దెకు తీసుకున్న వారి దగ్గర సరియైన గుర్తింపు కార్డు తీసుకోవాలని, ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని గదులను ఇవ్వాలని చెప్పారు. ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డులను తీసుకుని వాటి నకలును నిర్వాహకులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. 18 ఏళ్ల లోపు వయసు ఉన్న వారికి పోలీసుల అనుమతి లేనిదే గదులు ఇవ్వకూడదని తెలిపారు.

కిసాన్ సభలను జయప్రదం చేయాలి

దుగ్గిరాల: కిసాన్ సభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఈమని అప్పారావు తెలిపారు. మంగళవారం దుగ్గిరాల శివాలయం సెంటర్‌లో సంబంధిత పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆయన విమర్శించారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యేగేశ్వరరావు, పుల్లయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శివశంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు నేడు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని తూర్పుబజారు పోలేరమ్మ ఆలయం వద్ద శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని చెప్పారు. పోటీదారులు ముగ్గు, రంగులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొనదలచినవారు మానుకొండ ప్రవీణ్‌కుమార్ 85010 80468 నంబరును సంప్రదించాలన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి విశేష పూజలు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం స్వామివార్లకు విశేష పూజలు, అర్చనలను అర్చకులు వెంకటాచార్యులు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. పండుగ సందర్భంగా 14, 15, 16 తేదీల్లో పేదలు, వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. అన్నదానం నిర్వహించదలచిన వారు 93478 58287 నంబరును సంప్రదించాలని కోరారు.

తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

మంగళగిరి టౌన్: మంగళగిరి మండల పరిధిలోని ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు(ఈ–క్రాప్) చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి సూచించారు. మంగళగిరి మండలం కాజా గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పద్మావతి మాట్లాడుతూ.. రైతులు ఎరువుల లభ్యత గురించి ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ఎరువులు సకాలంలో నిరవధికంగా సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతు సమస్యలను తీర్చడానికే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి శైలజారాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామీణ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION): MANGALAGIRI.
O.S. 73 OF 2025

Between:
Syed Khaja Vali & others ....Petitioners/Plaintiffs
And
Shaik Khamrunnisa & others. ......Respondents/Defendants

To,
D2. Havaldar Syed Ibrahim Khaleelulla, son of Syed Mahaboob Subani, occupation: Havaldar, 23 INF DIV SIGNAL REGT, C/O 56 APO.
D4. Smt. Pathan Doulathunnisa, D/o Syed Mahaboob Subani, W/o Firoz Khan, Near Sri Ramdev Jewellery, Main Road, Firoz Guda, Balanagar, Hyderabad. 500 037.
D5. Syed Bajee, Son of Shaik Hameedun, #5-129, Tadikonda village and mandal, Guntur District.

పై నెంబర్ O.S. లో డెఫెండెంట్లయిన మీకు పై కోర్టు వారి నుండి పలుసార్లు నోటీసులు పంపినను మీకు నోటీసులు అందనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దీ.23-02-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥ గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-02-2026

బషీర్ అహ్మద్, పిటీషనర్ తరఫు అడ్వకేట్, గుంటూరు.

సాక్షి ఫ్యామిలీ IV
గుంటూరు
బుధవారం ॥ 14-1-2026

సంక్రాంతి అంటే...
ఇంటి గోడలకు నీలిమందు సున్నాలు
ఇంటి అరుగుపై చీరల బేరాలు
టైలర్ దగ్గర పిల్లల పడిగాపులు
శివాలయం ఎదుట రేగే చలిమంటలు
పశువులకు తినిపించే అప్పాలు
ఊరంతా సందడి.
ఉత్తరాంధ్రలో సంక్రాంతి వైభవాన్ని వివరిస్తున్నారు
రచయిత జి.ఎస్.చలం

ఉత్తరాంధ్ర సంస్కృతి

ఇల్లంతా సందడి ఊరంతా సంబరం

జి.ఎస్.చలం
రచయిత

నా చిన్నప్పటి పండక్కి ఇప్పుడు జరుగుతున్న పండక్కి అసలు పోలికే లేదు. అప్పట్లో పండగంటే ఊరంతా పండగలా ఇల్లంతా సందడిగా ఉండేది. ఏ ఇంట్లో చూసినా పదిమందికి తక్కువ కాకుండా జనసంఖ్య ఉండేది. ఏ పిల్లలు ఎవరింట్లో ఉండేవారో తెలిసేది కాదు. సంబరంగా ఉండేది.

ఊరి జనం రోజువారీ పచారీ అవసరాలకు వారానికోసారి జరిగే సంతకు నడిచి వెళితే సంక్రాంతి సరంజామా కోసం మాత్రం పట్టణం వెళ్ళేవాళ్ళు. నడుస్తూనో, నాటు బండితోనో. పట్నం నుంచి తెచ్చిన సరంజామా చుట్టూ తిరగడమే పెద్ద పండగలా ఉండేది పిల్లలకి. ఏ సంచిలో, ఏ మూటలో ఏముందో తెలుసుకోవాలని పెద్ద ఆసక్తిగా ఉండేది.

రైతు కుటుంబాల్లో అయితే పంట కోత కోసిన నుంచి ధాన్యలక్ష్మి గాదెల్లో కొలువుదీరే వరకు పండగే పండగ.

గాదెలు సేమాకుతో, ఇంటిగోడలు నీలిమందు సున్నంతో ముస్తాబయ్యేవి. అవి ఎంత ఉదారమైన గోడలంటే వాటిని సాలు పొడుగునా ఎవరు తాకినా చేర బడినా చక్కగా అలంకరించేవి. ఇంటిలో ముంతల బల్ల మీద ఏడాదిగా కొలువు దీరిన ఇత్తడి సామాన్లు దిగివచ్చి చక్కగా చింతపండు, ఇటుకపొడితో అభ్యంగన స్నానం ఆచరించి ఎండలో బాగా ఒళ్ళారబెట్టుకొని తిరిగి అటక ఎక్కేవి. పిండి వంటలు, నాటు కోళ్లు, గొర్రెలు, చెరువు చేపలు. కొత్త గుడ్డలు... కూడుకు గుడ్డకు ఆరోజే సార్ధకత.

ఇంటి అరుగుల మీద కొత్త చీరల ప్రదర్శన జరిగేది. వీధిని పోతున్నవాళ్లు, ఇరుగుపొరుగు వాళ్ళు, గాదెలు అలుకుతున్నవాళ్లు, ఇత్తడి సామాన్లు తోముతున్న వాళ్ళు, ఎక్కడ పనికి అక్కడే విరామం ప్రకటించి వచ్చేసేవాళ్లు.

అంతేనా? ఆ తరువాత ఆ చీరల సంచులు నాలుగైదు ఇళ్ళయినా సంచరించి వచ్చేవి. చీరల ముచ్చట్లు అన్ని ఇన్ని కావు.

ఇక పిల్లల బట్టలసంగతి. సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లు టైలర్‌కి సంక్రాంతి ప్రాణసంకటంగా పరిణమించేది. అతడి చుట్టూ పోగుబడ్డ గుడ్డల్లో తమది ఎక్కడుందో, ఏ పరిస్థితుల్లో ఉందో అసలు పండక్కి అవుతుందో లేదో అని ఆదుర్దా. దగ్గరికి వెళ్ళి చూడడానికి ఏ ఒక్కరికి ధైర్యం చిక్కేది కాదు. కానీ రోజంతా కాళ్లు అక్కడే తచ్చాడేవి. టైలర్ రాత్రికి రాత్రి ఏ మంత్రం వేసేవాడో కానీ పిల్లలందరూ కొత్త బట్టలు వేసుకోకుండా పండగని పోనిచ్చేవాడు కాదు.

భోగి రోజు ఊరు మధ్య శివాలయం దగ్గర వేసిన భోగిమంట ఆలయ శిఖరమంత ఎత్తుకు ఎగసేది. ఆ మంటలో ఊరిలో చలి చచ్చేది. చీకటి చెదిరి పోయేది. ఆ వెలుగులో ఒకరి ముఖం ఒకరికి ఆదిత్య హృదయాల్లా జాజ్వల్యమానంగా భాసించేవి. చదువు కోసం చుట్టాలింటికో హాస్టల్‌కో పోయిన పిల్లలు ఇంటికి రావడంతో, పెళ్లయి వెళ్ళిన ఆడపిల్లలు తొలిసారి పుట్టింట అడుగు పెట్టడంతో ఇల్లిల్లూ శోభాయమానంగా ఉండేది. కనుమ రోజు పశువుల పండుగ. పసలను (నుదురు)ముగ్రాట తో దిద్దేవాళ్ళం. వాటి మెడలో అప్పాలు దండ కూర్చి కట్టి తిరిగి వాటిని తుంచి వాటికి తినిపించేవాళ్ళం. శాలలు నిండా పశువులతో, పంట నూర్పిళ్లతో కళ్ళాలు కళకళలాడుతుండేవి. మొదటి రెండు రోజులు కనిపించిన ఆహ్లాద వాతావరణం కనుమ నాటికి కనుమరుగయ్యేది. సాయంత్రానికి మాత్రం అమ్మలక్కలు పిల్లాపాపలంతా ఊరు బయట ఆట పాటలతో సాంస్కృతిక కార్యకలాపాలతో గడిపే వాళ్ళు. చిన్న జాతరలా జరిగేది. ఇదంతా గతం.

ఇప్పుడు పండగ ఏ రీతిలో జరుగుతుందో చెప్పక్కర్లేదు. ఎవరి కలుగుల్లో వాళ్ళు. ఎవరి లోకంలో వాళ్ళు. అంతా అరచేతిలో స్వర్గం. ఇప్పుడు కళ్లం వరకు పంట రానక్కర్లేదు. అంతా పొలంలోనే పని జరిగిపోతుంది మంచిదే. అందుబాటులోకి వచ్చిన యాంత్రిక శక్తిని ఎందుకు అడ్డుకోవడం? పశువుల శాలలు లేవు. అసలు పశువులే లేవు. ఇప్పుడు కొత్త బట్టలు రోజూ కొనుక్కుంటున్నాం.

పల్లెల్లో కూడా కోళ్లఫారాలు కొలువు తీరాయి. భోగిమంట చలి మంట స్థాయికి క్షీణించింది.

పిండివంటలు ఏం కావాలంటే అవి... ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ చేయడమే తరువాయి. ప్రపంచం ఒక కుగ్రామం అయిపోయిన తరువాత వీధి వీధిలో సందు సందులో స్విగ్గీలు, జొమేటోలు, కొత్త రుచులను రుచి చూపిస్తూ ఊరిని ఊరిస్తున్నాయి. మనం తలచుకోవాలేగానీ ఈవెంట్ మేనేజ్మెంట్ వాళ్లు ఊరిలో ప్రతి రోజూ పండగ వాతావరణం సృష్టించగలరు.

సంవత్సరానికి ఒకసారి వచ్చే పెద్ద పండగ కోసం ఎదురు చూడటం నుంచి పండగలోని విశేషమే మిస్సయ్యేంతగా ఎదిగిపోయాం మనం.

సంక్రాంతి సంబరాలు

మూడు రోజుల పండుగ ముచ్చటగా... అందంగా...

ఉత్సాహాన్నిచ్చే ఉర్లి: రాగి లేదా ఇత్తడి పాత్రను నీటితో నింపి పువ్వులతో నింపి అందులో దివ్వెలను వెలిగిస్తే ఇంటికి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక శోభ వస్తుంది. ఇది పండుగ వైబ్‌ని పెంచుతుంది.

రంగవల్లికలు రంగురంగుల రంగవల్లికలు పండుగవేళ ఇంటికి ప్రత్యేక ఆకర్షణని తీసుకువస్తాయి. కొత్త శోభను నెలకొల్పుతాయి. ఆనందోత్సాహాలకు స్వాగతం పలుకుతున్నట్టుంటాయి. కాబట్టి మీ ఇంటి ముంగిట రంగులతో ముగ్గులను వేయడం మర్చిపోవద్దు.

రంగు రంగుల పూలు: ఏ వేడుకలోనైనా పువ్వుల స్థానం ఎంత గొప్పదో మనకు తెలిసిందే. ఈ కాలంలో రంగురంగుల పూలు విరివిగా దొరుకుతుంటాయి. గుమ్మాలకు పూలదండలు కట్టడం, పూజ గదిని పువ్వులు, ఆకులతో అలంకరించడం వల్ల ఇంటికి సంప్రదాయ శోభ, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది.

ధూల్‌పేట గాలిపటం

ఆకాశంలో మౌనంగా... గంభీరంగా ఎగిరే ప్రతి రంగుల గాలి పటం వెనక ఒక బ్లాక్ అండ్ వైట్ స్టోరీ ఉంటుంది. ఒక ధూల్‌పేట ఉంటుంది. ఆ కథ తెలుసుకుందాం...

రంగు రంగుల గాలిపటాల తయారీకి హైదరాబాద్‌లోని ధూల్‌పేట పెట్టింది పేరు. సంక్రాంతికి చాలా రోజుల ముందే ఈ ఇరుకు గల్లీలలో గాలిపటాల తయారీ మొదలవుతుంది. కొత్తగా అత్తారింట్లో అడుగు పెట్టే ప్రతి ధూల్‌పేట కోడలూ గాలిపటాల తయారీ నేర్చుకోవాల్సిందే. ఒకరకంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలో గాలిపటాల తయారీ ఒక వారసత్వ సంపద... మినీ కుటీరపరిశ్రమ.

‘చాలామంది అనుకునేది ఏమిటంటే పురుషులు గాలిపటాలు తయారు చేస్తుంటే మహిళలు వారికి సహాయంగా ఉంటారని. ఇది నిజం కాదు. మహిళే ఎక్కువగా గాలి పటాలు తయారుచేస్తారు. అయితే ఇది అంత తేలిక కాదు. ఎక్కడ పొరపాటు జరిగినా మళ్లీ మొదటి నుంచి చేయాల్సి వస్తుంది’ అంటుంది 60 సంవత్సరాల హంసాబాయి. ‘సంక్రాంతి రోజుల్లో మా ప్రాంత మహిళలు ఖాళీగా కనిపించరు. బ్యాలెన్స్ కోల్పోకుండా ఆకాశంలో గాలిపటాలు ఎగిరేలా చేయడానికి ఎంతో నైపుణ్యం ఉండాలి. ఆ నైపుణ్యం మహిళల్లో ఉంది. ఫ్యాక్టరీ–మేడ్ గాలిపటాలకు దీటుగా గాలిపటాలు తయారు చేస్తున్నారు’ అంటున్నాడు హంసాబాయి మనవడు బాలాజీసింగ్.

వితంతువైన 57 సంవత్సరాల అరుణాబాయికి గాలిపటాల తయారీనే పెద్ద దిక్కు అయ్యింది. తన నలుగురి కూతుళ్లకు కూడా గాలిపటాల తయారీ నేర్పించింది. నాలుగు దశాబ్దాల క్రితం గాలిపటాలు తయారు చేసే కుటుంబానికి కోడలుగా వచ్చింది సంగీత బాయి. ‘తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు పతంగులు తయారు చేసేవాళ్లం. నడుము నొప్పి విపరీతంగా ఉండేది. కళ్లు మండుతుండేవి. అయినా పని ఆపేవారం కాదు. ప్రతిరోజు 500 గాలిపటాలు తయారుచేసే దాన్ని’ అంటుంది సంగీత బాయి.

గాలిపటాల తయారీలో మహిళల రెక్కల కష్టమే అధికంగా ఉన్నప్పటికీ వారికి వివక్ష తప్పడం లేదు. ‘మేము పతంగులు తయారుచేస్తున్నప్పుడు వచ్చిన కొనుగోలుదారులు అడిగే మొదటి ప్రశ్న... మగవాళ్లు లేరా? అని– మేమే వీటిని తయారు చేస్తాం అని చెప్పినప్పుడు కొనాలా... వద్దా అన్నట్లుగా ఆలోచిస్తారు. మేము తయారు చేసే గాలిపటాల నాణ్యతకు సంబంధించి వారికి సందేహాలు ఉంటాయి’ అంటుంది 36 సంవత్సరాల ఆర్తిసింగ్.

– మహి

ఉమెన్ పవర్ థీమ్ పతంగ్‌లు!

సాధారణ గాలిపటాలతో పోల్చితే థీమ్-బేస్డ్ గాలిపటాలకు కాస్త ఆదరణ ఎక్కువ. ఈ సంవత్సరం దేశభక్తితో కూడిన గాలిపటాలకు మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడి ‘ఆపరేషన్ సిందూర్’ థీమ్ గాలిపటాలు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఇక డిజైన్‌ల విషయానికి వస్తే...పార్క్, ఫైటర్ జెట్, రాకెట్, స్పైడర్ మ్యాన్. దోలక్, స్నేక్... డిజైన్లు ఆకట్టుకుంటున్నాయి. పోకేమాన్, మోటూ – పత్లూలాంటి యానిమేటెడ్ క్యారెక్టర్లతో కనిపించే గాలిపటాలను పిల్లలు ఇష్టపడుతున్నారు.

సంక్రాంతి కొలువు

సంక్రాంతి లక్ష్మి ఆహ్వానంగా పండగ రోజుల్లో కొందరు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తుంటారు. బంధు మిత్రులను పిలిచి సంప్రదాయ బద్ధంగా వేడుక జరుపుతారు. హైదరాబాద్ తార్నాకలో ఉంటున్న అరుణామూర్తి సంక్రాంతి వేళ ఏర్పాటు చేసే బొమ్మల కొలువు విశేషాలను పంచుకున్నారు.

అరుణామూర్తి ఇంటి బొమ్మల కొలువు

‘‘మనల్ని నడిపించేదంతా దేవుడే అని, మనం ఆ దైవం చేతిలో బొమ్మలం మాత్రమే అని చెప్పడానికి సంకేతంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తుంటాం. మాది ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లా. చాలామంది దసరా పండగకు బొమ్మల కొలువు పెడుతుంటారు. ఇంట్లో ఆడపిల్ల ఉంటే లక్ష్మీదేవిగా భావిస్తాం. సంక్రాంతి లక్ష్మి కాబట్టి, మూడు రోజులు బొమ్మల కొలువును తప్పక ఏర్పాటు చేస్తాం. నాకు బొమ్మల కొలువు అంటే చాలా ఇష్టం. అందుకే, నాకు ఎవరైనా కానుకలు ఇచ్చినా బొమ్మల రూపంలో ఇస్తుంటారు. మా అమ్మాయి పుట్టిన సంవత్సరం మొదలుకొని ప్రతి యేటా కొత్త బొమ్మలు కొనడం అలవాటు. మా బంధువులు కూడా ఆమెకోసం బొమ్మలు తెస్తుంటారు. దాదాపు నాలుగు తరాల బొమ్మలు మా ఇంట్లో ఉన్నాయి. కొన్నేళ్లక్రితం తమిళనాడులో ఉండే మా స్నేహితురాలు ఒక స్టాండ్‌ను కానుకగా ఇచ్చింది. ఆ స్టాండ్ మీదనే బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తాను.

మొదటి వరస... శివపరివారాన్ని మొదటి వరసలో, ఆ తర్వాత మెట్లపైన దశావతారాలు పెడతాం. రామ పరివారం, కృష్ణుడు కురుక్షేత్రంలో బోధించిన భగవద్గీత, రాధాకృష్ణులు, అమ్మవారి మూర్తులు, అమ్మ దశావతారాలు, లలితాదేవి.. ఇలా అన్ని పౌరాణిక కథల నేపథ్యంతో బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తుంటాను. కిందటేడాది మా బంధుమిత్రుల కోసం ఎనిమిది రోజులు బొమ్మల కొలువును ఉంచాం. ప్రతి రోజూ ధూప దీప నైవేద్యాల సమర్పణ ఉంటుంది. అన్నమాచార్య, త్యాగరాయ కృతులు, భక్తి పాటలు, వీణానాదంతో .. ఇంట్లో రోజూ పండగ వాతావరణం ఉంటుంది. చివరి రోజు రాత్రి బొమ్మలను నిద్రపుచ్చి, మరుసటి రోజు బాక్స్‌లలో భద్రపరుస్తాను. పండగ రోజుల్లో ఏర్పాటు చేసే ఈ బొమ్మల కొలువు నాలో ఆధ్యాత్మికత నింపింది. సంగీతం నేర్చుకునే అవకాశాన్నిచ్చింది. మరికొందరికి సంగీతాన్ని నేర్పించే అదృష్టాన్నీ కలిగించింది’’ అని వివరించారు అరుణామూర్తి.

– ఆర్.ఎన్.

పాటే పండుగ

నల్లగొండ గద్దర్

‘ఎండలేసిన కోలా అది ఎండి కోలా ఓ నా రామయ్య... బాయిలేసిన కోలా అది బంగరు కోలా ఓ నా సీతమ్మ... కట్టరా కాలు గజ్జె.. కొట్టరా దప్పు దరువు..’ అంటూ నల్గొండ గద్దర్ నర్సన్న సంక్రాంతి పండగ సందర్భంగా విడుదల చేసిన పాట హుషారు గొలుపుతోంది. ‘సంక్రాంతి అనగానే ఎగరేసిన గాలిపటాలు, ముగ్గులు తొక్కి, తిట్లు తిన్న జ్ఞాపకాలు అన్నీ ముసురుకుంటాయి. ఇప్పటికీ ఆ సరదా నా నుంచి దూరం కాలేదు’ అంటారాయన. సంక్రాంతి సందర్భంగా ‘పాటే పండుగ..’ అంటూ తన పాటల ప్రయాణాన్ని ‘సాక్షి’తో పంచుకున్నారు.

ఆ గొంతులో తిరుగుబాటు పలికితే ఎదురే లేదని మనకు అనిపిస్తుంది.
ఆ గొంతులో ఆవేదన ధ్వనిస్తే మనకంట కన్నీళ్లు ఉబుకుతాయి.
ఆ గొంతులో జానపదం వింటే ప్రతి గుండె జల్లుమంటుంది.
నల్గొండ గద్దర్‌గా పేరు పొందిన నర్సన్న చెబుతున్న ముచ్చట్లివి...

‘‘మనస్ఫూర్తిగా పనిచేస్తే ఏదో ఒకరోజు ఆ పని మనల్ని పైకి తీసుకువస్తది. నా పాటే ఆ మాటను నిజం చేసింది. చిన్నప్పటి నుంచి ఏవో లల్లాయి పాటలు పాడుకుంటూ ఉండేవాడిని. ఊళ్లో వ్యవసాయం అంతంత మాత్రం. స్కూల్ చదువులోనే ఎండాకాలంలో ట్రాక్టర్ పనికి పోయేటోణ్ణి. హోటళ్లలో చాయ్ కప్పులు అందించేటోణ్ణి. ఏ చిన్న పని దొరికినా వదలిపెట్టలేదు. కష్టంలో నుంచి పాట తన్నుకు వచ్చేదేమో... ఆ తన్నుకులాటలో గద్దరన్న నా గొంతులో చేరిపోయిండు.

‘నను గన్న తల్లులారా.. తెలంగాణ పల్లెలారా.. పాటనై వస్తున్నానమ్మో..’ అంటూ పాడితే... విన్నవాళ్లు ‘గద్దర్ లెక్కనే పాడుతుండు’ అని తెగ మెచ్చుకునే వాళ్లు. ఇంతలో చకిలం శ్రీనివాస రావు సార్ దగ్గర 500 జీతంతో కారు డ్రైవర్ పని దొరికింది. పాటమీద ఇష్టంతో ముందు టేపురికార్డర్ కొనుక్కొని పాటలు వింటూ అదే పనిగా అవి పాడుతుంటే కొంతమంది విసుక్కున్న సందర్భాలూ ఉన్నాయి. ఇప్పుడు ఏ పాట పాడినా ‘నీ గొంతులో వందమంది పాటగాళ్లు ఉన్నారేమో’ అని చెబుతూ ఉంటారు. అందుకే అందరి గుండెకు చేరవయ్యానని అనుకుంటాను. పాతికేళ్ల ప్రయాణం నా పాటది.

‘జెండలు జత కట్టడమే నీ అజెండా... ’ అంటూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సార్‌తో పాటు దక్షిణ భారతదేశంలోని రాజకీయ నాయకుల కోసం పాటలు పాడాను. ‘రంగు రంగులద్దిన సేతితోని మూడు రంగుల జెండ ఎగిరేసి..’ సాంగ్ గొప్ప పేరుతెచ్చింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర అయినా, బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ... వంటి బహుజనుల గొంతుక అయ్యింది.

పురిటి నొప్పుల పాట

ఒక రచయిత కలం నుంచి సాహిత్యం పుట్టాలంటే పురిటి నొప్పులను అనుభవిస్తాడు. అలాగే, గొంతు నుంచి ఆ సాహిత్యం పాట రూపంలో బయటకు రప్పించాలన్నా అంతే కష్టపడాలి. ఈ మధ్యనే ఓ కొత్త పాట రాత్రి సమయంలో రికార్డు మొదలు పెట్టినం. పూర్తయ్యేసరికి తెల్లారింది. ఒక్కో పాట వెనకాల ఎంతో కష్టం ఉంటది. సాధారణంగా తెలంగాణ రచయితలు ట్యూన్ అనుకొని పాటల రాస్తారు. కానీ, వాళ్లు నన్ను దృష్టిలో పెట్టుకొని పాటలు రాస్తున్నారు. ప్రతిది టీమ్ సమష్టి విజయమే.

గద్దరన్న అడిగి మరీ పాడించుకున్నడు

తెలంగాణ నాటి తరం గాయకులు నాలాంటి వాళ్లను తయారు చేశారు. ఒక్కొక్కరి గొంతు ఒక్కోలా వచ్చింది. నాకు గద్దరన్న గొంతుక వచ్చింది. గద్దరన్న నా చేత పాటలు పాడించుకొని, కోరి మరీ నాతో కలిసి పాడాడు. 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రికార్డింగ్‌లో పాటలు పాడాను. నల్గొండలో రాజకీయ సభ జరిగితే వై.ఎస్. రాజశేఖరరెడ్డి సార్‌తో సహా నట్వర్‌సింగ్, గీతారెడ్డి, జైపాల్ రెడ్డి.. వంటి ప్రముఖులు హాజరయ్యారు. ఆ వేదికమీద పాడిన పాటకు వేదికమీద ఉన్నవాళ్లతో సహా అందరూ డ్యాన్సులు చేశారు. అక్కడే జర్నలిస్టులతో సహా జనమంతా ‘నల్గొండ గద్దర్’ అనే పేరుతో పిలవడం, రాయడం చేశారు. ఆ రోజు నుంచి అదే నా ఇంటి పేరుగా మారిపోయింది.

శివయ్యకు స్వరాభిషేకం..

ఐదేళ్లక్రితం కందికొండన్న శివుడికోసం రాసిన ‘కైలాస దేశం .. కంఠాన విషం ... ఎవరమ్మ ఈ జంగమ.. కథలెన్నో రాస్తాడంట...’అనే పాట. మాట్ల తిరుపతి రాసిన, మ్యూజిక్ డైరెక్టర్ రవికళ్యాన్ చేసిన ‘శ్రీశైల శిఖరాన సిరి గల్ల దేవుడా.. అన్నీ నువ్వేనట శివుడో.. మూడు జన్మాల శివుడో .. వచ్చిపోయేటోల్ల సుట్టమయినవంట..’ అంటూ పాడిన పాటలన్నీ బాగా పేరొందాయి. అందరితోనూ ఆప్యాయంగా నర్సన్న అని పిలిపించుకునే అదృష్టాన్ని నా పాట అందించింది. అమ్మ భద్రమ్మ, నాయిన ఆశిరెడ్డి, నా శ్రీమతి లక్ష్మి, పిల్లలు శ్రీహిత, స్నేహిత నన్ను మెచ్చుకునేవాళ్లలో ముందుంటారు’ అంటూ వివరించారు నల్గొండ గద్దర్.

– **నిర్మలారెడ్డి**, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి
ఫొటో: **నోముల రాజేశ్‌రెడ్డి**

నల్గొండ జిల్లా గుండ్రపల్లి లోని మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నర్సిరెడ్డి గాయకుడిగానే కాదు, తెలుగు రాష్ట్రాలలో రాజకీయ పార్టీల వెనక ఉన్న ఒక సౌండ్ ట్రాక్. ఆయన జానపద పాటలు రాజకీయ ప్రచారాలకు ఇంధనం. పార్టీల వారీగా అభ్యర్థుల సందేశాలను ప్రజల హృదయాలలో ప్రతిధ్వనిస్తుంటాయి. ఆయన ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్స్‌లో గద్దర్ అవార్డు అందుకున్నారు.

కె. ఏకేశ్వరి
మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్


చుక్కలు చూసి పెట్టుకోవాలి.


19 చుక్కలు, 3 వచ్చే వరకు

సుభాషిణి కట్టమూరి
బ్రాహ్మణపల్లి
పల్నాడు జిల్లా


25 చుక్కలు, చుక్క వదిలి చుక్క, 1 వచ్చేవరకు

కె. యమునారాణి
సికింద్రాబాద్

బి. సత్యవతిరెడ్డి
మౌలాలి, సికింద్రాబాద్
చుక్కలు చూసి పెట్టుకోవాలి.

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
జనవరి 13న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,44,866	1,45,400	1,42,530	1,45,400	1,42,200	1,43,670
బంగారం (22 క్యారెట్లు)	1,33,166	1,30,650	1,30,650	1,34,570	1,30,820	1,31,700
వెండి	2,70,663	2,70,500	2,92,000	2,70,500	2,63,000	2,92,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

క్లుప్తంగా...

ఖేలో ఇండియా పోటీలకు జెస్సీరాజ్ ఎంపిక

సాక్షి, అమరావతి: ఖేలో ఇండియా గేమ్స్ 2026 పోటీలకు బాల్ పురస్కార్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ స్కేటర్ జెస్సీరాజ్ ఎంపికైంది. ఈనెల 20 నుంచి 27వరకు లద్దాఖ్‌లో జరిగే పోటీలకు ఏపీ తరఫున ఐస్ స్కేటింగ్ విభాగంలో ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా ఏపీ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ ఖాజా మంగళవారం అభినందనలు తెలిపారు.

20న వాసవీమాతకు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం

సాక్షి, అమరావతి: మాఘ శుద్ధ విదియ రోజున ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఆత్మార్పణ స్మారక దినోత్సవం సందర్భంగా ఈ నెల 20న సీఎం చంద్రబాబు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని శ్రీ నాగేశ్వరస్వామి, మహిషాసురమర్ధిని, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

నలుగురు కన్సల్టెంట్ల వేతనాలకు రూ.1.81 కోట్లు

సాక్షి, అమరావతి: గ్రామ/వార్డు సచివాలయాల సేవల కోసం వసూలు చేసే డబ్బుల నుంచి నలుగురు కన్సల్టెంట్లకు రూ. 1.81 కోట్లను వేతనాలుగా చెల్లించేందుకు సర్కారు అనుమతి తెలిపింది. గ్రామ/వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్ సంస్థ నుంచి నలుగురు కన్సల్టెంట్లు పనిచేస్తున్నారు. వీరికి వేతనాల కోసం అనుమతినిస్తూ సర్కారు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆ నలుగురు కన్సలెంట్ల ఉద్యోగ కాలపరిమితి నుంచి 2025 అక్టోబరు 9 నుంచి 2026 అక్టోబరు 8 వరకు ఏడాది పాటు పొడిగిస్తున్నట్టు కూడా ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

రూ.567 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

సాక్షి, అమరావతి: 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ కింద రూ.567.40 కోట్లు వైద్య, ఆరోగ్య శాఖకు కేంద్రం విడుదల చేసిందని మంత్రి సత్యకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు, ఆఖరి విడత కింద ఈ నిధులు విడుదలయ్యాయని వివరించారు.

ఈ-ఆఫీస్ అమలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

సాక్షి, అమరావతి: అధికారిక కార్యకలాపాలకు సంబంధించిన ఈ-ఆఫీస్ అమలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్ డీఎంహెచ్‌వోలను హెచ్చరించారు. ఆదేశాలను పాటించకపోతే సస్పెన్షన్ వేటు తప్పదన్నారు. మంగళవారం డీఎంహెచ్‌వోలతో ఆయన వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి డీఎంహెచ్‌వో, ఆర్డీజీ కార్యాలయాల వరకు అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, వైద్యులు, సిబ్బంది సర్వీస్ వ్యవహారాలు, ఇతర కార్యకలాపాల్లో ఈ-ఆఫీస్ విధానం అవలంభించాలని స్పష్టం చేశారు.

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు 35 ప్రాజెక్టులు ఎంపిక

సాక్షి, అమరావతి: 2025–26 విద్యా సంవత్సరంలో పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రం నుంచి 35 ప్రాజెక్టులు దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికయ్యాయి. ఈనెల 19 – 23 వరకు హైదరాబాద్‌లో దక్షిణాది పోటీలు జరగనున్నాయి. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎంపికైన ప్రాజెక్టుల వివరాలను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది.

ఔషధ నియంత్రణ డీజీగా సౌరభ్ గౌర్

సాక్షి, అమరావతి: ఔషధ నియంత్రణ విభాగం డైరెక్టర్ జనరల్(డీజీ)గా ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌కు ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) ఇచ్చింది. అదే విధంగా ఏపీఎంఎస్ఐడీసీ ఎండీగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ జి. వీరపాండియన్‌కు ఎఫ్ఏసీ ఇచ్చారు. ఔషధ నియంత్రణ డీజీ, ఎంఎస్ఐడీసీ ఎండీగా వ్యవహరిస్తున్న జి.గిరిషా ఇటీవల కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లారు. 2 పోస్టులకు తాత్కాలిక ఇన్‌చార్జులను నియమిస్తూ మంగళవారం ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు ఇచ్చారు.

'సామాజిక కార్యకర్తల' ఎంపిక కోసం కమిటీ

సాక్షి, అమరావతి: వీధి పిల్లల సంక్షేమం -న్యాయ బోర్డు(జేజేబీ)లో సభ్యులుగా సామాజిక కార్యకర్తల ఎంపిక, బాలల సంక్షేమ కమిటీ(సీడబ్ల్యూసీ) చైర్మన్, సభ్యుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ కమిటీకి ఏపీ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ వీఆర్ కృపాసాగర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

గిరిజన రైతులకు పట్టు మహాలక్ష్మి

మన్యంలో మల్బరీ సాగు మళ్లీ కళకళలాడుతోంది. అల్లూరి జిల్లాలోని పాడేరు డివిజన్‌లో పట్టు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అధికారులు, రైతులు నడుం బిగించారు. సిబ్బంది కొరత వేధిస్తున్నప్పటికీ, ఉన్నవారితోనే క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యానికి చేరువవుతున్నారు. 10 శాతం పెట్టుబడితోనే రూ.లక్షల్లో రాయితీలు పొందుతూ, గిరిజన రైతులు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు.

పరిశ్రమ కేంద్రంలో యంత్రాలు

90 శాతం సబ్సిడీ

- సాగుకు అతితక్కువ పెట్టుబడి
- గిట్టుబాటు ధరతో అధిక లాభాలు
- ప్రోత్సహిస్తున్న పట్టు పరిశ్రమశాఖ
- పాడేరు డివిజన్‌లో పూర్వవైభవం దిశగా అడుగులు

తయారు చేసిన దారాన్ని చూపిస్తున్న సిబ్బంది

అధిక రాయితీ

"పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తోంది. అవసరమైన పరికరాలు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తే ఉపయోగం ఉంటుంది. ఈఏడాది మల్బరీ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నా."
– మామిడి భీమరాజు, గిరిజన రైతు, 12వ మైలురాయి గ్రామం, పాడేరు మండలం

గిట్టుబాటు ధర

"పట్టుగూళ్లకు గిట్టుబాటు. ధర లభిస్తోంది. మిగతా పంటలతో పోలిస్తే ఆదాయం లాభదాయకంగానే ఉంది. అంతేకాకుండా పెట్టుబడికి రుణాలు ఇస్తున్నారు. రాయితీ ఇచ్చి ప్రోత్సహించడం వల్ల మేలు జరుగుతోంది."
–డి. చిన్నవెంకటరమణ, కొండపల్లి, మల్బరీ రైతు, పాడేరు మండలం

పట్టుపురుగులకు మేతగా వేసిన మల్బరీ ఆకులు

పాడేరు రూరల్: అధికారుల కృషి, రైతుల పట్టుదల తోడవ్వడంతో మన్యంలో పట్టు పరిశ్రమ కొత్త పుంతలు తొక్కుతోంది. గిరిజన రైతుల ఇళ్లలో సిరి సంపదలు కురిపించేందుకు మల్బరీ సాగు ఒక చక్కని మార్గంగా మారింది.

- పాడేరు డివిజన్‌లో మల్బరీ 85 ఎకరాల సాగు లక్ష్యం కాగా, ఇప్పటికే 77 ఎకరాల్లో సాగు జరుగుతోంది. పట్టుపురుగుల పెంపకం షెడ్డు నిర్మాణానికి రూ. 3.25 లక్షల యూనిట్ ధరలో 90 శాతం ప్రభుత్వం భరిస్తోంది. మొక్కల పెంపకానికి రూ. 30 వేలు, పరికరాలకు రూ.60 వేల వరకు సాయం అందుతోంది.
- ఫారం మెకనైజేషన్ ద్వారా పవర్ వీడర్లు, బుష్ కట్టర్లు పంపిణీ చేస్తున్నారు. పాడేరు, అరకు, చింతపల్లిలో నర్సరీలు, స్టోరేజ్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి.

దళారుల బెడద లేకుండా..

నాణ్యతను బట్టి కిలో పట్టు గూళ్లకు రూ.4 వేల నుంచి రూ. 5 వేల వరకు ధర పలుకుతోంది. ధర్మవరం వంటి మార్కెట్లకు నేరుగా అధికారులు తరలిస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు.

సిబ్బంది కొరత ఉన్నా..

పట్టుపరిశ్రమ శాఖలో గతంలో 90 మందికి పైగా వివిధ స్థాయిలో సిబ్బంది పనిచేసేవారు. ఇప్పుడు వారి సంఖ్య 12కు చేరింది. అయినప్పటికీ సాగు విస్తీర్ణం పెంచేందుకు శక్తివంచన లేకుండా వారు కృషి చేస్తున్నారు.

రైతులు సాగు చేస్తున్న మల్బరీ

ఉపాధి నిధులతో ప్రోత్సాహం

"మల్బరీని విస్తారంగా సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చు. గిట్టుబాటు ధర లభించడం వల్ల చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. ఉపాధి హామీ నిధులతో భూమి అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్నాం."
– కె.అప్పారావు, జిల్లా అధికారి, పట్టుపరిశ్రమ శాఖ, పాడేరు

పది శాతం మాత్రమే బరాయించాలి

"సిబ్బంది కొరత ఉన్నా అధిగమిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నాం. గతంతో పోలిస్తే ఎక్కువమంది రైతులు మల్బరీ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. రైతులు యూనిట్ ధరలో కేవలం 10 శాతం బరాయించాలి."
–సన్యాసిరావు, ఏఎస్‌వో, పట్టుపరిశ్రమశాఖ, పాడేరు

ప్రభుత్వ వనరులు అవసరమైనవారికి అందాలి

- ఒకరిద్దరి చేతుల్లో ఉండడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం
- ఒకరికే పలు ఖాళీ స్థలాలివ్వడం గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహించడమే
- అంతిమంగా అది వ్యక్తిగత ప్రయోజనాలకు దారితీస్తుంది..
- ఇదో దుష్ట సంప్రదాయం కూడా... ఆర్టీసీ తీరు సరికాదు
- అధికారుల అలక్ష్యమే దీనికి కారణం... లైసెన్సుల రద్దు సబబే
- ఒకరు ఒకే స్థలానికి టెండర్ వేసేలా నిబంధనలు రూపొందించండి
- ఆర్టీసీ యాజమాన్యానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ వనరులు లేదా ఆస్తులు నిజంగా అవసరమైన వారికి అందాలని హైకోర్టు తేల్చి చెప్పింది. కేవలం ఒకరిద్దరి చేతుల్లో ఉండడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని స్పష్టం చేసింది. అలా జరగడానికి వీల్లేదని కుండబద్దలు కొట్టింది. ఒకే వ్యక్తికి అనేక ఖాళీ స్థలాలు (ఓపెన్ స్పేస్) కేటాయించడాన్ని దుష్ట సంప్రదాయంగా అభివర్ణించింది. ఇలా చేయడం గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహించడమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఇది అంతిమంగా వ్యక్తిగత ప్రయోజనాలకు దారితీస్తుందని పేర్కొంది. కడప రీజియన్ ఎర్రగుంట్ల బస్టాండ్‌లో ఖాళీ స్థలాల కేటాయింపునకు ఆర్టీసీ యాజమాన్యం గతంలో జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. పిటిషనర్‌తో సహా ఆ టెండర్ ప్రక్రియలో పాల్గొని డబ్బులు చెల్లించినవారందరికీ, వారి డిపాజిట్లను మూడు వారాల్లో తిరిగిచ్చేయాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించింది. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఖాళీ స్థలాలకు బిడ్లు దాఖలు చేయకుండా తాజాగా టెండర్ రూపొందించాలని నిర్దేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పు వెలువరించారు.

లైసెన్సులు పొందిన షాపులు ఇతరులకు అద్దెకు

వి.రబ్బానీ బాషా అనే వ్యక్తి ఎర్రగుంట్ల బస్టాండ్‌లో పలు ఖాళీ స్థలాలకు లైసెన్సుదారుగా ఉండేవారు. సకాలంలో లైసెన్స్ ఫీజు చెల్లించకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు అద్దెకిచ్చాడు. దీంతో ఆర్టీసీ అధికారులు అతడి లైసెన్సులను రద్దు చేశారు. 2024 జనవరిలో కొత్తగా టెండర్లు పిలిచారు. ఈ చర్యలను సవాల్ చేస్తూ రబ్బానీ హైకోర్టులో నాలుగు వ్యాజ్యాలు దాఖలు చేశాడు. వీటిపై జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ విచారణ జరిపారు. రబ్బానీ పలు ఖాళీ స్థలాలను ఇతరులకు అద్దెకిచ్చారని, ఇందుకు వారు సమర్పించిన లేఖలు, ఇతర లావాదేవీల వివరాలు సాక్ష్యమని పేర్కొన్నారు. సబ్ లీజుకిచ్చి వ్యక్తిగత ప్రయోజనం పొందాడని, తద్వారా టెండర్, లైసెన్స్ నిబంధనలను దుర్వినియోగం చేశారని తేల్చి చెప్పారు. వాస్తవాలను దాచిపెట్టి, కోర్టుకు తప్పుడు వాదనలు వినిపించారని ఆక్షేపించారు. అద్దెదారులు స్థలాలను ఆక్రమించారని అబద్ధం చెప్పారని తెలిపారు. లైసెన్స్ ఫీజు చెల్లించలేదని, కాబట్టి ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం సబబేనని జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

టెండర్ నిబంధనలు మార్చండి

పిటిషనర్ తన చుట్టూ అనుకూలమైన ప్రత్యేక వ్యవస్థ నిర్మించుకున్నారని, ఇందుకు అధికారులు అలక్ష్యమే కారణమని జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తప్పుబట్టారు. ఇకపై టెండర్లలో ఒక వ్యక్తి కేవలం ఒకే లైసెన్స్ లేదా ఒకే స్థలం కోసం మాత్రమే బిడ్ వేసేలా నిబంధన రూపొందించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించారు. దీనివల్ల ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గుత్తాధిపత్యాన్ని అడ్డుకున్నట్లు అవుతుందని వివరించారు.

తప్పుడు సర్టిఫికెట్లు సమర్పిస్తే కఠిన చర్యలు

- ఫేక్ హాజరు, సర్టిఫికెట్లకు బ్రేక్ వేసిన డైరెక్టరేట్

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయ సర్వీసులో ఉండి మొదటి తరం స్టడీ లీవ్ పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా ముఖ హాజరు(ఎఫ్ఎస్ఆర్) నమోదు చేయాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు జీఓ నెం.342 మేరకు పదోన్నతుల కోసం అవసరమైన ఉన్నత విద్యా కోర్సులు చదువుకునేందుకు వీలుంది. ఆ మేరకు ఫస్ట్ జనరేషన్ ఉపాధ్యాయులు 'ఆన్ డ్యూటీ' అవకాశం ఉపయోగించుకుని బీఈడీ, బీపీఈడీ కోర్సుల్లో చేరిన వారు రోజూ కళాశాలలకు వెళ్లి చదువుకోవాలి. గతంలో వారు కాలేజీకి వచ్చినట్లు సర్టిఫికెట్ సమర్పించి వేతనం పొందేవారు. అయితే స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయులు కాలేజీల నుంచి తప్పుడు హాజరు సర్టిఫికెట్లు సమర్పిస్తున్నట్టు కమిషనరేట్‌కు అందిన ఫిర్యాదులపై దర్యాప్తు చేపట్టారు. దీంతో రాష్ట్ర విద్యాశాఖ 2024–26, 2025–27 విద్యా సంవత్సరాలకు సంబంధించి బీఈడీ, బీపీఈడీ కోర్సుల్లో ప్రవేశం పొంది, డైరెక్టరేట్ అనుమతి పొందిన మొదటి తరం ఉపాధ్యాయులకు ప్రతిరోజూ ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పనిసరి చేశారు. గతేడాది డిసెంబర్ నుంచే ఈ ఎఫ్ఆర్ఎస్ అందుబాటులోకి తెచ్చినా కొందరు ఉపాధ్యాయులు ఈ విధానం అనుసరించడం లేదని గుర్తించిన ఉన్నతాధికారులు ఇప్పుడు తప్పనిసరి చేస్తూ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేశారు. కాలేజీ పని దినాల్లో రోజూ ఇన్‌టైమ్, అవుట్ టైమ్ తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే కాలేజీకి వెళ్లకుండా తప్పుడు సర్టిఫికెట్లు సమర్పిస్తే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతు పనులకు టెండర్

సాక్షి, అమరావతి: ధవళేశ్వరం(సర్ ఆర్థర్ కాటన్) బ్యారేజీ నాలుగు ఆర్మ్స్‌లో 175 గేట్ల మరమ్మతు పనులకు జలవనరుల శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. కాంట్రాక్టు విలువను రూ. 124.34 కోట్లుగా నిర్ణయించింది. పనుల పూర్తికి రెండేళ్ల గడువు పెట్టింది. ఈ టెండర్‌లో బిడ్‌ల దాఖలుకు తుది గడువు ఈనెల 27వ తేదీ. అదే రోజున టెక్నికల్ బిడ్ తెరిచి.. 29న ఆర్థిక బిడ్ తెరిచి అధికారులు టెండర్లు ఖరారు చేయనున్నారు. స్టాప్‌లాగ్ గేట్లను పెట్టి ధవళేశ్వరం బ్యారేజీ గేట్లు, హాయిస్ట్‌లకు మరమ్మతులు, గేట్ల రబ్బర్ సీల్స్‌ను మార్పు, గేట్లకు శాండ్ బ్లాస్టింగ్ చేసి రంగులు వేయడం, అనుబంధ సామగ్రి మార్పు తదితర పనులకు ఈ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

పీఎస్ హెచ్‌ఎంలను అడ్మిన్ విధులకే పరిమితం చేయండి

- ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఎస్ హెచ్‌ఎం/ ఎస్ఏలను పరిపాలన పరమైన విధులకు మాత్రమే పరిమితం చేయాలని ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఓ ప్రకటనలో విద్యాశాఖను కోరారు. రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేశారు. హైస్కూళ్లలో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేక డైస్ కోడ్ ఇచ్చి పీఎస్ హెచ్‌ఎంల అడ్మినిస్ట్రేషన్ పాత్రను విస్తృతపరచాలని డిమాండ్ చేశారు. అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలల్లో పీఎస్ హెచ్‌ఎంల పాత్రను నామమాత్రం చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పీఎస్ హెచ్‌ఎంల సమస్యలపై పత్రం విద్యా కమిషనరేటుకు వచ్చిందని, అందులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పూర్తిస్థాయి జాబ్ చార్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పీఎస్ హెచ్‌ఎంలుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లను తిరిగి హైస్కూళ్లకు పంపాలని విజ్ఞప్తి చేశారు.

పోలవరం అదనపు పనులకు టెండర్ నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: పోలవరం జాతీయ ప్రాజెక్టులో అదనపు పనులకు జల వనరుల శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రూ.514.88 కోట్లను కాంట్రాక్టు విలువగా నిర్ణయించింది. పనుల పూర్తికి 18 నెలలు గడువు పెట్టింది. ఐదేళ్లపాటు నిర్వహించాలని షరతు విధించింది. టెండర్లలో బిడ్ల దాఖలుకు ఈనెల 29వ తేదీ తుది గడువు. అదే రోజున సాంకేతిక బిడ్ తెరుస్తారు. ఆ తర్వాత ఈనెల 31న టెండర్‌ను ఖరారు చేసి ఆమోదం పొందేందుకు ఎస్ఎల్‌టీసీ(రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ)కి పోలవరం ఎస్ఈ ప్రతిపాదనలు పంపనున్నారు.

ముంబై తరహాలో ఏపీ నగరాల అభివృద్ధి

మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని నగరాలు ఆర్థిక స్వయంచాలకంగా అభివృద్ధి సాధించేలా మార్పులు చేపడుతున్నామని మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ నగరాల కోసం రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 12, 13 తేదీల్లో ఏపీ అధికారుల బృందం ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతంలో అధ్యయనం చేయనున్నట్టు వివరించారు.

అగ్నిప్రమాద బాధితులకు రూ.25 వేల చొప్పున సాయం

కాకినాడ జిల్లా అధికారులు, మంత్రులకు సీఎం ఆదేశం

సాక్షి, అమరావతి:కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. బాధితులు ఇబ్బందులు పడకుండా తాత్కాలిక వసతి, ఆహారం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తక్షణ సహాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. ఇల్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వసతి సహా ఇతర సహాయాన్ని ప్రభుత్వం తరఫున అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లను బాధితులకు తిరిగి జారీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.

ఇద్దరు ఐపీఎస్ అధికారుల బదిలీ

సాక్షి, అమరావతి: ఇద్దరు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్లుగా ఉన్న విభు కృష్ణను ప్రొద్దుటూరు సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డీపీవో)గా, దీక్షను నెల్లూరు ఎస్‌డీపీవోగా నియమించింది. ఇప్పటివరకు ప్రొద్దుటూరు ఎస్‌డీపీవోగా ఉన్న పి.భావన, నెల్లూరు ఎస్‌డీపీవోగా ఉన్న పి.సింధు ప్రియలను బదిలీ చేసింది. వారికి ఎక్కడా పోస్టింగులు ఇవ్వలేదు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రధాని అభినందన

సాక్షి, అమరావతి: జపనీస్ కత్తి సాము కళ కెంజుట్సులో అధికారిక ప్రవేశం పొందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోదీ అభినందించారు. ఈ మేరకు సందేశాన్ని లేఖ ద్వారా పంపారు. 'జపనీస్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో మీరు సాధించిన విజయాల వివరాలు తెలుసుకున్నాను. కెంజుట్సులో అధికారిక ప్రవేశంతో ఘనత సాధించినందుకు నా హృదయపూర్వక అభినందనలు' అని ప్రధాని పేర్కొన్నారు.

వేదన నుంచి వేదనాదం వరకు..

- హరినామంలో మహిళా స్వరం
- హరిదాసిగా రాణిస్తున్న నాగమణి
- భర్త ఆశయం కోసం అక్షయపాత్ర పట్టిన ఇల్లాలు

డాబాగార్డెన్స్: తెలుగువారి లోగిళ్లలో సంక్రాంతి సందడి అంటేనే హరినామ స్మరణ. నెల రోజుల పాటు సాగే ఈ ధనుర్మాస ఉత్సవాల్లో అక్షయపాత్రను నెత్తిన మోస్తూ, చిడతల సవ్వడితో, తంబురా మీటుతూ వచ్చే హరిదాసులను సాక్షాత్తు ఆ విష్ణుమూర్తి స్వరూపంగా భక్తులు భావిస్తారు. తరతరాలుగా పురుషులు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్న ఈ పవిత్ర వృత్తిలో, విధి ఆడిన వింత నాటకంలో ఒక సామాన్య మహిళ 'హరిదాసి'గా మారి అరుదైన బాటను ఎంచుకుంది.. విశాఖకి చెందిన కందుల నాగమణి. భర్త మరణానంతరం ఆయన వదిలివెళ్లిన భక్తి వారసత్వాన్ని, కుటుంబ బాధ్యతను భుజాన వేసుకుని ఆమె చేస్తున్న ఈ ప్రయాణం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.

భక్తి సామ్రాజ్యంలో ...

సాధారణంగా హరిదాసులంటే కాషాయ వస్త్రాలు, నుదుట తిరునామాలు, తలపై అక్షయపాత్రతో కనిపిస్తారు. ఇది పురందరదాసు, కనకదాసుల కాలం నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయం. హరిదాసుల గానామృతం కేవలం ఆధ్యాత్మిక చింతననే కాకుండా, సామాజిక చైతన్యాన్ని కూడా కలిగిస్తుంది. ఇన్నాళ్లూ పురుషులకే పరిమితమైన ఈ రంగంలోకి నాగమణి అడుగుపెట్టడం వెనుక ఒక కన్నీటి గాథ, అంతకు మించిన గుండె నిబ్బరం ఉన్నాయి. జీవీఎంసీ 50వ వార్డు పరిధిలోని సాయిరామ్‌నగర్‌లో నివసించే నాగమణి భర్త కందుల చంద్రం, గతంలో బ్రాండిక్స్ కంపెనీలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తూనే, ఏటా ధనుర్మాసంలో హరిదాసుడుగా మారి భక్తిని పంచేవారు. భర్త కీర్తనలు పాడుతుంటే పరవశించిపోయే నాగమణి, ఆయనతో పాటే ఆ ఆధ్యాత్మిక గీతాలను నేర్చుకుంది. 2018లో గుండెపోటుతో చంద్రం మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.

అధైర్యపడని ఆత్మవిశ్వాసం

భర్త చనిపోయిన తర్వాత ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. కానీ నాగమణి కుంగిపోలేదు. భర్త పనిచేసిన కంపెనీలోనే స్టిచింగ్ ఆపరేటర్‌గా చేరి పిల్లల్ని చదివిస్తోంది. పెద్ద కుమార్తె చంద్రిక పదో తరగతి, చిన్న కుమార్తె వైష్ణవి ఎనిమిదో తరగతి చదువుతున్నారు. అయితే కేవలం ఆర్థిక అవసరాలే కాకుండా, తమకు మగపిల్లలు లేరనే వెలితి రాకూడదని, తన భర్త కొనసాగించిన కులవృత్తి ఆగిపోకూడదని నాగమణి దృఢ నిశ్చయానికి వచ్చింది. ఆ సంకల్పమే ఆమెను 'హరిదాసి'గా మార్చింది. తన భర్త గతంలో ఏ ఏ వీధుల్లో అయితే హరినామ స్మరణ చేశారో, సరిగ్గా అదే ప్రాంతాల్లో ఇప్పుడు నాగమణి తంబురా పట్టుకుని కనిపిస్తుంటే స్థానికులు ఆశ్చర్యంతో పాటు అభినందనలు కురిపిస్తున్నారు.

కఠినమైన నిష్ఠ.. నిరంతర నామస్మరణ

ధనుర్మాసం మొదలవగానే నాగమణి దినచర్య ఎంతో కఠినంగా ఉంటుంది. తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి, స్నానపానాలు ముగించుకుని, దైవ ప్రార్థన అనంతరం హరిదాసి వేషధారణలో సిద్ధమవుతుంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విరామం లేకుండా సాయిరామ్‌నగర్, మురళీనగర్, పట్టాభిరెడ్డి గార్డెన్స్ వంటి ప్రాంతాల్లో కీర్తనలు పాడుతూ భక్తులను ఆశీర్వదిస్తోంది. హరిదాసుల సంప్రదాయం ప్రకారం తలపై ఉన్న అక్షయపాత్రను ఇంటికి వెళ్లే వరకు కింద పెట్టకూడదు. ఒకవేళ భక్తులు ఇచ్చే బియ్యం, కానుకలతో పాత్ర నిండిపోతే, ఒక రాయిపై దించి సంచిలోకి మార్చుకుంటారు. తిరిగి ఇంటికి చేరుకున్నాకే అక్షయపాత్రను దేవుడి మూల ఉంచి, పూజ నిర్వహించి అప్పుడు భోజనం స్వీకరిస్తారు.

చేయూత కోసం ఎదురుచూపు

ఆర్థిక ఇబ్బందులు వెన్నాడుతున్నా నాగమణి ఆత్మగౌరవంతో ముందుకు సాగుతోంది. సొంతంగా తంబురా కొనుగోలు చేసే స్తోమత లేక ఇతరుల నుంచి తీసుకుని వాడుతోంది. స్థానిక దాత పైలా దేముడు నాయుడు ఆమెకు 7 కేజీల రాగి పాత్రను బహూకరించి తన వంతు సాయం అందించారు. 'భర్త నేర్పిన విద్యను, మా కుటుంబ సంప్రదాయాన్ని కాపాడుకోవడమే నా లక్ష్యం. పిల్లల చదువుల కోసం, నా వృత్తి కోసం ఎవరైనా దాతలు సహకరిస్తే కృతజ్ఞతతో ఉంటాను' అని నాగమణి విజ్ఞప్తి చేస్తోంది. ఒకవైపు ఉద్యోగం చేస్తూ, మరోవైపు అంతరించిపోతున్న కళారూపాన్ని మహిళగా భుజాన మోస్తున్న నాగమణి నిజంగానే అభినందనీయురాలు.

Gold Memories 'పాడిపంటలు' @ 50 ఏళ్ళు

సినిమా

సంక్రాంతి పండుగ అంటే... అందరిలో సంతోషం నింపుతుంది. తెలుగు నాట ప్రతి ఇంటా సంబరాలు తెస్తుంది. ధనుర్మాసంలో వేసే సంప్రదాయ, రంగుల ముగ్గులైన నెలవాక ముగ్గులతో, సాతాని జియ్యరుల కీర్తనలతో ఊరంతా సందడి చేస్తుంది. పల్లె పడుచుల సొబగులతో, పిండివంటల ఘుమఘుమలతో, కోడిపందాలతో, ఎడ్ల బండ్ల పోటీలతో నూతనోత్సాహాన్ని అందిస్తుంది. జీవితాలను చైతన్యవంతం చేస్తూ, క్రాంతిని అందించే సంక్రాంతి సరిగ్గా 50 ఏళ్ల క్రితం... 1976 జనవరి 14న తెలుగు తెరకు 'పాడిపంటలు' అందించింది. పి. చంద్రశేఖర రెడ్డి (పి.సి. రెడ్డి) దర్శకత్వంలో, స్వీయ నిర్మాణంలో హీరో కృష్ణ, విజయనిర్మల నటించిన ఆ సూపర్ హిట్ చిత్రం అడుగడుగునా తెలుగుదనం కనబరిచింది. సహజ గ్రామీణ వాతావరణానికి ప్రతిబింబమై నిలిచింది. పల్లెపట్టుల్లోని సిరిసంపదలను కళ్లకు కట్టినట్టు చూపి, అప్పటికి వరుస వైఫల్యాలతో ఉన్న హీరో కృష్ణ కెరీర్‌ను మళ్ళీ ఘన విజయాల బాట పట్టించింది. ఆ మరపురాని మ్యూజికల్ హిట్‌కు నేటితో 50 ఏళ్ళు.



కెరీర్‌కు కొత్తమలుపు పాడిపంటలు

అది 1974 నాటి సంగతి. మే 1వ తేదీ. సొంత సంస్థ 'పద్మాలయా' బ్యానర్‌పై హీరో కృష్ణ చేసిన అపూర్వ సాహసం 'అల్లూరి సీతారామరాజు' రిలీజైంది. అఖండ విజయం సాధించింది. మన్యం వీరుడు అల్లూరి పాత్రధారి అయిన కృష్ణ ఇమేజ్ అమాంతం ఆకాశాన్ని అంటింది. సాక్షాత్తూ ఆ అల్లూరినే చూసిన భావనతో జనం నీరాజనాలు పట్టారు. అప్పుడిక ఆ కీర్తి ప్రతిష్ఠలు ఆయనకు కొన్ని చిక్కులూ తెచ్చాయి. ఆ తరువాత నుంచి ఆయన ఏ సినిమా చేసినా, జనం ఆ పాత్రతో పోల్చుకొని పెదవి విరవడం మొదలుపెట్టారు. అంతే... 'దేవదాసు', 'చీకటివెలుగులు', 'దేవుడు లాంటి మనిషి'... ఇలా వరుస ఫ్లాపులే. 1966లో 'గూఢచారి 116' రిలీజైనప్పటి నుంచి 1975 వరకు దాదాపు పదేళ్ళ రోజుల్లో మూడు షిఫ్టులు, ఏడాదికి పది - పన్నెండు సినిమాలు చేసిన ఆ నిర్మాత హీరోకి ఒక్కసారిగా చిత్రమైన పరిస్థితి. ఐదారు నెలల కాలంలో 15కు పైగా ఫ్లాపులు. వెరసి, 1975 ద్వితీయార్ధంలో కృష్ణ కెరీర్ క్లిష్టదశలో ఉంది. అలాంటి సమయంలో స్వీయ నిర్మాణంలో కృష్ణ చేసిన మరో సాహసం... 'పాడిపంటలు'.

● ఆకట్టుకున్న గ్రామాభ్యుదయ కథాంశం

పల్లెల్లో పెద్దయెత్తున జరుపుకొనే పెద్ద పండుగ సంక్రాంతి. ఆ పండుగ కానుకగా రిలీజైన 'పాడిపంటలు' చిత్ర కథాంశం కూడా గ్రామీణ, వ్యవసాయ నేపథ్యమే. భారతదేశంలో అధికశాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తుండగా, ఆ గ్రామసీమలే దేశానికి జీవనాడి అన్నారు గాంధీజీ. మహాత్ముని మాటలను ఆదర్శంగా తీసుకొని, గ్రామాభ్యుదయాన్ని దృష్టిలో పెట్టుకొని తీసిన సినిమా ఇది. దర్శక - కథారచయిత పి.సి. రెడ్డి మన పల్లెల్లోని సహజ వాతావరణాన్ని, మమతలు - మంచితనాన్ని ప్రేక్షక జనరంజకంగా రంగుల్లో తెరపైకి తెచ్చారు. నలుగురూ కలసి పనిచేస్తే ఆ రామాపురం గ్రామం పురోగమిస్తుందని నమ్మిన, ఆ లక్ష్యసాధన కోసం పాటుపడే ఆదర్శ భావాలున్న యువరైతు గోపాలం (కృష్ణ). కానీ, గ్రామంలోని కొందరు స్వార్థపరుల దుశ్చర్యల వల్ల అనేక కష్టాల పాలైన గోపాలం చివరకు నదిపై ప్రాజెక్ట్ నిర్మాణం సహా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాడు. హీరోకు మేనమామ (గుమ్మడి) కూతురుగా విజయనిర్మల, నవనాగరిక యువతిగా లత, హీరో తల్లిగా అంజలీదేవి, తమ్ముడిగా చంద్రమోహన్, విలన్ ప్రాణంగా భావించే బంజరిందుగా జగ్గయ్య, కాంతారావు, కృష్ణకుమారి తదితరులు నటించారు.

● అలా... ఆ ముగ్గురూ మారారు!

పి.సి. రెడ్డి అనుకున్న ఈ చిత్ర ఇతివృత్తానికి మొదట రచయితగా పనిచేయాల్సింది - ఆచార్య ఆత్రేయ. అందరూ కలసి పూర్తిస్థాయి స్క్రిప్టు వండసాగారు. దాదాపు నెల రోజుల దాకా స్క్రిప్టుపై పని చేసిన ఆత్రేయ 'అసలు ఈ కథలో పాడి లేదు... పంట లేదు' అని చీకాకు పడుతూ, పక్కకు తప్పుకున్నారు. దాంతో ఆయన స్థానంలో రచయిత మహారథి ప్రవేశించారు. ఆయన, దర్శకుడు, హీరో కృష్ణ సోదరుడు జి. హనుమంతరావు, తదితరులు కలసి మొత్తం స్క్రిప్టు సిద్ధం చేశారు. నవరసాల ఆ స్క్రిప్టుకు హనుమంత రావు స్క్రీన్‌ప్లే చేస్తే, మహారథి అద్భుతంగా మాటలు రాశారు. అలాగే, ముందుగా ఈ సినిమాకు 'అల్లూరి సీతారామరాజు' చిత్రానికి పనిచేసిన ఆదినారాయణరావుతో సంగీతం చేయిద్దామనుకున్నారు. అయితే, ఆయన అప్పటికే అక్కినేనితో నిర్మిస్తున్న సొంతచిత్రం 'మహాకవి క్షేత్రయ్య'తో బిజీగా ఉన్నారు. మరోపక్క దర్శకుడు పి.సి. రెడ్డి సైతం తనకు అలవాటైన మ్యూజిక్ డైరెక్టర్ కె.వి. మహదేవన్ వైపు మొగ్గడంతో, ఆయనను సంగీతానికి ఎంచుకున్నారు.

పద్మాలయా సంస్థకు సన్నిహితులైన వి.ఎస్.ఆర్. స్వామి ఎప్పటిలానే 'పాడిపంటలు'కు కూడా ఛాయాగ్రాహణం అందించాలి. ఈస్ట్‌మన్‌కలర్‌లో తీసిన ఈ చిత్రం షూటింగ్ మానికొండలో మొదలయ్యాక ఓ వారం పాటు ఆయనే కెమెరా వర్క్ చేశారు. కానీ, ఆ తర్వాత ఏమైందో ఆయన స్థానంలో ఆయన సహాయకుడు పుష్పాల గోపీకృష్ణ కెమెరా బాధ్యతలు స్వీకరించి, సినిమా మొత్తం ఆయనే పూర్తి చేశారు. నిర్మాత ఆదిశేషగిరిరావు మాటల్లో చెప్పాలంటే, ''ఆ సమయంలోనే వి.ఎస్.ఆర్. స్వామికి బాపు - రమణల 'భక్త కన్నప్ప' చిత్రం ఉంది. మళ్ళీ డేట్ల ఇబ్బంది వస్తుందని, పరస్పర అంగీకారంతోనే ఆయన పక్కకు తప్పుకున్నారు. అప్పటికే 'పద్మాలయా' సంస్థలో 'దేవుడు చేసిన మనుషులు'(1973), 'అల్లూరి సీతారామరాజు' (1974) లాంటి చిత్రాలకు పనిచేసిన పుష్పాల గోపీకృష్ణ అలా 'పాడిపంటలు'కు ఛాయాగ్రాహకుడయ్యారు.

సినిమా క్లైమాక్స్‌లో విలన్లు లాంచీపై వెళుతూ ఉంటే, దానికి సమాంతరంగా రోడ్డు మీద ఎడ్లబండిపై వాళ్ళను తరుముతూ వెళతాడు. జలపాతాల నడుమ లాంచీలో ఫైటింగ్ జరుగుతుంది. మరోపక్క ఆనకట్టను బాంబులతో కూల్చివేసే ప్రయత్నాలు జరుగుతాయి. ఇలా ఉత్కంఠభరితంగా మూడు వేర్వేరు ఘట్టాలతో పతాక సన్నివేశాలు సాగుతాయి. గోపీకృష్ణ కెమెరా పనితనం, కోటగిరి గోపాలరావు (నేటి ప్రముఖ ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు అన్నయ్య) ఎడిటింగ్ ఆ దృశ్యాలను ఆసక్తిగా తెరపైకి తెచ్చాయి. ఇక, జలపాతం నడుమ లాంచీని కాపాడడం, హీరో బండిని ఎడ్లు వరద గోదావరిని దాటించే సన్నివేశాల లాంటి వాటిని మాత్రం మినియేచర్లతో మద్రాసు వాహినీ స్టూడియోలో ట్రిక్ ఫొటోగ్రఫీతో రవికాంత్ నగాయిచ్ చిత్రీకరించారు.

● అంతా అవుట్‌డోర్‌లోనే...

రైతు కుటుంబాల కథగా సాగిన 'పాడిపంటలు'లో విశేషం ఏమిటంటే, సినిమా మొత్తం అవుట్‌డోర్‌లోనే చిత్రీకరణ జరుపుకొంది. ''అంతకు ముందు 'మూగమనసులు' లాంటివి గోదావరి దగ్గర లంకల్లో ఆ పక్కన తీశారు కానీ గోదావరికి ఇటు కొవ్వూరు వైపు మొత్తం షూటింగ్ చేసిన మొదటి సినిమా మా 'పాడిపంటలే'. కృష్ణాజిల్లాలోని విజయవాడ, గుడివాడ మధ్యలో ఉన్న మానికొండ గ్రామంలో 1975 అక్టోబర్ 1న షూటింగ్ మొదలుపెట్టాం. వీడలు, ఇళ్ళు వగైరా ప్రధాన సన్నివేశాలన్నీ మానికొండలో తీస్తే, రాజమండ్రి పరిసరాల్లో 15 రోజులు చిత్రీకరణ జరిపాం. తూర్పు గోదావరి జిల్లా దొంకరాయి, చింతపల్లి, అలాగే పట్టిసీమ గుడి, ధవళేశ్వరం ఆర్థర్ కాటన్ గెస్ట్‌హౌస్, కడియం గ్రామం, ఆత్రేయపురం ప్రాంతంలోని లొల్ల లాకులు, షూటింగ్స్‌లో 'సినిమా చెట్టు'గా ప్రసిద్ధమైన ఇటీవల పడిపోయిన కుమారదేవం దగ్గర భారీ వృక్షం దగ్గర, సీలేరు ప్రాజెక్టు... ఇలా అనేక చోట్ల చిత్రీకరణ జరిపాం. షూటింగ్ మొదలైనప్పటి నుంచి మూడే మూడు నెలల్లో ఇంత భారీ చిత్ర నిర్మాణం పూర్తి చేసి, డిసెంబర్ ఆఖరికే సెన్సార్ జరిపించేశాం. ముందనుకున్నట్టే సంక్రాంతికి రిలీజ్‌చేశాం'' అని ఆదిశేషగిరిరావు 'సాక్షి'కి వివరించారు.

● వద్దన్నా... సంక్రాంతికే!

'పాడిపంటలు' రిలీజ్ కూడా సంచలనమే. అప్పట్లో కృష్ణ చిత్రాలను ప్రసిద్ధ పంపిణీ దారులు 'తారకరామా ఫిలిమ్స్' వారు వరుసగా రిలీజ్ చేస్తున్నారు. 'పాడిపంటలు' డిస్ట్రిబ్యూటర్లు కూడా వాళ్ళే. సంక్రాంతికి సినిమా రిలీజని కృష్ణ ముందే ప్రకటన రిలీజ్ చేసేశారు. సరిగ్గా ఆ ఏడాది అదే సమయానికి ఎన్టీఆర్, ఏయన్నార్, శోభన్‌బాబుల సినిమాలున్నాయి. అప్పటికే వరుస ఫ్లాపులతో ఉన్నందున ఎన్టీఆర్, శోభన్‌బాబు లాంటి వాళ్ళతో సంక్రాంతి బరిలో పోటీ ఎందుకని శ్రేయోభిలాషులు వారించారు. ప్రసిద్ధ పంపిణీదారు– 'నవయుగ ఫిలిమ్స్' అధినేత చంద్రశేఖరరావు అయితే స్నేహంకొద్దీ స్వయంగా వచ్చి కలసి, కృష్ణకు చెప్పిచూశారు. అయితే, సినిమాపై నమ్మకం, కెరీర్‌లో తాడోపేడో తేల్చుకోవాలన్న తెగింపుతో డేరింగ్ హీరో కృష్ణ వెనక్కి తగ్గలేదు. సంక్రాంతికే సై అన్నారు.

ఆదుర్తి మరణంతో అక్కినేని 'మహాకవి క్షేత్రయ్య' షూటింగ్ పూర్తి కాలేదు. ఆ సంక్రాంతికి రాలేదు. కానీ, ఎన్టీఆర్ సొంత సినిమా 'వేములవాడ భీమకవి' (జనవరి 8న రిలీజ్), అలాగే 'జీవనజ్యోతి', 'సోగ్గాడు' లాంటి వరుస హిట్ల జోరు మీద ఉన్న శోభన్‌బాబు హీరోగా వి.బి. రాజేంద్రప్రసాద్ తీసిన 'పిచ్చిమారాజు' (జనవరి 9న రిలీజ్) రిలీజయ్యాయి. 'పాడిపంటలు' రిలీజ్ తేదీకి అవి వచ్చి వారమే అయింది. ఇక, 'పాడిపంటలు' రిలీజ్ రోజునే హీరో రామకృష్ణ సమర్పణలో జానపదబ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో జానపద చిత్రం 'కోటలో పాగా' కూడా వచ్చింది. అయితే, చివరకు కృష్ణ సాహసమే నెగ్గింది. మిగతా పెద్ద సినిమాలన్నీ ఫ్లాపయితే, అప్పటి దాకా వరుస ఫ్లాపుల్లో ఉన్న కృష్ణను విజయలక్ష్మి వరించింది. కథతో పాటు మహారథి మాటలు, ప్రముఖ గీత రచయితల పాటలు కూడా పెద్ద హిట్టవడంతో 'పాడిపంటలు' విపరీతంగా ప్రేక్షకుల్ని ఆకర్షించింది. పక్కనే ఇతర హీరోల చిత్రాలున్నా, బాక్సాఫీస్ వద్ద 'పాడిపంటలు' ఊపు తగ్గలేదు. ఆ సంక్రాంతికి కలెక్షన్ల మొనగాడుగా కీర్తి ఆయనకే దక్కింది. మరో విశేషమేమంటే, సరిగ్గా 'పాడిపంటలు' రిలీజ్‌వేళకు బాపు– రమణల 'ముత్యాలముగ్గు'(1975) సిల్వర్‌జూబ్లీ పూర్తి చేసుకుంది. అంతకు ముందు ఏడాదైన 1975లో రిలీజై, మేటి చిత్రంగా ప్రేక్షకుల గౌరవాదరణలు పొందిన 'ముత్యాల ముగ్గు' 5 కేంద్రాల్లో 175 రోజులు పూర్తి చేసుకుంది.



● దర్శకుడు పి.సి.రెడ్డి

ఫ్లాపుల్లో అక్కరకొచ్చిన ఆ పాత కథ

నిజం చెప్పాలంటే, 'పాడిపంటలు' చిత్రకథ అంతకు ముందెప్పుడో దర్శకుడు పి.సి. రెడ్డి మదిలో రూపుదిద్దుకున్న కథ. కృష్ణ, వాణిశ్రీ జంటగా నందినీ ఫిలిమ్స్ పతాకంపై ఆయన డైరెక్ట్ చేసిన 'ఇల్లు – ఇల్లాలు' 1972 డిసెంబర్‌లో రిలీజైంది. అది పెద్ద హిట్. మళ్ళీ అదే సంస్థలో, అదే హీరో హీరోయిన్లతో మరో సినిమా చేసేందుకు అప్పట్లోనే ఆయన అనుకున్న స్టోరీ లైన్... ఈ 'పాడిపంటలు'. అందరూ ఓకే అనుకున్నా... అనివార్య కారణాల వల్ల ఆ కథ తెరకెక్కలేదు. మూడేళ్ళ తర్వాత వరుస ఫ్లాపుల్లో ఉన్న కృష్ణ బృందంతో మాటల సందర్భంలో ఆ పాత కథ ప్రస్తావన వచ్చింది. కథాంశం విన్న కృష్ణ సోదరుడు జి. హనుమంతరావు ఈ గ్రామీణ నేపథ్యకథను వెంటనే తెరకెక్కిద్దామన్నారు. అదిగో... అలా 'పాడిపంటలు' కథ పట్టాలెక్కింది.

● జనం మెచ్చిన జంతువుల యాక్షన్!

'పాడిపంటలు'కు మరో ఆకర్షణ ఆ సినిమాలో హీరో పోషించే ఎడ్ల జత. బలిష్ఠమైన ఆ ఎడ్లు సినిమాలో చేసే రకరకాల విన్యాసాలు, పాల్గొనే పందాలు, లాగే బరువులు నాటి పల్లె వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఏ పని అయినా చేసేలా శిక్షణ పొందిన ఆ ఎడ్లను ప్రత్యేకంగా కొని, ఈ సినిమా కోసం వాడడం గమనార్హం. హీరో కృష్ణ తండ్రి గారైన వీరరాఘవయ్య చౌదరి ప్రత్యేకంగా ఒంగోలు దగ్గర పరుచూరు దగ్గర నుంచి ఈ ఎడ్ల జతను కొని, తీసుకొచ్చారు. విశేషం ఏమిటంటే, సినిమా అయిపోయినా సెంటిమెంటుగా వాటిని ఆప్యాయంగా తమ దగ్గరే స్వగ్రామంలో ఉంచుకొని సాకారు. పొలం పనులకు సైతం వాడేవారు కాదు. పశువులను సైతం వాటి జీవితాంతం అలా ప్రాణంగా చూసుకోవడం నాటి పల్లె సంస్కృతిలోని ప్రత్యేకత.

ఇక, 'పాడిపంటలు'లోనే హీరో హీరోయిన్ల వెంట హనుమాన్ అనే ఓ పొట్టేలు ఉంటుంది. అది చేసే విన్యాసాలను తెరపై చూసి, జనం ఆస్వాదించారు. అప్పటికే రకరకాల జంతువులతో సినిమాలు తీయడంలో దక్షిణాది చిత్రసీమలో దేవర్ ఫిలిమ్స్ అధినేత – నిర్మాత 'శాండో' చిన్నప్ప దేవర్ ఫేమస్. 'పాడిపంటలు' చూసిన ఆయన 'నేను రకరకాల జంతువులను పెట్టి, సినిమాలు తీశాను కానీ, పొట్టేలుతో కూడా సినిమా చేయొచ్చని ఈ సినిమా చూశాక తెలిసింది' అన్నారట. అలా ఆ తర్వాత 'పాడిపంటలు' పొట్టేలు దృశ్యాల ప్రేరణతోనే శ్రీప్రియ, మురళీమోహన్‌లతో సూపర్ హిట్ 'పొట్టేలు పున్నమ్మ' (1978) నిర్మించారు.

● కర్ణార్జునులుగా... కృష్ణ 'కురుక్షేత్రం' కల!

'పాడిపంటలు' షూటింగ్ సమయానికే కృష్ణ మనసులో భారీ పౌరాణిక చిత్రం 'కురుక్షేత్రం' కల ఉంది. ఆ మహాభారత కథలో కర్ణుడు, అర్జునుడు... రెండు పాత్రలూ తానే ధరించాలన్నది ఆయన ఆలోచన. అయితే, అలాంటి భారీ ఇతివృత్తాన్ని సినిమాగా తీయాలంటే నిర్మాణానికి చాలా వ్యయం అవుతుందనీ, పెట్టే పెట్టుబడికీ – వచ్చే వసూళ్ళకూ సరైన పొంతన కనిపించడం లేదనీ వెనకాడారు. ఆనాటి తెలుగు చిత్రాలకు ఉన్న పరిమితుల దృష్ట్యా... పరిస్థితులు 'కురుక్షేత్రం' లాంటి భారీ చిత్ర నిర్మాణానికి అనువైనవి కావనీ, పరిస్థితులు అనుకూలించినప్పుడు, వీలుంటే రష్యా లాంటి దేశాల సహ భాగస్వామ్యంతో ఆ చిత్రాన్ని నిర్మించాలని కృష్ణ భావించారు. అయితే, చాలా మందికి తెలియనిదేమిటంటే... 'పాడిపంటలు' రిలీజైన కొన్నాళ్ళకే 1976 మొదట్లోనే ఎన్టీఆర్ మాత్రం తన 'దాన వీర శూర కర్ణ' చిత్ర నిర్మాణం మొదలుపెట్టేశారు. సినారె రాసిన 'జయీభవ... విజయీభవ...' అన్న సుయోధనుడి స్వాగత గీతం రికార్డింగ్ కూడా అప్పట్లోనే చేశారు. తర్వాత కొన్నాళ్ళకు అటు ఎన్టీఆర్ 'కర్ణ', ఇటు కృష్ణ 'కురుక్షేత్రం' పోటాపోటీగా నిర్మాణమవడం, ఏడాది తర్వాత 1977 సంక్రాంతికి కని విని ఎరుగని బాక్సాఫీస్ యుద్ధం జరగడం మరో పెద్ద కథ!

● ఎమ్జీఆర్ రీమేక్ చేయాలనుకున్నా...

'పాడిపంటలు' చిత్రం తెలుగులో సంచలన విజయం సాధించడంతో ఆ కథను ఇతర భాషల్లోకి రీమేక్ చేయాలనే ఆలోచన అప్పట్లో బలంగా కలిగింది. తమిళంలో అప్పటికే రాజకీయాల్లో చురుగ్గా ఉండి, డీఎంకె పార్టీ నుంచి బయటకొచ్చేసి, అన్నా డీఎంకె పేరిట కొత్త పార్టీ పెట్టి, రానున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు తమిళ అగ్రహీరో ఎం.జి. రామచంద్రన్. 'పాడిపంటలు' తమిళంలో చేయాలని ఆయన ముచ్చటపడ్డారు. అప్పటికే ఆయన ఊరూరా పార్టీ సభలు, సమావేశాలతో బిజీ. అయినా సరే, ఓ రోజు రాత్రి వేళ మద్రాసులో ఆయన కోసం 'పాడిపంటలు' స్పెషల్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేశారు.

వేరే ఊళ్ళో సభలో ఉన్న ఎమ్జీఆర్ అది ముగించుకొని మద్రాసుకు రావడానికి రైలు మిస్సయింది. కారులో బయలుదేరారు. తీరా మద్రాసులో ప్రొజెక్షన్ థియేటర్ వద్దకు చేరేసరికి, అర్ధరాత్రి దాటేసింది. అలసిసొలసిన ఆయన ఇంకేం సినిమా చూస్తారని దర్శకుడు పి.సి. రెడ్డి తదితరులు అనుకుంటే, ఎమ్జీఆర్ మాత్రం ఆసక్తిగా ఆసాంతం సినిమా చూసి, సినిమా చాలా బాగుందని దర్శకుడిని అభినందించారు. హీరోగా తన ఆఖరు సినిమాగా, హీరోయిన్ లత జోడీగా, పి.సి. రెడ్డి దర్శకత్వంలోనే తమిళంలో 'పాడిపంటలు' చేద్దామన్నారు. ఆ రీమేక్ ప్రయత్నాలు జరుగుతుండగానే, 1977 ఎన్నికల్లో ఎమ్జీఆర్ ఘన విజయం సాధించి, తమిళనాడు సీఎం అయ్యారు. దాంతో, పూర్తిగా పట్టాలెక్కకుండానే ఆ తమిళ రీమేక్ ఆగిపోయింది. ఇక, తన కెరీర్‌కు కీలకమైన బ్రేక్ ఇచ్చిన 'పాడిపంటలు' చిత్రాన్ని పి.సి. రెడ్డి దర్శకత్వంలోనే హిందీలో జితేంద్ర హీరోగా రీమేక్ చేయాలని కృష్ణకు అప్పట్లో బలంగా కోరిక. కానీ, ఎందుకనో అదీ తీరనే లేదు.

● నిర్మాత ఆదిశేషగిరిరావు

విజయవాడ మిస్సయిన పద్మాలయా స్టూడియో!

'పాడిపంటలు' షూటింగ్ ఆరంభమయ్యే సమయానికే తెలుగు చిత్రసీమను హైదరాబాద్‌కు ఆకర్షించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. 1975 ఆగస్టులోనే టాప్ హీరోలు ఏయన్నార్, ఎన్టీఆర్‌లు హైదరాబాద్‌లో సొంత సినిమా స్టూడియోల నిర్మాణానికి శంకుస్థాపనలు కూడా చేసేశారు. జూబ్లీహిల్స్‌లో 15 ఎకరాల్లో ఏయన్నార్ అన్నపూర్ణా స్టూడియోస్, ముషీరాబాద్‌లో మూడున్నర ఎకరాల్లో ఎన్టీఆర్ రామకృష్ణా స్టూడియో... రెండింటి నిర్మాణం జోరుగా సాగుతోంది. అప్పటికే, ఆంధ్రాలో తానూ సొంతంగా స్టూడియో పెట్టాలనే బలమైన ఆలోచనతో కృష్ణ ముందుకు సాగుతున్నారు. 'పాడిపంటలు' నిర్మాణ సమయానికే 'పద్మాలయా స్టూడియో' కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు విజయవాడ – గుంటూరు మధ్య చినకాకాని వద్ద స్థలం కేటాయించింది. 'సినిమా విడుదల తర్వాత స్టూడియో నిర్మాణ కార్యక్రమాలు ఆరంభిస్తాం' అని కృష్ణే స్వయంగా చెప్పారు. అప్పట్లో విజయవాడలోని హనుమాన్‌పేటలో అందుకోసం కార్యాలయం కూడా ఏర్పాటు చేశారు. చిత్రమేమంటే, సరిగ్గా 'పాడిపంటలు' రిలీజ్ రోజునే హైదరాబాద్‌లో అక్కినేని నాగేశ్వరరావు సొంత స్టూడియో 'అన్నపూర్ణా స్టూడియోస్' ప్రారంభోత్సవం జరిగింది. ఆ తర్వాత అనేక కారణాల వల్ల చివరకు పద్మాలయా స్టూడియో అక్కడ కాకుండా హైదరాబాద్‌లో స్థాపితమైంది.

గురుభక్తిలో... దటీజ్ హీరో కృష్ణ

'పాడిపంటలు' షూటింగ్ ఆరంభానికి సరిగ్గా వారం ముందే సెప్టెంబర్ 24న కృష్ణకు సినీ జీవితంలో శ్రేయోభిలాషి, మార్గదర్శకులైన నిర్మాత 'విజయా' చక్రపాణి దూరమయ్యారు. ఆ బాధ నుంచి తేరుకోక ముందే... సినిమా షూటింగ్ ఆంధ్రాలో అవుట్‌డోర్‌లో దూరంగా మొదలైన రోజు రాత్రే... కృష్ణను హీరోగా సినీ రంగానికి పరిచయం చేసిన డైరెక్టర్ ఆదుర్తి సుబ్బారావు మరణించారు. ఒకవైపు భారీ షూటింగ్... మరోవైపు తొలి అవకాశమిచ్చి, తీర్చిదిద్దిన గురుతుల్యుడైన ఆదుర్తి అంత్యక్రియలు! సమయానికి మద్రాసుకు వెళ్ళి నివాళులు అర్పించి రావాలంటే... దూరాభారం, సమయాభావం!! ఆ రోజుల్లో మద్రాసు నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు 'హిందూ' దినపత్రిక కాపీలు ప్రత్యేకంగా వచ్చేవి. అప్పటికప్పుడు 'హిందూ' యాజమాన్యంతో మాట్లాడారు. ఆ రోజుకు షూటింగ్ మానుకొని, విజయవాడ నుంచి తిరిగెళ్ళే విమానంలో కృష్ణ, విజయనిర్మల ప్రత్యేకంగా మద్రాసు వెళ్ళారు. ఆదుర్తి భౌతికకాయాన్ని దర్శించి వచ్చి, మర్నాడు షూటింగ్‌లో పాల్గొన్నారు. అదీ హీరో కృష్ణకున్న కృతజ్ఞత, గురుభక్తి.

● మారుమోగిన మ్యూజికల్ హిట్!

'పాడిపంటలు' పాటలు అప్పట్లో జనంలో తెగ వినిపించాయి. ప్రసిద్ధ నాటక – సినీ రచయిత మోదుకూరి జాన్సన్ రాసిన 'మన జన్మభూమి బంగారుభూమి...' పాట ఆల్‌టైమ్ హిట్. మహదేవన్ బాణీ, 'రైతు లేనిదే రాజ్యంలేదని...' రైతు గొప్పదనాన్ని అవిస్మరణీయంగా చెప్పిన సాహిత్యం ఆ పాటను ఇవాళ్టికీ గొప్పగా నిలిపాయి. అలాగే, ఆనకట్ట నిర్మాణ సందర్భానికి తగ్గట్టు శ్రీశ్రీ రాసిన 'పనిచేసే రైతన్నా పాటుపడే కూలన్నా... రండోయ్ రారండోయ్...' ఆకట్టుకుంది. కృష్ణ – విజయనిర్మలపై వచ్చే 'ఇరుసు లేని బండి... ఈశ్వరుని బండి... చిరతలే లేనిది చిన్నోడి బండి...' పాట (ఆత్రేయ రచన) పెద్ద హిట్. 'ఆడుతూ పాడుతూ జోరుగా వసంతమాడాలి...' అనే ఊరి సంబరాల పాట, 'అట్లతద్దోయ్ ఆరట్లోయ్... ముద్దపప్పోయ్ మూడట్లోయ్...' లాంటివీ అలరించాయి. అలా పాటలన్నీ సూపర్‌హిట్.

● అక్కడ నుంచి సూపర్‌స్టార్ సెకండ్ ఇన్నింగ్స్!

అప్పట్లో 'పాడిపంటలు' 33 కేంద్రాల్లో 50 థియేటర్లలో రిలీజైంది. సంక్రాంతి సీజన్ కావడం... పండగకు రిలీజ్ కావడం... సినిమాలో సెంటిమెంట్, వినోదం పుష్కలంగా ఉండడం... పైగా సినిమా మ్యూజికల్ హిట్ కావడం... ఇవన్నీ 'పాడిపంటలు' చిత్రానికి కలిసొచ్చాయి. ముఖ్యంగా, గ్రామీణ నేపథ్యంలోని ఈ చిత్రాన్ని పట్నాలతో పాటు పల్లెల్లోనూ బాగా ఆదరించారు. మహిళా ప్రేక్షకులు పెద్దయెత్తున నీరాజనాలు పట్టారు. ''అందుకే, ఆ సినిమాకు ఊహించని రెవెన్యూ వచ్చింది. ఫస్ట్ డే ఎంత షేర్ వచ్చిందో, అయిదో రోజు కూడా అంత షేర్ వచ్చింది. మా సంస్థ నిర్మించిన సినిమాల్లో అధిక వసూళ్ళు తెచ్చినవాటిల్లో ఒకటిగా నిలిచింది. రిపీట్ రన్స్‌లోనూ బాగా ఆడి, మా సంస్థకు చిరస్మరణీయ చిత్రంగా మిగిలింది'' అని ఆదిశేషగిరిరావు వివరించారు.

ఆ రోజుల్లో 'పాడిపంటలు' 27 కేంద్రాల్లో 50 రోజులు పూర్తి చేసుకుంది. ఆ పైన 6 (విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, ఏలూరు, హైదరాబాద్, తిరుపతి) కేంద్రాల్లో డైరెక్ట్‌గా, ఒక కేంద్రం (కాకినాడ)లో షిఫ్టులతో... మొత్తం 7 కేంద్రాల్లో శతదినోత్సవం జరుపుకొంది. తర్వాత హైదరాబాద్‌లో షిఫ్టింగులతో 175 రోజులు పూర్తి చేసుకొని, సిల్వర్ జూబ్లీ జరుపుకొంది.

అంతే... 'అల్లూరి సీతారామరాజు' ఇమేజ్ క్రీనీడలో చిక్కుకొని, వరుస ఫ్లాపులు చూస్తున్న కృష్ణను ఒక్కసారిగా పరాజయాల గ్రహణం వీడింది. ఆ నీడలో నుంచి బయటపడ్డ ఆయన కెరీర్ మళ్ళీ పట్టాలెక్కింది. అలా అక్కడ నుంచి కృష్ణ రెండో ఇన్నింగ్స్ మొదలైంది. అంతే... అక్కడ నుంచి అనేక ఏళ్ళ పాటు సిల్వర్‌స్క్రీన్‌పై 'సూపర్‌స్టార్' కృష్ణ మ్యాజిక్ కొనసాగింది. అదీ 'పాడిపంటలు' ఘనత!

- రెంటాల జయదేవ

'బెన్‌హర్' ప్రేరణతో... గుంటూరులో!

సినిమా మొదట్లో వచ్చే ఎడ్ల బండ్ల పందాల దృశ్యాలను చివరలో గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియమ్‌లో భారీయెత్తున తీశారు. హీరో కృష్ణ, విలన్ ప్రభాకరరెడ్డి పాల్గొనే ఎడ్ల బండ్ల పోటీని భారీ జనసందోహం మధ్య ఎంతో వ్యయప్రయాసలతో ఉత్కంఠభరితంగా చిత్రీకరించారు. ప్రసిద్ధ హాలీవుడ్ చిత్రం 'బెన్‌హర్'లోని రథాల పోటీ సన్నివేశం ఈ ఎడ్ల బండ్ల పోటీకి స్ఫూర్తి. విలన్ బండి చక్రాలకు అమర్చిన ఇనుపముళ్ళు కాస్తా హీరో ఎడ్ల బండి చక్రం ఆకులను కోసివేస్తాయి. దాంతో హీరో బండి చక్రం ఒకటి ఊడిపోతుంది. మిగిలిన ఒకే చక్రంతో ఎడ్ల బండిని పరుగులు తీయించి, హీరో గెలిచే ఆ ఘట్టాన్ని కెమెరామన్ పుష్పాల గోపీకృష్ణ ఉత్కంఠ రేపేలా సెల్యులాయిడ్‌పైకి ఎక్కించారు. కృష్ణ సోదరుడు హనుమంతరావు ఆ చిత్రీకరణ సజావుగా సాగేలా కృషి చేశారు.



''హిందీ చిత్ర పరిశ్రమలో ప్రతి దానికీ డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) వ్యూహాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు పీఆర్ అంటే మన గురించి, మన సినిమాల గురించి మంచి మాటలు ప్రచారం చేయడం. ఇప్పుడు ప్రమోషన్ అనేది ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లింది. ఇతరులను కిందికి లాగడానికి కూడా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. మన ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడుతున్నారు'' అని హీరోయిన్ తాప్సీ పేర్కొన్నారు. ఏ విషయం గురించి అయినా నిర్మొహమాటంగా మాట్లాడే తాప్సీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పీఆర్ వ్యవస్థ గురించి మాట్లాడారు. ''నేను నా పనులతో చాలా బిజీగా ఉన్నాను. రెండేళ్లుగా వర్క్‌లో స్పీడ్ తగ్గించాను.

ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడతారు - తాప్సీ

ఏడాదిన్నర నుంచి ఇండస్ట్రీలోని పీఆర్ వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. ఇక్కడ ప్రతి దానికి డబ్బు చెల్లించాలని గ్రహించాను. ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడతారు. మీ విజయం వేరొకరి వైఫల్యంపై ఆధారపడి ఉంటుందనేలా కొత్త వెర్షన్ను సృష్టించారు. కానీ, నా మనస్తత్వం పూర్తి భిన్నమైనది. మన పనే మన గురించి చెప్పాలనుకుంటాను. అందుకే ఇలాంటి వాటి కోసం డబ్బులు ఖర్చు చేయను. నా ప్రయాణాలు, నా కోసం, నా కుటుంబంపై, నాకు దగ్గరైన వాళ్లపై ఖర్చు చేయడానికే ఇష్టపడతాను. నన్ను ప్రశంసిస్తూ ఆర్టికల్స్ రాయడానికి, నన్ను పొగడడం కోసం మాత్రమే సోషల్ మీడియా ఖాతాలకు వేలల్లో చెల్లించడానికి నా దగ్గర అంత డబ్బు లేదు'' అని స్పష్టం చేశారామె. ప్రస్తుతం హిందీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు తాప్సీ.

షాడోఫ్యాక్స్ ఐపీవో వచ్చేవారం

● రూ. 1,900 కోట్ల సమీకరణకు సై



న్యూఢిల్లీ: లాజిస్టిక్స్ సర్వీసుల కంపెనీ షాడోఫ్యాక్స్ వచ్చే వారం పబ్లిక్ ఇష్యూకి రానుంది. దీనిలో భాగంగా రూ. 1,000 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 900 కోట్ల విలువైన షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. లిస్టింగ్‌లో కంపెనీ రూ. 7,400 కోట్ల మార్కెట్ విలువను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వారాంతాన ఇష్యూకి ధరల శ్రేణిని ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్, స్నాప్‌డీల్ వ్యవస్థాపకులు కునాల్, రోహిత్ కుమార్ బన్సల్‌తో పాటు.. ఎయిట్ రోడ్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ మారిషస్ 2 లిమిటెడ్, న్యూక్వెస్ట్ ఏషియా ఫండ్ 4(సింగపూర్) పీటీఈ, నోకియా గ్రోత్ పార్ట్‌నర్స్ తదితరాలు ఐపీవోలో షేర్లను ఆఫర్ చేయనున్నాయి. నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సామర్థ్య విస్తరణ, ఫస్ట్, లాస్ట్ మైల్, సార్ట్ సెంటర్ల లీజ్ చెల్లింపులు, ఇతర సంస్థల కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలు తదితరాలకు ఈక్విటీ జారీ నిధులను వెచ్చించనుంది. ఈకామర్స్, క్విక్ కామర్స్, ఫుడ్ మార్కెట్ ప్లేసెస్, ఆన్‌డిమాండ్ మొబిలిటీ సంస్థలు తదితరాలు కంపెనీ క్లయింట్ల జాబితాలో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి ఆరు నెల(ఏప్రిల్–సెప్టెంబర్)ల్లో టర్నోవర్ 68 శాతం జంప్‌చేసి రూ. 1,800 కోట్లను తాకింది. గతేడాది(2024–25) రూ. 2,485 కోట్ల ఆదాయం అందుకుంది. కంపెనీ ఆదాయంలో ఈకామర్స్ ఎక్స్‌ప్రెస్ పార్శిల్ విభాగం 70 శాతం వాటా ఆక్రమిస్తోంది. హైపర్‌లోకల్, క్విక్ కామర్స్ లాజిస్టిక్స్ బిజినెస్ నుంచి 20% సమకూరుతోంది. కంపెనీ గతేడాది జూన్‌లో గోప్యతా విధానం ద్వారా సెబీకి దరఖాస్తు చేసి అక్టోబర్‌లో అనుమతులు పొందింది.

జీజేఈపీసీతో ఫెడెక్స్ జట్టు

ముంబై: రత్నాభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్టేషన్ సంస్థ ఫెడెక్స్ వెల్లడించింది. అంతర్జాతీయంగా డోర్–టు–డోర్ షిప్పింగ్ సొల్యూషన్స్‌ని అందించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఎంవోయూ కింద రత్నాభరణాల రంగ ప్రత్యేక అవసరాల కోసం రూపొందించిన సొల్యూషన్స్‌ని ఫెడెక్స్ అందిస్తుంది. సమగ్ర కస్టమ్స్ క్లియరెన్స్, కచ్చితమైన గడువు ఆధారిత సర్వీసులు, రియల్ టైమ్ ట్రాకింగ్ మొదలైనవి ఇందులో ఉంటాయి. మొత్తం ఉత్పత్తుల ఎగుమతుల్లో రత్నాభరణాల రంగం వాటా 10–12 శాతం ఉంటుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

14-1-2026	
విశాఖ	550–00
చిత్తూరు	583–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	550–00
విజయవాడ	575–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	540–00
వరంగల్	542–00
రిటైల్ ధర	6.00

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ONGC	243.5	3.3
ETERNAL	294.25	3.16
ICICIBANK	1,436.50	1.66
HINDALCO	935	1.61
MAXHEALTH	1,029.90	1.6

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	3,906.00	-3.71
LT	3,890.00	-3.21
DRREDDY	1,187.90	-2.27
INDIGO	4,753.50	-1.99
RELIANCE	1,456.90	-1.77

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,532
ఎన్ఎస్ఈ	1,0,1637
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	2,03,562
ఎఫ్ఐఐ	- 1,500
డీఐఐ	+ 1,182

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	60.99 (రాత్రి 11.30కు)	$ 59.32 (క్రితం ముగింపు)
బ్రెంట్	65.29 (రాత్రి 11.30కు)	$ 63.87 (క్రితం ముగింపు)

లగ్జరీ, స్పీడ్, స్టైల్

ఎయిర్ ఇండియా కొత్త డ్రీమ్‌లైనర్

ఫిబ్రవరి నుంచి అంతర్జాతీయ సేవలకు ప్రవేశపెట్టనున్న ఎయిర్ ఇండియా

టాటా గ్రూప్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ ఇండియా, ఫిబ్రవరి నుంచి కొత్త బోయింగ్ 787–9 డ్రీమ్‌లైనర్ విమానాన్ని అంతర్జాతీయ వాణిజ్య సేవలకు ఉపయోగించనుంది. ప్రైవేటీకరణ తర్వాత ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరిన తొలి డ్రీమ్‌లైనర్ ఇదే. ఈనెల 7న అమెరికాలోని సియాటిల్‌లో ఉన్న బోయింగ్ ఎవెరెట్ ఫ్యాక్టరీలో ఈ విమానం టైటిల్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ పూర్తయింది. అనంతరం జనవరి 11న ఇది ఢిల్లీకి చేరింది. ఎయిర్ ఇండియా చివరిసారిగా లైన్ ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను 2017 అక్టోబర్‌లో, ప్రభుత్వ సంస్థగా ఉన్న సమయంలో కొనుగోలు చేసింది. విస్తరణ దిశగా సాగుతున్న ఎయిర్ ఇండియా ఈ ఏడాది మరో ఐదు వైడ్‌–బాడీ విమానాలను (ఏ350–1000, బీ787–9లు) ఫ్లీట్‌లో చేర్చాలని భావిస్తోంది. ఎయిర్ ఇండియా మొత్తం 350 ఎయిర్‌బస్ విమానాలు, 220 బోయింగ్ విమానాల కోసం ఆర్డర్లు పెట్టింది. ఇప్పటికే ఆరు ఏ350 వైడ్‌–బాడీ విమానాలు ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరాయి. అలాగే 51 బీ 737–8 న్యారో–బాడీ విమానాలు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు అందాయి.

సేఫ్‌గార్డ్ జోష్... స్టీల్ కంపెనీల ఐపీఓ రష్

- లిస్టింగ్‌కు 12 కంపెనీల ప్రణాళికలు
- ఉమ్మడిగా రూ. 4,000 కోట్ల సమీకరణ
- పట్టాలెక్కనున్న పెట్టుబడి యోచనలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తాజాగా ఫ్లాట్ స్టీల్ దిగుమతులపై సేఫ్‌గార్డ్ డ్యూటీని విధించడంతో స్టీల్ రంగానికి జోష్ వచ్చింది. దీంతో స్టీల్, స్టీల్ సంబంధ కంపెనీలు పబ్లిక్ ఇష్యూ బాట పట్టనున్నాయి. మర్చంట్ బ్యాంకింగ్ వర్గాల సమాచారం ప్రకారం డజనుకుపైగా కంపెనీలు లిస్టింగ్ సన్నాహాలకు తెరతీయనున్నాయి. ఈ జాబితాలో ఏవన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్, జిందాల్ సుప్రీమ్(ఇండియా) లిమిటెడ్, స్టీల్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ కో, రాజ్‌పుటానా స్టెయిన్‌లెస్ లిమిటెడ్, జర్మన్ గ్రీన్ స్టీల్ అండ్ పవర్, రెన్నీ స్ట్రిప్స్, ఆర్‌కే స్టీల్ మాన్యుఫాక్చరింగ్, కరమ్‌టారా ఇంజినీరింగ్ చేరాయి. ఎస్ఎంఈ విభాగంలోని ఆర్‌పీ మల్టీమెటల్స్, ఎలక్ స్టీల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, కస్తూరి మెటల్ కాంపోజిట్ ఇప్పటికే స్టాక్ ఎక్స్ఛేంజీల నుంచి అనుమతులు సైతం పొందాయి. సానుకూల మార్కెట్ పరిస్థితుల కోసం వేచిచూస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. వెరసి ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా రూ. 4,000 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నట్లు మర్చంట్ బ్యాంకర్లు వెల్లడించారు.

2025 ఏప్రిల్ నుంచి

గత కేలండర్ ఏడాది(2025)లో ప్రైమరీ మార్కెట్లు 107 ఇష్యూలతో రూ. 1.86 లక్షల కోట్లు సమీకరించడం ద్వారా సరికొత్త రికార్డు నెలకొల్పినప్పటికీ స్టీల్ పరిశ్రమ నుంచి మెయిన్ బోర్డులో పరిమితంగానే కంపెనీలు ఐపీవోకు వచ్చాయి. అంతేకాకుండా పలు కంపెనీల షేర్లు లిస్టింగ్ తదుపరి నిలదొక్కుకోవడంలో సవాళ్లు సైతం ఎదుర్కొంటున్నట్లు నిపుణులు తెలియజేశారు. కాగా.. 2025 ఏప్రిల్ నుంచి మూడేళ్లపాటు అమల్లో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం ఫ్లాట్ స్టీల్ ప్రొడక్టుల దిగుమతులపై సేఫ్‌గార్డ్ డ్యూటీని ప్రకటించడంతో దేశీ స్టీల్ పరిశ్రమ జోరందుకోనున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. సేఫ్‌గార్డ్ డ్యూటీ విధింపు కారణంగా దిగుమతులు భారంకావడంతోపాటు దేశీ కంపెనీలు ప్రొడక్టుల ధరలను కొనసాగించేందుకు వీలుంటుందని తెలియజేశాయి. వెరసి స్టీల్ కంపెనీల నిధుల సమీకరణ ప్రణాళికలు పట్టాలెక్కనున్నట్లు తెలియజేశాయి. బలహీన సెంటిమెంట్, నీరసించిన డిమాండ్, దిగుమతుల ఒత్తిళ్ల నేపథ్యంలో పక్కనపెట్టిన పెట్టుబడి ప్రణాళికలకు తెరతీయనున్నట్లు వివరించాయి. వ్యయ నియంత్రణ, విభిన్న ప్రొడక్టుల తయారీ, పటిష్ట బ్యాలన్స్‌షీట్ కలిగిన కంపెనీలకు క్యాపిటల్ మార్కెట్ల ద్వారా పెట్టుబడులు సమీకరించేందుకు అధిక వీలుంటుందని ఏవన్ స్టీల్స్ ఎండీ సందీప్ కుమార్ అభిప్రాయపడ్డారు.

నిధుల వినియోగమిలా

ఐపీవో ద్వారా సమకూర్చుకోనున్న నిధులతో స్టీల్ కంపెనీలు.. సామర్థ్య విస్తరణను చేపట్టడం, విలువజోడింపు విభాగాలలోకి ప్రవేశించడం, కార్యకలాపాలను ఏకీకృతం చేయడం, రుణ భారాన్ని తగ్గించుకోవడం తదితరాలను చేపట్టనున్నట్లు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ యూనిస్టోన్ క్యాపిటల్ సీనియర్ మేనేజర్ దీప్ జైన్ వివరించారు. మరికొన్ని కంపెనీలు పర్యావరణహిత స్టీల్ కార్యకలాపాలపై వెచ్చించేందుకు ఆసక్తి చూపవచ్చని తెలియజేశారు. తద్వారా ఆయా కంపెనీల దీర్ఘకాలిక విలువపై రీరేటింగ్‌కు వీలుంటుందని తెలియజేశారు. క్యాపిటల్ మార్కెట్లవైపు నుంచి చూస్తే స్టీల్ తయారీ కంపెనీలకు సేఫ్‌గార్డ్ డ్యూటీ సమీప భవిష్యత్‌లో లబ్దిని చేకూర్చగలదని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ వచ్చేసింది!

ప్రారంభ ధర రూ.5.59 లక్షలు

ముంబై: టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 'టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్' కారును మంగళవారం విడుదల చేసింది. మరింత బోల్డ్ లుక్, అత్యాధునిక ఫీచర్లు, మెరుగైన ఇంజిన్ ఆప్షన్లతో వచ్చిన ఈ మైక్రో ఎస్‌యూవీ ప్రారంభ (ఎక్స్ షోరూం) ధర రూ.5.59 లక్షలు. టాప్ వేరియంట్ ధర రూ. 9.29 లక్షల వరకు ఉంది. స్మార్ట్, ప్యూర్, ప్యూర్ ప్లస్, అడ్వెంచర్, అకాంప్లిష్డ్, అకాంప్లిష్డ్ ప్లస్ ఎస్ వంటి విభిన్న వేరియంట్లలో లభిస్తుంది. దేశంలోనే సీఎన్‌జీ ఆప్షన్‌తో పాటు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను కలిగి ఉన్న మొదటి సబ్–కాంపాక్ట్ ఎస్‌యూవీ ఇదే. ఇందులో మూడు ఇంజిన్ ఆప్షన్లు ఉన్నాయి. 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ శక్తివంతమైన పనితీరును ఇస్తుంది. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్. 1.2 లీటర్ సీఎన్‌జీ ఆప్షన్.. కేవలం 11.1 సెకన్లలోనే 0 నుండి 100 కి.మీ వేగాన్ని అందుకోగల సామర్థ్యం దీనికి ఉంది. క్యాబిన్ డిజైన్ చాలా స్టైలిష్, ఆధునికంగా ఉంది. ఈ కారులో 8 లేదా 10.2 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది. అలాగే 7 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ అందించారు. ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే సపోర్ట్ ఉండటంతో స్మార్ట్‌ఫోన్‌ను సులభంగా కనెక్ట్ చేసుకోవచ్చు. పుష్ బటన్ స్టార్ట్, టైప్–సి ఫాస్ట్ ఛార్జర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్లు డ్రైవింగ్‌ను సౌకర్యవంతంగా చేస్తాయి. ఈ కారుకు ప్రతిష్టాత్మకమైన భారత్ ఎన్‌సీఏపీ 5–స్టార్ రేటింగ్ లభించింది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 360 డిగ్రీల కెమెరా, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, రెయిన్ సెన్సింగ్ వైపర్స్ వంటి అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

క్యూ3 ఫలితాలు

అవెన్యూ సూపర్‌మార్ట్స్ లాభం రూ.855.78 కోట్లు

వార్షిక ప్రాతిపదికన 18% అధికం

న్యూఢిల్లీ: డీమార్ట్ పేరుతో రిటైల్ వ్యాపారం నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ క్వార్టర్‌లో రూ.855.78 కోట్ల లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో నమోదైన రూ.723.54 కోట్లతో పోలిస్తే ఇది 18.27% అధికం. ఆదాయం రూ. 15,972.55 కోట్ల నుంచి 13.32% పెరిగి రూ.18,100.88 కోట్లకు చేరింది. నికరలాభాల మార్జిన్ 4.5 శాతం నుంచి 4.7 శాతానికి పెరిగింది. మొత్తం వ్యయాలు 13% ఎగసి రూ.16,942.62 కోట్లకు చేరాయి. స్టేపుల్స్ విభాగంలో ధరల తగ్గుదల (డిఫ్లేషన్) కారణంగా ఆదాయ వృద్ధి కొంత మేర ప్రభావితమైందని కొత్త సీఈవోగా నియమితులైన అన్షుల్ అసావా తెలిపారు. ప్రస్తుత సీఈవో, ఎండీ ఇగ్నేషియస్ నావిల్ నోరోన్హా జనవరి 31న తప్పుకోనున్నారు. ఆయన స్థానంలో అన్షుల్ అసావా ఫిబ్రవరి 1 నుంచి కీ మేనేజీరియల్ పర్సన్(ప్రధాన నిర్వహణ అధికారి)గా, ఏప్రిల్ 1 నుంచి మూడేళ్ల కాలానికి మేనేజింగ్ డైరెక్టర్, సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా కంపెనీ 6 శాతం కూపన్ రేటుతో రూ.100 కోట్ల విలువైన కమర్షియల్ పేపర్‌ను జారీ చేసింది. దీనిని బీఎస్ఈలో లిస్ట్ చేయనుంది.

ఆనంద్ రాఠీ వెల్త్ లాభం జూమ్

క్యూ3లో రూ. 100 కోట్లు

న్యూఢిల్లీ: ఫైనాన్షియల్ గ్రూప్ ఆనంద్ రాఠీ సంస్థ ఆనంద్ రాఠీ వెల్త్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 30 శాతం జంప్‌చేసి రూ. 100 కోట్లను అధిగమించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 77 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 25 శాతం ఎగసి రూ. 306 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 244 కోట్ల టర్నోవర్ సాధించింది. కంపెనీ నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) 30 శాతం వృద్ధితో రూ. 99,008 కోట్లను తాకాయి. కాగా.. ఈ ఏడాది తొలి 9 నెలల్లోనే పూర్తి ఏడాదికి వేసిన ఆదాయ అంచనాల్లో 76 శాతం(రూ. 897 కోట్లు), నికర లాభాల్లో 78 శాతం(రూ. 294 కోట్లు) సాధించినట్లు కంపెనీ తెలియజేసింది. మార్చితో ముగిసే పూర్తి ఏడాదికి రూ. 1,175 కోట్ల ఆదాయం, రూ. 375 కోట్ల నికర లాభం ఆశిస్తోంది.

ఫలితాల నేపథ్యంలో ఆనంద్ రాఠీ వెల్త్ షేరు బీఎస్ఈలో 0.7 శాతం బలపడి రూ. 3,150 వద్ద ముగిసింది.

మొబైల్ ఫోన్ల తయారీ @75 బిలియన్ డాలర్లు

2026-27లో చేరొచ్చని ఐసీఈఏ అంచనా

న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్లకు తయారీ ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) దన్నుతో దేశీయంగా మొబైల్ ఫోన్ల ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) ఆఖరు నాటికి 75 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) అంచనా వేస్తోంది. ఇందులో ఎగుమతులు 30 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండొచ్చని భావిస్తోంది. ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహీంద్రూ ఈ విషయాలు వెల్లడించారు. 2026 మార్చితో పీఎల్ఐ స్కీము ముగియనుండటం పరిశ్రమకు మరో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. వివిధ ప్రొడక్టుల విభాగాలవ్యాప్తంగా భారత్ తయారీ సామర్థ్యాలను బట్టి తదుపరి దశ వృద్ధి ఆధారపడి ఉంటుందని మహీంద్రూ చెప్పారు. మరోవైపు, భారత్ దాదాపు 30 కోట్ల యూనిట్ల మొబైల్ ఫోన్ల ఉత్పత్తి స్థాయికి చేరుతుందని మార్కెట్ రీసెర్చ్, అనాలిసిస్ సంస్థ కౌంటర్ పాయింట్ సహ వ్యవస్థాపకుడు నీల్ షా తెలిపారు. 2025లో భారత్‌లో తయారైన ప్రతి నాలుగు ఫోన్లలో ఒకటి ఎగుమతయ్యిందని చెప్పారు. టెక్ దిగ్గజం యాపిల్ కారణంగా అమెరికా మార్కెట్ ప్రీమియం ఉత్పత్తులకు అతి పెద్ద ఎగుమతుల మార్కెట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. శాంసంగ్, మోటరోలా వల్ల కూడా గణనీయంగా విలువ చేసే ఎగుమతులు నమోదైనట్లు తెలిపారు.

ఫ్లెయూర్ హోటల్స్‌లో ఏపీజీ వాటా కొనుగోలుకు వార్బర్గ్ పింకస్ సై

- అదనంగా రూ.960 కోట్ల పెట్టుబడులు
- ఆమోదం తెలిపిన మాతృ సంస్థ లెమన్ ట్రీ బోర్డు

న్యూఢిల్లీ: వ్యాపార వ్యూహాత్మక ప్రణాళికల్లో భాగంగా లెమన్ ట్రీ హోటల్స్ కంపెనీ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. తన అనుబంధ సంస్థ ఫ్లెయూర్ హోటల్స్‌లోని ఏపీజీ స్ట్రాటజిక్ రియల్ ఎస్టేట్ పూల్ ఎన్వీకు చెందిన 41.09% వాటాను వార్బర్గ్ పింకస్ కొనుగోలు చేయడానికి ఆమోదం తెలిపింది. అలాగే దశలవారీగా రూ.960 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ వాటాల కొనుగోలు ప్రక్రియ వార్బర్గ్ పింకస్ అనుబంధ సంస్థ కోస్టల్ సీడార్ ఇన్వెస్ట్‌మెంట్ బీవీ ద్వారా పూర్తి కానుంది. అదే విధంగా, ఫ్లెయూర్ హోటల్స్‌ను స్వతంత్రంగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇందుకు నియంత్రణ సంస్థలు, షేర్ హోల్డర్ల అనుమతులు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఈ ప్రక్రియను 12 నుంచి 15 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.



హై స్పీడ్‌లో కార్ల మార్కెట్



- లగ్జరీ నుంచి బడ్జెట్ వరకు బంపర్ సేల్స్
- డీలర్లకు 2025లో 44,89,717 యూనిట్ల సరఫరా
- 2024తో పోలిస్తే గతేడాదిలో 5 శాతం వృద్ధి
- 2026లోనూ కొనసాగనున్న జోరు
- ఆటో పరిశ్రమ సమాఖ్య సియామ్ వెల్లడి

న్యూఢిల్లీ: వాహన తయారీ కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహన (కార్లు, వ్యాన్లు, ఎస్‌యూవీ) సరఫరాలు గతేడాది(2025)లో 5% పెరిగి 44,89,717కు చేరాయని ఆటో పరిశ్రమ సమాఖ్య సియామ్ మంగళవారం వెల్లడించింది. జీఎస్‌టీ సంస్కరణల వల్ల ధరలు తగ్గడంతో, పండుగల సీజన్‌లో అమ్మకాలు జోరుగా జరిగాయి. తద్వారా వాహన సరఫరాలు గతంలో ఎన్నడూ లేని రికార్డు స్థాయికి చేరాయి. అంతకు ముందు 2024లో ఈ సరఫరా 42,74,793 యూనిట్లుగా ఉన్నాయి.

విభాగాల వారీగా ఇలా...

- యుటిలిటీ వాహనాలు డిస్పాచ్‌లు 27,49,932 నుంచి 7% వృద్ధి చెంది 29,54,279కు చేరాయి.
- ప్రయాణికుల టోకు విక్రయాలు స్వల్పంగా 1% పెరిగి 13,79,884 యూనిట్లకు చేరాయి.
- త్రీ వీలర్స్ డిస్పాచ్‌లు 8% ఎగసి 7,28,670 నుంచి 7,88,429 యూనిట్లకు చేరాయి
- వాణిజ్య వాహన విక్రయాలు 8% వృద్ధి సాధించి 10,27,877 యూనిట్లుగా నమోదయ్యాయి. కాగా, 2024లో విక్రయాలు 1,95,43,093గా ఉన్నాయి.
- ద్వి చక్రవాహన అమ్మకాలు 5% వృద్ధితో 2,05,00,639 యూనిట్లకు చేరాయి.

''భారత ఆటోమొబైల్ పరిశ్రమకు 2025 ఏడాది కీలక మైలురాయిగా నిలిచింది. ప్రథమార్ధమంతా సప్లై, మందగమనం సవాళ్లు ఎదుర్కొంది. తదుపరి ఆదాయపు పన్ను రాయితీ, ఆర్‌బీఐ వరుస రెపో రేట్ల కోత, జీఎస్‌టీ 2.0 అమలు సెంటిమెంట్ మెరుగుపడింది'' సియామ్ అధ్యక్షుడు శైలేష్ చంద్ర తెలిపారు. ముఖ్యంగా జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో వాహన ధరలు మరింత చౌకగా మారి, పరిశ్రమను పరుగులు పెట్టించాయి. ప్యాసింజర్, కమర్షియల్, సీవీ, త్రీ వీలర్స్ ఇలా అన్ని విభాగాల్లోనూ గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయి విక్రయాలు 2025లో జరిగాయన్నారు. 2024తో 2025లో ఎగుమతులు సైతం రెండంకెల వృద్ధి సాధించాయన్నారు.

ఈ ఏడాది(2026) అవుట్‌లుక్‌పై శైలేష్ చంద్ర వివరణ ఇస్తూ .., స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, అందుబాటు ధరల్లో వాహన లభ్యత, ప్రభుత్వ విధానాల కొనసాగింపు అంశాలతో ఈ ఏడాదిలో డిమాండ్ తగ్గట్లు సరఫరా ఉండొచ్చని అంచనా వేశారు. సప్లై చైన్ స్థిరత్వం, ఎగుమతుల వ్యాల్యూమ్స్(పరిమాణం) ప్రభావితంకాకుండా భౌగోళిక రాజకీయ పరిణామాలను పరిశ్రమ నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు.

డిసెంబర్‌లో వాహన టోకు విక్రయాలు: గతేడాది డిసెంబర్ వాహన తయారీ కంపెనీల నుంచి డీలర్లకు 26,33,506 యూనిట్ల ప్రయాణికుల వాహన (కార్లు, వ్యాన్లు, ఎస్‌యూవీ) సరఫరా అయ్యాయి.

డిసెంబర్ నెలలో వాహనాల సరఫరా

విభాగం	2025	2024	వృద్ధి
కార్లు	3,99,126	3,14,934	27%
ద్విచక్ర	15,14,036	11,05,565	39%
త్రిచక్ర	61,924	52,733	17%

భారత బాక్సింగ్ హెడ్ కోచ్‌గా కుట్టప్ప

న్యూఢిల్లీ: 'ద్రోణాచార్య' అవార్డీ సీఏ కుట్టప్ప మరోసారి భారత పురుషుల బాక్సింగ్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నియమితులయ్యారు. భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్‌ఐ) మంగళవారం ఈ మేరకు ప్రకటించింది. కుట్టప్ప ఇలా హెడ్‌కోచ్‌గా రావడం ఇది మూడోసారి. తాజాగా 'సాయ్'కి చెందిన కోచ్ ధర్మేందర్ యాదవ్ స్థానంలో సర్వీసెస్‌కు చెందిన కుట్టప్పను హెడ్‌కోచ్‌గా నియమించారు. 'భారత సీనియర్ పురుషుల జట్టుకు కుట్టప్పను కోచ్‌గా నియమించాం. గతేడాది కోచ్‌గా వచ్చిన ధర్మేందర్ యాదవ్ ఇకపై కోచింగ్ బృందంలోని సభ్యుడిగా కొనసాగుతారు' అని బీఎఫ్‌ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కల్నల్ అరుణ్ మలిక్ వెల్లడించారు. కొంతకాలంగా భారత బాక్సింగ్ జట్టు ఫలితాలు నిరాశపరుస్తున్నాయి. దీంతో అనుభవజ్ఞుడైన కుట్టప్పకు జట్టును చక్కదిద్దే బాధ్యతలు అప్పజెప్పినట్లే బీఎఫ్‌ఐ వర్గాలు తెలిపాయి. ఆయన టోక్యో ఒలింపిక్స్, పారిస్ ఒలింపిక్స్ సమయంలో కోచ్‌గా వ్యవహరించారు.

జుగ్‌రాజ్ హ్యాట్రిక్



రాంచీ: పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ష్రాచీ బెంగాల్ టైగర్స్ జట్టు ఖాతాలో రెండో విజయం చేరింది. అకార్డ్ తమిళనాడు డ్రాగన్స్ జట్టుతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ టైగర్స్ 5–3 గోల్స్ తేడాతో గెలుపొందింది. జుగ్‌రాజ్ సింగ్ 'హ్యాట్రిక్' నమోదు చేసి బెంగాల్ టైగర్స్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. బెంగాల్ తరఫున జుగ్‌రాజ్ (11వ, 43వ, 45వ నిమిషాల్లో) మూడు గోల్స్ సాధించగా... సుఖ్‌జీత్ (33వ నిమిషంలో), అభిషేక్ (55వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. తమిళనాడు డ్రాగన్స్ జట్టుకు అర్ద్రోహిత్ ఎక్కా (36వ నిమిషంలో), థామస్ సోర్స్‌బై (48వ నిమిషంలో), బ్లేక్ గోవర్స్ (51వ నిమిషంలో) ఒక్కో గోల్ అందించారు. ఈ గెలుపుతో బెంగాల్ టైగర్స్ జట్టు ఏడో స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎగబాకింది.

క్వార్టర్స్‌లో ఢిల్లీ, మధ్యప్రదేశ్ ఓటమి

విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్

సెమీస్‌లో విదర్భ, పంజాబ్

యశ్ రాథోడ్

ప్రభ్‌సిమ్రన్

బెంగళూరు: దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో విదర్భ, పంజాబ్ జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. మంగళవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో విదర్భ 76 పరుగుల తేడాతో ఢిల్లీని చిత్తు చేయగా... పంజాబ్ 183 పరుగుల తేడాతో మధ్యప్రదేశ్‌పై ఘనవిజయం సాధించింది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యశ్ రాథోడ్ (73 బంతుల్లో 86; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... అథర్వ తైడె (72 బంతుల్లో 62; 8 ఫోర్లు), ధ్రువ్ షోరే (71 బంతుల్లో 49; 7 ఫోర్లు) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో కెప్టెన్ ఇషాంత్ శర్మ, నవ్‌దీప్ సైనీ, ప్రిన్స్ యాదవ్, నితీశ్ రాణా తలా రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో ఢిల్లీ జట్టు 45.1 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌటైంది. అనూజ్ రావత్ (98 బంతుల్లో 66; 7 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా... నితీశ్ రాణా (0) గోల్డెన్ డకౌటయ్యాడు. వైభవ్ (28), ప్రియాన్ష్ ఆర్య (28), తేజస్వి దహియా (15), మయాంక్ (18), హర్ష్ త్యాగి (27), హృతిక్ షోకీన్ (21) తలా కొన్ని పరుగులు చేశారు. గాయం కారణంగా రిషభ్ పంత్, జాతీయ జట్టుకు ఎంపికవడం ద్వారా ఆయుశ్ బదోని సేవలు కోల్పోయిన ఢిల్లీ జట్టు ఛేదనలో ఒకదశలో విజయానికి 64 బంతుల్లో 98 పరుగులు చేయాల్సిన స్థితిలో నిలిచినా విదర్భ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టి తమ జట్టుకు విజయాన్నందించారు. నచికేత్ 4, కెప్టెన్ హర్ష్ దూబే 3 వికెట్లు పడగొట్టారు. గురువారం జరగనున్న తొలి సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ కర్ణాటకతో విదర్భ తలపడనుంది. గతేడాది ఫైనల్లో విదర్భపై విజయంతోనే కర్ణాటక జట్టు టైటిల్ గెలిచింది.

ప్రభ్‌సిమ్రన్ మెరుపులు

సమష్టి ప్రదర్శనతో సత్తా చాటిన పంజాబ్ జట్టు... మధ్యప్రదేశ్‌పై భారీ విజయం నమోదు చేసుకుంది. మొదట పంజాబ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 345 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', కెప్టెన్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (86 బంతుల్లో 88; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) దంచికొట్టగా... అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (62 బంతుల్లో 70; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), హర్‌నూర్ సింగ్ (71 బంతుల్లో 51; 7 ఫోర్లు, 1 సిక్స్), నేహల్ వధేరా (38 బంతుల్లో 56; 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్‌సెంచరీలతో రాణించారు. నమన్ ధీర్ (23), రమణ్‌దీప్ సింగ్ (24 నాటౌట్) కూడా క్రీజులో ఉన్నంతసేపు వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. మధ్యప్రదేశ్ బౌలర్లలో త్రిపురేశ్ సింగ్ 2 వికెట్లు తీశాడు. అనంతరం భారీ లక్ష్యఛేదనలో మధ్యప్రదేశ్ ఆకట్టుకోలేకపోయింది. 31.2 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. రజత్ పాటీదార్ (40 బంతుల్లో 38; 1 ఫోర్, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ (0) డకౌటయ్యాడు. యశ్ దూబే (3), హిమాన్షు మంత్రి (18), శుభమ్ శర్మ (24), అక్షత్ రఘువంశీ (4), సారాంశ్ జైన్ (6) విఫలమవడంతో మధ్యప్రదేశ్‌కు పరాజయం తప్పలేదు. పంజాబ్ బౌలర్లలో సన్‌వీర్ సింగ్ 3 వికెట్లు పడగొట్టగా... గుర్‌నూర్ బ్రార్, క్రిష్ భగత్, రమణ్‌దీప్ సింగ్ తలా రెండు వికెట్లు తీశారు. శుక్రవారం జరగనున్న రెండో సెమీఫైనల్లో సౌరాష్ట్రతో పంజాబ్ ఆడనుంది.

రెజ్లర్ జస్‌కరణ్‌పై నిషేధం పొడిగింపు

నిబంధనలు ఉల్లంఘించి టోర్నీలో పాల్గొనడమే కారణం

న్యూఢిల్లీ: భారత జూనియర్ రెజ్లర్ జస్‌కరణ్ సింగ్‌కు విధించిన మూడేళ్ల నిషేధం ఇంకో ఆరు నెలల్లోనే పూర్తవుతుంది. కానీ నిబంధనల్ని ఉల్లంఘించి ఇరాన్ టోర్నీలో పాల్గొనడంతో అతనిపై నిషేధాన్ని పొడిగించనున్నారు. జోర్డాన్‌లో 2023లో జరిగిన అండర్–20 ఆసియా చాంపియన్‌షిప్‌లో డోపింగ్‌లో విఫలమవడంతో అతనిపై మూడేళ్ల నిషేధం విధించారు. 2023, జూలై 19 నుంచి 2026 జూలై 18 వరకు ఈ నిషేధం అమలవుతోంది. అయితే అతను గతేడాది ఇస్ఫహాన్ (ఇరాన్)లో జరిగిన తఖ్తి కప్‌లో పోటీపడ్డాడు. పురుషుల 65 కేజీల ఫ్రీస్టయిల్ కేటగిరీలో బంగారు పతకం కూడా గెలిచాడు. దీనికి సంబంధించిన ఫలితాలు, వీడియో బయటికి పొక్కడంతో యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) చర్యలకు ఉపక్రమించింది. పోటీపడే అర్హతే లేని సమయంలో ఏ టోర్నీలో పాల్గొన్నా అది అతిక్రమణ కిందకే వస్తుంది. నిబంధనల ప్రకారం నిషేధాన్ని పొడిగించే అధికారం అంతర్జాతీయ సమాఖ్యకు ఉంటుంది. యూడబ్ల్యూడబ్ల్యూలోని డోపింగ్ వ్యవహారాలు చూసే అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఐటీఏ) ముందుగా జస్‌కరణ్‌కు నోటీసు ఇచ్చి, అతని సంజాయిషీ అనంతరం నిషేధాన్ని పొడిగించే అవకాశముంది. ఈ నెల 16 వరకు అతనికి గడువు ఇచ్చింది. నిర్ణీత గడువులోగా అతను లిఖితపూర్వక వివరణ ఇవ్వకపోయినా చర్యలు తప్పవు అని ఐటీఏ కమ్యూనికేషన్స్ అధికారి ఒకరు వెల్లడించారు.

ఇదేం టోర్నీ... ఇదేం నిర్వాకం!

- ఇండియా ఓపెన్ వేదికపై డెన్మార్క్ షట్లర్ అసహనం
- జోక్యం చేసుకోవాలని బీడబ్ల్యూఎఫ్‌కు ఫిర్యాదు

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహణ పట్ల డెన్మార్క్ షట్లర్ మియా బ్లిచ్‌ఫీల్డ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. 'ఇలాంటి అనారోగ్యకర వాతావరణంలో, ప్రొఫెషనల్ ప్లేయర్లు పోటీపడే టోర్నీని నిర్వహిస్తారా? ఇండియా ఓపెన్ సూపర్–750 స్థాయి టోర్నీని నిర్వహించే వేదిక ఇంత చెత్తగా ఉంటుందా?' అని బ్లిచ్‌ఫీల్డ్ నిలదీసింది. ఈ నిర్వాకంపై వెంటనే ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) జోక్యం చేసుకొని ప్రపంచ చాంపియన్‌షిప్‌కు ముందే పరిస్థితుల్ని చక్కదిద్దాలని కోరింది. ఢిల్లీలోని కేడీ జాదవ్ స్టేడియంలో ఈ ఆగస్టులో ప్రపంచ చాంపియన్‌షిప్ జరగనుంది. 17 ఏళ్ల తర్వాత మనకు దక్కిన ఈ ఆతిథ్య భాగ్యం కోసం కేడీ జాదవ్ స్టేడియాన్ని నవీకరిస్తున్నారు. దీంతో పక్కనే ఉన్న ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రస్తుత ఇండియా ఓపెన్ పోటీలు నిర్వహిస్తున్నారు. అయితే ఇందిరా గాంధీ స్టేడియం దుమ్ము ధూళితో కూరుకుపోయిందని, అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే వాతావరణం అక్కడ ఏమాత్రం లేనేలేదని, షట్లర్లు సరిగ్గా వార్మప్ చేసుకునే పరిస్థితి కూడా లేదని డెన్మార్క్ అమ్మాయి తీవ్రస్థాయిలో భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్)పై విరుచుకుపడింది. గతేడాది ఆమె ఇండియా ఓపెన్‌ను కేడీ జాదవ్ స్టేడియంలో ఆడింది. ఇప్పుడు వేరే వేదికకు మార్చడం పట్ల మెరుగైన స్టేడియం అయి ఉంటుందని ఆశించానని, కానీ దానికంటే మరింత ఘోరంగా ఇందిరాగాంధీ స్టేడియం ఉందని విమర్శించింది. గతేడాది కూడా ఆమె సౌకర్యాలు, వేదికపై ఫిర్యాదు చేసింది. అయితే అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మెరుగైందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ 'ఏమాత్రం మారలేదు. మెరుగు అనే మాటే లేదు. అప్పుడు ఎలా ఉందో... ఇప్పుడూ అలాగే ఉంది' అని బ్లిచ్‌ఫీల్డ్ 'బాయ్' అధికారుల తీరుపై మండిపడింది.

భారత్‌తో సిరీస్ తర్వాత...

క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్న ఆస్ట్రేలియా స్టార్ అలీసా హీలీ

సిడ్నీ: ఆస్ట్రేలియా దిగ్గజ మహిళా క్రికెటర్ అలీసా హీలీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించింది. సొంతగడ్డపై త్వరలో భారత్‌తో జరిగే సిరీస్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌పై పలుకుతానని చెప్పింది. 35 ఏళ్ల ఈ బ్యాటర్ చివరగా... భారత మహిళల జట్టుతో మూడు వన్డేలు, పెర్త్ వేదికపై జరిగే ఏకైక టెస్టు ఆడుతుంది. భారత్‌తో జరిగే టి20 సిరీస్‌కు ముందే వీడ్కోలు పలుకనుంది. దీంతో ఇంగ్లండ్‌లో ఈ ఏడాది జరగబోయే టి20 ప్రపంచకప్‌లో ఆమె ఆడదు. 'ఆటకు రిటైర్ అవడం నాకు భారంగా ఉన్నా... తప్పడం లేదు. బరువెక్కిన భావోద్వేగాల మధ్యే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాను. నా కెరీర్‌లో భారత్‌తో జరిగే సిరీసే ఆఖరి సిరీస్ కానుంది. టి20 ప్రపంచకప్‌కే కాదు... భారత్‌తో జరిగే టి20 సిరీస్‌లోనూ బరిలోకి దిగడంలేదు. ఎందుకంటే జట్టు నా స్థానాన్ని భర్తీ చేసుకునేందుకు ఎక్కువ సమయం లేదని నాకు తెలుసు' అని హీలీ ఒక ప్రకటనలో పేర్కొంది. దశాబ్దానికి పైగా మహిళల క్రికెట్‌లో ఆసీస్ ఆధిపత్యం చాటడంలో హీలీ కీలక భూమిక పోషించింది. ఆస్ట్రేలియా సాధించిన ఎనిమిది ప్రపంచకప్ టైటిల్స్‌లో భాగమైంది. ఇందులో ఆరు టి20 వరల్డ్‌కప్‌లు కాగా, రెండు వన్డే ప్రపంచకప్‌లున్నాయి. అంతర్జాతీయ కెరీర్‌లో 123 వన్డేలాడిన ఆమె 35.98 సగటుతో 3563 పరుగులు చేసింది. ఇందులో 7 శతకాలు బాదిన ఆమె 18 అర్ధసెంచరీల్ని చేసింది. ఇక 162 టి20ల్లో 25.45 సగటుతో 3054 పరుగులు సాధించింది. ఒక సెంచరీ సహా 17 ఫిఫ్టీలు చేసింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో మాత్రం కేవలం పది టెస్టులే ఆడింది. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో పూర్తిగా సిడ్నీ సిక్సర్స్ తరఫునే ఆడింది. 129 మ్యాచ్‌ల్లో 3125 పరుగులు చేసింది. 5 శతకాలు, 15 అర్ధశతకాలున్నాయి. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో యూపీ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. తమ దిగ్గజ క్రికెటర్లలో ఒకరైన అలీసా హీలీ నిర్ణయాన్ని తాము గౌరవిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ చెప్పారు. ఆమె భారత్‌తో ఆడే చివరి సిరీస్‌లోనూ అలరించాలని, ఆస్వాదించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

సాయికార్తీక్ జోడీ పరాజయం



సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ఎం25 టోర్నీ డబుల్స్ విభాగం నుంచి హైదరాబాద్ ప్లేయర్ గంటా సాయికార్తీక్ రెడ్డి జోడీ నిష్క్రమించింది. చెన్నైలో ఈ టోర్నీ జరుగుతోంది. మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాయికార్తీక్ (భారత్)–ఇలియా సిమాకిన్ (రష్యా) జంట 3–6, 6–4, 8–10తో 'సూపర్ టైబ్రేక్'లో వ్లాదిస్లావ్ ఒర్లోవ్ (ఉక్రెయిన్)–యోనస్ ఫోర్జెక్ (చెక్ రిపబ్లిక్) జోడీ చేతిలో ఓడిపోయింది. భారత్‌కే చెందిన రామ్‌కుమార్ రామనాథన్–జీవన్ నెడుంజెళియన్ ద్వయం క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి రౌండ్‌లో రామ్‌కుమార్–జీవన్ 6–3, 6–2తో భారత్‌కే చెందిన కబీర్ హన్స్–మధ్విన్ కామత్‌లపై గెలుపొందింది.

మళ్లీ ఓడిన వీనస్





హోబర్ట్: కొత్త ఏడాదిలో బరిలోకి దిగిన రెండో టోర్నమెంట్‌లోనూ అమెరికా వెటరన్ టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్‌కు నిరాశ ఎదురైంది. గతవారం న్యూజిలాండ్‌లో జరిగిన ఏఎస్‌బీ క్లాసిక్ టోర్నీలో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన 45 ఏళ్ల వీనస్... మంగళవారం ఆస్ట్రేలియాలో మొదలైన హోబర్ట్ ఓపెన్ టోర్నీలోనూ తొలి రౌండ్‌ను దాటలేకపోయింది. జర్మనీకి చెందిన 38 ఏళ్ల తాత్యానా మరియాతో జరిగిన మ్యాచ్‌లో వీనస్ 4–6, 3–6తో ఓటమి పాలైంది. ఈ ఇద్దరి వయసు కలిపి 83 ఏళ్లు కాగా... మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) చరిత్రలో ఇద్దరు క్రీడాకారిణుల వయసు కలిపి ఇదే అత్యధికం కావడం విశేషం. కెరీర్‌లో ఏడు గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన వీనస్ ప్రస్తుతం 576వ ర్యాంక్‌లో ఉంది. వచ్చే ఆదివారం మొదలయ్యే సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వీనస్ బరిలోకి దిగనుంది. గత ఐదేళ్లు వీనస్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడలేదు. ఈసారి నిర్వాహకులు ఆమెకు వైల్డ్ కార్డు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియన్ ఓపెన్ చరిత్రలో మహిళల సింగిల్స్ ఆడనున్న అతిపెద్ద వయస్కురాలిగా వీనస్ గుర్తింపు పొందనుంది. ప్రస్తుతం ఈ రికార్డు జపాన్ ప్లేయర్ కిమికో డాటె పేరిట ఉంది. 2015లో కిమికో డాటె 44 ఏళ్ల ప్రాయంలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడింది.

సహజ ఓటమి

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల డబ్ల్యూ75 టోర్నమెంట్‌లో భారత నంబర్‌వన్, తెలంగాణ ప్లేయర్ సహజ యామలపల్లికి నిరాశ ఎదురైంది. థాయ్‌లాండ్‌లోని నొంతబురి పట్టణంలో ఈ టోర్నీ జరుగుతోంది. మంగళవారం జరిగిన సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 367వ ర్యాంకర్ సహజ 3–6, 2–6తో ప్రపంచ 319వ ర్యాంకర్ కత్రీనా స్కాట్ (అమెరికా) చేతిలో ఓడిపోయింది. 93 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ఒక ఏస్ సంధించి, ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన తొలి సర్వీస్‌లో 16 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 8 పాయింట్లు నెగ్గింది. తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయిన ఈ తెలంగాణ ప్లేయర్ ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో డబుల్స్ విభాగంలో ఆడుతున్న భారత ప్లేయర్లు అంకిత రైనా, రుతుజా భోస్లే తమ భాగస్వాములతో కలిసి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. తొలి రౌండ్‌లో అంకిత (భారత్)–యు యున్ లీ (చైనీస్ తైపీ) ద్వయం 4–6, 6–2, 10–2తో 'సూపర్ టైబ్రేక్'లో నస్టాసా షుంక్ (జర్మనీ)–లీసా పిగాటో (ఇటలీ) జంటపై... రుతుజా (భారత్)–వుషువాంగ్ జెంగ్ (చైనా) జోడీ 6–4, 7–6 (7/4)తో యా సిన్ లీ (చైనీస్ తైపీ)–హాంగ్ యి కోడీ వాంగ్ (హాంకాంగ్) జంటపై గెలుపొందాయి.

ఉష్ణోగ్రతలు మైనస్ 33 డిగ్రీలకు పడిపోయిన ఫిన్లాండ్‌లోని యుల్లాస్ ప్రాంతం

ఇళ్ల పైకప్పులు సహా ఎక్కడ చూసినా మంచుమయంగా మారిన గ్రీన్‌ల్యాండ్‌లోని న్యూక్

మామ ఆస్తి నుంచి వితంతువుకు భరణం

సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ: మామ మరణం తర్వాత ఆయన ఆస్తి నుంచి భరణం పొందే హక్కు హిందూ దత్తత, పోషణ చట్టం (హెచ్ఏఎంఏ)–1956 ప్రకారం వితంతువుకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం మంగళవారం ఈ మేరకు కీలక తీర్పు వెలువరించింది. సదరు మహిళ భర్త ఆమె మామగారి కంటే ముందు మరణించాడా, లేదా తర్వాతా అనేదానితో ఇందుకు నిమిత్తం లేదని కోర్టు స్పష్టం చేసింది. ''చట్టప్రకారం ఇంట్లోని డిపెండెంట్స్ అందరి పోషణ బాధ్యతా మరణించిన వారి వారసులపై ఉంటుంది. మృతుని నుంచి సంక్రమించిన ఆస్తుల నుంచే వారిని పోషించాల్సి ఉంటుంది. హిందూ దత్తత, పోషణ చట్టం (హెచ్ఏఎంఏ)–1956లోని సెక్షన్ 21 (7) ప్రకారం మృతుని వితంతు కోడలు డిపెండెంటే అవుతుంది. ఆ ప్రకారం 22వ సెక్షన్ కింద ఆమె మెయింటెనెన్స్‌కు హక్కుదారే అవుతారు''అని తీర్పు రాసిన జస్టిస్ మిత్తల్ స్పష్టం చేశారు. ''కుమారుడు మరణిస్తే కోడలి పోషణ మామగారి ధార్మిక విధి. స్వయంగా లేదా మరణించిన భర్త వదిలి వెళ్లిన ఆస్తి ద్వారా ఆమె తన పోషణ బాధ్యతలు చేసుకోలేనప్పుడు ఇది మరింతగా వర్తిస్తుంది''అని పేర్కొన్నారు. మహేంద్రప్రసాద్ అనే వ్యక్తి 2021 డిసెంబర్‌లో మరణించాడు. తర్వాత రెండేళ్లకు ఆయన కుమారుడు రంజిత్ శర్మ మరణించగా మామగారి ఆస్తి నుంచి మెయింటెనెన్స్ కోరుతూ ఆయన భార్య గీత ఫ్యామిలీ కోర్టులో కేసు వేసింది. మామ మరణించినప్పుడు గీత వితంతువు కాదంటూ కేసును కోర్టు కొట్టేయడంతో ఆమె హైకోర్టుకు వెళ్లారు. అక్కడ ఆమెకు అనుకూలంగా తీర్పు రావడంతో అత్తింటివారు దాన్ని సుప్రీంకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా తీర్పు వెలువర్చింది.

యూన్‌కు మరణ శిక్ష విధించాలి

కోర్టులో స్వతంత్ర లాయర్ వాదన

సియోల్: 2024 డిసెంబర్‌లో దక్షిణ కొరియాలో స్వల్పకాలం మార్షల్ లా విధించినందుకు పదవిని పోగొట్టుకున్న మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు మరణశిక్ష విధించాలన్న వాదన తాజాగా తెరపైకి వచ్చింది. గతేడాది ఏప్రిల్‌లో పదవి నుంచి వైదొలగిన యూన్‌పై ఆర్థిక అవకతవకలు, మార్షల్ లా విధించడం వంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం, సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్ట్‌లో విచారణ జరుగుతోంది. స్వతంత్ర న్యాయవాది చో యున్ సుక్ సారథ్యంలోని బృందం యూన్‌కు మరణశిక్ష విధించాలంటూ మంగళవారం వాదనలు వినిపించింది. దీనిపై కోర్టు ఫిబ్రవరిలో తీర్పు వెలువరించనుంది. 1997 నుంచి దక్షిణ కొరియాలో మరణశిక్ష అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో యూన్‌కు జీవితకాల జైలు శిక్ష విధించే అవకాశాలున్నాయంటున్నారు.

అద్దెకు ఇంటి పైకప్పు..!

గుజరాత్‌లో సంక్రాంతి వేళ 'టెర్రస్ టూరిజం'జోరు

- పతంగులు ఎగురవేయడానికి రూ.20వేల నుంచి రూ.లక్షన్నర వరకు చార్జ్
- సంప్రదాయ వంటకాల విందు, గాలి పటాలు అందిస్తున్న యజమానులు

సాక్షి, న్యూఢిల్లీ: గుజరాత్‌లో ఇంటి పైకప్పులు కూడా కాసులు కురిపిస్తున్నాయి. సంక్రాంతి వేళ అక్కడి ఇంటి పైకప్పులకు డిమాండ్ పెరుగుతోంది. ఉత్తరాయణంలో భాగంగా 1989 నుంచి అహ్మదాబాద్‌లో అధికారికంగా ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది వేడుకలను 12వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. సుమారు 50 దేశాల నుంచి వెయ్యి మంది తమ గాలిపటాలతో ఇక్కడ వాలిపోయారు. 'పద పదవే వయ్యారి గాలి పటమా' అంటూ తమ ప్రతిభను చాటుకున్నారు. పతంగుల పండుగకు మంచి పేరు రావడంతో అహ్మదాబాద్‌లో ఇప్పుడు 'టెర్రస్ టూరిజం'ఊపందుకుంది. నాలుగైదేళ్లుగా పతంగులను ఎగురవేసేందుకు స్థానికులు తమ ఇంటి పై కప్పులను అద్దెకిస్తూ బాగానే సంపాదిస్తున్నారు. ఎంత ఎత్తైన ఇంటి పైకప్పు ఉంటే అంత ఎక్కువ డిమాండ్, అంత ఆదాయం. పోల్స్, ఖాడియా, రాయ్‌పూర్ ప్రాంతాల్లోని ఎత్తైన ఇళ్ల పైకప్పులు పండుగకు ముందే బుక్ అయ్యాయి. పైకప్పుల అద్దెలు రూ.20 వేల నుంచి రూ.లక్షన్నర వరకు పలుకుతున్నాయి. సాధారణంగా ఒక రోజు (24 గంటలు) అద్దె రూ.20–25 వేల వరకు ఉంటుంది. చివరి క్షణాల్లో అది లక్షల్లోకి చేరుతుంది. విదేశీయులే కాదు అక్కడ స్థిరపడిన స్థానికులు కూడా స్వస్థలాలకు చేరుకుంటారు. గాలి పటాలు ఎగురవేసి చెరిగిపోని పాత జ్ఞాపకాలను మూటగట్టుకుంటారు.

గాలిపటాలు.. వంటకాల విందు...

ఇళ్ల పైకప్పులపై గాలిపటాలే కాదు పసందైన గుజరాతీ సంప్రదాయ వంటకాల విందు కూడా అందిస్తున్నారు ఇంటి యజమానులు. అతిథులకు ఉంధియా–పూరి, జిలేబీ, భజియా, నువ్వుల చిక్కీ, రుచికరమైన భోజనం వంటివి అందిస్తున్నారు. అంతేకాదు.. మినరల్ వాటర్, కూర్చోవడానికి సోఫాలు–కుర్చీలు, వృద్ధులు–పిల్లల విశ్రాంతి కోసం గదులు కూడా కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ టెర్రస్ టూరిజం వల్ల ఇళ్ల యజమానులకే కాదు, పరిసరాల్లో చిన్న వ్యాపారులకూ మేలు జరుగుతోంది. ఈ పండుగ వేళ్లలో వారు ప్రతిరోజు రూ.2,000 నుంచి రూ.5,000 వరకు సంపాదిస్తున్నారు.

సంస్కృతి కళ్లకు కట్టినట్లుగా...

హోటళ్ల కంటే స్థానిక ప్రాంతాల్లో ఉండడం వల్ల పండుగ వాతావరణాన్ని దగ్గరగా అనుభవించే అవకాశం ఉంటుంది. అలాగే.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుంది. పాత హవేలీలు, ఒకదానితో ఒకటి కలిసిన పైకప్పుల కారణంగా ఆ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడుతుంది. అందుకే టెర్రస్ టూరిజం ఇప్పుడు ట్రెండ్‌గా మారిందని స్థానికులు చెబుతున్నారు.

దివ్యాంగులపై మరింత సహానుభూతి

విలువైన వనరులుగా చూడండి ● సంస్థలు, ఇన్వెస్టర్లకు సుప్రీం సూచన

న్యూఢిల్లీ: దివ్యాంగులకు ఉపాధి కల్పన విషయంలో కంపెనీలకు, పెట్టుబడిదారులకు సుప్రీంకోర్టు మంగళవారం కీలక సూచన చేసింది. ''దివ్యాంగులను కేవలం సహానుభూతి చూపదగ్గ వ్యక్తులుగా చూడకండి. మీ వ్యాపార పనితీరును మెరుగుపరిచే వ్యూహాత్మక సానుకూలత, మెరుగైన ఫలితాలు, సామాజిక ఆమోదనీయత తదితరాలు సాధించిపెట్టగల వనరులుగా పరిగణించండి''అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం విజ్ఞప్తి చేసింది. ''ఈ విషయంలో దివ్యాంగుల హక్కులను కార్పొరేట్లు తమ సామాజిక బాధ్యతల కోణం నుంచి చూడాలి. తద్వారా వారి హక్కులను పరిరక్షించడమే గాక వీలైనంతగా విస్తరించాలి''అని అభిప్రాయపడింది. తద్వారా వికలాంగుల హక్కులకు సరైన రక్షణ కల్పించినప్పుడే పని ప్రాంతాల్లో నిజమైన సమానత్వ సాధన సాధ్యమని ధర్మాసనం పేర్కొంది. పర్యావరణ, సామాజిక, పాలన చట్రంలో సామాజిక కోణం చాలా కీలకమంటూ వారికి హితవు పలికింది. గ్లోబల్ బిజినెస్ అండ్‌డిజెబిలిటీ నెట్‌వర్క్ సైతం కంపెనీలకు, ఇన్వెస్టర్లకు ఈ మేరకు విజ్ఞప్తి చేస్తోందని గుర్తు చేసింది. పాక్షిక అంధత్వంతో పాటు పలురకాల వైకల్యాలతో బాధపడుతున్న సుజాతా బోరా అనే మహిళకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ఆమె కోసం అదనపు పోస్టును ఏర్పాటు చేసి కేటాయించాలని కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్‌ను ఆదేశించింది. 142వ ఆర్టికల్ కింద సుప్రీంకోర్టుకు సంక్రమించిన అసాధారణ అధికారాలను ఉపయోగించుకుంటూ ఈ మేరకు తీర్పు వెలువరించింది.

బెంగాల్‌లో 54 లక్షల ఓట్లు తొలగించారు

మరో కోటి ఓట్లపై గురిపెట్టారు

- బీజేపీ ఇచ్చిన సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం

కోల్‌కతా: ఎన్నికల సంఘంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ముసుగులో రాష్ట్రంలో 54 లక్షల మంది అర్హులైనవారి ఓట్లను ఏకపక్షంగా తొలగించారని మండిపడ్డారు. కానీ, వారి వివరణ కూడా తీసుకోలేదని విమర్శించారు. వాదన వినిపించే అవకాశం ఇవ్వలేదని చెప్పారు. అర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి మాయం చేశారని, ఈ విషయంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మమతా బెనర్జీ మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియను తప్పుపట్టారు. ప్రజలకు తెలియకుండానే వారి ఓట్లను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ ఇచ్చిన కృత్రిమ మేధ(ఏఐ) సాఫ్ట్‌వేర్‌తోనే ఓట్ల తొలగింపు జరిగిందని విమర్శించారు. పెళ్లి తర్వాత ఇంటిపేరు మార్చుకున్న మహిళల ఓట్లను ఎలా తొలగిస్తారని నిలదీశారు. బతికి ఉన్న మనుషులు చనిపోయినట్లుగా చూపించి, వారి ఓటు హక్కును రద్దు చేశారని మమతా బెనర్జీ మండిపడ్డారు. బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలిపాయని, బెంగాల్‌లో మరో కోటి మంది ఓటర్ల పేర్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తొలగింపునకు గురయ్యే వారి జాబితాలో నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ తోపాటు పలువురు ప్రముఖులు సైతం ఉన్నారని తెలిపారు. కేవలం బీజేపీకి లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆక్షేపించారు. మహారాష్ట్ర, హరియాణా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం అండతోనే బీజేపీ అక్రమంగా గెలిచిందని మమతా బెనర్జీ దుయ్యబట్టారు.

సనాతన ధర్మాన్ని నాశనం చేయలేరు

భారతీయ ధర్మం, సంస్కృతి, విశ్వాసాలు శాశ్వతం

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటన

అహ్మదాబాద్: భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, ప్రజల విశ్వాసాలను ఎవరూ నాశనం చేయలేరని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. గుజరాత్‌లోని చరిత్రాత్మక సోమనాథ్ ఆలయం శతాబ్దాల పాటు పలుమార్లు విధ్వంసానికి గురైనప్పటికీ పునర్నిర్మాణం జరిగిందని తెలిపారు. దాడి చేసిన దురాక్రమణదారులు కనిపించకుండాపోయారని, ఆలయం మాత్రం ఇప్పటికీ స్థిరంగా నిల్చి ఉందని పేర్కొన్నారు. అమిత్ షా మంగళవారం గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్ జిల్లాలోని మన్సా పట్టణంలో పర్యటించారు. రూ.267 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. సోమనాథ్ ఆలయం గత వెయ్యేళ్లలో 16 సార్లు విధ్వంసానికి గురైందని పేర్కొన్నారు. ఇప్పుడు ఆలయంపై ధ్వజం సగర్వంగా రెపరెపలాడుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇక్కడ మహోన్నతమైన సోమనాథ్ కారిడార్‌ను నిర్మిస్తున్నాయని వివరించారు. సూర్య చంద్రుల తరహాలో భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, ప్రజల విశ్వాసాలు శాశ్వతం అని అమిత్ షా తేల్చిచెప్పారు. వాటిని నిర్మూలించడం అసాధ్యమని ఉద్ఘాటించారు. భారతీయుల విశ్వాసానికి సోమనాథ్ మందిరం ఒక ప్రతీక అని స్పష్టంచేశారు. ఈ ఏడాది పొడవునా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. సనాతన ధర్మం మూలాలను మరింత లోతుల్లోకి తీసుకెళ్లడమే దీని ఉద్దేశమన్నారు.

అవినీతి నిరోధక చట్టం కేసులో సుప్రీం భిన్న తీర్పు

న్యూఢిల్లీ: 2018లో అమల్లోకి వచ్చిన అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ రాజ్యాంగ బద్ధతపై సుప్రీంకోర్టు భిన్న తీర్పులను వెలువరించింది. అవినీతి కేసులో ఓ ప్రభుత్వ అధికారిని విచారించేందుకు సంబంధిత పై అధికారి నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరని ఈ సెక్షన్ చెబుతోంది. ధర్మాసనంలోని జస్టిస్ బీవీ నాగరత్న సెక్షన్ 17ఏ రాజ్యాంగబద్ధం కాదని, దీనిని కొట్టివేయాలని పేర్కొనగా, జస్టిస్ కేవీ విశ్వనాథన్ మాత్రం. ఈ సెక్షన్ రాజ్యాంగబద్ధమైందేనని తెలిపారు. నిజాయతీపరులైన అధికారులకు ఇది రక్షణగా నిలుస్తుందన్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ చెల్లుబాటును సవాల్ చేస్తూ సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్(సీపీఐఎల్) అనే ఎన్జీవో వేసిన పిల్‌పై ఈ తీర్పులు వెలువడ్డాయి. దీంతో, కేసు తిరిగి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వద్దకు చేరింది. తుది తీర్పు కోసం ఆయన మరో ధర్మాసనానికి ఈ కేసును అప్పగించనున్నారు.

హవారా పిటిషన్‌పై విచారణ వాయిదా

న్యూఢిల్లీ: 1995లో పంజాబ్ మాజీ సీఎం బియాంత్ సింగ్ హత్య కేసులో యావజ్జీ కారాగార శిక్ష అనుభవిస్తున్న బబ్బర్ ఖల్సా ఉగ్రవాది జగ్తార్ సింగ్ హవారా పెట్టుకున్న బదిలీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఢిల్లీలోని తిహార్ జైలు నుంచి స్వరాష్ట్రం పంజాబ్‌లోని ఏదైనా జైలుకు తనను బదిలీ చేయాలంటూ హవారా పెట్టుకున్న పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందుబాటులో లేకపోవడంతో విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

చలి గుప్పెట్లోనే ఉత్తరాది

న్యూఢిల్లీ: చలి ప్రతాపం ఉత్తరాదిని గడగడలాడిస్తూనే ఉంది. జమ్మూ కశ్మీర్ మొదలుకుని ఉత్తరాఖండ్, రాజస్తాన్, పంజాబ్, హరియాణా, యూపీ, జార్ఖండ్‌లపై చలి పంజా కొనసాగుతోంది. చండీగఢ్‌లోనైతే మంగళవారం గత తొమ్మిదేళ్లలో అత్యల్పంగా 2.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పంజాబ్, హరియాణాలలో చాలా ప్రాంతాలు అతి శీతల గాలుల ధాటికి గజగజా వణికిపోయాయి. ఢిల్లీలో గత మూడేళ్లలో జనవరిలో ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్రత 3 డిగ్రీలకు పడిపోయింది. రాజస్తాన్‌లోనూ పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 2 డిగ్రీలకు పడిపోయింది. కశ్మీర్‌లో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత సున్నా కంటే దిగువకు పడిపోయింది. యూపీలోనూ పలు ప్రాంతాలు చలి ప్రతాపానికి గజగజలాడుతున్నాయి. ఉత్తరాదిన కనీసం మరో మూడు రోజుల దాకా చలి ప్రతాపం ఇలాగే కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ఏప్రిల్ 12న హంగరీలో ఎన్నికలు

బుడాపెస్ట్: హంగరీ పార్లమెంట్ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ప్రస్తుత ప్రధాని విక్టర్ ఓర్బాన్ గత 16 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. దేశాధ్యక్షుడు థామస్ సులియోక్ మంగళవారం ఎన్నికల తేదీని ప్రకటించారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమంటూ ఆయన ఎక్స్‌లో తెలిపారు. ఇటీవల పలు సంస్థలు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రతిపక్ష తిస్జా పార్టీ కంటే ఓర్బాన్ సారథ్యంలోని ఫిడెస్జ్ పార్టీ వెనుకంజలో ఉన్నట్లు తేలింది. ఇలాగే కొనసాగితే, 2010 నుంచి అధికారంలో కొనసాగుతున్న ఓర్బాన్ ఈసారి గట్టెక్కడం కష్టమేనని పరిశీలకులు అంటున్నారు. తిస్జా పార్టీ నేత పీటర్ మాగ్యార్(44) విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

కరిచిన పాముతో నేరుగా ఆస్పత్రికి

మథుర: అడుగున్నర పొడవున్న ఒక సర్పాన్ని చలికోటులో దాచుకుని నేరుగా ఆస్పత్రికి వచ్చిన ఒక వ్యక్తి అక్కడ హల్‌చల్ సృష్టించాడు. ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లా ఆస్పత్రిలో మంగళవారం ఈ ఘటన జరిగింది. 39 ఏళ్ల దీపక్ వృత్తిరీత్యా ఇ–రిక్షా డ్రైవర్. పాము కాటేసిందంటూ ప్రభుత్వాసుపత్రికి వచ్చాడు. అయితే ఏ పాము కరిచిందో గుర్తుందా? అని అక్కడి సిబ్బంది అడగ్గా.. ఇదిగో ఇదే పాము అంటూ తన జర్కిన్‌లో దాచి తెచ్చిన తాచుపామును బయటకు తీశాడు. దీంతో అక్కడి వాళ్లంతా హడలిపోయారు. వెంటనే పామును దూరంగా వదిలేసి రావాలని సూచించినా వినకుండా విరుగుడు మందు కావాలని డిమాండ్‌చేశాడు. దీంతో ఆస్పత్రి అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ''సమీపంలోని బృందావన్ నుంచి వచ్చా. అరగంట నుంచి వేచిచూస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు''అని దీపక్ చెప్పాడు. వైద్యం చేస్తాంగానీ ముందు ఆ పామును వదిలేయాలని సూచించామని జిల్లా ప్రభుత్వాసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ చెప్పారు.

వైదొలిగిన ఇరాక్ ప్రధాని

మాజీ ప్రధాని అల్ మాలికికి ప్రధానిగా అవకాశం

- ఇరాన్ అనుకూల షియా పార్టీల మద్దతు కోసం ఇద్దరు నేతల పోటీ

బాగ్దాద్: ఇరాక్ ఆపద్ధర్మ ప్రధానమంత్రి మహ్మద్ షియా అల్ సుదానీ బాధ్యతల నుంచి వైదొలిగారు. నవంబర్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఈయన పార్టీకి అత్యధిక సీట్లు దక్కాయి. అయితే, మాజీ ప్రధాని నూరి అల్ మాలికి సైతం ప్రధాని పీఠం కోసం పోటీ పడుతుండటంతో సుదానీ తప్పుకున్నట్లు ఇరాకీ అధికారులు తెలిపారు. 329 సీట్లున్న పార్లమెంట్‌లో సుదానీ సారథ్యంలోని రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కూటమి 46 స్థానాలను గెలుచుకుంది. అదేవిధంగా, అల్ మాలికికి చెందిన కూటమికి 30 సీట్లు దక్కాయి. వీరిద్దరూ ఇరాన్ మద్దతు కలిగిన షియా పార్టీలతో కూడిన కోఆర్డినేషన్ ఫ్రేమ్ వర్క్ మద్దతును కోరుకుంటున్నారు. అయితే, ఇద్దరిలో ఎవరికి పక్షాన ఉండాలనే విషయంలో కోఆర్డినేషన్ ఫ్రేమ్ వర్క్ సందిగ్ధంలో పడింది. ఆ నిర్ణయాన్ని సుదానీ, మాలికిలకే వదిలేసింది. దీంతో, ఇద్దరు నేతలు సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం, మాలికికి మద్దతుగా ఆపద్ధర్మ ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు సుదానీ ప్రకటించారు. నూతన ప్రభుత్వం ముందు ఆర్థిక, రాజకీయ పరమైన ఎన్నో సవాళ్లున్నాయి. సాయుధ గ్రూపులను నిరాయుధుల్ని చేయడమనే అంశమే ప్రస్తుతానికి కీలకంగా మారింది. దశాబ్దం క్రితం ఇస్లామిక్ స్టేట్ ప్రాబల్యం కొనసాగిన సమయంలో షియా మిలీషియాలతో కూడిన ఈ సాయుధ గ్రూపులు క్రియాశీలకంగా ఉన్నాయి. ఈ సాయుధ గ్రూపులను మిలటరీ ఆధ్వర్యంలో ఉంచాలని 2016లో తీసుకున్న నిర్ణయం అమలవడం లేదు. దీనిపై ఇటీవల ఇరాక్ సుప్రీం జ్యుడీషియల్ కౌన్సిల్ చీఫ్ జస్టిస్ ఫయీక్ జిదాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ మిలటరీకి భద్రతాపరమైన బాధ్యతలను అప్పగించినప్పుడే దేశం మనుగడ సుస్థిరంగా ఉంటుందని, న్యాయవ్యవస్థకు గౌరవం దక్కుతాయని జిదాన్ స్పష్టం చేశారు. దీనిపై కొన్ని సాయుధ గ్రూపులు వ్యతిరేకించాయి. దేశం కోసం, పవిత్ర స్థలాల భద్రత కోసం తమ వద్ద ఆయుధాలు ఉండటం తప్పనిసరని తెలిపాయి. విదేశీ శక్తుల జోక్యం సమసిపోయినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అంటూ వ్యాఖ్యానించాయి. అయితే, ఈ వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమని న్యాయాధికారి ఒకరు తెలిపారు. సాయుధ గ్రూపుల నిరాయుధీకరణ ప్రక్రియకు చట్టబద్ధమైన సమగ్ర ప్రణాళికను రూపొందించామని చెప్పారు. కొన్ని గ్రూపులు వ్యతిరేకించినంత మాత్రాన ఇది ఆగదన్నారు. దేశంలో ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పాటు, పార్లమెంట్ స్పీకర్ ఎంపిక, రాష్ట్రపతి నియామకం వంటివాటిపై స్పష్టత తీసుకురావడం ద్వారాన్యాయవ్యవస్థ ఇప్పటికే తన పట్టును నిరూపించుకుంది. తాజా పరిణామం న్యాయ వ్యవస్థ తీసుకున్న అత్యంత ప్రభావవంతమైన నిర్ణయమని విశ్లేషకులు అంటున్నారు.

తల్లిదండ్రుల అక్రమార్జనను పిల్లలు తిరస్కరించాలి

జస్టిస్ నాగరత్న సూచన

న్యూఢిల్లీ: దేశంలో నానాటికీ వేళ్లూనుకుంటున్న అవినీతి భూతం కట్టడికి సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న కీలక సూచన చేశారు. తల్లిదండ్రుల అవినీతి సంపాదనను త్యజించాల్సిందిగా పిల్లలకు పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్ 17ఏ తాలూకు రాజ్యాంగబద్ధతపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా మంగళవారం ఆమె ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో జస్టిస్ నాగరత్న, ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్ విడి విడిగా తీర్పులు వెలువరించడం విశేషం. అవినీతి నిరోధక చట్టానికి 2018లో జోడించిన సెక్షన్ 17ఏ ప్రకారం ప్రభుత్వోద్యోగిపై అవినీతి కేసులో విచారణకు ముందస్తు అనుమతి తప్పనిసరి. ఇది రాజ్యాంగవిరుద్ధమని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు. సదరు సెక్షన్‌ను కొట్టేయాల్సిందేనంటూ తీర్పు వెలువరించారు. జస్టిస్ విశ్వనాథన్ అందుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చారు. దాంతో ఈ కేసును విస్తృత ధర్మాసనానికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేసు సూర్యకాంత్ నివేదించనున్నారు.

పేరాశే కారణం..

రాత్రికి రాత్రే సంపన్నులు కావాలనే పేరాశ ప్రజల్లో బాగా పెరిగిందంటూ జస్టిస్ నాగరత్న ఆవేదన వెలిబుచ్చారు. ''అక్రమ సంపాదన కోసం పిచ్చెక్కినట్టుగా పోటీ పడుతున్న వైనం ప్రభుత్వంలోని అన్ని శాఖల్లోనూ కనిపిస్తోంది. దాంతో మన సమాజంలో అవినీతి క్యాన్సర్ మాదిరిగా అడ్డూ అదుపూ లేకుండా విస్తరిస్తోంది''అని అభిప్రాయపడ్డారు. అందుకే అలాంటి అవినీతి సంపాదనను వారి వారసులు తిరస్కరించాలని ఆమె సూచించారు. ఇది సుపరిపాలనకు దోహదం చేయడమే గాక దేశసేవ అవుతుందన్నారు. ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపడం వంటివాటి ద్వారా అక్రమార్జన అభిలాషకు అడ్డుకట్ట వేయొచ్చని సూచించారు.

సావర్కర్ చిత్రపటాలను తొలగించాలన్న పిటిషన్‌పై

సుప్రీం ఆగ్రహం.. విచారణకు నిరాకరణ

న్యూఢిల్లీ: పార్లమెంట్‌తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వినాయక్ దామోదర్ సావర్కర్ చిత్ర పటాలను తొలగించాలంటూ దాఖలైన పిల్‌పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇలాంటి పిటిషన్లు వేస్తే భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీ ధర్మాసనం సోమవారం ఈ పిల్‌ను పనికి మాలిన పిటిషన్‌గా పేర్కొంది. దీన్ని బట్టి పిటిషనర్ వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థమవుతోందంటూ వ్యాఖ్యానించింది. న్యాయస్థానం సమయాన్ని వృథా చేసినందుకు భారీగా జరిమానా వేస్తామంటూ పిటిషనర్ అయిన ఐఆర్ఎస్ రిటైర్డు అధికారి బి.బాలమురుగన్‌ను తీవ్ర స్వరంతో హెచ్చరించింది. పిల్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని బాలమురుగన్ విజ్ఞప్తి చేయగా ధర్మాసనం అనుమతించింది.

జన నాయగన్‌పై 19న సుప్రీం విచారణ

న్యూఢిల్లీ: తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ చీఫ్ విజయ్ నటించిన 'జన నాయగన్'సినిమా విడుదల విషయంలో తలెత్తిన వివాదంపై సుప్రీంకోర్టు ఈ నెల 19వ తేదీన విచారణ చేపట్టనుంది. సినిమాకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్(సీబీఎఫ్‌సీ) క్లియరెన్స్‌పై మద్రాస్ హైకోర్టు స్టే విధించడాన్ని నిర్మాత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, కేసు విచారణ చేపట్టే సుప్రీం ధర్మాసనం ఖరారు కావాల్సి ఉంది. పూర్తి స్థాయిలో రాజకీయాల్లో దిగేందుకు, విజయ్ నటించిన చిట్ట చివరి సినిమాగా జన నాయగన్‌ను భావిస్తున్నారు. ఈ మేరకు 9వ తేదీన బ్రహ్మాండంగా విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. సెన్సార్ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో, నిర్మాతలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. సినిమాకు వెంటనే సెన్సార్ సర్టిఫికెట్‌ను ఇవ్వాల్సిందిగా 9వ తేదీన హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం సీబీఎఫ్‌సీని ఆదేశించింది. అనంతరం, కొద్ది గంటల్లోనే సీబీఎఫ్‌సీ వినతిపై స్పందించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ తీర్పుపై మధ్యంతర స్టే విధించింది. సీబీఎఫ్‌సీకి వాదనను వినిపించుకునే అవకాశం ఏకసభ్య ధర్మాసనం ఇవ్వలేదని అభిప్రాయపడింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

కేంద్రమే అడ్డుకుంటోంది

'జన నాయగన్' సినిమాపై రాహుల్

న్యూఢిల్లీ: టీవీకే చీఫ్ విజయ్ నటించిన జన నాయగన్ సినిమా విడుదలను కేంద్రమే అడ్డుకుంటోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిని ఆయన తమిళ సంస్కృతిపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. తమిళ వాణిని అణచివేయాలని చూస్తే ప్రధాని మోదీ ఎన్నటికీ విజయం సాధించలేరన్నారు. విజయ్ నటించిన జన నాయగన్ సినిమాపై వివాదం తలెత్తిన వేళ ఎక్స్‌లో ఆయనీ వ్యాఖ్యలు చేశారు. 'జన నాయగన్ సినిమాను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడ్డుకోజూడటం తమిళ సంస్కృతిపై దాడే. మిస్టర్ మోదీ, తమిళుల గొంతు నొక్కాలని చూస్తే ఎన్నటికీ విజయం సాధించలేరు'అని రాహుల్ పేర్కొన్నారు.

సమాచార స్వేచ్ఛను చట్టం చేసిన మొదటి దేశం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ



మండల పరిషత్

మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో మండల పరిషత్ మధ్యస్థ అంచె. 1986లో ఎన్టీ రామారావు హయాంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 330 పంచాయతీ సమితిల స్థానంలో 1104 మండలాలను ఏర్పాటు చేశారు. మండల పరిషత్‌లో సుమారు 15 నుంచి 18 గ్రామ పంచాయతీలు, 35 వేల నుంచి 55 వేల జనాభా ఉంటుంది. మండల పంచాయతీని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. గుజరాత్, కర్ణాటకల్లో తాలుకా పంచాయతీ అని, మధ్యప్రదేశ్‌లో జన్‌పథ్ పంచాయతీ, తమిళనాడులో పంచాయతీ సంఘం, అరుణాచల్ ప్రదేశ్‌లో అంచల్ కమిటీ, ఉత్తరప్రదేశ్‌లో క్షేత్ర పంచాయతీ , ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మండల పరిషత్ అని వ్యవహరిస్తారు.

మండల పరిషత్‌లోని సభ్యులు

- ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి ఓటర్లతో ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులు(ఎంపీటీసీ).
- స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ఆ ప్రాంతంలో రిజిస్టర్ అయిన ఎమ్మెల్సీ, రాజ్యసభ మెంబర్ సభ్యులుగా ఉంటారు.
- ఎంపీటీసీ సభ్యులు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ఒకరిని కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నుకుంటారు.
- మండల పరిషత్ సమావేశాలకు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. వీరికి ఓటు హక్కు ఉండదు.
- 3 నుంచి 4 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తారు.
- ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల పదవీ కాలం అయిదేళ్లు.
- కలెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీల అధ్యక్షులు మండల పరిషత్‌లో శాశ్వత ఆహ్వానితులు. వీరికి ఓటు వేసే అధికారం లేదు.
- ఎంపీటీసీ సభ్యుల్లో ఒకరిని మండల పరిషత్ అధ్యక్షుడిగా, మరొకరిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మండల వ్యవస్థను 1986 జూన్‌లో ఏర్పాటు చేశారు. 1987 జనవరి 7న నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

విధులు

గ్రామ పంచాయతీ, సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో మండల పరిషత్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం విత్తనాలు, ఎరువుల సరఫరా, నీటి సౌకర్యం కల్పించి బీడు భూములను సాగులోకి తేవడం, అడవుల పెంపకం, పశుగణాభివృద్ధి, ఆరోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రసూతి కేంద్రాలు, టీకాలు, అంటు రోగాల నివారణ, ప్రాథమిక విద్యా సౌకర్యాల కల్పన, పర్యవేక్షణ.

ఆర్థిక వనరులు

- భూమి శిస్తు, రాష్ట్రం విధించే పన్నులు, ఫీజుల నుంచి వచ్చే వాటా.
- సామాజిక అభివృద్ధికి సంబంధించిన నిధులు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అఖిల భారత సంస్థలు ఇచ్చే గ్రాంట్లు.
- మండల పరిషత్ విధించే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం
- దాతలు ఇచ్చే విరాళాలు
- మండల పరిషత్ కార్యనిర్వహణాధికారిగా మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

జిల్లా పరిషత్

జిల్లా పరిషత్‌ను ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 9 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. హైదరాబాద్‌కు జిల్లా పరిషత్ లేదు.

జిల్లా పరిషత్‌లోని సభ్యులు

- ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ఓటర్లతో ఎన్నికైన సభ్యులు (జెడ్పీటీసీలు)
- జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు.
- అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు.
- జెడ్పీటీసీ సభ్యుల నుంచి ఒకరిని జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మరొకరిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు.
- ప్రతి జిల్లా పరిషత్‌లో జిల్లా మహాసభ ఉంటుంది. ఇందులో జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్, జెడ్పీటీసీలు సభ్యులుగా ఉంటారు.
- జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇతడు జిల్లా పరిషత్‌కు పాలనా పరమైన అధికారిగా విధులు నిర్వహిస్తాడు.

జిల్లా పరిషత్ స్థాయి సంఘాలు

1. ప్రణాళికా, ఆర్థిక స్టాండింగ్ కమిటీ
2. గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ
3. వ్యవసాయ స్టాండింగ్ కమిటీ
4. విద్య, వైద్య సేవల స్టాండింగ్ కమిటీ
5. స్త్రీ, సంక్షేమ స్టాండింగ్ కమిటీ
6. సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ
7. పన్నుల స్టాండింగ్ కమిటీ

- ప్రతి స్థాయి కమిటీలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవీరీత్యా సభ్యుడిగా ఉంటాడు. కానీ అతడికి ఓటు వేసే అధికారం ఉండదు. ఇతర సభ్యులను నామినేట్ చేస్తాడు.
- జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీల సమావేశాలకు జిల్లా కలెక్టర్ హాజరు కావొచ్చు. కానీ ఓటు హక్కు ఉండదు.

జిల్లా పరిషత్ విధులు

- జిల్లా పరిషత్ జిల్లాలోని మండల పరిషత్‌ల వార్షిక బడ్జెట్లను ఆమోదిస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను మండల పరిషత్‌లకు పంపిణీ చేస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అమలు.
- గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌ల ఆర్థిక విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమయ్యే గణాంక సమాచారాన్ని అందిస్తుంది.
- జిల్లాలో సెకండరీ పాఠశాలలు, వృత్తి విద్యా పాఠశాలలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తుంది.
- జిల్లాలో వైద్య సౌకర్యాల నిర్వహణ.

ఆర్థిక వనరులు

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు.
2. అఖిల భారత సంస్థలు అందించే గ్రాంట్లు
3. భూమి పన్ను.
4. ఎండోమెంట్స్,ట్రస్టుల ద్వారా వచ్చే ఆదాయం.
5. ఫీజులు.
6. ప్రజలు, సంస్థలు ఇచ్చే విరాళాలు.
7. మండల పరిషత్‌ల నుంచి వచ్చే కంట్రి బ్యూషన్లు.
8. లాభసాటి సంస్థల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం.

- 243 (జె) అధికరణం ద్వారా పంచాయతీల ఖర్చులను రికార్డ్ చేయడం. ఆడిటింగ్‌కు సంబంధించి తగిన శాసనాన్ని శాసనసభ చేయాలి.
- 243 (జెడ్‌డీ) అధికరణం ప్రకారం జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలి.
- ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రదేశాల్లో పంచాయతీరాజ్ విధానం అమలు కోసం 1994 లో 'దిలీప్‌సింగ్ బురియా' కమిటీని ఏర్పాటు చేశారు.
- దిలీప్‌సింగ్ బురియా కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేసింది. ఈ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం 1996 డిసెంబర్ 24న ఆమోదించింది.

ఈ కమిటీ ప్రతిపాదించిన మూడంచెలు

1. గ్రామసభ
2. గ్రామ పంచాయతీ
3. పంచాయతీ సమితి/ తాలుకా పంచాయతీ.

మాదిరి ప్రశ్నలు

1. భారత రాజ్యాంగ పీఠికలోని 'భారత ప్రజలమైన మేము' అనే పదాలు ఏ విషయాన్ని తెలియజేస్తాయి?
   ఎ) ప్రజలు స్వార్థపరులు
   బి) ప్రజలే సార్వభౌములు
   సి) ప్రజలు చేతకాని వారు
   డి) ఏదీకాదు
2. సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెబుతూ రాజ్యాంగంలో 'మౌలిక లక్షణాలు' అనే అంశాన్ని స్పష్టీకరించింది?
   ఎ) గోలక్‌నాథ్ కేసు
   బి) మినర్వా మిల్స్ కేసు
   సి) ఇందిరా సహానీ కేసు
   డి) కేశవానంద భారతి కేసు
3. భారత రాజ్యాంగం మొదట కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
   ఎ) అయిదు బి) ఏడు
   సి) ఆరు డి) తొమ్మిది
4. ఏ తరహా ప్రభుత్వ విధానాన్ని భారత రాజ్యాంగం అవలంభించింది?
   ఎ) ఏక కేంద్ర ప్రభుత్వం
   బి) పార్లమెంటరీ తరహా ప్రభుత్వం
   సి) అధ్యక్ష తరహా ప్రభుత్వం
   డి) నియంతృత్వ ప్రభుత్వం
5. రాజ్యాంగంలో అస్పృశ్యత నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
   ఎ) 14 బి) 15 సి) 16 డి) 17
6. ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించిన ఆర్టికల్?
   ఎ) 17 బి) 16 (4)
   సి) 18 డి) 18 (2)
7. భారత రాజ్యాంగం పౌరులకు ఎన్ని రకాల స్వేచ్ఛలను కల్పించింది?
   ఎ) అయిదు బి) ఏడు
   సి) ఆరు డి) ఎనిమిది
8. ప్రస్తుతం ఆస్తి హక్కు 300-ఎ ఆర్టికల్ కింద ఏ హక్కుగా మారింది?
   ఎ) రాజకీయ హక్కు
   బి) ఆర్థిక హక్కు సి) పౌర హక్కు
   డి) నైతిక హక్కు
9. 2002లో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను 21 (ఎ) ఆర్టికల్ కింద చేర్చారు?
   ఎ) 80 బి) 81 సి) 87 డి) 86
10. భారత పౌరులకు రాజ్యాంగం ద్వారా లభించిన పౌరసత్వం?
    ఎ) ద్వి పౌరసత్వం బి) ఏక పౌరసత్వం
    సి) త్రి పౌరసత్వం డి) ఏదీకాదు
11. భారత రాజ్యాంగంలో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక విధులు ఎన్ని?
    ఎ) 9 బి) 10 సి) 11 డి) 12
12. ఒక వ్యక్తిని 24 గంటలకు మించి కస్టడీలో ఉంచడానికి వీలు లేదని తెలిపే ఆర్టికల్?
    ఎ) 20 బి) 21
    సి) 22 డి) 23
13. ప్రాథమిక విధులపై పరిశీలనకు ఏర్పాటు చేసిన కమిటీ?
    ఎ) స్వరణ్‌సింగ్ కమిటీ
    బి) సైమన్ కమిటీ
    సి) సర్కారియా కమిటీ
    డి) వెంకటాచలయ్య కమిటీ
14. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం?
    ఎ) సిక్కిం బి) తమిళనాడు
    సి) గోవా డి) హర్యానా
15. ఏ ప్రధానమంత్రి హయాంలో ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో చేర్చారు?
    ఎ) రాజీవ్‌గాంధీ బి) ఇందిరాగాంధీ
    సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు
16. ప్రపంచంలో ఆదేశిక సూత్రాలను మొదటి సారిగా ఏ దేశంలో రూపొందించారు?
    ఎ) న్యూజిలాండ్ బి) స్పెయిన్
    సి) ఐర్లాండ్ డి) రష్యా
17. న్యాయవ్యవస్థ నుంచి కార్యనిర్వాహక వర్గాన్ని వేరు చేయాలని సూచించే ఆర్టికల్?
    ఎ) 49 బి) 50 సి) 51 డి) 52
18. ఆదేశిక సూత్రాల ప్రధాన లక్ష్యం 'ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించటం' అని పేర్కొన్నది ఎవరు?
    ఎ) ఎం.ఎన్.రాయ్
    బి) రాజేంద్రప్రసాద్
    సి) బి.ఆర్.అంబేద్కర్
    డి) హెచ్.జె. లాస్కీ
19. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను ఎన్నో భాగంలో పొందుపర్చారు?
    ఎ) 4 బి) 5 సి) 6 డి) 4(ఎ)
20. ప్రపంచంలో మొదటిసారిగా సమాచార స్వేచ్ఛను చట్టం చేసిన దేశం?
    ఎ) ఫ్రాన్స్ బి) స్వీడన్
    సి) అమెరికా డి) చైనా

సమాధానాలు

1) బి; 2) డి; 3) బి; 4) బి; 5) డి; 6) బి; 7) సి; 8) సి; 9) డి; 10) బి; 11) సి; 12) సి; 13) ఎ; 14) సి; 15) బి; 16) బి; 17) బి; 18) సి; 19) డి; 20) బి.

జనరల్ నాలెడ్జ్ ఫర్ గ్రూప్స్

దేశం	రాజధాని	కరెన్సీ	భాషలు
చైనా	బీజింగ్	యువాన్	చైనీస్
ఇండోనేషియా	జకార్తా	రూపియా	ఇండోనేషియన్, డచ్, బహనా
ఇరాన్	టెహరాన్	రియాల్	అరబిక్, పర్షియన్, టర్క్, కుర్దిష్
ఇరాక్	బాగ్దాద్	ఇరాకీ దీనార్	కుర్దిష్, అరబిక్
మాల్దీవులు	మాలె	మాల్దీవియన్ రూపాయి	దివేహి
సింగపూర్	సింగపూర్ సిటీ	సింగపూర్ డాలర్	మలయ్, తమిళ్, చైనీస్

ఏ మహాసముద్రంలో అఖాతాలు ఎక్కువ?



టెట్/డీఎస్సీ - ప్రత్యేకం

భూగోళశాస్త్రం

భూఉపరితలంపై సుమారు 71 శాతం సముద్రాలు ఆక్రమించి ఉన్నాయి. దక్షిణార్ధ గోళంలో సముద్ర భూభాగం వాటా 80.9 శాతం కాగా, ఉత్తరార్ధ గోళంలో ఇది 60.7 శాతం.అందువల్ల దక్షిణార్ధగోళాన్ని సముద్ర అర్ధగోళంగా వ్యవహరిస్తారు.

సముద్ర భూతలం నాలుగు రకాలు..

సముద్ర భూతల నైసర్గిక స్వరూపం ఖండ నిమ్నోన్నతాల కంటే వైవిధ్యంగా ఉంది. నైసర్గిక స్వరూపాన్ని అనుసరించి సముద్ర భూతలాన్ని.. ఖండ తీరపు అంచు, ఖండ తీరపు వాలు, ఖండతీరపు ఉన్నతి, ఆబిసల్ మైదానంగా విభజించవచ్చు. తీరరేఖను ఆనుకుని ఉన్న సముద్ర భూతల భాగాన్ని ఖండ తీర అంచుగా వ్యవహరిస్తారు. ఇది తిన్నని వాలు (<1°) కలిగి ఉంటుంది. ఇది చాలా తక్కువ లోతు (<200మీ.) ఉండే సముద్ర ప్రాంతం. ఈ ప్రాంతం స్వభావ రీత్యా ఖండ భాగాలకు చెందింది. అంటే సముద్ర ముంపునకు గురైన ఖండ భాగం. అందువల్ల ఇది ఖండ భాగాలకు చెందిన సియాలిక్ భూపటలాన్ని కలిగి ఉంది. ఖండతీర అంచు తర్వాత అకస్మాత్తుగా సముద్ర భూతలం వాలు నిటారుగా (3°-5°) మారుతుంది. ఈ ప్రాంతాన్ని ఖండతలపు వాలుగా పిలుస్తారు. ఈ భాగంలో సముద్ర లోతు 200 మీ. నుంచి 2500 మీ.కు వేగంగా పెరుగుతుంది. మొత్తం సముద్ర భూతలంలో ఖండతీరపు వాలు ప్రాంతం సుమారు 8.5 శాతం. సముద్ర తీరపువాలులో అనేక సముద్ర అంతర్గత అగాధ దరులు (Submarine Canyons) ఏర్పడ్డాయి. ఖండతీరపు వాలు, ఆబిసల్ మైదానం మధ్య ఉన్న సంధి మండలమే ఖండతీరపు ఉన్నతి. ఈ ప్రాంతంలో వాలు మధ్యస్తంగా (1°-3°) ఉంటుంది. ఆబిసల్ మైదానం విశాలమైన సమతల మైదానం. ఈ ప్రాంతంలో లోతు 2500-6000 మీటర్లు. ఈ లోతైన సముద్ర భాగంలో అనేక సముద్ర కొండలు, గయోట్లు విస్తరించి ఉన్నాయి. సముద్ర కొండలు అగ్నిపర్వత తరగతికి చెందినవి. వీటి ఎత్తు 1000 మీ. -2000 మీ. ఉంటుంది. పసిఫిక్ మహాసముద్రంలో సుమారు పది వేల అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఆబిసల్ మైదానంపై సమతల శిఖరాలు ఉన్న కొండలే గయోట్లు. ఈ సముద్ర కొండలను వేరు చేస్తూ విశాలమైన లోతట్టు హరివాణాలు ఉన్నాయి. మొత్తం సముద్ర భూతల వైశాల్యంలో ఆబిసల్ మైదానం వాటా సుమారు 80 శాతం. అట్లాంటిక్ మహాసముద్రంలో ఆబిసల్ మైదానం వాటా 60 శాతం మాత్రమే. లోతైన సముద్ర భాగాల్లో అఖాతాలు ఉంటాయి. ఫసిఫిక్ మహాసముద్రంలో అఖాతాలు ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి. ఇవి సాధారణంగా ద్వీపకల్ప వక్రతల సమీపంలో ఏర్పడతాయి. పోర్టారికో, బార్లెటెకైమాన్, శాండ్‌విచ్‌లు అట్లాంటిక్ మహాసముద్రంలో ముఖ్య అఖాతాలు. హిందూ మహాసముద్రంలోని ముఖ్య అఖాతం జావా లేదా గ్రేటర్ సుండా .

పసిఫిక్ మహాసముద్రంలోని ముఖ్య అఖాతాలు

1) మెరియానా	(11,176 మీ.)
2) కుర్లీ-కామాచాట్కా	(10,542 మీ.)
3) ఫిలిప్పైన్	(10,539 మీ.)
4) కెర్మాడక్	(10,822 మీ.)
5) టాంగా	(10,850 మీ.)
6) న్యూహెర్బైడ్స్	

సముద్రాల మధ్యభాగాల్లో అగ్నిపర్వత ప్రక్రియ వల్ల పొడవైన రేఖీయ పర్వత శ్రేణులు ఏర్పడ్డాయి. వీటిని మిడ్ ఓషియానిక్ రిడ్జ్‌లుగా పిలుస్తారు. అట్లాంటిక్ మహాసముద్రంలో మిడ్ అట్లాంటిక్ రిడ్జ్ విశిష్టమైంది. ఇది ఉత్తర-దక్షిణంగా ఏర్పడి అట్లాంటిక్ మహాసముద్రాన్ని పశ్చిమ, తూర్పు భాగాలుగా వేరుచేస్తోంది. భూమధ్యరేఖ సమీపంలోని రొమాంచ్ లోతు ప్రాంతం మిడ్ అట్లాంటిక్ రిడ్జ్‌ను రెండుగా విభజిస్తోంది. ఉత్తర మిడ్ అట్లాంటిక్ రిడ్జ్ భాగం ఐస్‌లాండ్ సమీపంలో విశాలమైన పీఠభూమిలా ఏర్పడింది. దీన్ని టెలిగ్రాఫ్ పీఠభూమి అని పిలుస్తారు. ఐరోపా-ఉత్తర అమెరికాలను కలుపుతూ సముద్రం ద్వారా నిర్మించిన టెలిగ్రాఫ్ కేబుళ్లు ఈ పీఠభూమి నుంచే వెళ్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో మిడ్ ఓషియానిక్ రిడ్జ్‌లు కేవలం ఆగ్నేయ ప్రాంతంలో మాత్రమే విశిష్టంగా ఏర్పడ్డాయి. హిందూ మహాసముద్రంలో లక్షదీవులు-చాగోస్ దీవుల మధ్య ఈ రిడ్జ్ ఏర్పడింది.

లవణీయత

ఇది సముద్ర జలాల ముఖ్య భౌతిక ధర్మం. సముద్ర జలాల్లో నిక్షిప్తమైన వివిధ లవణాల గాఢతనే లవణీయతగా పేర్కొనవచ్చు. సోడియం, పొటాషియం, కాల్షియంల క్లోరైడులు, సల్ఫేటులు, కార్బొనేటులు ముఖ్య లవణాలు. సోడియం క్లోరైడ్ అతిముఖ్య లవణం. అందువల్లే సముద్ర నీటి నుంచి ఉప్పును తయారు చేస్తారు. ఖండాల మీది శిలలు క్రమక్షయం చెందడంతో ఏర్పడిన శిథిల శిలా పదార్థం.. సముద్రాలను చేరడమే సముద్ర జలాల లవణీయతకు ప్రధాన కారణం. సముద్ర భూతలం మీది అగ్నిపర్వత ప్రక్రియ, రోదసి నుంచి భూమికి చేరే ఉల్కాపాతాలు సముద్ర జలాల లవణీయతకు కారణాలు.

లవణీయతను గ్రా/కి.గ్రా.లలో కొలుస్తారు. సముద్రాల సగటు లవణీయత సుమారు 34.75 గ్రా./కి.గ్రా. అయితే లవణీయత విస్త రణలో ప్రాంతీయ వ్యత్యాసాలున్నాయి. గ్రీన్ లాండ్, ఐస్‌లాండ్‌ల సమీపంలోని ఆర్కిటిక్ సముద్రంలో లవణీయత కనిష్టంగా 5 గ్రా./కి.గ్రా. కంటే తక్కువ. మృత సముద్రంలో లవణీయత గరిష్టంగా 350 గ్రా./కి.గ్రా. కంటే ఎక్కువ. అధిక ఉష్ణోగ్రతల వల్ల భాష్పీభవన రేటు అధికంగా ఉండటంతో 'ఆయన రేఖ, ఉప ఆయనరేఖ' ప్రాంతాల్లో సముద్రాల లవణీయత గరిష్టం. ధృవాల వైపు వెళ్లే కొద్దీ లవణీయత క్రమంగా క్షీణిస్తుంది. భూమధ్య రేఖా ప్రాంతంలో ఉష్ణోగ్రత అధికమైనప్పటికీ, అధిక వర్షపా తం వల్ల లవణీయత తక్కువగా ఉంటుంది.

హిమనీ నదాలు కరగడం వల్ల గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్ సమీపంలోని ఆర్కిటిక్ మహాసముద్రం, అంటార్కిటికా ఖండం సమీపంలోని సముద్రం, బాల్టిక్ సముద్రాల్లో లవణీయత తక్కువ. సాధారణంగా ఖండాంతర్భాగాల్లోని సముద్రాల్లో లవణీయత అధికంగా ఉంటుంది. ఉదాహరణకు మధ్యధరా, కాస్పియన్ సముద్రాలు. అయితే డాన్, నీపర్, నీస్టర్ లాంటి పెద్ద నదులు భారీ మొత్తాల్లో మంచి నీటిని తీసుకురావడంతో నల్లసముద్రంలో లవణీయత స్థాయి తక్కువగా ఉంది. నదీ ముఖద్వారాల వద్ద పెద్ద మొత్తాల్లో మంచినీరు చేరడంతో లవణీయత తక్కువగా ఉంటుంది..

అగ్ని పర్వతాలు మూడు రకాలు

భూపటలంలో లోతుకు వెళ్లేకొద్దీ ప్రతి 32 మీటర్లకు 1°C చొప్పున ఉష్ణోగ్రత పెరుగుతుంది. పటల అంతర్భాగాల్లోని కొన్ని ప్రాంతాల్లో పీడనం స్థానికంగా తగ్గడంతో శిలల ద్రవీభవన స్థానం క్షీణిస్తుంది. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో శిలలు ద్రవ లేదా పాక్షిక ద్రవ స్థితిలో ఉంటాయి. ఈ శిలా ద్రవాన్నే 'మాగ్మా' అంటారు. ఉపరితలం మీదకు ఉద్భేదనం చెందిన మాగ్మాను 'లావా'గా పిలుస్తారు. లావా ఉద్భేదనాన్నే 'అగ్నిపర్వత ప్రక్రియ' అంటారు. ఉద్భేదనా మార్గాన్ని అనుసరించి ఇవి రెండు రకాలు..

1) కేంద్ర ఉద్భేదనం, 2) భ్రంశ ఉద్భేదనం.

కేంద్ర ఉద్భేదనంలో మాగ్మా గొట్టం లాంటి ఏక వాహిక ద్వారా ఉపరితలాన్ని చేరుతుంది. ఈ గొట్టం చుట్టూ లావా ఘనీభవించి 'శంఖు ఆకార అగ్నిపర్వతాలు' ఏర్పడతాయి. అగ్నిపర్వత శంఖువుల శిఖరంపై ఉన్న గరాటు ఆకార ప్రవేశ ద్వారాన్ని 'అగ్నిపర్వత బిలాలు' (Craters) అంటారు. కొన్ని సందర్భాల్లో ఈ బిలాల్లో నీరు చేరి అగ్నిపర్వత బిల సరస్సులు (Crater Lakes) ఏర్పడతాయి. ఉదా. దక్కన్ పీఠభూమిలోని 'లోనార్' సరస్సు (మహారాష్ట్ర).

భ్రంశ ఉద్భేదనం

భూపటలంలో ఉన్న అనేక పగుళ్లు, సంధులు, భ్రంశ తలాల ద్వారా అధిక పీడనానికి గురైన లావా ఉద్భేదనం చెందడాన్ని 'భ్రంశ ఉద్భేదనం' అంటారు. పలుచని, అల్ప స్నిగ్ధత ఉన్న లావా భ్రంశ ఉద్భేదనం చెంది విస్తారంగా ప్రవహించినప్పుడు.. లావా డోమ్‌లు, లావా పీఠభూములు ఏర్పడతాయి. లావా పీఠభూమికి దక్కన్ పీఠభూమి మంచి ఉదాహరణ. సుమారు 65-130 మిలియన్ ఏళ్ల క్రితం(క్రెటేషియస్-ఇయోసిన్) భౌమ్య యుగంలో బసాల్ట్ రకానికి చెందిన లావా భ్రంశ ఉద్భేదనం చెంది.. లావా పీఠభూమి రూపాంతరం చెందింది. ఈ ప్రాంతంలోని బసాల్ట్ శిలలు క్రమక్షయం చెంది, సారవంతమైన నల్లరేగడి నేలలు ఏర్పడ్డాయి.

ఉద్భేదనం నాలుగు రకాలు

తీవ్రత, పదార్థాల స్వభావాన్ని బట్టి ఉద్భేదనాలు నాలుగు రకాలు. అవి..1) వెసూవియన్ రకం, 2) స్ట్రాంబోలియన్ రకం, 3) ఐస్‌లాండిక్ రకం, 4) ప్లీనియన్ రకం. వెసూవియన్ ఉద్భేదనం అతి తీవ్రమైంది. ఇది లావాతో పాటు దట్టమైన పొగ, బూడిద వెదజల్లుతుంది. ఐస్‌లాండిక్ రకం ఉద్భేదనంలో లావా విస్ఫోటన రహితంగా నెమ్మదిగా ఉబికి వస్తుంది. పలుచని లావా విస్తారంగా ప్రవహించి లావాడోమ్‌లు లేదా లావా పీఠ భూములు ఆవిర్భవిస్తాయి. ఐస్‌లాండ్, హవాయి దీవుల్లోని అగ్నిపర్వత ప్రక్రియ ఈ కోవకు చెందింది.

మధ్యధరా సముద్రంలోని ఇటలీకి చెందిన సిసిలీ దీవిలో ఉన్న స్ట్రాంబోలియన్ అగ్నిపర్వతం లావాతోపాటు అత్యధిక ఉష్ణోగ్రతతో నీటి ఆవిరి, దుమ్ము, ధూళి కణాలను అధికంగా వెదజల్లుతుంది. దీనివల్ల స్ట్రాంబోలియన్ అగ్నిపర్వత శిఖర బిలం వద్ద పొడవాటి జ్వాల ఏర్పడుతుంది. ప్రాచీన, మధ్య యుగాల్లో మధ్యధరా సముద్రంలో ప్రయాణించే నావికులకు జ్వాలతో కూడిన స్ట్రాంబోలియన్ అగ్నిపర్వతం లైట్ హౌస్‌గా ఉపయోగపడేది. ప్లీనియన్ రకమైన అగ్నిపర్వత ఉద్భేదనంలో లావాతో పాటు దట్టమైన పొగ, దుమ్ము, ధూళి ఉద్భేదనం చెందుతాయి. ప్లీనియన్, స్ట్రాంబోలియన్ ఉద్భేదనాలు ఓ మోస్తరు విస్ఫోటన తీవ్రతతో ఉంటాయి. ఉద్భేదన తరచుదనం ప్రాతిపదికగా అగ్నిపర్వతాలను క్రియాశీలక, నిద్రాణ, విలుప్త అగ్నిపర్వతాలుగా విభజించవచ్చు.

నిద్రాణ అగ్నిపర్వతాలు

తరచుగా విస్ఫోటనం చెందేవి క్రియాశీలక అగ్నిపర్వతాలు. ఇటీవల కాలంలో ఉద్భేదనా చరిత్ర (దాఖలాలు) లేనప్పటికీ.. సమీప భవిష్యత్‌లో ఉద్భేదనం చెంది, క్రియాశీలకమయ్యే అవకాశాలున్నవి 'నిద్రాణ అగ్నిపర్వతాలు'.

విలుప్త అగ్నిపర్వతాలు

విలుప్త అగ్నిపర్వతాల బిలాల్లో సరస్సులు ఏర్పడి ఉంటాయి. లావా ఉద్భేదనా మార్గం పూర్తిగా ధ్వంసమై ఉంటుంది. ఇవి ఉద్భేదనం చెందే అవకాశం లేదు. వీటిని మృతఅగ్నిపర్వతాలుగా పేర్కొనవచ్చు. దక్కన్ పీఠభూమి, అండమాన్ దీవులు, హిమాలయాల్లోని అగ్నిపర్వతాలు, తూర్పు ఆఫ్రికాలోని కిలిమంజారో విలుప్త అగ్ని పర్వతాల కోవకు చెందినవి.

క్రియాశీలక అగ్నిపర్వతాలు

ప్రపంచంలోని క్రియాశీలక అగ్నిపర్వతాల్లో 90 శాతానికి పైగా పసిఫిక్ మహాసముద్రంలోనే కేంద్రీకృతమయ్యాయి. ఇవి ప్రధానంగా పలకలు అభిసరణం చెందే సబ్‌డక్షన్ మండలాల్లో ఏర్పడ్డాయి. పసిఫిక్ మహాసముద్ర ప్రధాన పలక ఈ ప్రాంతంలో జపాన్, ఫిలిప్పైన్, బిస్మార్క్, నాజ్కా, కాకస్ లాంటి ఉప సముద్ర పలకలతో అభిసరణం చెందడం వల్ల సబ్‌డక్షన్ మండలంలో క్రియాశీలక అగ్నిపర్వతాలు ఏర్పడ్డాయి. ఉదాహరణకు ఫ్యూజియామా (జపాన్), పినటూబో (ఫిలిప్పైన్), క్రాకటావో (ఇండోనేషియా), రాంగిటాటో (న్యూజిలాండ్), సెయింట్ హెలెనెన్ (అలస్కా), మవునాలోవా (హవాయి) మొదలైనవి. అండమాన్‌లోని 'బారెన్' దీవుల్లో క్రియాశీలక అగ్ని పర్వత ప్రక్రియను గమనించవచ్చు. మధ్యధరా సముద్ర ప్రాంతంలోనూ క్రియాశీలక అగ్నిపర్వత ప్రక్రియ సంభవిస్తుంది. ఉదాహరణకు ఎత్నా, వెసూవియన్, స్ట్రాంబోలి అగ్నిపర్వతాలు.

భూపటలంలోని మాగ్మా కొన్ని సందర్భాల్లో భూ ఉపరితలాన్ని చేరకముందే మార్గ మధ్యంలోనే ఘనీభవిస్తుంది. ఫలితంగా పటల అంతర్భాగంలో వివిధ రకాల అగ్నిపర్వత సంబంధ భూ స్వరూపాలు ఏర్పడతాయి. ప్రత్యేక ఆకృతి లేని విశాల భూ స్వరూపాలను 'బాథోలిథ్' అంటారు. పటలంలోని శిలా పొరలకు సమాంతరంగా మాగ్మా ఘనీభవించడం వల్ల ఏర్పడే భూస్వరూపాలు 'సిల్స్'. శిలా పొరలకు అడ్డంగా క్షితిజ లంబదిశలో మాగ్మా ఘనీభవించడం వల్ల ఏర్పడే భూస్వరూపాలు 'డైక్స్'. సాసర్ ఆకారంలో ఉండే భూ స్వరూపాలు 'లాకోలిథ్'. అలల మాదిరి ఆకృతి ఉన్న భూ స్వరూపాలు 'ఫాకోలిథ్'.

ప్రాక్టీస్ బిట్స్

1. దక్కన్ పీఠభూమి ఏ రకమైన మాగ్మా ఘనీభవించడం వల్ల ఏర్పడింది?
   - బసాల్ట్
2. భారతదేశంలో క్రియాశీలక అగ్నిపర్వత ప్రక్రియ సంభవిస్తున్న ఏకైక ప్రాంతం?
   - బారెన్ దీవులు (అండమాన్)
3. నిశ్శబ్దంగా లావా ఉద్భేదనం ఏ ప్రాంతంలో సంభవిస్తుంది? - ఐస్‌లాండ్
4. 'మధ్యధరా సముద్ర 'లైట్ హౌస్'గా పిలిచేది?
   - స్ట్రాంబోలి అగ్నిపర్వతం
5. భూపటలంలో క్షితిజ సమాంతరంగా ఏర్పడే అగ్ని పర్వత సంబంధ భూ స్వరూపాలను ఏమని పిలుస్తారు? - సిల్స్

వేయి స్తంభాల గుడి నిర్మాత ఎవరు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

1. శ్రీముఖ శాతవాహనుడి కాలంనాటి నాణేలు ఎక్కడ లభించాయి?
ఎ) వరంగల్ బి) ఉట్నూరు
సి) కరీంనగర్ డి) చెన్నూరు
2. 'వాత్సాయనుడు' ఏ పాలకుల ఆస్థానంలో ఉండేవారు?
ఎ) కాకతీయులు
బి) విజయనగర రాజులు
సి) తూర్పు చాళుక్యులు
డి) శాతవాహనులు
3. శాతవాహన వంశ స్థాపకుడెవరు?
ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి
బి) శ్రీముఖుడు
సి) యజ్ఞశ్రీ శాతకర్ణి డి) హాలుడు
4. కాకతీయులు మొదటగా ఏ రాజులకు సేనానులుగా పనిచేశారు?
ఎ) తూర్పు చాళుక్యులు
బి) కళ్యాణి చాళుక్యులు
సి) రాష్ట్రకూటులు డి) పాండ్యులు
5. మొదటిసారిగా ఏ శాసనంలో కాకతీయుల ప్రస్తావన కనిపించింది?
ఎ) హాతిగుంఫా శాసనం
బి) మాగల్లు శాసనం
సి) బయ్యారం చెరువు శాసనం
డి) పాకాల శాసనం
6. కాకతీయులు మొదట ఏ ప్రాంతాన్ని పాలించారు?
ఎ) కొరివి బి) ఓరుగల్లు
సి) ముదిగొండ డి) హన్మకొండ
7. తూర్పు చాళుక్య రాజైన దానర్ణవుడికి సహాయం చేసిన కాకతీయ సేనాని?
ఎ) బేతరాజు బి) ప్రోలరాజు
సి) కాకర్త్యగుండన డి) రుద్రదేవుడు
8. పల్నాటి యుద్ధంలో జోక్యం చేసుకున్న కాకతీయ పాలకుడెవరు?
ఎ) రుద్రదేవుడు బి) గణపతిదేవుడు
సి) మహాదేవుడు డి) ప్రతాపరుద్రుడు
9. 'చలమర్తి గండ' అనే బిరుదు ఎవరిది?
ఎ) కాకర్త్యగుండన బి) దుర్గరాజు
సి) మొదటి బేతరాజు
డి) మొదటి ప్రోలరాజు
10. కాకతీయుల మొదటి రాజధాని ఏది?
ఎ) హన్మకొండ బి) ఓరుగల్లు
సి) కొరివి డి) కోటిలింగాల
11. ఓరుగల్లు పట్టణ నిర్మాత?
ఎ) గణపతి దేవుడు బి) రుద్రదేవుడు
సి) కాకర్త్యగుండన డి) మహాదేవుడు
12. కాకతీయుల పాలనా కాలం?
ఎ) క్రీ.శ. 950 నుంచి 1300 వరకు
బి) క్రీ.శ. 1000 నుంచి 1368 వరకు
సి) క్రీ.శ. 1000 నుంచి 1323 వరకు
డి) క్రీ.శ. 950 నుంచి 1342 వరకు
13. 'ఆంధ్రదేశాధీశ్వర' బిరుదు పొందిన పాలకులెవరు?
ఎ) కాకతీయులు బి) శాతవాహనులు
సి) ఇక్ష్వాకులు డి) విజయనగర రాజులు
14. రామప్ప ఏ జిల్లాలో ఉంది?
ఎ) నల్గొండ బి) ఖమ్మం
సి) వరంగల్ డి) కరీంనగర్
15. ఎవరి పాలనా కాలంలో 'మార్కోపోలో' మోటుపల్లి రేవును సందర్శించాడు?
ఎ) ప్రతాపరుద్రుడు బి) రుద్రమదేవి
సి) గణపతి దేవుడు డి) మహాదేవుడు
16. కాకతీయుల కాలంలో ఏ మతం ఆధిపత్యంలో ఉండేది?
ఎ) శైవం బి) వైష్ణవం
సి) బౌద్ధం డి) జైనం
17. హనుమకొండ ప్రాంతంపై పూర్తి వంశపారంపర్య హక్కులను మొదటి ప్రోలరాజు ఎవరి ద్వారా పొందాడు?
ఎ) చాళుక్య దానర్ణవుడు
బి) కాలచూరి బిజ్జలుడు
సి) చాళుక్య రెండో తైలపుడు
డి) చాళుక్య మొదటి సోమేశ్వరుడు
18. 'బయ్యారం చెరువు శాసనాన్ని' వేయించిన వారు?
ఎ) రుద్రమదేవి బి) మైలమదేవి
సి) గణపాంబ డి) అనితల్లి
19. కిందివారిలో కాకతీయ రాజ్య పునఃస్థాపనకు సహాయపడినవారెవరు?
ఎ) రుద్రమదేవి బి) మైలాంబ
సి) కామసాని డి) అనితల్లి
20. కాకతీయ వంశ మూలపురుషుడు?
ఎ) వెన్ననృపుడు బి) కాకర్త్యగుండన
సి) మొదటి బేతరాజు డి) కాకతీరాజు
21. ఏకవీర దేవి ఆలయం ఎక్కడ ఉంది?
ఎ) ఘణపురం బి) కొలనుపాక
సి) మొగిలిచర్ల డి) ఇనుగుర్తి
22. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) వల్లభా చార్యుడు – నీతిసార యోగం
బి) రుద్రదేవుడు – నీతిసారం
సి) విద్యానాథుడు – ప్రతాపరుద్ర యశోభూషణం
డి) జాయపసేనాని – నృత్త రత్నావళి
23. మొదటగా చెరువులను తవ్వించిన కాకతీయ రాజు?
ఎ) మొదటి బేతరాజు
బి) మొదటి ప్రోలరాజు
సి) రుద్రదేవుడు డి) రుద్రమదేవి
24. వేయి స్తంభాల గుడి నిర్మాత ఎవరు?
ఎ) గణపతి దేవుడు బి) ప్రతాపరుద్రుడు
సి) రుద్రదేవుడు డి) మహాదేవుడు
25. దేవాలయాలను నిర్మించిన మొదటి కాకతీయ పాలకుడెవరు?
ఎ) రుద్రదేవుడు బి) మహాదేవుడు
సి) మొదటి ప్రోలరాజు
డి) మొదటి బేతరాజు
26. స్వతంత్రంగా కాకతీయ రాజ్య పాలనను ప్రారంభించినవారెవరు?
ఎ) కాకర్త్యగుండన బి) వెన్ననృపుడు
సి) మొదటి ప్రోలరాజు
డి) రెండో ప్రోలరాజు
27. హనుమకొండలో కాకతీయ వంశ పాలనను ప్రారంభించినవారు?
ఎ) మొదటి ప్రోలరాజు
బి) మొదటి బేతరాజు
సి) రుద్రదేవుడు డి) కాకర్త్యగుండన
28. కరీంనగర్ ప్రాంతాన్ని కాకతీయుల కాలంలో ఏ పేరుతో పిలిచేవారు?
ఎ) ముల్కినాడు బి) సబ్బినాడు
సి) రేనాడు డి) పాకనాడు
29. కాకతీయుల కాలంలో గ్రామపాలనను పర్యవేక్షించేవారిని ఏమని పిలిచేవారు?
ఎ) ఆయగారు బి) ఇనామ్‌దార్
సి) గ్రామణీ డి) గోమేయక
30. కాకతీయుల శిల్పకళకు సంబంధించి ప్రత్యేకమైన నిర్మాణాలేవి?
ఎ) కోటగుళ్లు బి) తోరణ స్తంభాలు
సి) త్రికూటాలయాలు
డి) ఆలయాల ప్రాకారాలు
31. పాకాల సరస్సును తవ్వించిన వారెవరు?
ఎ) బయ్యన నాయకుడు
బి) రేచర్ల రుద్రుడు
సి) మల్యాల గొండప్ప
డి) జగదల ముమ్మడి నాయకుడు
32. 'భట్టారకులు' అంటే ఎవరు?
ఎ) సైనికులు బి) వ్యాపారులు
సి) ప్రభుత్వ ఉద్యోగులు
డి) రాయబారులు
33. తెలుగు ప్రాంత విమోచన ఉద్యమ నాయకుడెవరు?
ఎ) ముసునూరి ప్రోలయ నాయకుడు
బి) ముసునూరి కాపయ నాయకుడు
సి) అద్దంకి వేమారెడ్డి
డి) రాచకొండ పద్మనాయకుడు
34. కాకతీయుల చివరి రాజు?
ఎ) రుద్రదేవుడు బి) రుద్రమదేవి
సి) ప్రతాపరుద్రుడు డి) గణపతిదేవుడు
35. 'ఆంధ్ర సుల్తాన్‌లు'గా పేరు పొందిన పాలకులు ఎవరు?
ఎ) బహమనీ సుల్తాన్‌లు
బి) నిజాం షాహీలు
సి) అసఫ్ జాహీలు
డి) కుతుబ్ షాహీలు
36. హుస్సేన్‌సాగర్ (హైదరాబాద్) చెరువును తవ్వించినవారు?
ఎ) నిజాం అలీఖాన్
బి) సాలార్‌జంగ్
సి) ఇబ్రహీం కుతుబ్ షా
డి) అబుల్ హసన్ తానీషా
37. హైదరాబాద్ నగర నిర్మాత ఎవరు?
ఎ) మహమ్మద్ కులీ కుతుబ్‌షా
బి) అసఫ్ జా మీర్ ఉస్మాన్ ఖాన్
సి) ఇబ్రహీం కుతుబ్‌షా
డి) సుల్తాన్ కులీ కుతుబ్‌షా
38. చార్మినార్‌ను నిర్మించినవారు?
ఎ) అబుల్ హసన్ తానీషా
బి) సుల్తాన్ కులీ కుతుబ్‌షా
సి) ఇబ్రహీం కుతుబ్ షా
డి) మహమ్మద్ కులీ కుతుబ్‌షా
39. హైదరాబాద్‌లోని పురాతనమైన కట్టడాలు ఎక్కువగా ఏ రకమైన సంస్కృతికి సంబంధించినవి?
ఎ) ఇండో – ఆర్యన్ బి) ఇండో–గ్రీకు
సి) ఇండో – యూరోపియన్
డి) ఇండో – పర్షియన్
40. తెలంగాణలో అసఫ్ జాహీల పాలన ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
ఎ) 1723 బి) 1724
సి) 1725 డి) 1726
41. 'మహత్‌సిబ్' అనే అధికారి ప్రధాన విధి?
ఎ) రాజు ముఖ్య సలహాదారుడు
బి) గూఢచర్యం సి) ముఖ్య లేఖకుడు
డి) నైతిక విలువల ప్రచారం
42. దాశరథీ శతకాన్ని ఎవరు రచించారు?
ఎ) అద్దంకి గంగాధర కవి
బి) కందుకూరి రుద్రకవి
సి) పొన్నెగంటి తెలగనార్యుడు
డి) కంచెర్ల గోపన్న
43. గోల్కొండపై మొట్టమొదటి కోటను నిర్మించినవారు?
ఎ) కాకతీయులు బి) కుతుబ్ షాహీలు
సి) నిజాం షాహీలు డి) అసఫ్ జాహీలు
44. తెలుగు కవులు 'మల్కిభరాముడు'గా ఎవరిని కీర్తించారు?
ఎ) భక్త రామదాసు
బి) అబుల్ హసన్ తానీషా
సి) ఇబ్రహీం కుతుబ్ షా
డి) సుల్తాన్ కులీ కుతుబ్ షా
45. గోల్కొండ రాజ్యాన్ని సందర్శించిన ఫ్రెంచి యాత్రికుడు?
ఎ) నికోలో కాంటె బి) న్యూనిజ్
సి) టావెర్నియర్ డి) మార్కోపోలో
46. కాకతీయుల కాలంలో గోల్కొండను ఏమని పిలిచేవారు?
ఎ) మంగళపురం బి) రుద్రారం
సి) చాపల బండ డి) గోవుల కొండ
47. కోహినూర్ వజ్రం ఎక్కడ లభించింది?
ఎ) వజ్రకూరు బి) నేలకొండపల్లి
సి) కొల్లూరు డి) చెన్నారం
48. గోల్కొండ నుంచి రాజధానిని హైదరాబాద్‌కు మార్చిన కుతుబ్ షా పాలకుడు?
ఎ) ఇబ్రహీం బి) మహమ్మద్ కులీ
సి) సుల్తాన్ కులీ
డి) అబుల్ హసన్ తానీషా
49. అసఫ్ జాహీల మొదటి రాజధాని ఏది?
ఎ) హైదరాబాద్ బి) ఔరంగాబాద్
సి) రాయచూర్ డి) పర్బనీ
50. ఔరంగాబాద్ నుంచి తన రాజధానిని హైదరాబాద్‌కు మార్చిన అసఫ్ జాహీ రాజు?
ఎ) నాసర్‌జంగ్
బి) నిజాం అలీఖాన్
సి) మీర్ ఉస్మాన్ అలీఖాన్
డి) నిజాం ఉల్ ముల్క్
51. సికింద్రాబాద్ నగరాన్ని ఎవరి పేరు మీద నిర్మించారు?
ఎ) మొదటి అసఫ్ జా
బి) రెండో అసఫ్ జా
సి) మూడో అసఫ్ జా
డి) నాలుగో అసఫ్ జా
52. ఉస్మానియా విశ్వ విద్యాలయ స్థాపకుడు?
ఎ) మీర్ ఉస్మాన్ అలీఖాన్
బి) నిజాం అలీఖాన్
సి) మీర్ మహబూబ్ అలీఖాన్
డి) నిజాం అలీఖాన్
53. 'కాశీయాత్ర చరిత్ర'ను రాసిందెవరు?
ఎ) దాశరథి
బి) కొనగంటి సత్యనారాయణ
సి) ఏనుగుల వీరస్వామి
డి) కోలా శేషాచలం
54. 'హైదరాబాద్ అంబేద్కర్'గా పేరు పొందిన వారెవరు?
ఎ) భాగ్యరెడ్డి వర్మ
బి) అరిగే రామస్వామి
సి) బొజ్జం నర్సింహులు
డి) బి.ఎస్. వెంకటరావు
55. చార్మినార్ ఎత్తు ఎంత?
ఎ) 52 మీ. బి) 50.2 మీ.
సి) 49.8 మీ. డి) 48.7 మీ.
56. మహాత్మాగాంధీ 'వరంగల్'ను సందర్శించిన రోజు?
ఎ) 1947 జనవరి 2
బి) 1947 ఫిబ్రవరి 20
సి) 1946 ఫిబ్రవరి 5
డి) 1946 జనవరి 8
57. 'హైదరాబాద్' వారపత్రిక సంపాదకుడు?
ఎ) మందుముల నర్సింగరావు
బి) భాగ్యరెడ్డి వర్మ సి) వామన్ నాయక్
డి) మాడపాటి హనుమంతరావు
58. 'తెలంగాణా సర్దార్' బిరుదు ఎవరిది?
ఎ) జమలాపురం కేశవరావు
బి) రావి నారాయణరెడ్డి
సి) బూర్గుల రామకృష్ణారావు
డి) సురవరం ప్రతాపరెడ్డి

సమాధానాలు

1) సి; 2) డి; 3) బి; 4) సి; 5) బి; 6) ఎ; 7) సి; 8) ఎ; 9) బి; 10) ఎ; 11) బి; 12) సి; 13) ఎ; 14) సి; 15) బి; 16) ఎ; 17) డి; 18) బి; 19) సి; 20) ఎ; 21) సి; 22) ఎ; 23) బి; 24) సి; 25) డి; 26) డి; 27) బి; 28) బి; 29) ఎ; 30) బి; 31) డి; 32) సి; 33) ఎ; 34) సి; 35) డి; 36) సి; 37) ఎ; 38) డి; 39) డి; 40) బి; 41) డి; 42) డి; 43) ఎ; 44) సి; 45) సి; 46) డి; 47) సి; 48) బి; 49) బి; 50) బి; 51) సి; 52) ఎ; 53) సి; 54) డి; 55) డి; 56) సి; 57) బి; 58) ఎ.

What is the code for "earn"

BANK EXAMS

REASONING

Model Questions

Directions (Q. No. 1-7): Study the following information to answer the given questions.

Eight people, viz A, B, C, D, E, F, G and H are sitting in a straight line facing North. Each of them has passed a recruitment exam and must join the office in different months, viz January, February, March, April, May, June, July and August but not necessarily in the same order.

G sits third to the right of the person who joins in May. The person who joins in August sits second to the right of G. A and E are immediate neighbours of each other. Neither A nor E has joining dates in either May or August. Neither A nor E is an immediate neighbour of G.

H sits third to the right of the person whose joining date is in January. Neither A nor E has joining dates in January. H's joining date is not in August.

Only two people sit between E and the person whose joining date is in July. The person whose joining date is in February sits on the immediate left of D.

Only one person sits between E and B. C joins before July. E joins after April. G joins after A.

1. In which of the following months does H join the office?
1) April 2) June 3) July
4) February 5) March
2. Who among the following sits exactly between E and B?
1) The person whose joining date is in May
2) The person whose joining date is in January
3) D 4) A
5) The person whose joining date is in August
3. "H" is related to "July" in a certain way based on the above arrangement. "B" is related to "June" following the same pattern. "___" is related to "May" following the same pattern.
1) F 2) G 3) A 4) D 5) C
4. Which of the following is true regarding D?
1) Only one person sit to the left of D
2) D is sitting second to the right of the person whose joining date is in July
3) E and B are immediate neighbours of D
4) D's joining date is in May
5) None is true
5. Who among the following has joining date in June?
1) F 2) E 3) G 4) D 5) C
6. How many people sit between C and the person whose joining date is in April?
1) None 2) One 3) Two
4) Three 5) Four
7. Who among the following are sitting at extreme ends of the line?
1) A and the person whose joining date is in August
2) The person whose joining date is in May and E
3) C and G
4) The persons whose joining dates are in March and June
5) None of these

Directions (Q. No. 8-12): Study the following information to answer the given questions.

Eight people are sitting in two parallel rows containing four people each in such a way that there is an equal distance between adjacent persons. In row 1, A, B, C and D are sitting (but not necessarily in the same order) and all of them are facing North. In row 2, P, Q, R and S are sitting (but not necessarily in the same order) and all of them are facing South. Therefore, in the given seating arrangement, each member sitting in a row faces another member of the other row. S sits second to left of Q. A faces the immediate neighbour of S. Only one person sits between A and C. P does not face A. B is not an immediate neighbour of A.

8. Which of the following is true regarding D?
1) D sits at one of the extreme ends of the line
2) A sits on the immediate left of D 3) Q faces D
4) C is an immediate neighbour of D
5) No immediate neighbour of D faces R
9. Who among the following faces C?
1) P 2) Q 3) R 4) S
5) Cannot be determined
10. Who among the following sits on the immediate right of the person who faces C?
1) P 2) Q 3) R 4) S
5) Cannot be determined
11. Four of the following five are alike in a certain way based on the given seating arrangement and thus form a group. Which is the one that does not belong to that group?
1) A 2) Q 3) R 4) B 5) S
12. Who among the following faces R?
1) A 2) B 3) C 4) D
5) Cannot be determined

Directions (Q. No. 13-18): Study the following information to answer the given questions.

In a certain code,
"time and money" is written as "ma jo ki",
"manage time well" is written as "pa ru jo",
"earn more money" is written as "zi ha ma" and
"earn well enough" is written as "si ru ha".

13. What is the code for "earn"?
1) si 2) ru 3) ha 4) ma
5) Cannot be determined
14. Which of the following represents "more time"?
1) pa jo 2) zi ki 3) ma ki
4) si jo 5) jo zi
15. What is the code for "manage"?
1) ru 2) pa 3) jo
4) ha 5) Either "jo" or "ru"
16. Which of the following may represent "money matters"?
1) ki to 2) ma pa 3) fi ma
4) ha ma 5) ma jo
17. What does "ru" stand for?
1) well 2) manage
3) time 4) enough
5) Either "time" or "enough"
18. Which of the following may represent "good enough"?
1) ru si 2) da ha 3) si pa
4) si da 5) ki ru

Directions (Q. No. 19-23): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine, when given an input line of words and numbers, rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement.

Input: gone over 35 69 test 72 park 27
Step I: 27 gone over 35 69 test 72 park
Step II: 27 test gone over 35 69 72 park
Step III: 27 test 35 gone over 69 72 park
Step IV: 27 test 35 park gone over 69 72
Step V: 27 test 35 park 69 gone over 72
Step VI: 27 test 35 park 69 over gone 72
Step VII: 27 test 35 park 69 over 72 gone

Step VII is the last step of the rearrangement.

As per the rules followed in the above steps, find out in each of the following questions the appropriate step for the given input.

19. **Input:** 86 open shut door 31 49 always 45
How many steps will be required to complete the rearrangement?
1) Five 2) Six 3) Seven
4) Four 5) None of these
20. **Step III of an input:** 25 yes 37 enemy joy defeat 52 46
Which of the following is definitely the input?
1) enemy 25 joy defeat yes 52 37 46
2) 37 enemy 25 joy yes defeat 52 46
3) enemy joy defeat 25 52 yes 46 37
4) Cannot be determined
5) None of these
21. **Step II of an Input:** 18 win 71 34 now if victory 61.
How many more steps will be required to complete the rearrangement?
1) Three 2) Four 3) Five
4) Six 5) More than six
22. **Input:** where 47 59 12 are they going 39
Which of the following steps will be the last but one?
1) VII 2) IV 3) V
4) VIII 5) None of these
23. **Step II of an input:** 33 store 81 75 full of goods 52
Which of the following will be step VI?
1) 33 store 52 of 75 81 full goods
2) 33 store 52 of 75 full 81 goods
3) 33 store 52 of 75 goods 81 full
4) There will be no such step
5) None of these

Explanations

(1-7):

March	June	May	Jan	July	April	Feb	Aug
A	E	C	B	F	G	H	D

1. 4 **2.** 1 **3.** 1 **4.** 5 **5.** 2
6. 3 **7.** 1

(8-12):

Row 2	Q	P	S	R
Row 1	B	C	D	A

8. 4 **9.** 1 **10.** 2 **11.** 5 **12.** 1

(13-18):
time and money ® ma jo ki... (i)
manage time well ® pa ru jo...(ii)
earn more money® zi ha ma..(iii)
earn well enough ® si ru ha ...(iv)
From (i) and (ii), time ® jo
From (i) and (iii), money ® ma
From (i), and ® ki
From (ii) and (iv) well ® ru
From (ii), manage ® pa
From (iii) and (iv), earn ® ha
From (iii), more ® zi
From (iv), enough ® si
13. 3 **14.** 5 **15.** 2
16. Since "matters" is a new word. So, new code is introduced for "matters" ie, "fi". Code for "money" is "ma". **Ans: 3**
17. 1
18. Code for "enough" is "si" and since "good" is a new word, so a new code for "good", ie "da" is introduced. **Ans: 4**

(19-23):
The machine rearranges numbers in ascending order and words in reverse alphabetical order alternately.
19. Input: 86 open shut door 31 49 always 45
Step I: 31 86 open shut door 49 always 45
Step II: 31 shut 86 open door 49 always 45
Step III: 31 shut 45 86 open door 49 always
Step IV: 31 shut 45 open 86 door 49 always
Step V: 31 shut 45 open 49 86 door always
Step VI: 31 shut 45 open 49 door 86 always **Ans: 2**
20. Can't proceed backward. **Ans: 4**
21. Step II: 18 win 71 34 now if victory 61
Step III: 18 win 34 71 now if victory 61
Step IV: 18 win 34 victory 71 now if
Step V: 18 win 34 victory 61 71 now if
Step VI: 18 win 34 victory 61 now 71 if
Four more steps are needed to complete the rearrangement. **Ans: 2**
22. Input: where 47 59 12 are they going 39
Step I: 12 where 47 59 are they going 39
Step II: 12 where 39 47 59 are they going
Step III: 12 where 39 they 47 59 are going
Step IV: 12 where 39 they 47 going 59 are **Ans: 5**
23. Step II: 33 store 81 75 full of goods 52
Step III: 33 store 52 81 75 full of goods
Step IV: 33 store 52 of 81 75 full goods
Step V: 33 store 52 of 75 81 full goods
Step VI: 33 store 52 of 75 goods 81 full **Ans: 3**